
అనుదినం... జనస్వరం
www.navatelangana.com
సంపుటి : 11 సంచిక : 40
నవతెలంగాణ
ఆదివారం 09-02-2025 సమగ్ర తెలుగు దినపత్రిక
Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు + వెబ్‌లో (సోపతి) వెల : 8.00

ఢిల్లీలో కమలం

ఆప్, కాంగ్రెస్ మధ్య ఓట్ల చీలికతో విజయం



కేజ్రీవాల్, సిసోడియా సహా పలువురు నేతల ఓటమి

ఊరట ఇచ్చిన సీఎం అతిశి విజయం

న్యూఢిల్లీ : ప్రతిపక్షాల మధ్య అనైక్యత బీజేపీకి లాభించింది. సుమారు 27 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత రాజధాని ఢిల్లీలో బీజేపీ అధికారాన్ని చేజిక్కించుకుంది. అమ్ఆద్మీ, కాంగ్రెస్ పార్టీల మధ్య ఓట్లు చీలిపోవడంతో ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయాన్ని సొంతం చేసుకోగలిగింది. ఆప్ అగ్ర నేతలైన కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, సత్యేంద్ర జైన్‌ను మద్యం కుంభకోణం, అవినీతి, మనీ లాండరింగ్ కేసుల్లో సీబీఐ, ఈడీ అరెస్టు చేసి నెలల తరబడి జైలులో నిర్బంధించడంతో ఆ పార్టీ శ్రేణులు డీలా పడిపోయారు. న్యాయ పోరాటాల ఫలితంగా బెయిల్‌పై బయటికి వచ్చినప్పటికీ అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. ఆప్ అగ్ర నేతలంతా కారాగారవాసం చేస్తున్న సమయంలో బీజేపీ నాయకత్వం కాలుష్యం, అవినీతి, మౌలిక సదుపాయాల లేమి వంటి సమస్యలను లేవనెత్తి ప్రజల దృష్టిని మళ్లించడంలో సఫలీకృతమైంది. లోక్‌సభ ఎన్నికల సమయంలో ఆప్, కాంగ్రెస్ కలిసి పోటీ చేసినా శాసనసభ ఎన్నికలకు వచ్చే సరికి ఎవరికి వారే యమునా తీరే అన్న విధంగా వ్యవహరించాయి. ఆప్‌ను కాంగ్రెస్, కాంగ్రెస్‌ను ఆప్ శత్రువుగా చూశాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తన ఎన్నికల ప్రచారంలో కేజ్రీవాల్‌ను లక్ష్యంగా చేసుకొని పలు ఆరోపణలు చేశారు. కేజ్రీవాల్ ఇమేజ్‌ని దెబ్బతీయడంలో రాహుల్ విజయం సాధించినా పార్టీని మాత్రం గెలిపించుకోలేకపోయారు. పిట్ట పోరు పిట్ట పోరు పిల్లి తీర్చిన చందంగా మధ్యలో బీజేపీ విజయాన్ని సొంతం చేసుకుంది. ఒకప్పుడు ఢిల్లీలో చక్రం తిప్పిన కాంగ్రెస్ ఇప్పుడు 'జీరో' హ్యాట్రిక్‌తో కుదేలైంది. సీబీఐ, ఈడీ దాడులు...అరెస్టులు...నిర్బంధాలు... బీజేపీ ఆరోపణలు...గాడి తప్పిన పాలన...ఇవన్నీ కలిసి ఆప్‌ను అధికారానికి దూరం చేశాయి. పుష్కర కాలం పాటు ఢిల్లీని పాలించిన ఆప్ ఇప్పుడు ప్రతిపక్ష స్థానానికి పరిమితమైంది.

వివరాలు 3లో

నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషిస్తాం : కేజ్రీవాల్

నాలుగు వేలకు పైగా ఓట్ల తేడాతో ఓటమి



న్యూఢిల్లీ : శాసనసభ స్థానంలో అమ్ఆద్మీ పార్టీ అధినేత, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఓటమి పాలయ్యారు. బీజేపీ అభ్యర్థి పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ చేతిలో ఆయన నాలుగు వేలకు పైగా ఓట్ల తేడాతో ఓటమి చవిచూశారు. ఓట్ల లెక్కింపు సందర్భంగా ఆయన కేవలం రెండు రౌండ్లలో మాత్రమే ప్రత్యర్థిపై పైచేయి సాధించగలిగారు. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి షీలా దీక్షిత్ కుమారుడు సందీప్ దీక్షిత్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి కేవలం 4,568 ఓట్లు మాత్రమే పొందారు. పర్వేష్‌కు 30,088 ఓట్లు, కేజ్రీవాల్‌కు 25,999 ఓట్లు వచ్చాయి. ప్రజల తీర్పును గౌరవిస్తున్నామని కేజ్రీవాల్ తెలిపారు. ఇకపై నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషిస్తామని, ప్రజలకు చేరువగా ఉంటామని ఆయన చెప్పారు. రాబోయే బీజేపీ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. విద్య, తాగునీరు, విద్యుత్, మౌలిక సదుపాయాల కల్పనలో ...3లో

పర్వేజ్ వర్మ నుంచి మనోజ్ తివారీ వరకూ.. వివరాలు 5లో

సీఎం పదవి కోసం కమలనాధుల పోటాపోటీ


(ఫైల్)

ప్రజోపయోగంలేని రాజకీయ బడ్జెట్

మధ్యతరగతిని మాయలో పడేశారు

రాజకీయలబ్దే లక్ష్యంగా రూపకల్పన

కేటాయింపులకు ఖర్చుకు భారీ వ్యత్యాసం : ఎస్వీకే వెబినార్‌లో సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025-26 ఆర్థిక సంవత్సర బడ్జెట్ ప్రజోపయోగం లేని పక్కా రాజకీయబడ్జెట్ అని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, రాజకీయ లబ్ది పొందడమే ధ్యేయంగా బడ్జెట్ రూపకల్పన జరిగిందనీ, ఢిల్లీ ఎన్నికల ఫలితాలు దీన్ని రుజువు చేస్తున్నాయని విశ్లేషించారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో 'యూనియన్ బడ్జెట్ ...3లో

ఎందుకీ మౌనం?

ఎమ్మెల్సీ బరిలో ఉన్నట్టా..లేనట్టా ! బీఆర్ఎస్ తీరుపై సర్వత్రా ఉత్కంఠ


బీజేపీకి పరోక్ష సహకారమా?

కేసీఆర్ కుటుంబాన్ని వెంటాడుతున్న లిక్కర్‌స్కాం, ఫార్ములా ఈ-రేస్

రాష్ట్రంలో మారుతున్న రాజకీయ సమీకరణాలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. దానికి ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికలు సెమీఫైనల్‌గా నిలుస్తున్నాయి. ఏడు ఉమ్మడి జిల్లాల పరిధిలో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బరిలో ఉంటుందా లేదా అనేదానిపై రాజకీయవర్గాల్లో తీవ్ర చర్చే జరుగుతుంది. ఇప్పటి వరకు బీఆర్ఎస్ అధిష్టానం ఎమ్మెల్సీ ఎన్నికలపై దృష్టే పెట్టలేదు. నామినేషన్ల దాఖలుకు ఈనెల 10 చివరి తేదీ. జనవరి 27న పోలింగ్. ఫామ్ హౌజ్‌లో వివిధ జిల్లాల నేతలతో వరుస భేటీలు అవుతున్న బీఆర్ఎస్ అధినేత కే చంద్రశేఖరరావు ఎమ్మెల్సీ ఎన్నికలపై మాత్రం నోరెత్తట్లేదు. ఆపార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీపై సైలెంట్‌గానే ఉన్నారు. ఆపార్టీలోని మరో నేత తన్నీరు హరీశ్‌రావు కూడా ట్విట్టర్ వేదికగా కాంగ్రెస్‌ను టార్గెట్ చేస్తున్నారే తప్ప, ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో తాము ఉన్నామో...లేదో స్పష్టత ఇవ్వట్లేదు. ఉద్యమపార్టీగా ఆవిర్భవించి, స్వరాష్ట్రాన్ని మేమే తెచ్చాం అని భుజాలు తడుముకుని, పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ అధినాయకత్వం ఇప్పుడు ఎందుకు ఇలా మౌనంగా ఉందనే ప్రశ్న అందరి మెదళ్లను తొలుస్తుంది. మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వామపక్షాల మద్దతుతో వై అశోక్‌కుమార్ పోటీచేస్తున్నారు. కాంగ్రెస్ ఇక్కడి నుంచి పోటీ చేయట్లేదు. బీజేపీ తన అభ్యర్థిని బరిలోఉంచింది. ఇక్కడి నుంచే పట్టభద్రుల నియోజకవర్గానికి కూడా ఎన్నికలు జరుగుతున్నాయి. ఇక్కడి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా నరేందర్‌రెడ్డి పోటీచేస్తున్నారు. వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి ప్రస్తుత ఎమ్మెల్సీ ఏ నర్సిరెడ్డి వామపక్షాలు, ఉపాధ్యాయ సంఘాల మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తున్నారు. బీజేపీ అభ్యర్థి బరిలో ఉన్నారు. కానీ ఈ మూడు నియోజకవర్గాల నుంచి బీఆర్ఎస్ తన ...13లో



తాజాగా సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ కేటీఆర్ అరెస్టుపై తమకు తొందరేం లేదని వ్యాఖ్యానించారు. అంటే పరోక్షంగా బీఆర్ఎస్, బీజేపీ పొత్తును ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేసినట్టు తెలుస్తున్నది. అయితే బీఆర్ఎస్ ఎక్కడా తాము బీజేపీతో కొనసాగుతామని చెప్పిన దాఖలాలు లేవు. మొన్నటికి మొన్న కేంద్ర బడ్జెట్‌పై ఆపార్టీ నేతలు ఘాటుగానే స్పందించారు. రాజకీయంగా ప్రజల్ని గందరగోళంలోకి నెట్టేందుకే అప్పుడప్పుడు బీఆర్ఎస్ నేతలు ఈ తరహా విమర్శలు చేస్తుంటారని కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం చెప్పుకొస్తున్నది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆపార్టీ కేడర్ బీజేపీకి సహకరించేలా అంతర్గత ఒప్పందం జరిగిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాంటిదేం లేదని నిరూపించుకోవాల్సిన బాధ్యత గులాబీ బాస్‌పైనే ఉంది. ఏం చేస్తారో చూద్దాం!!



మాట్లాడుతున్న డాక్టర్ కె.హేమలత

కార్పొరేట్ల దెబ్బకు రిటైల్ మార్కెట్లు కుదేలు

అదాని, అంబానీల ప్రవేశంతో రోడ్డున పడుతున్న చిరు వ్యాపారులు

మత్స్య రంగంపై కేంద్ర ప్రభుత్వ వివక్ష 13లో

దేశ వ్యాప్తంగా ఒకే సంక్షేమ విధానం అమలు చేయాలి : సీఐటీయూ జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ కె.హేమలత

ఘనంగా ప్రారంభమైన మత్స్య మహిళల జాతీయ సదస్సు

రాష్ట్రాన్ని ఆర్థికంగా ఆదుకోండి

కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు డిప్యూటీ సీఎం భట్టి విజ్ఞప్తి


కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో డిప్యూటీ సీఎం భట్టి తదితరులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి వివిధ అంశాల్లో రావాల్సిన ఆర్థిక వనరులను విడుదల చేయాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కోరారు. ఈ మేరకు శనివారం ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఆయా అంశాలకు సంబంధించి రాసిన లేఖలను ఆమెకు అందజేశారు. వివిధ కార్పొరేషన్ల (ఎస్‌పీవీ) రుణ పునర్వ్యవస్థీకరణ కోసం ఆర్థిక సంస్థలకు మార్గదర్శకాలు జారీ చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించాల్సిన రూ. 4,08,48,54,461 చెల్లింపును ...13లో

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

శాసనసభలో బిల్లు ప్రవేశ పెట్టాలి

కులగణన, ఎస్సీవర్గీకరణను సమర్థిస్తున్నాం

మతోన్మాదం, ఆర్థిక అసమానతలపై పోరాటం

తెలంగాణకు కేంద్ర బడ్జెట్‌లో వివక్ష

పేదలకు కోత...కార్పొరేట్లకు మేత

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రేపు మహాధర్నా

నవతెలంగాణ కార్యాలయ సందర్శనలో సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ


సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జన్‌వెస్లీకి స్వాగతం పలుకుతున్న నవతెలంగాణ సీజీఎం ప్రభాకర్, ఇన్‌చార్జి ఎడిటర్ రమేష్, మేనేజర్లు, బోర్డు సభ్యులు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. అందుకు శాసనసభలో బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదించాలని కోరారు. బీసీల జనాభా లెక్కల్లో తేడాలుంటే సవరించాలని సూచించారు. సాకుగా చూపించి బీసీల రిజర్వేషన్ల అమలు ఆపకూడదని విజ్ఞప్తి చేశారు. కులగణన, ఎస్సీ వర్గీకరణను సీపీఐ(ఎం) సమర్థిస్తున్నదని స్పష్టం చేశారు. దళిత సామాజికవర్గం సంఘటితంగా పోరాడి తమ హక్కులు సాధించుకోవాలని ...3లో

హంతకులకు హిందూత్వ శక్తుల సన్మానం

'హిందూ పులులు' అంటూ బ్యానర్లు



బెంగళూరు : పాత్రికేయురాలు గౌరీ లంకేష్, హేతువాది ఎంఎం కల్బుర్గీ హత్య కేసులో ప్రధాన నిందితులైన అమిత్ బద్దీ, గణేష్ మిస్కిన్‌లను హిందూత్వ ...13లో

సీఎం గారూ..నాటి హామీలను నెరవేర్చండి

ప్రతిపక్షంలో ఒకతీరు..అధికారంలోకి రాగానే మరోతీరు

మల్లన్నసాగర్‌లో 10 శాతం పెండింగ్ సమస్యలు పరిష్కరించండి

కాళేశ్వరంతో ప్రయోజనం లేదని.. దానిపైనే ఆధారపడుతున్నారు

నిర్వాసితుల పక్షాన సీఎం రేవంత్ రెడ్డికి హరీశ్‌రావు లేఖ



వివరాలు 13లో

కొత్త రేషన్ కార్డు దరఖాస్తులపై

గందరగోళం

- ఉత్తర్వులే ఇవ్వలేదు : పౌరసరఫరాల శాఖ
- నిలిపివేత అవాస్తవం : రాష్ట్ర ఎన్నికల సంఘం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కొత్త రేషన్ కార్డులకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణపై గందరగోళం నెలకొంది. కొత్త కార్డుల కోసం ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని ఉత్తర్వులే ఇవ్వలేదనే పౌరసరఫరాల శాఖ అంటుండగా, రేషన్ కార్డుల ప్రక్రియను నిలివేయాలంటూ తాము ఆదేశాలిచ్చామని వస్తున్న వార్తలు అవాస్తవమని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం పేర్కొంది. శనివారం ఉదయం నుంచి ప్రజలు మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తులు చేసేందుకు ప్రయత్నించారు. అక్కడ దరఖాస్తులు స్వీకరించకపోవడంతో గందరగోళం తలెత్తింది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా ఎన్నికల కమిషన్ దరఖాస్తుల స్వీకరణను నిలిపివేసిందని ప్రచారం రావడంతో ఎన్నికల కమిషన్, పౌరసరఫరాల శాఖలు స్పందించాయి. నిలిపి వేయాలని తాము ఉత్తర్వులు ఇవ్వలేదని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి స్పష్టం చేశారు. కాగా మీ సేవ కేంద్రాల్లో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించడం లేదనీ, మార్పులు, చేర్పులకే అవకాశం ఇస్తున్నామని పౌరసరఫరాల శాఖ కమిషనర్ చౌహాన్ తెలిపారు.

11న హైదరాబాద్‌లో పెన్షనర్ల ధర్నా

- టాప్ర రాష్ట్ర అధ్యక్షులు పి నారాయణరెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఈపీఎస్ పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 11న హైదరాబాద్‌లోని బర్కత్‌పుర ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ (పీఎఫ్) కార్యాలయం వద్ద ధర్నా చేయనున్నట్టు తెలంగాణ ఆల్ పెన్షనర్లు, రిటైర్డ్ పర్సన్ల అసోసియేషన్ (టాప్ర) రాష్ట్ర అధ్యక్షులు పోతుల నారాయణరెడ్డి చెప్పారు. శనివారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈపీఎస్ పెన్షనర్ల సమస్యల పరిష్కారం విషయంలో కేంద్ర ప్రభుత్వ సాచివేత వైఖరిని అవలంభిస్తున్నదని విమర్శించారు. ప్రధాని మోడీ, కేంద్ర ఆర్థిక, కార్మిక శాఖ మంత్రులు, అధికారులకు ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదన్నారు. పెన్షన్ మంజూరు విషయంలో సంస్కరణలు చేయకపోవడం వల్ల చాలా మంది పెన్షనర్లు నెలకు రూ.వెయ్యి మాత్రమే పెన్షన్ తీసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వృద్ధాప్య పెన్షన్ రూ.నాలుగు వేలు వస్తున్నదని గుర్తు చేశారు. 30 నుంచి 35 ఏండ్లపాటు ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసి దేశాభివృద్ధికి కృషి ఉద్యోగ విరమణ పొందిన వారికి నెలకు రూ.వెయ్యి మాత్రమే పెన్షన్ ఇవ్వడం సరైంది కాదన్నారు. ఈపీఎస్ పెన్షన్‌ను సవరించాలని డిమాండ్ చేశారు. టాప్ర ప్రధాన కార్యదర్శి పి కృష్ణమూర్తి మాట్లాడుతూ ఈపీఎస్ పెన్షనర్లకు కరువుభత్యంతో కూడిన కనీస పెన్షన్ రూ.తొమ్మిది వేలు చెల్లించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఇస్తున్నట్టుగా ఉద్యోగ విరమణకు చివరి నెల వేతనంలో సగాన్ని పెన్షన్‌గా నిర్ణయించాలని సూచించారు. ఈనెల 11న హైదరాబాద్‌లోని బర్కత్‌పుర ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను విజయవంతం చేయాలని టాప్ర కన్వీనర్ ఎస్ బ్రహ్మచారి కోరారు. ఈ కార్యక్రమంలో టాప్ర నాయకులు ఎం నరహరి, ఎం కృష్ణారావు, బి రామారావు, వి చెన్నకేశవులు, పి దయానందరెడ్డి, పి మోహన్‌కృష్ణ, జీఆర్ విజయకుమార్, కె మాణిక్యాలరావు, జి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

OMEGA AG-SEEDS (PUNJAB) LIMITED

Sy.No.115, Brig Sayeed Road, Hanumanji Colony, Bowenpally, Hyderabad, Secunderabad, Telangana, India, 500009.
CIN: L01119TG1992PLC082816

STATEMENT OF UNAUDITED FINANCIAL RESULT (STADALONE) FOR THE QUARTER AND NINE MONTHS ENDED 31ST DECEMBER, 2024.

The board of Directors of the Company, at the meeting held on **08-02-2025**, approved the unaudited financial results of the company for the **quarter and nine months ended December 31, 2024.**
The Financial result along with the limited review report have been posted on the company website at **www.omegaagseeds.co.in** and can be accessed by scanning the QR code.

For and on behalf of OMEGA AG SEEDS PUNJAB LIMITED
Sd/-
Sadhanala Venkata Rao
Director
DIN: 02906370

Date: 08.02.2025
Place: Hyderabad

Note: The above intimation is in accordance with Regulation 33 of the Securities and Exchange Board of India (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015.

USHAKIRAN FINANCE LIMITED

CIN:L65923TG1986PLC006294
Regd.Office: 405, Raghava Ratna Towers, Chirag Ali Lane, Hyderabad - 500001. Tel No.: 040 - 23201073
Website:www.uflfinance.com, Email:ushakiranfinance@yahoo.co.in

31 డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ. లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన తొమ్మిది నెల		ముగిసిన సంవత్సరం
		31.12.2024 (ఆడిట్‌చేయనివి)	30.09.2024 (ఆడిట్‌చేయనివి)	31.12.2023 (ఆడిట్‌చేయనివి)	31.12.2024 (ఆడిట్‌చేయనివి)	31.12.2023 (ఆడిట్‌చేయనివి)	31.03.2024 (ఆడిట్‌చేసినవి)
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	5.75	37.27	12.82	55.30	40.01	45.91
2	కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (పన్ను & మినహాయింపుగల ఐటంలకు ముందు)	(4.77)	33.12	7.32	36.49	19.80	18.58
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	(4.77)	33.12	7.32	36.49	19.80	18.58
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	(4.90)	26.86	6.37	29.92	8.84	8.16
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంబైనింగ్ లాభం/(నష్టం) (పన్నుతరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం(పన్ను తరువాత)	(124.45)	(31.97)	241.96	12.80	573.05	705.13
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ వాటాకు రూ.10/- చొప్పున)	254.45	254.45	254.45	254.45	254.45	254.45
7	ఇతర ఈక్విటీ (రివాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి)	-	-	-	-	-	1594.97
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ. 10/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) బేసిక్ మరియు డైల్యూటెడ్ (రూ.)	(0.19)	1.06	0.25	1.18	0.35	0.32

గమనికలు:
1) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద బీఎస్ఇ లిమిటెడ్‌తో దాఖలుచేయబడిన 31.12.2024తో ముగిసిన త్రైమాసికం & తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. ముగిసిన త్రైమాసికం & తొమ్మిది నెలలకు ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్: (www.bseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్: (www.uflfinance.com) నందు లభిస్తాయి.
2) పైన పేర్కొన్న ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి & సిఫారసు చేయబడినవి మరియు 08.02.2025న నిర్వహించిన వారి సంబంధిత సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి మరియు రికార్డుపై తీసుకోబడినవి.

బోర్డు ఉత్తర్వుల మేరకు
For USHAKIRAN FINANCE LIMITED
Sd/-
(T.R.SEKHAR)
DIRECTOR
DIN:02943146

Place : Hyderabad
Date : 08-02-2025

VENMAX DRUGS AND PHARMACEUTICALS LIMITED

Sy.No.115, Brig Sayeed Road, Hanumanji Colony, Bowenpally, Hyderabad, Secunderabad, Telangana, India, 500009.
CIN: L24230TG1988PLC009102

STATEMENT OF UNAUDITED FINANCIAL RESULT (STADALONE) FOR THE QUARTER AND NINE MONTHS ENDED 31ST DECEMBER, 2024.

The board of Directors of the Company, at the meeting held on **08-02-2025**, approved the unaudited financial results of the company for the **quarter and nine months ended December 31, 2024.**
The Financial result along with the limited review report have been posted on the company website at **www.venmaxdrugs.com** and can be accessed by scanning the QR code.

For and on behalf Venmax Drugs Pharmaceutical Limited
Sd/-
Dasi Reddy Rakesh
Director
DIN: 07112785

Date: 08.02.2025
Place: Hyderabad

Note: The above intimation is in accordance with Regulation 33 of the Securities and Exchange Board of India (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015.

AMARA RAJA ENERGY & MOBILITY LTD
Registered Office :KARAKAMBADI, TIRUPATI Andhra Pradesh 517520
Corporate Operation Office: TERMINAL A, 1-18/AMR/NR, Nanakramguda, Gachibowli, Hyderabad – 500032

NOTICE OF LOSS OF SHARE CERTIFICATE

I Nageswara Rao Samayamantula S/O Butchi Raju Samayamantula aged - 70 years Residing H.No: 29-1379/1/6 Road No:11, East Kakatiya Nagar Neredmet Tirumalgiri Ramakrishna Puram, Hyderabad 500056, the registered share holder(s) of the under mentioned shares held in the above said company, hereby give notice that the share certificate(s)in respect of the said shares have been lost and I have applied to the Company for issue of Duplicate Share Certificate(s). Any Person having claim in respect of the said shares should lodge such claims with the Company at its above referred address within 15 days from the date, else the Company will proceed to issue duplicate certificate (s) and no further claim will be entertained by the Company thereafter

Folio No.	Certificate No	Distinctive Nos.		No of Shares
		FROM	TO	
00034165	25710	5236501	5236600	100
00034165	1204	14505406	14505905	500
00034165	3030	69757299	69757548	250
00034165	646	3185781	3187280	1500

Date : 09-02-2025
Place: Hyderabad
NAGESWARA RAO SAMAYAMANTULA
SHARE HOLDER NAME

VAMA INDUSTRIES LIMITED

CIN: L72200TG1985PLC041126
Regd. Off. Ground Floor, 8-2-248/1/7/78/12, 13, Block-A, Lakshmi Towers, Nagarjuna Hills, Punjagutta, Hyderabad - 500082
Phone No. +91-40-6684 5534, Fax No. +91-40-2335 5821
Email id: cs@vamaind.com, website: www.vamaind.com

31 డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయని కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ. లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన తొమ్మిది నెలలకు		ముగిసిన సంవత్సరం
		31.12.2024 ఆడిట్‌చేయనివి	30.09.2024 ఆడిట్‌చేయనివి	31.12.2023 ఆడిట్‌చేయనివి	31.12.2024 ఆడిట్‌చేయనివి	31.12.2023 ఆడిట్‌చేయనివి	31.03.2024 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	5,542.48	321.02	201.39	5,993.54	452.01	568.41
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	79.91	8.04	(0.17)	113.06	(127.41)	(518.49)
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	79.91	8.04	(0.17)	113.06	(127.41)	(359.37)
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	79.91	8.04	0.15	113.06	(127.09)	(378.38)
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంబైనింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	79.91	8.04	0.15	113.06	(127.09)	(374.17)
6	ఈక్విటీ వాటా మూలధనం	1,050.80	1,050.80	1,050.80	1,050.80	1050.8	1,050.80
7	వాటా ఒక్కింటికి రాబడి (రూ.2/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) బేసిక్:	0.15	0.02	0.00	0.22	(0.24)	(0.71)
	డైల్యూటెడ్ :	0.15	0.02	0.00	0.22	(0.24)	(0.71)

గమనికలు:
1) కంపెనీ యొక్క సంగ్రహించబడిన ఆడిట్‌చేయని స్టాండ్‌లోన్ ఆర్థిక ఫలితాలు దిగువ విధంగా ఉన్నాయి. (రూ. లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం			ముగిసిన తొమ్మిది నెలలకు		ముగిసిన సంవత్సరం
		31.12.2024 ఆడిట్‌చేయనివి	30.09.2024 ఆడిట్‌చేయనివి	31.12.2023 ఆడిట్‌చేయనివి	31.12.2024 ఆడిట్‌చేయనివి	31.12.2023 ఆడిట్‌చేయనివి	31.03.2024 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	5,542.48	321.02	189.40	5,984.04	415.89	521.12
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం)(పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	82.57	8.49	2.07	128.78	(68.94)	(452.38)
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	82.57	8.49	2.07	128.78	(68.94)	(293.26)
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకునికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	82.57	8.49	2.39	128.78	(68.62)	(312.27)
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంబైనింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	82.57	8.49	2.39	128.78	(68.62)	(308.06)

2) ఆర్థిక ఫలితాలు బోర్డు యొక్క ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి & సిఫారసు చేయబడినవి మరియు 08 ఫిబ్రవరి, 2025న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.
3) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్స్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజితో దాఖలుచేసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ నివేదిక పై విధంగా వాస్తుది. త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు: www. vamaind.com పై మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్: www.bseindia.com పై అందుబాటులో వుంటాయి.

For Vama Industries Limited
సం/-
వి.అచ్యుత రామ రాజు
మేనేజింగ్ డైరెక్టర్, DIN: 00997493

తేది: 08-02-2025
ప్రదేశం: హైదరాబాద్

ఢిల్లీలో బీజేపీ గెలుపు ఫాసిస్టు శక్తులకు ఊతం : మాస్‌లైన్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలవడం ఫాసిస్టు శక్తులకు ఊతమని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ అభిప్రాయపడింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. దేశంలో మధ్యతరగతి, ఉద్యోగులు ఫాసిస్టు శక్తుల సెంటిమెంటు, తప్పుడు వాగ్దానాలు, అబద్ధపు ప్రచారాన్ని దేశ, విదేశీ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధానాలను అర్థం చేసుకోవడంలో లోపం జరుగుతున్నదని తెలిపారు. ఫాసిస్టు శక్తుల్లో దేశభక్తి ఉందని భ్రమపడుతున్నారని పేర్కొన్నారు. ఈ ఫలితాలు ఇండియా కూటమికి కనువిప్పు కలగాలని కోరారు. ప్రజాస్వామికవాదులు, దేశభక్తి ఉన్నవారు ఫాసిస్టు శక్తుల పట్ల మరింత జాగ్రత్తతో ఉండాలనీ, ప్రజల్లో చైతన్యం పెంపొందించాలని సూచించారు.

రామయ్యను దర్శించుకున్న త్రిదండి చిన్న జీయర్‌స్వామి

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామిని శనివారం దర్శించుకున్నారు. శ్రీవిష్ణు సహస్రనామ స్తోత్ర పారాయణ మహోత్సవ కార్యక్రమం నిమిత్తం భద్రాచల పర్యటనకు వచ్చిన జీయర్ స్వామి ఉదయం 10 గంటలకు సీతారామచంద్రస్వామి ఆలయానికి చేరుకున్నారు. ఆయనకి దేవస్థాన సిబ్బంది ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. మూలమూర్తుల ముందు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నిత్య కల్యాణ మండపం ఆవరణలో ఉత్సవమూర్తుల నిత్య కల్యాణ మహోత్సవాన్ని త్రిదండి చిన్న జీయర్ స్వామి పర్యవేక్షణలో జరిపారు. స్వామివారి నిత్య కల్యాణ మహోత్సవ ప్రత్యేకతను సందర్శకులకు జీయర్ స్వామి బోధించారు.

MIPCO SEAMLESS RINGS (GUJARAT) LIMITED

Sy.No.115, Brig Sayeed Road, Hanumanji Colony, Bowenpally, Hyderabad, Secunderabad, Telangana, India, 500009.
CIN: L72900TS1980PLC186305

STATEMENT OF UNAUDITED FINANCIAL RESULT (STADALONE) FOR THE QUARTER AND NINE MONTHS ENDED 31ST DECEMBER, 2024.

The board of Directors of the Company, at the meeting held on **08-02-2025**, approved the unaudited financial results of the company for the **quarter and nine months ended December 31, 2024.**
The Financial result along with the limited review report have been posted on the company website at **www.mipcoseamless.com** and can be accessed by scanning the QR code.

For and on behalf of MIPCO SEAMLESS RINGS (GUJARAT) LIMITED
Sd/-
Sadhanala Venkata Rao
Director
DIN: 02906370

Date: 08.02.2025
Place: Hyderabad

Note: The above intimation is in accordance with Regulation 33 of the Securities and Exchange Board of India (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015.

pnb Housing Finance Limited

కార్పొరేట్ కార్యాలయం : 9వ ఫ్లోర్, అంత్రిక్ష భవన్, 22, కెజి మార్గ్, న్యూఢిల్లీ-110001.
PHONES : 011-23357171, 23357172, 23705414 WEBSITE:-www.pnbhousing.com
బి.ఓ. హైదరాబాద్: 4వ అంతస్తు, పర్ల్ డెవలప్‌మెంట్ షోరూమ్ పైన, రోడ్ నెం.2, బంజారా హిల్స్, హైదరాబాద్-500034

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

[illegible]

రుణ ఖాతా నెంబరు	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/హామీదారు	డిమాండ్ నోటీసు తేది	బాకీపడిన మొత్తం	స్వాధీనంలోకి తీసుకున్నతేది	తనఖాపెట్టిన ఆస్తి వివరాలు
NHL/HYDL/0119/642461 బి.ఓ.: హైదరాబాద్	శ్రీ.బి.సంతోష్ కుమార్, తండ్రి బి సీతంగెశ్వర్, డి.నెం.13 9 78, పాండురంగ నగర్, మోతీనగర్, సనత్ నగర్, బాలానగర్, హైదరాబాద్, తెలంగాణ-500018. ఇక్కడ కూడా: [illegible] 303, [illegible] కొండాపూర్, హైదరాబాద్, తెలంగాణ-500032. శ్రీమతి [illegible] ప్రియాంక, భర్త బి.సంతోష్ కుమార్, డి.నెం.13 9 78, పాండురంగ నగర్, మోతీనగర్, సనత్‌నగర్, బాలానగర్, హైదరాబాద్, తెలంగాణ-500018. [illegible] ఫ్లాట్ నెం.206, 2వ అంతస్తు, ఇ.నెం.7/1/201, 203,205, [illegible], అమీర్‌పేట్, హైదరాబాద్, తెలంగాణ-500018.	13-11-24	13.11.2024 నాటికి బెట్ మొత్తం బకాయి రూ. 83,64,484.20/- [illegible]	04.02.25 లాంఛనప్రాయ స్వాధీనతా	[illegible]

ప్రదేశం: హైదరాబాద్, తేది: 10-02-2025
అధీకృత అధికారి, పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

SURYALATA SPINNING MILLS LIMITED

Regd. Office : Surya Towers, 1St Floor,105, Sardar Patel Road,Secunderabad - 500 003.
CIN: L18100TG1983PLC003962 - GSTIN : 36AADCS0823M1ZA
Tel 040-27774200,27819908/09 , Fax: 040-27846859, Email- mail@suryalata.com , website : www.suryalata.com

30 డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ. లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	స్టాండ్‌అలోన్						కన్సాలిడేటెడ్					
		ముగిసిన త్రైమాసికం			ముగిసిన 9 నెలలకు		ముగిసిన సంవత్సరం	ముగిసిన త్రైమాసికం			ముగిసిన 9 నెలలకు		ముగిసిన సంవత్సరం
		31.12.2024 ఆడిట్‌చేయనివి	30.09.2024 ఆడిట్‌చేయనివి	31.12.2023 ఆడిట్‌చేయనివి	31.12.2024 ఆడిట్‌చేయనివి	31.12.2023 ఆడిట్‌చేయనివి	31.03.2024 ఆడిట్‌చేసినవి	31.12.2024 ఆడిట్‌చేయనివి	30.09.2024 ఆడిట్‌చేయనివి	31.12.2023 ఆడిట్‌చేయనివి	31.12.2024 ఆడిట్‌చేయనివి	31.12.2023 ఆడిట్‌చేయనివి	31.03.2024 ఆడిట్‌చేసినవి
1.	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	11,984	13,258	11,473	36,795	32,717	44,551	12,188	13,426	11,710	39,392	33,407	45,515
2.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	267	102	271	422	1,222	1,807	406	205	448	830	1,733	2,527
3.	పన్నుకు ముందు కాలవ్యవధికి నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	267	102	271	422	1,128	1,714	406	205	448	830	1,640	2,434
4.	పన్ను తరువాత కాలవ్యవధికి నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	200	76	203	316	844	1,193	335	169	369	705	1,324	1,865
5.	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధిలో కంబైనింగ్ లాభం(పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	200	76	203	316	844	1,226	335	169	369	705	1,324	1,898
6.	ఈక్విటీ వాటా మూలధనం	427	427	427	427	427	427	427	427	427	427	427	427
7.	గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీటులో చూపినట్లుగా రిజర్వులు(రివ్యాల్యుయేషన్ రిజర్వులు మినహాయించి)	-		-		-							
8.	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/-చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) బేసిక్ : (రూ.)	4.69	1.79	4.76	7.41	19.79	27.96	7.84	3.95	8.66	16.52	31.04	43.70
	డైల్యూటెడ్ : (రూ.)	4.69	1.79	4.76	7.41	19.79	27.96	7.84	3.95	8.66	16.52	31.04	43.70

గమనికలు: సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీతో దాఖలు చేయబడిన 31 డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలానికి కన్సాలిడేటెడ్ మరియు స్టాండ్‌అలోన్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక నమూనాకు పైపేర్కొన్నవి సారాంశం. 31 డిసెంబర్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలానికి కన్సాలిడేటెడ్ మరియు స్టాండ్‌అలోన్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజీలు అనగా బిఎస్ఇ వెబ్‌సైట్లు: (www.bseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్: www.suryalata.com పై అందుబాటులో ఉన్నాయి. ఈ సమాచారాన్ని దిగువ ఇచ్చిన క్యూఆర్ కోడ్ స్కాన్‌చేయుట ద్వారా కంపెనీ యొక్క వెబ్‌సైట్‌లో చూడవచ్చును.

బోర్డు తరపున & కొరకు
Suryalata Spinning Mills Limited
సం/-
విఠల్‌దాస్ అగర్వాల్
మేనేజింగ్ డైరెక్టర్
(DIN : 00012774)

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 7 ఫిబ్రవరి, 2025



ఢిల్లీలో కమలం

ఆప్, కాంగ్రెస్ మధ్య ఓట్ల చీలికతో విజయం


కేజ్రీవాల్, సిసోడియా సహా పలువురు నేతల ఓటమి

ఊరట ఇచ్చిన సీఎం అతిశి విజయం

న్యూఢిల్లీ : ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించింది. మొత్తం 70 స్థానాలున్న శాసనసభలో బీజేపీకి 48 సీట్లు రాగా అధికార ఆప్ 22 స్థానాలకే పరిమితమైంది. కాంగ్రెస్ వరుసగా మూడోసారి కూడా ఖాతా తెరవలేదు. అమ్‌ఆద్మీ పార్టీ అగ్రనేతలు అరవింద్ కేజ్రీవాల్ (న్యూఢిల్లీ), మనీష్ సిసోడియా (జంగ్‌పురా), సత్యేంద్ర జైన్ (షాకూర్ బస్తీ), సౌరబ్ భరద్వాజ్ (గ్రేటర్ కైలాస్) సహా పలువురు మంత్రులు పరాజయం పాలయ్యారు. విజయం సాధించిన ప్రముఖుల్లో పర్వేష్ సాహిబ్ సింగ్ వర్మ (బీజేపీ-న్యూఢిల్లీ), అతిషి (అమ్‌ఆద్మీ-కల్కాజీ), కైలాస్ గహ్లోట్ (బీజేపీ-బిజ్వాసన్), తర్వీందర్ సింగ్ మార్వా (బీజేపీ-జంగ్‌పురా) ఉన్నారు. రాజధానిలోని అన్ని ప్రాంతాల్లోనూ ఆప్ ఓటు బ్యాంకుకు గండిపడింది. న్యూఢిల్లీ, పశ్చిమ ఢిల్లీలో పార్టీ బాగా దెబ్బతిన్నది. అయితే పేదలు అధికంగా నివసించే స్థానాల్లో ఆప్ ఓటు బ్యాంక్ చెక్కు చెదరలేదు. ప్రాథమిక సమాచారం ప్రకారం ఆయా స్థానాల్లో ఆ పార్టీకి 48.5 శాతం ఓట్లు పడ్డాయి. మరోవైపు సంపన్నులు నివసించే నియోజకవర్గాల్లో బీజేపీ, దాని మిత్రపక్షాలకు 52.6 శాతం ఓట్లు పడడం గమనార్హం. మొత్తంగా చూస్తే బీజేపీ, దాని భాగస్వామ్య పార్టీలకు కలిపి 45.8 శాతం ఓట్లు పోలయ్యాయని తెలుస్తోంది. ఆప్‌కు ఏ ప్రాంతంలోనూ 50 శాతం ఓట్లు రాలేదు. మొత్తంగా ఆ పార్టీకి 43.8 శాతం ఓట్లు లభించాయి. 6.4 శాతం ఓట్లతో కాంగ్రెస్ మూడో స్థానానికి పరిమితమైనప్పటికీ ఆప్ పరాజయానికి దోహదపడింది. ఆప్, కాంగ్రెస్ కలిసి పోటీ చేస్తే ఫలితాలు వేరుగా ఉండేవని గణాంకాలు రుజువు చేస్తున్నాయి. ఉదాహరణకు రాజేందర్‌నగర్‌లో ఆప్‌కు 45,440, కాంగ్రెస్‌కు 4,015 ఓట్లు వచ్చాయి. ఈ రెండు పార్టీలు కలిస్తే అక్కడ బీజేపీని సునాయాసంగా ఓడించి ఉండేవి. ఛాతర్‌పూర్‌లో ఆప్‌కు 74,230, కాంగ్రెస్‌కు 6,601 ఓట్లు వచ్చాయి. అక్కడ కూడా ఈ రెండు పార్టీలు కలిసి బీజేపీని మట్టి కరిపించి ఉండేవి. సంగమ్ విహార్, కైలాష్, తిమర్‌పూర్ స్థానాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. బడ్లీ, నంగ్‌లాయ్ జాట్ స్థానాల్లో కాంగ్రెస్‌కు గణనీయంగా ఓట్లు పడ్డాయి. బండ్లీలో ఆప్‌కు 35,668, కాంగ్రెస్‌కు 31,130 ఓట్లు వచ్చాయి. నంగ్‌లాయ్ జాట్‌లో ఆప్‌కు 48,907, కాంగ్రెస్‌కు 31,918 ఓట్లు పోలయ్యాయి. రెండు పార్టీల మధ్య సయోధ్య కుదిరి ఉంటే ఇలాంటి స్థానాలన్నీ ఆప్ ఖాతాలోనే పడేవి. నరేలా, బిజ్వాసన్ వంటి స్థానాల్లో ఆప్, బీజేపీ మధ్య నువ్వా నేనా అనే రీతిలో పోటీ జరిగింది. ఆ స్థానాల్లో బీజేపీ స్వల్ప ఆధిక్యతలతో గట్టెక్కింది. అక్కడ కాంగ్రెస్‌కు లభించిన ఓట్లను కలుపుకుంటే ఆప్ తేలికగా విజయం సాధించేది. కాంగ్రెస్, ఆప్ కలిస్తే రాజేందర్ నగర్, చత్తాపూర్, సంగమ్ విహార్, గ్రేటర్ కైలాష్, నరేలా, తిమర్‌పూర్, బండ్లీ, నంగ్‌లాయ్ జాట్, మాదీపూర్, బిజ్వాసన్, న్యూఢిల్లీ, జంగ్‌పురా, కస్తూర్బా నగర్, మాల్వియా నగర్, మెహ్‌రౌలీ తిలోక్‌పురి వంటి ఖాతాలను గెలుచుకొని ఉండేవని పరిశీలకులు అభిప్రాయపడ్డారు. 1993లో చివరిసారిగా బీజేపీ ఢిల్లీని పాలించింది. ఆ తర్వాత ఆ పార్టీకి రాజధానిలో విజయం అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. మరోవైపు 2013లో తొలిసారి అధికారంలోకి వచ్చిన ఆప్ మొదటిసారి ఓటమి చవిచూసింది. 1998-2013 మధ్య ఓ వెలుగు వెలిగిన కాంగ్రెస్ పార్టీ ఉనికి ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. ఓట్ల శాతాన్ని కొంతమేర పెంచుకోవడం ఒక్కటే ఆ పార్టీకి కొంత ఊరట కలిగిస్తోంది.

ఢిల్లీలో ఓటమితో ఇప్పుడు ఆప్ కేవలం పంజాబ్‌లోనే అధికారంలో ఉంది. పార్టీని జాతీయ స్థాయిలో విస్తరించాలని ఆశించిన కేజ్రీవాల్ ప్రయత్నాలు ఇప్పట్లో ఫలించేలా లేవు. ఎనికల్లో ఆప్‌కు మద్దతు తెలిపిన తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీకి కూడా ఫలితాలు నిరాశను కలిగించాయి.

నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషిస్తాం : కేజ్రీవాల్



(మొదటి పేజీ తరువాయి)

ఆప్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని అన్నారు. అధికారం కోసం రాజకీయాల్లోకి రాలేదని, ప్రజలకు సేవ చేయడానికి వాటిని ఓ మాధ్యమంగా భావించామని కేజ్రీవాల్ ఓ వీడియో సందేశంలో తెలిపారు.

ఓట్ల లెక్కింపు ప్రారంభమైనప్పటి నుండీ కేజ్రీవాల్ వెనుకబడే ఉన్నారు. పోస్టల్ ఓట్లలో సైతం బీజేపీకే మెజారిటీ వచ్చింది. పర్వేజ్ గతంలో పార్లమెంట్ సభ్యుడిగా వ్యవహరించారు. పశ్చిమ ఢిల్లీ నుండి ఆయన రెండుసార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. 2020 ఎన్నికల్లో కేజ్రీవాల్‌కు 57,213 ఓట్లు రాగా బీజేపీ అభ్యర్థి నూపుర్ శర్మ 25,630 ఓట్లతో రెండో స్థానంలో నిలిచారు. 2013 ఎన్నికల్లో కేజ్రీవాల్‌కు 44,269 ఓట్లు రాగా కాంగ్రెస్ ప్రత్యర్థి, మాజీ ముఖ్యమంత్రి షీలా దీక్షిత్‌కు 18,405 ఓట్లు మాత్రమే వచ్చాయి.

కేజ్రీవాల్‌పై రిఫరెండమే : జైరాం రమేష్

ఢిల్లీ ఎన్నికల ఫలితాలు కేజ్రీవాల్, అమ్‌ఆద్మీపై రిఫరెండం మాత్రమేనని, అంతకుమించి మరేమీ కాదని కాంగ్రెస్ నేత జైరాం రమేష్ వ్యాఖ్యానించారు. కేజ్రీవాల్ మోసపూరిత విధానాలకు వ్యతిరేకంగా ప్రజలిచ్చిన తీర్పు అని చెప్పారు. కేజ్రీవాల్ హయాంలో జరిగిన అనేక కుంభకోణాలను కాంగ్రెస్ వెలుగులోకి తెచ్చిందని, ఆయన 12 సంవత్సరాల దుష్పరిపాలనపై ఓటర్లు ఇలా తీర్పు ఇచ్చారని అన్నారు. కాగా 1998 నుండి 2013 వరకూ ఢిల్లీలో ప్రభుత్వాన్ని నడిపిన కాంగ్రెస్ ఆ తర్వా త తన ప్రాభవాన్ని పూర్తిగా కోల్పోయింది. గత మూడు ఎన్నికల్లో కనీసం ఒక్క స్థానాన్ని సైతం గెలవలేక పోయింది. ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు వస్తాయని ఆశించామని, అయితే ఓట్ల శాతం పెరగడం ఊరట కలిగించిందని జైరాం రమేష్ అన్నారు. శాసనసభలో లేకపోయినా ఢిల్లీలో ఉనికిలోనే ఉంటామని చెప్పారు. 2030 ఎన్నికల్లో ఢిల్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

సిసోడియా ఓటమి

అమ్‌ఆద్మీ నేత మనీష్ సిసోడియా ఓటమిని అంగీకరించారు. జంగ్‌పూరా శాసనసభ స్థానంలో ఆయన బీజేపీ ప్రత్యర్థి తర్వీందర్ సింగ్ మార్వా చేతిలో ఓటమి పాలయ్యారు. ఓటమి చెందినా నియోజకవర్గ అభివృద్ధికి కృషి కొనసాగిస్తానని ఆయన చెప్పారు. సిసోడియా పట్‌పర్‌గంజ్ స్థానంలో 2013, 2015, 2020 ఎన్నికల్లో విజయం సాధించారు. అయితే ఆయన తాజా ఎన్నికల్లో జంగ్‌పురా నుండి పోటీ చేశారు. తర్వీందర్ సింగ్ మార్వాకు 38,859 ఓట్లు రాగా సిసోడియాకు 38,184 ఓట్లు వచ్చాయి. తర్వీందర్ 2022లో కాంగ్రెస్ నుండి బీజేపీలో చేరారు. ఆయన 1998, 2003, 2008లో శాసనసభ సభ్యుడిగా వ్యవహరించారు.

కల్కాజీని నిలుపుకున్న అతిషి


ఓ వైపు పార్టీ అగ్రనేతలందరూ మట్టికరుస్తుంటే ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి మాత్రం దక్షిణ ఢిల్లీలోని కల్కాజి స్థానాన్ని నిలబెట్టుకున్నారు. ఆమె తన ప్రత్యర్థులైన బీజేపీ మాజీ ఎంపీ రమేష్ బిధూరీ, కాంగ్రెస్ అభ్యర్థి అల్కా లంబాను ఓడించారు. అతిషి, బిధూరీ మధ్య చివరి రౌండ్ వరకూ హోరాహోరీ పోరు సాగింది. గెలుపు కోసం బిధూరీ అన్ని ప్రయత్నాలు చేశారు. మరోవైపు అల్కా లంబా ప్రతిపక్ష ఓట్లను చీల్చి, ఆప్ విజయావకాశాలను దెబ్బతీస్తారని పలువురు భావించారు. ముఖ్య మంత్రిగా ఉన్న అతిషి ఇతర నియోజకవర్గాల్లో కూడా పార్టీ అభ్యర్థుల తరపున ప్రచారం చేయాల్సి రావడంతో కల్కాజిపై పెద్దగా దృష్టి సారించలేకపోయారు. అయినప్పటికీ విజయం ఆమెనే వరించింది. అతిషికి 52,154 ఓట్లు రాగా బిధూరీకి 48,633 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి అల్కా లంబా 4,392 ఓట్లకే పరిమితమయ్యారు.

ఆ ముగ్గురికీ పరాజయమే

అవినీతి ఆరోపణలపై అరెస్టయిన అమ్‌ఆద్మీ పార్టీ సీనియర్ నేతలు ముగ్గురూ అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం పాలయ్యారు. అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, సత్యేంద్ర జైన్...వీరు ముగ్గురూ కారాగారవాసాన్ని అనుభవించిన వారే. రాజకీయ ఒత్తిళ్ల మధ్య న్యాయ పోరాటాలు సాగించినప్పటికీ వీరిలో ఏ ఒక్కరూ ఢిల్లీ శాసనసభలో ప్రవేశించలేకపోయారు. ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధిస్తానని కలలు కన్న కేజ్రీవాల్‌కు నిరాశే ఎదురైంది. ప్రజల తీర్పు పొందిన తర్వాతే తిరిగి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతానని అంటూ ఆయన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. కానీ తాజా ఎన్నికల్లో ఆయన 4,089 ఓట్ల తేడాతో ఓటమి చవిచూశారు. మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన కేజ్రీవాల్‌కు గత సంవత్సరం సెప్టెంబర్‌లో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసింది. జైలు నుండి విడుదలై విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించినప్పటికీ ఆయన ఓటర్లను ఆకట్టుకోలేకపోయారు. ముఖ్యంగా యమునా నది కాలుష్యం, మహిళల భద్రత, మౌలిక సదుపాయాల కల్పనపై బీజేపీ సంధించిన విమర్శలు ఆయన్ని ఇబ్బంది పెట్టాయి. ఇక ఆప్ సీనియర్ నేత, ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా కూడా ఓటమి చవిచూడాల్సి వచ్చింది. మద్యం కుంభకోణం, మనీ లాండరింగ్ ఆరోపణలపై సిసోడియాను 2023లో అరెస్ట్ చేశారు. సంవత్సర కాలానికి పైగా జైలులో గడిపిన సిసోడియా గత ఆగస్టులో బెయిల్‌పై విడుదలయ్యారు. ఆప్ కంచుకోట అయిన జంగ్‌పురాలో సిసోడియా ఓటమి చెందడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది.మనీ లాండరింగ్ కేసులో 2022లో అరెస్టయిన సత్యేంద్ర జైన్‌ను కూడా ఓటర్లు తిరస్కరించారు. షాకూర్ బస్తీ స్థానంలో ఆయన బీజేపీ అభ్యర్థి కర్నైల్ సింగ్ చేతిలో ఓటమి పాలయ్యారు. అవినీతి, మనీ లాండరింగ్ ఆరోపణలు ఆయన విజయావకాశాలను దెబ్బతీశాయి. ఢిల్లీ ప్రభుత్వ మద్యం పాలసీలో జరిగిన అవకతవకలు, అవినీతికి సంబంధించి జరుగుతున్న విచారణలో భాగంగా ఈ ముగ్గురు నేతలు అరెస్టయ్యారు. కేజ్రీవాల్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గత మార్చిలో అరెస్ట్ చేసింది. జూన్‌లో సీబీఐ అదుపులోకి తీసుకుంది. సిసోడియాను కూడా సీబీఐ, ఈడీలు 2023లో అరెస్ట్ చేశాయి. దీర్ఘకాల న్యాయ పోరాటం అనంతరం ఈ ముగ్గురికీ బెయిల్ లభించింది. అయితే కీలక నేతలు జైలులో ఎక్కువ కాలం గడపాల్సి రావడంతో ఆప్ చుక్కాని లేని నావలా తయారైంది. ఏదేమైనా కేజ్రీవాల్, సిసోడియా, సత్యేంద్ర జైన్ ఓటమి ఆప్‌కు గట్టి ఎదురు దెబ్బ అని చెప్పవచ్చు.

ప్రజోపయోగంలేని రాజకీయ బడ్జెట్

బీవీ రాఘవులు



(మొదటి పేజీ తరువాయి)

2025-26పై విశ్లేషణ' అంశంపై శుక్రవారం జరిగిన వెబినార్‌లో ఆయన మాట్లాడారు. ఆదాయపన్ను రాయితీల పేరుతో మధ్యతరగతి ప్రజలను మోసగించి, ప్రభావితం చేశారనీ, దాన్ని బీహార్, మహారాష్ట్ర ఎన్నికల్లో కూడా వినియోగించుకోవాలని చూస్తున్నారని చెప్పారు. బడ్జెట్‌లో చేసిన కేటాయింపులను నిజంగా ఖర్చు చేస్తారా? లేదా? అని సందేహాలు ఉన్నాయన్నారు. గత బడ్జెట్లలో కేటాయింపులకు, వ్యయానికి మధ్య 15 శాతం నుంచి 25 శాతం కోతలు విధించారనీ, ఇది ఆనవాయితీగా మారిందని ఉదహరించారు. ప్రస్తుత ధరలను పరిగణనలోకి తీసుకుని, బడ్జెట్ అంకెల్ని బేరీజు వేయాలనీ, కానీ ఆ విధంగా జరగలేదన్నారు. బడ్జెట్ వర్గ స్వభావాన్ని అర్థం చేసుకోవాలనీ, ద్రవ్యలోటును నియంత్రించేందుకు కత్తిరింపులు చేశారని అన్నారు. మధ్యతరగతికి ఆదాయపన్ను మినహాయింపులు ఇచ్చామని ప్రచారం చేశారనీ, దేశ జనాభాతో పోలిస్తే, ఆదాయపన్ను ఫైల్ చేసేవారు, కట్టేవారు చాలా తక్కువనీ, అలాంటప్పుడు ఈ రాయితీలు ఎవరికి వెళున్నాయో అర్థం చేసుకోవాలని చెప్పారు. సంస్కరణల నియంత్రణ పేరుతో అన్నిరంగాల్లోకి ప్రయివేటును ఆహ్వానిస్తున్నారనీ, ప్రభుత్వరంగాన్ని అమ్ముకొని వచ్చిన సొమ్మును ఆదాయంగా చూపుతున్నారని విమర్శించారు. ఇది వందశాతం క్రోనీ పెట్టుబడిదారులకు హుషారైన బడ్జెట్ అనీ, అంకెల్లో ఈ ప్రభావం కనిపించకున్నా, విధానాలు దానికి అనుగుణంగానే ఉన్నాయని వివరించారు. ప్రజల కొనుగోలు శక్తి అంతర్జాతీయ పరిస్థితుల ద్వారా పెరిగే అవకాశాలు లేవనీ, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆర్థికమాంద్యం, ట్రంప్ విధాన నిర్ణయాలు దీన్ని ధృవీకరిస్తున్నాయని విశ్లేషించారు. ఎగుమతులపై ఆశలు లేవనీ, కేంద్ర ప్రభుత్వం రూ.లక్షకోట్ల ఆదాయం కోల్పోయి, ప్రజల చేతిలోకి డబ్బు ఇచ్చామని ఆర్థికమంత్రి చెప్పడం సత్యదూరమని తెలిపారు. వ్యవసాయ కార్మికులు, చిన్న సన్నకారు రైతులు, చిరుద్యోగుల చేతిలోకి డబ్బు వస్తే కొనుగోళ్లు పెరుగుతాయనీ, కానీ ఆ దిశగా ఎలాంటి ప్రయత్నాలను కేంద్ర ప్రభుత్వం చేయలేదన్నారు. పారిశ్రామికీకరణ జరిగి, కొత్త ప్రాజెక్టులు వస్తే ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందనీ, నిజవేతనాలు పెరగకుండా అదెలా సాధ్యమౌతుందని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్ ఏరకంగానూ ఆర్థిక వ్యవస్థను ముందుకు తీసుకెళ్లేలా లేదన్నారు. వంద వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక కేటాయింపులు పేరుతో పథకం ప్రకటించి, అవసరమైన నిధులు ఇవ్వలేదన్నారు. గత బడ్జెట్‌లో వ్యవసాయానికి రూ.1.27 లక్షలు కేటాయించి, తక్కువ వ్యయం చేశారనీ, ఇప్పుడు అదే రంగానికి మరింత కోత విధించారని తెలిపారు. వ్యవసాయదారులు, కూలీల చేతిలోకి డబ్బురాకుండా కొనుగోలు శక్తి పెరగదని స్పష్టం చేశారు. రాష్ట్రాలకు నిధుల కేటాయింపులనూ తగ్గించారనీ, గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది రాష్ట్రాలకు రూ.1.12 లక్ష కోట్లు కోత విధించారని వివరించారు. మౌలిక సౌకర్యాల కల్పన, ఆహార సబ్సిడీ, విద్య ఆరోగ్యరంగాలకు ప్రస్తుత ధరల్ని పరిగణలోకి తీసుకుంటే భారీగా కోత పెట్టారని చెప్పారు. రైతులకు నగదు బదిలీ జరగలేదనీ, కనీస మద్దతు ధర గురించి ఒక్కమాట కూడా బడ్జెట్‌లో లేదన్నారు. గత బడ్జెట్‌తో పోలిస్తే ఎస్సీలకు రూ.27వేల కోట్లు, ఎస్టీలకు రూ.17వేల కోట్లు కోత విధించారని తెలిపారు. విద్యుత్‌రంగాన్ని ప్రయివేటీకరించేందుకు ప్రోత్సాహకాలను ప్రకటించారనీ, ఇది అత్యంత ప్రమాదకరమని విశ్లేషించారు. కేంద్ర బడ్జెట్ సామాన్యులకు మొండిచేయి చూపి, ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసమే రూపకల్పన జరిగిందనీ, ఆ వాస్తవాలు మధ్యతరగతి ప్రజలకు వివరించాలని దిశానిర్దేశం చేశారు.

ప్రముఖ ఆర్థికవేత్త ప్రొఫెసర్ డీ నర్సింహారెడ్డి మాట్లాడుతూ ఇది పూర్తిగా పొలిటికల్ బడ్జెట్ అని విశ్లేషించారు. మధ్యతరగతి చేతిలో డబ్బు పెట్టాలనే ప్రతిపాదన కూడా దానిలో భాగమేననీ, పూర్తిగా. మూలధన వ్యయంపై దృష్టి పెట్టారని చెప్పారు. దేశానికి వచ్చిన ఆదాయంలో రూపాయిలో 65 శాతం ప్రయివేటుకే వెళ్తున్నదనీ, మధ్యతరగతి చేతిలో డబ్బు పెడితే ప్రయివేటు పెట్టుబడులు వస్తాయని భావించారన్నారు. గడచిన ఐదేండ్లలో రూ.1.80 లక్షల కోట్లు నష్టం వచ్చినా, దేశంలో ప్రయివేటు పెట్టుబడులు పెరగలేదన్నారు. పన్ను తగ్గింపు పేరుతో మధ్యతరగతి ప్రజలకు భ్రమ కల్పించారని చెప్పారు. కేంద్ర బడ్జెట్‌లో, ఎకనామిక్ సర్వేలో రెగ్యులేటరీ రిఫార్మ్ అనే పదాన్ని పదేపదే వినియోగించారనీ, దాని మూలాలను అర్థం చేసుకోవాలని అన్నారు. సరళీకరణలో భాగంగా పబ్లిక్ సెక్టార్‌ను మరింత తగ్గించి, ప్రయివేటుకు ఇవ్వమని కోరుతున్నారనీ, మానిటైజేషన్ కోసం రూ.47 వేల కోట్లు కేటాయించారనీ, కానీ గత ఏడాది రూ.50 వేల కోట్లు ప్రతిపాదిస్తే, అది పూర్తిగా జరగలేదన్నారు. రూ.20వేల కోట్లు వడ్డీరహిత రుణాలకు కేటాయించారు. ఇదంతా ప్రయివేటు సెక్టార్‌కే వెళ్తుందన్నారు. వికసిత్‌భారత్‌లో విద్యకు నిధుల కేటాయింపు పాయింట్ 25 శాతానికి తగ్గిందనీ, ఎమ్‌జీఎన్ఆర్ఈజీ, ప్రధానమంత్రి గరీబ్‌కళ్యాణ్ యోజనకు నిధులు తగ్గించారని వివరించారు. ప్రధాన రంగాలన్నింటినీ ప్రయివేటుకు అప్పగించడమే ప్రభుత్వ లక్ష్యమనీ, బడ్జెట్ కేటాయింపులు ఆ మేరకే జరిగా యన్నారు. జనగణనను మర్చిపోయారనీ, చివర్లో ఎక్కడో మొక్కుబడిగా రూ. 574 కోట్లు కేటాయించారనీ, దాన్ని ఖర్చు చేస్తారనే నమ్మకం లేదని తెలిపారు. సమావేశానికి సుందరయ్య విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్ వినయకుమార్ సమన్వయకర్తగా వ్యవహరించారు.

రెచ్చిపోయిన హిందూత్వశక్తులు

మతాంతర వివాహం నమోదుకు వచ్చిన జంటపై దాడి



'లవ్ జిహాద్' ఆరోపణలపై ముస్లిం యువకుడి అరెస్ట్

భోపాల్‌లో రద్దీగా ఉండే ఒక కోర్టు రూములోనే ఘటన

భోపాల్ : బీజేపీ పాలిత రాష్ట్రం మధ్యప్రదేశ్‌లో హిందూత్వశక్తులు రెచ్చిపో యాయి. మతాంతర వివాహం చేసుకున్న జంటపై దాడికి తెగబడ్డాయి. ఈ ఘటనలో.. 'లవ్ జిహాద్'కు పాల్పడ్డాడన్న ఆరోపణలపై ముస్లిం యువకుడినే పోలీసులు అరెస్ట్ చేయటం గమనార్హం. సాక్షాత్తూ కోర్టులోనే ఈ ఘటన చోటు చేసుకోవటం గమనార్హం. వివరాళ్లోకెళ్తే.. తమ వివాహాన్ని రిజిస్టర్ చేయించుకోవటానికి ఒక జంట భోపాల్‌లోని ఒక కోర్టుకు చేరుకున్నది. అది తెలుసుకున్న ఒక హిందూత్వ శక్తులు అక్కడికి చేరుకున్నాయి. జంటపై దాడికి దిగాయి. 'లవ్ జిహాద్'కు పాల్పడ్డాడని ఆరోపిస్తూ యువకుడిని కొందరు కొట్టారు. మహిళను మతం మారాలని సదరు యువకుడు బలవంతం చేశాడని ఆరోపించారు. అయితే, ఇంత జరిగినా.. దాడికి సంబంధించిన విషయంలో పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవటం గమనార్హం. పైగా సదరు ముస్లిం యువకుడినే పోలీసులు అరెస్ట్ చేశారు.నర్సింగాపూర్‌కు చెందిన వ్యక్తి.. ప్రత్యేక వివాహ చట్టం కింద మహిళను పెండ్లి చేసుకోవటానికి భోపాల్‌కు వచ్చాడు. అయితే, కోర్టు ప్రక్రియ మాత్రం పూర్తి కాలేదని పోలీసులు చెప్పారు. ఈ దాడి రద్దీగా ఉండే కోర్టు రూములో చోటు చేసుకోవటం గమనార్హం. కెమెరాలో రికార్డయిన ఈ దాడికి సంబంధించిన వీడియో.. సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. ఈ దాడికి సంబంధించి దర్యాప్తును జరుపుతున్నామని పోలీసు అధికారులు చెప్పారు. ఈ దాడి ఘటనపై సామాజికవేత్తలు, మేధావులు స్పందించారు. దాడిని తీవ్రంగా ఖండించారు. చట్టాన్ని చేతులోకి తీసుకో వటమేంటని ప్రశ్నించారు. హిందూత్వ శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

యూఎస్ఎయిడ్‌పై ట్రంప్ ఆదేశాలకు బ్రేక్ !

తాత్కాలికంగా అమలును నిలిపివేస్తూ జడ్జి ఉత్తర్వులు

వాషింగ్టన్ : అంతర్జాతీయాభివృద్ధికి సాయమందించే అమెరికా సంస్థ (యూఎస్ఎయిడ్)పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ జారీ చేసిన ఆదేశాలకు బ్రేక్ పడింది. ఈ సంస్థకు చెందిన వేలాదిమంది ఉద్యోగులను శలవుపై వెళ్లాలని, విదేశాల్లో దీనికోసం పనిచేసే వారు కేవలం 30 రోజుల్లో వెనక్కి రావాలని ట్రంప్ ఆదేశాలు జారీ చేశారు. ఆ ఆదేశాల అమలును తాత్కాలికంగా నిలుపుదల చేస్తూ శుక్రవారం ఫెడరల్ జడ్జి ఉత్తర్వులిచ్చారు. యూఎస్ ఎయిడ్ సంస్థ ఉద్యోగులు, అలాగే విదేశాల్లో పనిచేసే అభివృద్ధి కార్యకర్తల విషయంలో రెండు ప్రభుత్వ ఉద్యోగుల సంఘాలు చేసిన వాదనలను యూఎస్ డిస్ట్రిక్ట్ జడ్జి కార్ల్ నికొలస్ విన్నారు.

ఆ నిర్ణయాల అమలు వల్ల తలెత్తే ముప్పు, ఇబ్బందులను సంఘాలు వివరించాయి. ఆరు దశాబ్దాలుగా పనిచేస్తున్న ఈ సహాయక సంస్థను ఆకస్మాత్తుగా మూసివేయడానికి ట్రంప్‌కు అధికారం లేదని, కాంగ్రెస్ అనుమతి వుండాల్సిందేనని అమెరికన్ ఫారిన్ సర్వీస్ అసోసియేషన్, అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్‌లు వాదించాయి. డెమోక్రటిక్ సభ్యులు కూడా ఇదే వాదన వినిపించారు. అయితే అభివృద్ధి కార్యకలాపాలకు ఉద్దేశించిన నిధులను స్తంభింపచేయాలన్న ట్రంప్ ఉత్తర్వులను తాత్కాలికంగానైనా నిలుపు చేయడానికి న్యాయమూర్తి తిరస్కరించారు. ఉద్యోగులకు సంబంధించిన వాదనలు, కోర్టు సమీక్ష జరగాల్సిన నేపథ్యంలో ఈ చర్య తీసుకోలేమని చెప్పారు.

ఇదిలా వుండగా, సంస్థ పేరును చెరిపివేయడానికి ట్రంప్ ప్రభుత్వం శుక్రవారం చర్యలు చేపట్టింది. వాషింగ్టన్ హెడ్‌క్వార్టర్స్ ఎదురుగా గల రాతి ఫలకంపై గల పేరును కప్పిపుచ్చేలా కొంతమంది వర్కర్లు టేప్‌ను అంటించారు. యూఎస్ఎయిడ్ పతాకాలను కిందకు లాగిపడేశారు.

హమాస్ నేతలతో ఖమేనీ భేటీ

గాజాలో పరిస్థితులపై నివేదిక అందించిన నేతలు

టెహరాన్ : ఇరాన్ మత పెద్ద ఆయతుల్లా అలీ ఖమేని శనివారం టెహరాన్‌లో హమాస్ తాత్కాలిక నేత ఖలీల్ అల్ హయ్యా సహా మరో ఇద్దరు నేతలతో భేటీ అయ్యారు. ఇరాన్ ప్రభుత్వ మీడియా ఈ వార్తకు సంబంధించిన ఫోటోలు పోస్టు చేసింది. ఫొటోల్లో హమాస్ లీడర్‌షిప్ కౌన్సిల్ అధినేత మహ్మద్ దార్విష్, మరో హమాస్ ఉన్నతాధికారి నిజార్ అవదల్లా కనిపిస్తున్నారు. కాగా, "మీరు యూదు ప్రభుత్వాన్ని (ఇజ్రాయిల్) ఓడించారు. వాస్తవానికి అది అమెరికా ఓటమే." అని ఖమేని పాలస్తీనా ప్రతినిధి బృందంతో వ్యాఖ్యానించారని ఇరాన్ ప్రభుత్వ టీవీ పేర్కొంది. 'వారి లక్ష్యాలేవీ సాధించడానికి మీరు అనుమతిం చాదు.' అని ఆయన స్పష్టం చేసినట్టు పేర్కొంది. ఇరాన్ విప్లవ వార్షికోత్సవం సందర్భంగా ఖమేనిని అభినందించడానికి పాలస్తీనా నేతలు కలిశారని ఆ వార్తలు తెలిపాయి. ఇజ్రాయిల్‌తో సాగుతున్న ఈ దాడుల్లో హమాస్‌కు ఇరాన్ మద్దతునిస్తోంది. ఇలా మద్దతు కొనసాగిస్తున్నందుకు వారు కృతజ్ఞతలు తెలియచేశారు. గాజాలో, వెస్ట్ బ్యాంక్‌లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులు, సాధించిన విజయాలపై వారు ఖమేనికి ఒక నివేదిక అందచేశారు. ఇప్పటివరకు సాధించిన వాటి పట్ల ఒకింత గర్వంతో మిమ్మల్ని కలిసేందుకు వచ్చామని ప్రతినిధి బృందం అన్నట్టు టీవీ వార్తలు పేర్కొన్నాయి. ఇరాన్‌ను ఉద్దేశిస్తూ అమెరికా చేసే బెదిరింపులు, హెచ్చరికలు తమ వైఖరిపై ఎలాంటి ప్రభావాన్ని చూపవని ఖమేనీ వ్యాఖ్యానించినట్టు ఇరాన్ మీడియా పేర్కొంది.



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

కోరారు. ప్రజా ఉద్యమాలకు, పేదల హక్కులకు, కార్మికుల ఐక్యతకు ఆటంకంగా పరిణమిస్తున్న మతోన్మాదం పై ఐక్య పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో ధనికులు, పేదల మధ్య ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు, భూస్వాములకు అనుకూలంగా వ్యవహరిస్తున్నదని చెప్పారు. కేంద్ర బడ్జెట్‌లోనూ వారికి అనుకూలంగా కేటాయింపులు చేస్తూ...పేదల ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తున్నదని విమర్శించారు. శనివారం హైదరా బాద్‌లోని ఎమ్‌హెచ్ భవన్‌లో నవతెలంగాణ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి నవతెలంగాణ న్యూస్ ఎడిటర్ రాంపల్లి రమేష్ అధ్యక్షత వహించారు. సీజీఎం పి.ప్రభాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

పేదరికంపై కేంద్రం తప్పుడు లెక్కలు

దేశంలో పేదరికం, దరిద్ర్యం లేదంటూ కేంద్ర ప్రభుత్వం తప్పుడు లెక్కలు చూపిస్తూ...ఆ వర్గాలకు బడ్జెట్‌లో కోతలు పెడుతున్నదని జాన్‌వెస్లీ విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధజ హామీకి రూ. 2.50 లక్షల కోట్లు అవసరమనీ, కానీ పేదరికం పోయిందంటూ సాకు చూపించి కేటాయింపులు భారీగా తగ్గించిందని చెప్పారు. కేంద్ర బడ్జెట్ శ్రామికవర్గాలకు వ్యతిరేకమని అభిప్రాయపడ్డారు. రూ. 50.56 లక్షల కోట్ల బడ్జెట్‌లో రూ.12 లక్షల కోట్లు వడ్డీలకే సరిపోతు న్నాయనీ, ఇక ప్రజాసంక్షేమాన్ని ఏం పట్టించు కుంటారని ప్రశ్నించారు. వ్యవసాయ రంగానికి నిధులు పెంచి ఆదుకోవాల్సిన కేంద్రం...కోతలు పెట్టిందని విమర్శించారు. వ్యవసాయాన్ని కార్పొరేట్లకు అప్పగిస్తూ...రైతులను భూమికి దూరం చేస్తున్నదని విమర్శించారు. కార్మిక హక్కులను కాలరాస్తూ...పని గంటలు తగ్గిస్తూ... సంఘటితం కాకుండా చేస్తున్నదని విమర్శించారు. కార్మికులకు నెలకు రూ.26వేల వేతనం ఇవ్వాలంటూ అనేక నివేదికలు చెబుతున్నా అమలు చేయడం లేదని చెప్పారు. కార్పొరేట్లకు మాత్రం విపరీతమైన రాయితీలు ఇస్తున్నారని విమర్శించారు.

ఆదివాసీలు పిట్టాల్లా రాలిపోతున్నా కేంద్రానికి పట్టదా?

కనీస సౌకర్యాలు, మెరుగైన వైద్యం అందక ఆదివాసీలు పిట్టాల్లా రాలిపోతున్నా...కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని జాన్‌వెస్లీ ఆవేదన వ్యక్తం చేశారు. అత్యంత వెనుకబడిన ఆదివాసీలకు కేంద్ర బడ్జెట్‌లో రెండుశాతం కేటాయించి బీజేపీ ప్రభుత్వం చేతులు దులుపుకుందన్నారు. కనీసం వారికి ఏడు శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. దళితులకు కూడా బడ్జెట్‌లో కేవలం ఐదుశాతం నిధులు కేటాయించి వారికి అన్యాయం చేసిందన్నారు. దేశంలో 16శాతం ఉన్న దళితులకు బడ్జెట్‌లో 16శాతం నిధులు కేటయిం చాలని డిమాండ్ చేశారు. దళిత, గిరిజన, మైనార్టీలకు జనాభా ప్రకారం నిధులు కేటాయిం చాలని కోరారు. బీసీల సంక్షేమాన్ని, మహిళాభివృద్ధి, ఆహార సబ్సిడీని కేంద్రం విస్మరించిందని తెలిపారు. ధరల నియంత్రణ, నిరుద్యోగుల సమస్యలను కేంద్రం పట్టించుకోవలేదని విమర్శించారు. విద్య, వైద్యానికి నిధులు తగ్గించడం ద్వారా కార్పొరేట్ సంస్థలకు ఊతమిస్తున్నదని చెప్పారు. విద్యా వైద్యం వ్యాపారంగా మారి పేదలకు అందని ద్రాక్షలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.

రేపు మహాధర్నా

కేంద్ర బడ్జెట్ కేటాయింపుల్లో వివిధ వర్గాలకు చేసిన అన్యాయానికి నిరసనగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద సోమవారం మహాధర్నా నిర్వహిస్తున్నట్టు జాన్‌వెస్లీ చెప్పారు. ఈనెల 14 నుంచి 20 వరకు వామపక్షాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామన్నారు.

రాష్ట్ర ప్రయోజనాలను పట్టించుకోలేదు

రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలంటూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి చేసిన విజ్ఞప్తిని పట్టించుకోలేదని జాన్‌వెస్లీ విమర్శించారు. రాష్ట్రాన్ని పూర్తిగా కేంద్రం విస్మరించిందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులను సృష్టించి బీజేపీ తమ బలాన్ని పెంచుకునేందుకు పని చేస్తున్నదని విమర్శించారు. ఏ ప్రాజెక్టుకూ జాతీయ హోదా ఇవ్వలేదనీ, బయ్యారం ప్రాజెక్టుకు, ఇందిరమ్మ ఇండ్లకు నిధులకు కేటాయించలేదని తెలిపారు. బడ్జెట్ కేటాయింపులను బట్టి కేంద్ర ప్రభుత్వ వర్గ స్వభావాన్ని అర్థం చేసుకోవచ్చునన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేయడంలేదన్నారు.దీంతో వేగంగా ఆ పార్టీపై వ్యతిరేకత పెరుగుతున్నదని చెప్పారు. బీజేపీ పట్ల బీఆర్ఎస్ అవకాశం ధోరణితో వ్యవహరిస్తున్నదని తెలిపారు. ఈనేపథ్యంలో సీపీఐ(ఎం) సొంత బలాన్ని పెంచుకునేందుకు కార్యాచరణ రూపొందించబోతున్నదని చెప్పారు. ప్రజాపునాది పెరిగేలా ప్రజా పోరాటాలను తీవ్రతరం చేస్తామ న్నారు. ప్రత్యామ్నాయ రాజకీయ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలను ఆకర్షిస్తామని చెప్పారు.

సంపాదకీయం

ఇది...అవమానమే!

మొన్న బుధవారం అమృత్‌సర్‌కు తిరిగొచ్చిన వారందరూ మెరుగైన ఉపాధికోసం అమెరికా బాటపట్టినవాళ్లే. ఆస్తులు తాకట్టుపెట్టి, అందిన చోటల్లా అప్పులు చేసి ఏజెంట్లకు డబ్బులు ధారపోసి మరీ అక్కడికి వెళ్లారు. అలా ఏ దేశంలోకైనా దొడ్డిదారిలో ప్రవేశించడం సమర్థనీయం కాదు. అలాంటి వారిని తిప్పి పంపడంలో కర్కశత్వం ప్రదర్శించడమూ సమంజసం కాదు. యుద్ధఖైదీల పట్ల కూడా అమానుషంగా వ్యవహరించరాదన్నది నాగరిక ప్రపంచ కట్టుబాటు. ఈ కట్టుబాట్ల సంగతి అటుంచితే కనీస మానవత్వం కూడా చూపించని ట్రంప్ సర్కారు పోకడలు గర్హనీయమైనవి!

కరడుగట్టిన నేరస్తుల్లా చేతులు, కాళ్లకు సంకెళ్లు.. సరుకుల రవాణా చేసే సైనిక విమానాల్లో కుక్కేసిన మూటల్లా సుమారు ముప్పై గంటలకు పైగా ప్రయాణం.. ఇది మన దేశ వలసదారుల తరలింపుపై అమెరికా అమానుష వైఖరి. ఒక వైపు భారత్‌తో తమకు స్నేహ సంబంధాలున్నాయని చెబుతూనే మనవారిని అవమానకరంగా, అమానవీయంగా మన దేశానికి పంపింది. అయినా 'మేరా భారత్ మహాన్' అని ఉపన్యాసాలు దంచే మోడీ గొంతు మాత్రం కనీసంగా కూడా పెగల్లేదు. పైగా, అక్రమ వలసలు కాబట్టి ఈ గెంటివేతను సగౌరవంగా స్వాగతిస్తున్నట్టు విదేశాంగ మంత్రి జైశంకర్ ఘనంగా పార్లమెంట్‌లోనే ప్రకటించారు. అమెరికా అమానవీయ వైఖరికి నిరసనగా ప్రతిపక్షాలు పార్లమెంటును స్తంభింపచేయడం భారత ప్రజల మనోభావాల వ్యక్తీకరణే! ట్రంప్ తన తలతిక్క నిర్ణయాలతో మన దేశ ప్రయోజనాలకు చిల్లు పెడుతున్నా సరే, చిన్నపాటి స్పందన కూడా చూపనిది మన ప్రధాని మోడీనే. అనేక దేశాలు వలసదారులైన తమ ప్రజల పట్ల అమెరికా అమానుష చర్యల్ని వ్యతిరేకించాయి. కానీ మన "విశ్వగురు" మాత్రం ఆ సాహసం చేయలేకపోయారు. కొలంబియా లాంటి దేశాలకు ఉన్న తెగువ, ధైర్యం కూడా మన ప్రధానికి లేవా? ప్రశ్నించడం చేతకాదా? అన్న సందేహాలు కలుగుతున్నాయి.

అమెరికా అధ్యక్షుడి ఆలోచనలు, నిర్ణయాలు, చర్యలు అనాగరికం అనడానికి ఇదొక ఉదాహరణ మాత్రమే. ట్రంప్ నిర్ణయాలు ఆ దేశాన్ని గొప్పగా మారుస్తాయో లేదో గానీ ఇతర దేశాల రాజకీయ, ఆర్థిక, భౌగోళిక స్థితుల్ని తలకిందులు చేస్తున్నాయి. ఆ దేశం ఎదుర్కొంటున్న సమస్యపై అధ్యక్షుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపడం. ఒకప్పుడు వలసల్ని ప్రోత్సహించడం ద్వారా ప్రపంచ ఆర్థిక శక్తిగా మారిన దేశం అది. నేడు అదే వలసల్ని అరికట్టాలని అనుకోవడం కేవలం వారి స్వార్థమే. అక్రమంగా వచ్చిన వాళ్ళని ఆపడం, వెనక్కి పంపించడంలో ఎవరికీ ఆక్షేపణ, అభ్యంతరం ఉండనక్కర లేదు. కానీ వారిని పంపిన తీరే అమానవీయం. తాము కఠినంగా ఉన్నామని చెప్పుకోడానికి ఇంత తీవ్రంగా వ్యవహరించనక్కరలేదు. మన దేశం ఈ విషయమై అభ్యంతరం వెలిబుచ్చి, వారిని ఉన్నంతలో మర్యాదగా తీసుకురావడానికి కృషి చెయ్యాల్సింది. ఆ దిశగా మన ప్రభుత్వం ఆలోచన కూడా చేయకపోవడం శోచనీయం.



మొన్న బుధవారం అమృత్‌సర్‌కు తిరిగొచ్చిన వారందరూ మెరుగైన ఉపాధికోసం అమెరికా బాటపట్టినవాళ్లే. ఆస్తులు తాకట్టుపెట్టి, అందిన చోటల్లా అప్పులు చేసి ఏజెంట్లకు డబ్బులు ధారపోసి మరీ అక్కడికి వెళ్లారు. అలా ఏ దేశంలోకైనా దొడ్డిదారిలో ప్రవేశించడం సమర్థనీయం కాదు. అలాంటి వారిని తిప్పి పంపడంలో కర్కశత్వం ప్రదర్శించడమూ సమంజసం కాదు. యుద్ధఖైదీల పట్ల కూడా అమానుషంగా వ్యవహరించరాదన్నది నాగరిక ప్రపంచ కట్టుబాటు. ఈ కట్టుబాట్ల సంగతి అటుంచితే కనీస మానవత్వం కూడా చూపించని ట్రంప్ సర్కారు పోకడలు గర్హనీయమైనవి!

స్వదేశీ దోపిడీ ప్రభుత్వ విధానాలపై ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం పోరాడడానికి బదులు విదేశీ వ్యామోహంతో లక్షలాది మంది విద్యాధిక యువతీ యువకులు అమెరికా, యూరోప్, కెనడా, ఆస్ట్రేలియా వంటి సుదూర దేశాలకు వెళ్లడం తెలిసిందే. దేశం విడిచి వెళ్ళడానికి ప్రధాన కారణం కుహనా స్వదేశీ పాలక వర్గాల విధానాలే! అలా వెళ్లిన మన యువతకు పరాయి నేలపై ఎన్ని అవమానాలో, ఎన్నెన్ని పరాభవాలో! నేడు ట్రంప్ అధికారానికి రావడంతో అవి పరాకాష్టకు చేరాయి. అక్రమ వలసదార్ల వల్ల అమెరికన్ కార్పొరేట్లు ఇన్నాళ్లు భారీ లాభాలు గడించారు. వారి రంగు నలుపైనా, చట్టం అక్రమ వలసదార్లని చెప్పినా, వారి సాంకేతిక నైపుణ్యం అమెరికన్ కార్పొరేట్లకి అంటరానిది కాదు. ట్రంప్ సర్కార్ వచ్చాక మన వాళ్ళను క్రిమినల్స్ లా వేటాడి నిర్బంధించింది. సంకెళ్ళతో అమెరికా సైనిక విమానాల్లో కుక్కి అమృత్‌సర్‌లో పడదోసి వెళ్ళింది. అది ఆ 104 మందిని కాదు, 140 కోట్ల భారత ప్రజల్ని అవమానించడమే.

మోడీ, బీజేపీ వల్లె వేస్తున్న 'వికసిత భారత్'లో నిరుద్యోగం భయంకర స్థాయికి చేరుకుంది. ప్రధాని అభ్యర్థిగా 2014 ఎన్నికల్లో యువతకు మోడీ ఇచ్చిన ప్రధాన హామీ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు. ఇప్పటి వరకు ఒక్క కొత్త ఉద్యోగం కూడా ఇవ్వలేదు. ఇచ్చి ఉంటే నిరుద్యోగిత ఎందుకు కట్టలు తెంచుకుంటుంది? స్టార్టప్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా నినాదాలు గాలిలో కలిశాయి. చివరికి ఎక్కడిదాకా వచ్చిందంటే, విధిలేక వీధుల వెంట పకోడీలు అమ్ముకునే పని కూడా ఉపాధి, ఉద్యోగం కిందికే వస్తుందనే స్థాయికి ప్రధాని భాష్యాలు చెప్తున్నారు. దేశాన్ని ముందుకు నడిపించాల్సిన యువత ఉపాధి లేక నిరాశ నిస్పృహలతో బలవన్మరణాలకు పాల్పడుతున్న ఘటనలనేకం. బీజేపీ ప్రచారం చేసుకునే 'అచ్చేదిన్' వచ్చి ఉంటే ఇంత మంది యువత విదేశాలకు సక్రమంగానో, దొడ్డి దారినో వెళ్లాల్సిన పరిస్థితి వచ్చేది కాదు కదా? ఈ తర్కాన్ని యువత గ్రహించాలి.

బీజేపీ విజయం, కాంగ్రెస్- ఆప్ అనైక్యత



తెలకపల్లి రవి

దేశ రాజధాని ఢిల్లీ శాసనసభ ఎన్నికల ఫలితాలు వచ్చేశాయి. ఇరవైయేడు సంవత్సరాలుగా అధికారానికి దూరంగా ఉండిపోయిన బీజేపీ అత్యధిక మెజార్టీతో ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నది. 1998 కి ముందు దీర్ఘకాలం పాటు బీజేపీ పట్టులో ఉండి 1998-2013 మధ్య కాంగ్రెస్ హ్యాట్రిక్‌లు చూసి ఆ పైన (శాసనసభ వరకూ)ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) కంచుకోటగా కనిపించిన ఢిల్లీ ఆ పార్టీ చేజారిపోయింది. ఎలాగైనా ఉనికి కాపాడుకోవాలని పాకులాడిన కాంగ్రెస్ ఖాతానే తెరవలేకపోయింది. ఒక దశలో జాతీయ ప్రత్యామ్నాయంగా ప్రచారమై తర్వాత సిబిఐ, ఈడి కేసుల్లో వరుసగా సవాళ్లను ఎదుర్కొని పదవిని కూడా వదులుకున్న అరవింద్ కేజ్రీవాల్ స్వయంగా ఓడిపోయాడు. ఆయన సన్నిహితులైన ముఖ్య నాయకులు కూడా ఓటమి చవిచూశారు. 2014,2019 ఎన్నికల్లో లోక్‌సభ స్థానాలు మొత్తం తెచ్చుకుని కూడా 2015,2020 శాసనసభ ఎన్నికల్లో బోల్తాపడిన బీజేపీ ఈసారి మాత్రం 2024 నాటి ఫలితాలనే కొనసాగించగలిగింది. లోక్‌సభలో స్వంతంగా మెజార్టీ తెచ్చుకోలేక చతికిల పడిన ప్రధాని మోడీ నాయకత్వంలో ఢిల్లీని కైవసం చేసుకోవడంతో ఎక్కడలేని ఉత్సాహం వచ్చినట్టు హడావుడి చేస్తున్నది. విడివిడిగా తల పడిన ఆప్ 43శాతం పైన, కాంగ్రెస్ ఆరు శాతంపైన ఓట్లు తెచ్చుకుని కూడా తమలో తామే ఓట్లు చీల్చుకుని బీజేపీ నెత్తిన పాలు పోశాయి.

మొండిపట్టుతో ఓటమి

శాసనసభ ఎన్నికల ప్రకటనకు ముందునుంచి కాంగ్రెస్ ఆప్‌లు కలిసి పోటీచేస్తాయా లేదా అన్నదే కీలకాంశంగా చర్చ జరిగింది. కాంగ్రెస్ విషయానికొస్తే ఇటీవల హర్యానా శాసనసభ ఎన్నికల్లో ఆప్‌కు కనీస స్థానాలు కేటాయించేందుకు నిరాకరించింది.తర్వాత మహారాష్ట్రలోనూ అంతే జరిగింది. తాను బలంగా వున్న చోట్ల ఇతర పార్టీలతో సీట్ల సర్దుబాటు చేసుకోకుండా తను లేనిచోట మాత్రం ఇతరులకు ఇవ్వాలని కోరుకోవడం 'ఇండియా'లో భాగస్వాములు ఆమోదించడం లేదు. ఢిల్లీ వరకైతే ఆప్ కాంగ్రెస్ రెండూ ఒంటరిగానే వెళతామని గతంలోనే ప్రకటించాయి. ఆప్ కూడా అదే కోరుకుంది. లిక్కర్ స్కాంలో అరెస్టయిన అరవింద్ కేజ్రీవాల్ బెయిలు మీద బయటకు రాగానే తాము ఒంటరిగా పోటీ చేస్తామని ప్రకటించారు. ఎందుకంటే, అంతకుముందు జరిగిన హర్యానా శాసనసభ ఎన్నికల్లో ఆప్‌కు కనీస స్థానాలు కేటాయించేందుకు నిరాకరించింది. తర్వాత మహా రాష్ట్రలోనూ అంతే జరిగింది. తాను బలంగా వున్న చోట్ల ఇతర పార్టీలతో సీట్ల సర్దుబాటు చేసుకోకుండా తను లేనిచోట మాత్రం ఇతరులు ఇవ్వాలని కోరుకోవడం ఇండియాలో భాగస్వాములు ఆమోదించలేదు. ఫలితాల్లో ఘోరంగా దెబ్బతిన్న తర్వాత కూడా కాంగ్రెస్ కలసి పోటీ చేయకపోవడం నష్టం కలిగించిందని ఒప్పుకోవడం లేదు. పైగా ఇందుకు బాధ్యత తమది కాదన్నట్టే మాట్లాడుతున్నది. ఫలితాలు వస్తుండగానే జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఒక ట్వీట్ చేస్తూ "మీరు పోట్లాడుకుంటూ ఉండండి,వారు గెలుస్తూ ఉంటారు" అని హెచ్చరించారు. నిజానికి కాశ్మీర్ ఎన్నికల్లో కూడా నేషనల్ కాన్ఫరెన్స్, సీపీఐ(ఎం)లతో కలసి పోటీ చేసిన కాంగ్రెస్ వ్యవహరించిన తీరు, సాధించిన ఫలితాలు ప్రతికూలంగా ఉన్నాయి. ఉత్తరాది చివర ఉమర్ ఆ విధంగా వ్యాఖ్యానిస్తే తెలంగాణలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా అదే తరహాలో రాహుల్‌గాంధీ వల్లనే బీజేపీ గెలవగలిగిందని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఆప్, బీఆర్ఎస్ వంటి పార్టీలను కలుపుకోకుండా బీజేపీ పెరగడానికి కాంగ్రెస్ కారణమవుతున్నదని ఆక్షేపించారు. నిజానికి తెలంగాణలోనూ కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల పరస్పర పోటీలో బీజేపీ లబ్ధి పొందుతున్నదని దేశమంతటికీ తెలుసు. కేటీఆర్ మాటల్లో అర్థం కాంగ్రెస్ తమను కూడా కలుపుకోవాలని అర్థమా అనేది స్పష్టం కావడం లేదు. ఇక నేరుగా ఆప్ అధినేత కేజ్రీ వాల్ స్పందన చూస్తే తమ పాలనలో చేసిన పనులు చెప్పుకుని విజయం సాధించిన బీజేపీకి శుభాకాంక్షలు చెప్పడం తప్ప ఓటమిపై ఆత్మ విమర్శ, పరిశీలన కనిపించవు.

కేసుల పేర వేధింపులు

ఆప్ ఓటమికి దారితీసిన తప్పిదాలు, పాలనలో పొరబాట్లు చాలా వున్నాయి. లిక్కర్ స్కాం వంటి ఆరోపణలను అవకాశం ఇవ్వడం కూడా సమర్థనీయం కాదు. లౌకికతత్వం కోసం పోరాడటంలోనూ బీజేపీ వ్యతి రేకులను కలుపుకుని పోవడంలోనూ ఆప్ పెద్ద ఆసక్తి చూపింది లేదు. వ్యక్తిగతంగా కేజ్రీవాల్ కూడా తనే ప్రత్యా మ్నాయం అన్న సంకేతాలిస్తూ వచ్చారు. కొన్ని సందర్భాల్లో మతపరమైన క్రతువుల్లోనూ పాల్గొని అత్యుత్సాహం ప్రదర్శించారు. రాజకీయ విధానాలపరంగా స్థిరత్వం లేకపోవడం నిజమే అయినా రాజ్యాంగ రీత్యా ఢిల్లీ ప్రత్యేక పరిస్థితిని ఆసరా చేసుకుని లెఫ్టినెంట్ గవర్నర్‌ను అడ్డం పెట్టుకుని అడుగడుగునా ఆటంకాలు కల్పిస్తూ వేధించిన తీరు మాత్రం సరికాదు. ఆప్ నాయకత్వం కూడా ఒక దశలో మోడీ పట్ల మెతకదనం, కాశ్మీర్ 370 రద్దుకు మద్దతు వంటి పనులు చేసినా వీటన్నిటి తర్వాత కండ్లు తెరవక తప్పలేదు. ఇండియా వేదికలో భాగస్వామి కావడం, వివిధ రాష్ట్రాలు సందర్శించి



ఫలితాలు వస్తుండగానే జమ్మూకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఒక ట్వీట్ చేస్తూ "మీరు పోట్లాడుకుంటూ ఉండండి,వారు గెలుస్తూ ఉంటారు" అని హెచ్చరించారు. నిజానికి కాశ్మీర్ ఎన్నికల్లో కూడా నేషనల్ కాన్ఫరెన్స్, సీపీఐ(ఎం)లతో కలసి పోటీ చేసిన కాంగ్రెస్ వ్యవహరించిన తీరు, సాధించిన ఫలితాలు ప్రతికూలంగా ఉన్నాయి. ఉత్తరాది చివర ఉమర్ ఆ విధంగా వ్యాఖ్యానిస్తే తెలంగాణలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా అదే తరహాలో రాహుల్‌గాంధీ వల్లనే బీజేపీ గెలవగలిగిందని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఆప్, బీఆర్ఎస్ వంటి పార్టీలను కలుపుకోకుండా బీజేపీ పెరగడానికి కాంగ్రెస్ కారణమవుతున్నదని ఆక్షేపించారు. నిజానికి తెలంగాణలోనూ కాంగ్రెస్, బీఆర్ఎస్‌ల పరస్పర పోటీలో బీజేపీ లబ్ధి పొందుతున్నదని దేశమంతటికీ తెలుసు.

మద్దతు కోరడం అందులో భాగమే. కానీ ఢిల్లీకి వచ్చేసరికి కాంగ్రెస్ ఆప్ తీవ్ర ప్రత్యర్థులుగానే వ్యవహరించాయి. ఉభయ పార్టీలూ తమ దారిలో తాము నడిచాయి. ఈ పరాజయం అందువల్లనే ఈ పరాజయం అనివార్యమైంది.పొలిటికల్ స్టార్టప్‌లా కొన్ని ప్రయోగాలతో దేశాన్ని ఆకర్షించిన ఆప్ పదేండ్ల తర్వాత పరాజయం కొనితెచ్చుకుంది. కేసుల ఒత్తిడి కారణంగా కేజ్రీవాల్ వైదొలగి అతీశిని ముఖ్యమంత్రిని చేసినా ఆయనను మళ్లీ పదవిలో కూచోబెట్టడమే తన లక్ష్యమని ఆమె ప్రకటించారు. ఆయన కూర్చున్న కుర్చీలో కూచోబోనంటూ అతి వినయం ప్రదర్శించడం ఒక విధంగా తమిళనాడులో పన్నీర్ సెల్వన్, జయలలిత పట్ల వ్యవహరించిన తీరును గుర్తుచేసింది. ఎన్నికల్లో చివరికి ఆమె గెలవగా కేజ్రీవాల్ మాత్రం ఓడిపోయారు. అవినీతిపై పోరాటంలో ఒకప్పుడు ఆయనకు మార్గదర్శిగా ఉన్న అన్నా హజారే వెంటనే రంగంలోకి వచ్చి ఏకపక్షంగా శాపనార్థాలు పెట్టడంలో సమతుల్యత లోపించింది. అంటే ఇతర రాజ్యాంగ ప్రజాస్వామిక కోణాలు ఆయన పట్టించుకోలేదని చెప్పాలి.

ఆప్ నాయకత్వం కూడా ఒక దశలో మోడీ పట్ల మెతకదనం, కాశ్మీర్ 370 రద్దుకు మద్దతు వంటి పనులు చేసినా వీటన్నిటి తర్వాత కండ్లు తెరవక తప్పలేదు. ఇండియా వేదికలో భాగస్వామి కావడం, వివిధ రాష్ట్రాలు సందర్శించి మద్దతు కోరడం అందులో భాగమే. కానీ ఢిల్లీకి వచ్చేసరికి కాంగ్రెస్ ఆప్ తీవ్ర ప్రత్యర్థులుగానే వ్యవహరించాయి. ఉభయ పార్టీలూ తమ దారిలో తాము నడిచాయి. ఈ పరాజయం అందువల్లనే ఈ పరాజయం అనివార్యమైంది.పొలిటికల్ స్టార్టప్‌లా కొన్ని ప్రయోగాలతో దేశాన్ని ఆకర్షించిన ఆప్ పదేండ్ల తర్వాత పరాజయం కొనితెచ్చుకుంది. కేసుల ఒత్తిడి కారణంగా కేజ్రీవాల్ వైదొలగి అతీశిని ముఖ్యమంత్రిని చేసినా ఆయనను మళ్లీ పదవిలో కూచోబెట్టడమే తన లక్ష్యమని ఆమె ప్రకటించారు. ఆయన కూర్చున్న కుర్చీలో కూచోబోనంటూ అతి వినయం ప్రదర్శించడం ఒక విధంగా తమిళనాడులో పన్నీర్ సెల్వన్, జయలలిత పట్ల వ్యవహరించిన తీరును గుర్తుచేసింది. ఎన్నికల్లో చివరికి ఆమె గెలవగా కేజ్రీవాల్ మాత్రం ఓడిపోయారు.

ద్వంద్వ ప్రమాణాలు

తమాషా ఏమంటే లిక్కర్ స్కాంతో సంబంధమున్న మాగుంట శ్రీనివాసరెడ్డి టీడీపీ ఎంపీగా ఎన్డీయేలోనే ఉన్నారు. ఢిల్లీలో మొదలైన ఈ స్కాంలోనే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కేసీఆర్ కుమార్తె కవితను అరెస్టు చేసి చాలాకాలం జైల్లో నిర్బంధించారు. ఆరోపణలను విచారించవలసిందే గానీ తమతో ఉంటే ఒకలా లేకపోతే మరోలా ద్వంద్వ ప్రమాణాలు పాటించడం ఎలా చెల్లుతుంది? ఢిల్లీ బీజేపీ నాయకులు, ముఖ్యమంత్రి అతిశీతో సహా అనేక మంది నాయకులపై చవకబారు వ్యాఖ్యలతో వివాదాలు రగిలించారు.బంగ్లా శరణార్థులు రోహింగ్యాల రాకను ప్రధాన సమస్యగా మతపరమైన అంశాలను ముందుకు తెచ్చారు. పోలింగ్‌కు రెండు రోజుల ముందు నుంచి ప్రచారం ఆపేయాలని నిబంధనలున్నా ప్రధాని మోడీ త్రివేణీ సంగమంలో మహా కుంభస్నానం చేసి మతపరమైన సంకేతాలు పంపించారు. ప్రతిపక్షాల వాగ్దానాలను లేవిడీ(తాయిలం)గా అపహాస్యం చేసే మోడీ స్వయంగా ఢిల్లీవాసులకు ఆపదమొక్కుల్లాంటి వరాల వాన కురిపించారు. ఏకంగా మూడు ఎన్నికల ప్రణాళికలు ప్రకటిస్తూ కొత్త కొత్త వాగ్దానాలు గుప్పించారు. సరిగ్గా బడ్జెట్‌లో ఆదాయపన్ను మినహాయింపు రూ.12 లక్షలకు పెంచడం కూడా ఢిల్లీ ఎన్నికల కోణంలోనేనన్న అభిప్రాయం నెలకొన్నది. తాము వస్తే ఆప్ పథకాలను రద్దు చేస్తామన్నది ప్రచారం మాత్రమేనని, అన్నీ యథాతథంగా కొనసాగిస్తామని ప్రచారం చేశారు. ఈ సామదాన భేద దండో పాయాలతో పాటు ప్రతిపక్షాల ఓట్ల చీలిక కూడా తోడై బీజేపీ పెద్ద విజయమే సాధించగలిగింది.

ఢిల్లీ కీలక ప్రాధాన్యత

కేంద్రంలో తమ అధికారం సంపూర్ణంగా చెలాయించడానికి ఢిల్లీ పగ్గాలు చేతిలో పట్టుకోవడం తప్పనిసరి అని బీజేపీ భావన. అందుకే స్వయంగా మోడీనే ప్రచార బాధ్యత మీద వేసుకోవడంతో పాటు ఎనిమిది నెలలుగా ఇందుకు తీవ్ర కసరత్తు చేశారు. 'ఆప్‌ను ఇక సహించం..మార్పు సాధిస్తాం'అన్న ఎన్నికల నినాదం ఎత్తుకున్నారు.ఈ మధ్యనే రైతుల ఆందోళన పట్ల ఎలా వ్యవహరించారో చూశాం. ఢిల్లీ రాజధాని కావడంతో అక్కడ నిరసనలు తెలిపే హక్కులకు కూడా ఇక ముప్పు వాటిల్లవచ్చు. పోలింగ్ ముగిశాక కూడా కేజ్రీవాల్, అతీశిలతో సహా పలువురు నాయకులపై కొత్త కేసులు నమోదు చేశారంటే వారి దాడి తీవ్రత తెలుస్తున్నది.ఇప్పుడు ఈ ఫలితాలు వస్తుండగానే సచివాలయం మూసివేయడంతో సహా మరిన్ని దాడులకు సిద్ధమవుతున్నట్టు కనిపిస్తున్నది. ఈ విజయం ప్రభావం ఎలా వుంటుందో, వివిధ రాజకీయ పార్టీలూ శక్తులూ ఎలా స్పందిస్తాయో చూడాలి. ఇన్ని చేసినా ప్రతిపక్షాలకు దాదాపు యాభైశాతం ఓట్లు రావడం గమనిస్తే ప్రజల్లో ప్రజాస్వామిక కాంక్ష ఎంత లోతుగా వేళ్లూనుకుని వుందో తెలుస్తుంది.ఈ ఫలితాలను పరిణామాలను మరింత కూలంకషంగా అధ్యయనం చేసి తగు పాఠాలు తీసుకోవాల్సిన అవసరమైతే ఉన్నది.

ఏపీలో బీజేపీతో పొత్తు పెట్టుకుని ఎన్డీయేలో భాగస్వామిగా మారిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారం కోసం ఢిల్లీ వెళ్లి మోడీ కీర్తనాలపించి వచ్చారు, ఆప్‌పైన తీవ్రంగానే దాడి చేశారు.ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ఎలాగూ సనాతన మంత్రంతోనే రాజకీయం నడిపిస్తున్నారు.ఫలితాలు వచ్చీరాకముందే చంద్రబాబు ఇది చారిత్రక విజయమని గర్వకారణమనీ ప్రకటిస్తున్నారు.దేశ రాజధానిగా ఢిల్లీ గర్వకారణంగా వుందని కితాబులిస్తున్నారు, నిజానికి ఢిల్లీలో ప్రాణాంతకంగా మారిన కాలుష్యం గురించి గానీ, రాజ్యాంగసూత్రాలకే భంగం కలిగిస్తున్న నిరంకుశ పోకడల పట్లగాని ఎలాంటి స్పందన లేదు.అధికారంలో భాగముందని అప్రజాస్వామిక కోణాలను విస్మరించడమే గాక ప్రశంసలు చేయడం ఆశ్చర్యకరం. దీంతోపాటే ఎన్నికల నిర్వహణపైనా ముందే సందేహాలు వ్యక్తమైనాయి.వాటిపైన కూడా సంతృప్తికరమైన సమాధానాలు రావలసే వుంటుంది. ఆప్ ముందే ఒక ప్రత్యేక విభాగం ఏర్పాటు చేసి వివరాలు నమోదు చేస్తూ వచ్చింది. రాహుల్‌గాంధీ కూడా లోక్‌సభ ప్రసంగంలోనే అభ్యంతరాలు లేవనెత్తారు. కనుక ఫలితాల తర్వాతా ఆ చర్చ కొనసాగవచ్చు. న్యాయపరమైన, సాంకేతికమైన ప్రక్రియలు ఎలావున్నా రాజకీయంగా నేర్చుకోవలసిన అంశాలు ఆచరణలో దిద్దుకోవలసిన పొరబాట్లపైనే దృష్టి పెట్టడం ఇక్కడ కీలకం. ■

బడి "జట్టు"- బడ్జెట్టు




జంధ్యాల రఘుబాబు
9849753298

మొత్తమ్మీద ఈసారి బడిజట్టులో మధ్యతరగతి కింది తరగతివాళ్లను బాగా పట్టించుకున్నారట కద యాదన్నా అన్నాడు నర్సింగ్. పక్కనే ఉన్న దామోదర్ అడిగాడు బడిజట్టు ఏమిటి నర్సింగ్ అన్నాడు. అదే అన్నా ఆర్థిక మంత్రి పార్లమెంటులో పెద్ద స్పీచ్ ఇచ్చి లెక్కలు ఎలా సంపాదించాలి, ఎలా ఖర్చు చేయాలి? అని సూటుకేసులో పేపర్లు పెట్టుకొస్తారే! అది నేననేది అనేసరికి దామోదర్ నవ్వాడు. ఎందుకన్నా నవ్వుతావు అన్నాడు నర్సింగ్ అమాయకంగా. దాన్ని బడ్జెట్ అంటారు నర్సింగ్ అని చెప్పాడు దామోదర్. ఇద్దరి మాటలూ వింటున్న యాదన్న అందుకొని, మన నర్సింగ్ చెప్పిన దానిలో తప్పేమీ లేదు దామోదర్, లోతుగా చూస్తే ఎవరి బడి వారికుంది పార్లమెంటులో అంటే ఎవరి స్కూల్ వారిదన్నమాట! వాళ్లవాళ్ల బడులకు మంచిపనులు ఈ బడ్జెట్ ద్వారా చేస్తారన్న మాట. ఏ బడ్జెట్టుకైనా ముందు చాంబర్ ఆఫ్ కామర్సు వ్యాపారవేత్తలతో, పరిశ్రమల యజమానులతో కలిసి ఆర్థిక మంత్రి సంప్రదింపులు జరుపుతారు కదా. అది సంగతి. నాకు నోరు తిరగక అలా అన్నాను కాని దానిలోనూ నిజముందని యాదన్న భలే చెప్పిండు అని నర్సింగ్ మురిసిపోయాడు. ఇక మిత్రులందరితో ఈ విషయం చెప్పుకోవాలని అక్కడినుండి లేచాడు.

ఈ బడ్జెట్ ప్రవేశపెట్టిన మరుసటిరోజు అన్ని పేపర్లలో రకరకాల వార్తలొస్తాయి. మధ్యతరగతిని లెక్కలోకి తీసుకున్న ప్రభుత్వం అని ఒకరు, పేదవారి బడ్జెట్టుగా ఒకరు, ఉన్నోళ్లకే మళ్లీ పెద్ద పీట అని ఒక పేపర్లో, అందరినీ ఆదరించిన బడ్జెట్ అని ఒక పేపరు ఇలా ఎన్నో వార్తలు. అసలు ఏ పద్దుల్లో ఎలాంటి ఖర్చులు చేస్తారు, ఏ సరుకులు, వస్తువులు ధరలు తగ్గుతాయి, ఏవి పెరుగుతాయి, రూపాయి రాక ఎలా ఉంటుంది, రూపాయి పోక ఎలా ఉంటుంది అన్న విశ్లేషణలూ ఉంటాయి. ఇక నిజాలు మాత్రమే నిఖార్సుగా రాసే పత్రికలు ఇది కార్పొరేట్ల బడ్జెట్ అని, పెద్దోళ్ల బడ్జెట్ అని ఇది మామూలేననీ రాస్తారు. ఈ రాతలు కూడా మామూలే మేమవన్నీ పట్టించుకోమని ఈ ఆర్థిక పద్దులు ప్రవేశపెట్టేవాళ్ళూ అంటుంటారు. ఇక ప్రధాని ఎవరైనా సరే మా ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టింది అభివృద్ధికరమైన బడ్జెట్ అని అనడం, తరువాత రాష్ట్రపతి తమకు రాసిచ్చిన ఉపన్యాసం చదువుతూ ఇది దేశాన్ని ముందుకు తీసుకుపోయే బడ్జెట్ అని మాట్లాడడం కూడా మామూలే. వీళ్లంతా కూడా అసలు అంబేద్కర్ మహాశయుడు, ప్రజల పార్టీలు దీనిపై ఏమి చెప్పారు అని ఒక్కసారి చూసినా పరిస్థితి ఇలా ఉండదు.

ఇవన్నీ చూసి అది నిజమే కదా, ఇది నిజమే కదా అని సామాన్య ప్రజలు తమ తెలివికి పదును పెట్టి ఆలోచిస్తారు. ఏముందిలే కొత్త సీసాలో పాత సారా అని కొందరు పెదవి విరుస్తారు. ఆ.. ఈ బడ్జెట్ మన బతుకుల్ని బాగు చేసిందెప్పుడు, ఏ బడ్జెట్ చూసినా ఏమున్నది గర్వకారణం అని కొద్దిగా





కవిత్వాన్ని కలిపి చెప్పేవాళ్లు ఉన్నారు. కొందరు కవులు కూడా తమవంతు బాధ్యతగా ఆర్థికాంశాలతో కవిత్వం రాస్తారు. ఇక కార్మిక, ఉద్యోగ సంఘాలు అసలు ఇది ఎవరి బడ్జెట్ అని సదస్సులూ పెడతారు. విద్యార్థి, యువజన సంఘాలు కూడా తమవంతుగా ప్రచారాలు చేస్తుంటారు. అసలు అక్కడినుండే కదా ముందు తరం తయారయ్యేది. అందుకే విద్యకు, వైద్యానికి ఈ బడ్జెట్లలో వేసే పీట రోజు రోజుకూ చిన్నగైపోవడం గురించి వాళ్లు చెబుతారు. వాటికి ఇన్ని కోట్లు కేటాయించామని ప్రభుత్వాలు చెబుతారు కాని మొత్తంలో వాటి శాతం తగ్గిపోవడం మనం చూస్తూనే ఉంటాము. చెప్పేటోళ్లు చెబుతూనే ఉంటారు, రాసేటోళ్లు రాస్తూనే ఉంటారు కాని ఎన్నికల సమయంలో ఇవన్నీ ప్రజలకు గుర్తుండవు. అందుకే వాళ్లకు సరిపోయే బడ్జెట్లు ఇంకా రావడం లేదు. ఎప్పుడూ ప్రజలను ఏమీ అనకూడదు ఎందుకంటే వాళ్లకు అర్థమయ్యేటట్లు చెప్పడం లేదని కాదు కాను అర్థం చేయడం చాలా చాలా ముఖ్యం. వాళ్లనుండే ప్రజల్ని బాగు చేసే నాయకులు వస్తారు మరి. పునాది వాళ్లనుండి ఉంటే కాని తాము కోరుకున్న సమాజం రాదు. ఇలాంటి బడ్జెట్లు ఎన్నో వస్తూ పోతూ ఉంటాయి ఎన్నికల్లాగ. అంతర్లీనంగా మార్పు అనేది కొద్దిగానైనా వస్తుందో లేదో చూసుకోవడం అభివృద్ధికర శక్తులకు ఒక బాధ్యతగా ఉండాలి.

మేడం వేతన జీవులకు బహుమతిగా ఈ సర్‌ప్రైజ్ ఇచ్చారని ఒకరు రాస్తే అదేం లేదు సారుకు అంటే పెద్దాయనకే ప్రయిజులన్నీ అని పెదవి విరిచేవాళ్లు ఉంటారు. ఒక పక్క కొత్త పారిశ్రామికవేత్తలకు ఇన్ని కోట్ల రుణాలిస్తామని అంటూనే ఇంకో పక్క బీమాలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు నూరు శాతానికి పెంచుతున్నామంటారు. వేతన జీవుల వెతలన్నీ ఇక మటుమాయం, మా అక్క అందరినీ బాగా చూసుకుంటుంది అనుకునేలోపు పెంచిన ఆదాయపు పన్ను పరిమితి ద్వారా ఎలాంటి లాభంలేదని పాత, కొత్త ఆదాయపు పన్ను లెక్కలతో సహా ఇంకొకరు పోస్టు పెడతారు. కనీసం ఆనందపడిన సమయం కొద్దిగానైనా మిగిలించకుండా ఈ వార్తలేమిటిరా బాబూ అనుకునే ఉద్యోగులు మళ్లీ దేంట్లోనో పొరబడ్డామని కించిత్ నిరాశ పడతారు. దురాశ దు:ఖమునకు చేటు అని చిన్నప్పుడు చదువుకున్నది ఇంత పెద్దగైనా పనికొస్తుందని అప్పుడే తెలుసుకుంటారు. ఆశ దోశ అప్పడం అన్నట్టు ఈ బడ్జెట్టు ఉందని వాపోతారు.

బడ్జెట్ పద్మనాభాలు, రాజబాబులు, రేలంగిలు, బ్రహ్మానందాలు ఎవ్వరూ ఆనందంతో లేరని నవ్వించేవాళ్లెవరూ నవ్వుతూ లేరని దాన్నే తాత్వికంగా బడ్జెట్ అందురు అని ఒక ఆర్థిక స్వామీజీ చెప్పొచ్చు. ఏది రాక ఏది పోక అంతా భ్రమ నాయనా, అంతా భ్రమే తల్లీ అందుకే ఈ డబ్బు మీద వ్యామోహం మాని ఇహలోకం మీద పొందే సుఖాలు ఏవీ ఉండవని నమ్మండి. అనే స్వామీజీకి మీరెప్పుడూ అంతే తత్వం మాకు చెబుతారు, ఆర్థికం వాళ్ళకు చెబుతారు. సుఖంగా ఉండేది వాళ్లు, కష్టాలు పడేది, పడాల్సింది మేము అన్న సమాధానం ఎదురైనప్పుడే అసలు విషయం తెలిసేది. స్వాములెప్పుడూ రాజులకు, తరువాత రాజకీయ పార్టీలకు, ప్రభుత్వాలకు అనుకూలంగా ఉంటారని తెలుసుకుంటారు జనాలు. ప్రవచనాలు చెప్పేవాళ్లెప్పుడూ ఈ బడ్జెట్లు మంచివి కావని చెప్పనే చెప్పరు. ఇంకా వీళ్లైతే రాజులు, వారి బాధ్యతలు, వాళ్ల ఖర్చులకు ప్రజలే కదా డబ్బు సమకూర్చాలని చెప్పినా చెప్పొచ్చు.


కాబట్టి నర్సింగ్ చెప్పినట్టు ఈ ఆర్థిక పద్దులకు సంబంధించి ఎవరి బడి వాళ్లకుంటుంది. ఎవరి బడికి వాళ్లు సౌకర్యాలు, కేటాయింపులు చేస్తూ ఉంటారు. వ్యతిరేక బడుల వాళ్లు బలోపేతం కావడమే కదా ప్రజలకు కావలసింది. అప్పుడే ప్రజల బడికి సంబంధించిన బడ్జెట్లు వచ్చేది. గమనించండి జాగ్రత్తగా. ■

పేదల్ని కొట్టి...పెద్దలకు పెట్టే బడ్జెట్



డిజి నరసింహారావు
9490098580

ఈ నెల 1న కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి 2025-26 సంవత్సరానికిగాను రూ.50,65,345 లక్షల కోట్లతో పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టారు.గంటా పదిహేను నిమిషాల సాగిన బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక శాఖా మంత్రి నాలుగుసార్లకు పైగా బీహార్ రాష్ట్రానికి సంబంధించిన కేటాయింపుల గురించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రానికి ఒక్క మాట లేకపోగా, కేటాయింపులూ అరకొరే. వివిధ శాఖలకు కేటాయింపులు రూ.లక్షల కోట్లల్లో ప్రవేశపెట్టబడినా, వాస్తవ ఖర్చులు 26శాతం నుండి 46 శాతం వరకే. అధిక ధరలతో ప్రజల జీవనవ్యయం పెరిగిపోతూ ఉండగా, వీటిని తగ్గించడానికి ఏ రకమైన చర్యలు లేవు. వ్యవసాయ రంగానికి సంబంధించిన కేటాయింపులు రైతుల అవసరాలకు తగ్గట్టుగా లేకపోగా, ఎరువుల ధరల సబ్సిడీలను తగ్గించారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరల గురించి రైతులు నిరంతరం పోరాటం చేస్తున్నప్పటికీ ఈ విషయంలో నిర్దిష్టమైన చర్యలు లేకపోవడం విచారకరం. ఇదిలా ఉంటే దేశ అప్పు రూ.181లక్షల కోట్లకు చేరింది. ఇంకా విదేశీ రుణాలు మరో రూ.6లక్షల కోట్ల వరకు ఉంటాయి. ఈ బడ్జెట్‌లో రూ.12,76,338 లక్షల కోట్లు తీసుకున్న అప్పులకు వడ్డీ చెల్లింపులకే కేటాయించారు. ఇది సుమారు మూడు,నాలుగు రాష్ట్రాల బడ్జెట్‌తో సమానంగా ఉంటుంది! అంటే, వడ్డీలకే ఇంత బడ్జెట్‌ను కేటాయిస్తే అసలు చెల్లించడానికి ఎన్ని దశాబ్దాలు కావాలి? ఇదంతా ఎక్కడినుంచి తెస్తారు? దేశ ప్రజలపై భారాలు వేసే కదా! ఇది పౌర సమాజం ఆలోచించాలి.



ప్రజల కనీస అవసరాలైన ఇండ్లు, విద్య, వైద్యం విషయంలో ప్రయివేటు రంగానికి పెద్దపీట వేస్తూ తీసుకుంటున్న చర్యలు ప్రజల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయి. పన్నుల భారాలు ప్రజల జీవితాలకు గుదిబండలా మారాయి. జీఎస్టీ ప్రవేశపెట్టినప్పుడు నెలకు రూ. 60వేల కోట్లుగా ఉన్న పన్నులు, గత నెల రూ.1,92,000 కోట్లకు చేరుకున్నాయి. కనపడిన ప్రతి వస్తువుపై జీఎస్టీ పేరుతో పన్నులు విధించడం బ్రిటీష్ కాలంనాటి పన్నుల విధానాన్ని గుర్తుకు తెస్తున్నాయి. ఆనాడు మహిళలు రవికలు వేసుకోవాలన్నా పన్ను, అడవిలో కట్టెలు కొట్టుకోవాలన్నా పన్ను, ఉప్పుపై పన్ను, ఈ విధంగా కనపడిన ప్రతిదానిపై పన్నులు విధిస్తే, ఆ రోజు ప్రజలు పన్నుల భారాలకు వ్యతిరేకంగా సమైక్యంగా పోరాడి, విజయాలు సాధించుకుని బ్రిటీష్ ప్రభుత్వాన్ని దేశం నుండి వెళ్లగొట్టిన చరిత్ర భారతీయులది. నేడు పసి పిల్లలు తాగే పాల ప్యాకెట్లపై ప్రాథమిక దశలో పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల పెన్సిల్, రబ్బర్‌పై కూడా పన్నులు వేస్తూ అనాగరికంగా ప్రవర్తిస్తున్న పరిస్థితి నేడు ఉన్నది. లక్షలాదిగా ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసే విషయం ఆలోచించకుండా, నిరుద్యోగులు ఉద్యోగాలకై చేసే దరఖాస్తులపై కూడా పన్నులు విధించడం దారుణం. గత పదేండ్లలో ఐదు కోట్లకు పైగా పేదలకు గృహాలు నిర్మించి ఇచ్చినట్లుగా చెపుతున్న కేంద్రం రాబోయే రోజుల్లో మరో కోటికి పైగా గృహాలను నిర్మిస్తామని తెలియజేసింది. కానీ వాస్తవంలో పేద ప్రజల ఇండ్ల నిర్మాణానికి ప్రతి గృహానికి కేంద్రం తరపున పట్టణాల్లో రూ.లక్షా 50వేలు, గ్రామాల్లో రూ.75వేలు మాత్రమే కేటాయిస్తున్నది. మిగతా ఖర్చులు రాష్ట్ర ప్రభుత్వాలే భరిస్తున్నాయి. కానీ మధ్య తరగతి స్వంతంగా ఇల్లు నిర్మించుకోవాలంటే సిమెంట్‌పై 28 శాతం, ఇనుముపై 18 శాతం, ఇంటికి సంబంధించిన పింగాణి సామాగ్రి, ఇతర వస్తువులపై 18 శాతం జీఎస్టీ రూపేణా వసూలు చేస్తున్నది. అపార్ట్ మెంట్లల్లో ఫ్లాట్ కొనుక్కోవాలన్నా రిజిస్ట్రేషన్ సందర్భంగా జీఎస్టీ వసూళ్లు చేస్తున్నది. ఇది మధ్య తరగతి స్వంత ఇండ్ల కలను నీరుగార్చేదిగా ఉన్నది.

సినిమా హాల్లో చిన్నపిల్లలు, పెద్దలు విరామ సమయంలో ఇష్టంగా తినే పాప్‌కార్న్‌పై మూడు రకాల జీఎస్టీలను విధించడం ఈ మధ్యనే చూసాము. కార్మికులు తమ నిజ వేతనాలు కోల్పోతూ, పిల్లల విద్య, వైద్యం, ఇతర ఖర్చులు ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోతూ జీవితాలు దుర్భరంగా గడుపుతున్న పరిస్థితులు నేడు నెలకొన్నాయి. వారు తమ వేతనాలు నెలకు కనీసంగా రూ.26వేలు చేయాలని చేస్తున్న డిమాండ్లు పరిష్క రించడానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. పట్టణ ప్రాంతాల అభివృద్ధి పేరుతో 500లకు పైగా స్మార్ట్ సిటీలు, 100కు పైగా అమృత్ సిటీలను ప్రకటించి వాటి అభివృద్ధి కోసం బడ్జెట్‌లో ప్రత్యేక కేటాయింపులు ఏమీ చేయలేదు. గతేడాది పట్టణాభివృద్ధికి రూ.82,577 కోట్లు ప్రక టించగా, ఈ ఏడాది అతి కొద్ది మొత్తం పెంచి రూ.96,777 కోట్లు కేటాయించారు. పట్టణాల్లో ప్రజల ప్రాథమిక అవసరాలైనా నీరు, డ్రెయినేజీ, విద్యుత్, రోడ్లు, గృహ అవసరాలకు కేటాయించిన మొత్తాలు చాలా తక్కువగా ఉన్నాయి. ప్రజా రవాణా విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనపర్చకపోగా విమానాశ్రయాల నిర్మాణాలపై కేంద్రీకరిస్తున్నట్లుగా తెలియజేశారు. పట్టణాభివృద్ధికి కేటాయించిన మొత్తాలు జీడీపీలో 0.3 శాతం మాత్రంగానే ఉన్నాయి. ఈ బడ్జెట్ అంతా కూడా పేదల్ని కొట్టి, పెద్దలకు పెట్టే బడ్జెట్‌లాగే ఉంది. ఇది ఏమాత్రం ప్రజల బతుకుల్ని మార్చదు, కొనుగోలుశక్తిని అంతకన్నా పెంచదు. అందుకే బడ్జెట్‌ను వెంటనే సవరించాలి. ప్రజోపయోగ కార్యక్రమాలపై కేంద్రీకరణ జరగాలి. కార్పొరేట్ రంగానికి ఇస్తున్న రాయితీలను తగ్గించి, వారి ఆదాయాలపై నాలుగు శాతం పన్నును విధించాలి. ఈ అసంబద్ధ బడ్జెట్‌కు వ్యతిరేకంగా ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 10న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద తలపెట్టిన మహా ధర్నాలో కార్మికులు, మహిళలు, విద్యార్థులు, ఉద్యోగులు, పెన్షనర్లు, వృత్తిదారులు, ఇతర కార్మిక సంఘాలు పాల్గొని జయప్రదం చేయాలి. ■

కాంగ్రెస్, ఆప్ కలిసి పోటీ చేయాల్సింది

- ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఇండియా బ్లాక్

న్యూఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై ఇండియా బ్లాక్ స్పందించింది. ఎన్నికల్లో బీజేపీని ఎదుర్కోవటానికి కాంగ్రెస్, ఆప్‌లు కలిసి పోటీ చేయాల్సి ఉండేదని అన్నాయి. ఢిల్లీ ఎన్నికల్లో ఆప్, కాంగ్రెస్‌లు విడివిడిగా పోటీ చేసిన విషయం విదితమే.

డబుల్ ఇంజిన్‌పై నమ్మకాన్ని చూపిస్తున్నది : ప్రధాని మోడీ



దశాబ్ద కాలంగా కొనసాగిన ఆప్-దా(విపత్తు) నుంచి ప్రజలు ఢిల్లీని విముక్తి చేశారు. ఢిల్లీ ప్రజలు ఈరోజు ఉత్సాహంతో నిండి ఉన్నారు. 'మోడీ కీ గ్యారంటీ'పై విశ్వాసం ఉంచిన ప్రజలకు కృతజ్ఞతలు. ఢిల్లీ తీర్పు సుస్పష్టం. ఇది అభివృద్ధి, దార్శనికత, విశ్వాసాల విజయం. రాబోయే ప్రభుత్వం ఢిల్లీని అధునాతన నగరంగా మార్చుతుంది. ఢిల్లీ ప్రజలకు సేవ చేయాలనే తపన నాలో ఉండేది. కానీ, ప్రజలు చివరకు నా అభ్యర్థనను అంగీకరించారు. నేటి ఫలితం బీజేపీ 'డబుల్ ఇంజిన్' ప్రభుత్వంపై దేశంలో ఎంత నమ్మకం ఉన్నదో చూపిస్తుంది.

ఢిల్లీ అభివృద్ధి కోసం పోరాడుతాం : రాహుల్



ఢిల్లీ ప్రజల తీర్పును మేము వినయంగా అంగీకరిస్తున్నాం. మద్దతిచ్చిన కాంగ్రెస్ కార్యకర్తల నిబద్ధత, మద్ధతు పలికిన అందరు ఓటర్లకు ధన్యవాదాలు. కాలుష్యం, ధరల పెరుగుదల, అవినీతి.. ఢిల్లీ అభివృద్ధి, ఢిల్లీ ప్రజల హక్కుల కోసం పోరాటం కొనసాగుతుంది.

బీజేపీపై పోరాటం కొనసాగుతుంది : ఢిల్లీ సీఎం అతిశీ

కల్కాజీ నియోజకవర్గ ఓటర్లకు ధన్యవాదాలు. బీజేపీపై పోరాటం కొనసాగుతుంది. నా మీద విశ్వాసం ఉంచిన కల్కాజీ ప్రజతకు కృతజ్ఞతలు. 'బాహుబలి'కి వ్యతిరేకంగా పని చేసిన నా బృందానికి అభినందనలు. నేను గెలిచినప్పటికీ.. ఇది సెలబ్రేట్ చేసుకునే సమయం కాదు. కానీ, బీజేపీపై 'పోరాటం' కొనసాగుతుంది.

ప్రజా తీర్పును అంగీకరిస్తున్నాం : కేజ్రీవాల్

ఢిల్లీ ఎన్నికల ఫలితాలు విడుదలయ్యాయి. మేము ప్రజా తీర్పును వినయంగా అంగీకరిస్తున్నాం. ప్రజల నిర్ణయం అత్యంత ముఖ్యమైనది. మేము దానిని గౌరవిస్తాం. విజయం సాధించిన బీజేపీకి అభినందనలు. విజయాన్ని ఇచ్చిన ప్రజల అంచనాలు, ఆకాంక్షలను వారు(బీజేపీ) నెరవేరుస్తారని ఆశిస్తున్నాను.

కేజ్రీవాల్ మోసపూరిత రాజకీయాలకు తిరస్కరణ : కాంగ్రెస్ నేత జైరాం రమేశ్

కేజ్రీవాల్ మోసపూరిత రాజకీయాలకు తిరస్కరణను ఈ ఫలితాలు చాటి చెప్పాయి. కేజ్రీవాల్ హయాంలో జరిగిన వివిధ కుంభకోణాలను కాంగ్రెస్ కూడా ఎత్తి చూపింది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు.. కేజ్రీవాల్, ఆప్‌పై రెఫరెండం తప్ప మరేమీ ప్రతిబింబించలేదు.

మార్చి 1 నుంచి లాసెట్ దరఖాస్తుల స్వీకరణ

- షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో లా కోర్సుల్లో 2025-26 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే లాసెట్ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ వచ్చేనెల ఒకటో తేదీ నుంచి ప్రారంభం కానుంది. హైదరాబాద్‌లో లాసెట్ మొదటి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి, వైస్ చైర్మెన్లు ఈ పురుషోత్తం, ఎస్కే మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, ఓయూ వీసీ, లాసెట్ చైర్మెన్ ఎం కుమార్, లాసెట్ కన్వీనర్ బి విజయలక్ష్మి పాల్గొన్నారు. అనంతరం విజయలక్ష్మి లాసెట్ షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఈనెల 25న లాసెట్ నోటిఫికేషన్‌ను విడుదల చేస్తామని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ వచ్చేనెల ఒకటో తేదీ నుంచి ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. ఆలస్య రుసుం లేకుండా దరఖాస్తు చేసేందుకు ఏప్రిల్ 15వ తేదీ వరకు గడువుందని వివరించారు. ఆలస్య రుసుంతో మే 25 వరకు దరఖఖాస్తుల సమర్పణకు అవకాశముందని తెలిపారు. జూన్ ఆరో తేదీన లాసెట్ రాతపరీక్షలుంటాయని వివరించారు.

మార్చి 3 నుంచి ఈసెట్ దరఖాస్తుల స్వీకరణ

- షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీటెక్, బీఈ, బీ ఫార్మసీ, బీఎస్సీ మ్యాథమెటిక్స్ కోర్సుల్లో 2025-26 విద్యాసంవత్సరంలో ద్వితీయ సంవత్సరంలో లాటరల్ ఎంట్రీ ద్వారా ప్రవేశాల కోసం నిర్వహించే ఈసెట్ నోటిఫికేషన్ ఈనెల 25న విడుదల కానుంది. శనివారం హైదరాబాద్‌లో ఈసెట్ కమిటీ మొదటి సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి, వైస్ చైర్మెన్లు ఈ పురుషోత్తం, ఎస్కే మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, ఓయూ వీసీ, ఈసెట్ చైర్మెన్ ఎం కుమార్, ఈసెట్ కన్వీనర్ పి చంద్రశేఖర్ హాజరయ్యారు. అనంతరం చంద్రశేఖర్ ఈసెట్ షెడ్యూల్‌ను విడుదల చేశారు. వచ్చేనెల మూడో తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. ఆలస్య రుసుం లేకుండా వాటి సమర్పణకు ఏప్రిల్ 19వ తేదీ వరకు గడువుందని పేర్కొన్నారు. దరఖాస్తు ఫీజు ఎస్సీ,ఎస్టీ, వికలాంగుల అభ్యర్థులు రూ.500, ఇతరులు రూ.900 చెల్లించాలని కోరారు. ఈసెట్ రాతపరీక్ష మే 12న ఆన్‌లైన్‌లో నిర్వహిస్తామని పేర్కొన్నారు.

పర్వేజ్ వర్మ నుంచి మనోజ్ తివారీ వరకూ...

సీఎం పదవి కోసం పోటాపోటీ



అందరి దృష్టి ముఖ్యమంత్రి పీఠం పైనే

న్యూఢిల్లీ : ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంతో ఇప్పుడు అందరి దృష్టి ముఖ్యమంత్రి పీఠంపై ఎవరు కూర్చుంటారనే విషయం పైనే నిలిచింది. బీజేపీలో ముఖ్యమంత్రి పదవిని అనేక మంది ఆశిస్తూ పోటీ పడుతున్నారు. సీఎం అభ్యర్థిని నిర్ణయించేది పార్టీ కేంద్ర నాయకత్వమేనని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ్ స్పష్టం చేశారు. దీంతో పలువురు నేతలు కేంద్ర నాయకుల చుట్టూ ప్రదక్షిణలు ప్రారంభించారు. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు పర్వేష్ వర్మ సీఎం పదవికి ప్రధాన పోటీదారుగా నిలిచారు. ఆయన ఆప్ దిగ్గజ నేత కేజ్రీవాల్‌ను ఓడించి సంచలనం సృష్టించారు. కాలుష్యం, మౌలిక సదుపాయాలు వంటి సమస్యలపై ఆయన ఆప్ ప్రభుత్వంపై విమర్శలు సంధించి సర్కారుకు కంట్లో నలుసుగా మారారు. రాజకీయ కుటుంబం నుండి వచ్చిన పర్వేష్‌కు ఢిల్లీ రాజకీయాల్లో బలమైన పునాదులు ఉన్నాయి. ఆయన బంధువు ఆజాద్ సింగ్ ఉత్తర ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా పనిచేశారు.

బీజేపీ సీనియర్ నేత, మాజీ ఎంపీ అయిన రమేష్ బిధూరి కూడా సీఎం పదవికి పోటీ పడుతున్నారు. ఢిల్లీ రాజకీయాల్లో ఆయనకు రెండు దశాబ్దాలకు పైగా అనుభవం ఉంది. ఎన్నికల్లో ముఖ్యమంత్రి అతిషితో పోటీ చేసి ఓటమి చవిచూశారు. అయినప్పటికీ ఆయన సీఎం పదవిపై ఆశలు పెట్టుకున్నారు. ఆప్ రాజకీయాలను నిశితంగా విమర్శించే వారిలో బిధూరి ఒకరు. బీజేపీ ముఖ్యమంత్రి అభ్యర్థి ఆయనేనని ఆప్ ఎన్నికల ప్రచార సమయంలో చెప్పింది. దీనిని బీజేపీ ఖండించినా ఆయన మాత్రం సీఎం పదవిని గట్టిగానే కోరుకుంటున్నారు. బీజేపీ ఢిల్లీ విభాగం మాజీ అధ్యక్షుడు సతీష్ ఉపాధ్యాయ్ కూడా ముఖ్యమంత్రి పదవిపై కన్నేశారు. మూడు దశాబ్దాల పాటు ఆయన పార్టీలో వివిధ పదవులు నిర్వహించారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ్ కూడా సీఎం పదవిని ఆశిస్తున్నారు. ఆయన శాసనసభ ఎన్నికల్లో పోటీ చేయనప్పటికీ పార్టీలో కీలక నేతగా ఉంటున్నారు. ఈశాన్య ఢిల్లీ నుండి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్న మనోజ్ తివారీ సైతం సీఎం పదవిని కోరుతున్నారు. అయితే ఆయన శాసనసభ ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఢిల్లీలోని పూర్వాంచలి ఓటర్లలో ఆయనకు గట్టి పట్టుంది. భోజ్‌పురి సినీ నటుడిగా అందరికీ సుపరిచితుడు. బాలీవుడ్ సూపర్‌స్టార్స్‌తో ఆయనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి.

ముఖ్యమంత్రి పదవి కోసం ఎందరు సీనియర్లు పోటీలో ఉన్నప్పటికీ బీజేపీ అధిష్టానం మాత్రం ఆశ్చర్యకరంగా ఓ కొత్త ముఖాన్ని ముందుకు తెచ్చే అవకాశాలు లేకపోలేదు. 2023లో మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో సీనియర్ నేతలను కాదని మోహన్ యాదవ్, భజన్‌లాల్ శర్మ, వవిష్ణుదేవ్ శాయిని తెర పైకి తెచ్చిన విషయాన్ని రాజకీయ పరిశీలకులు గుర్తు చేశారు. కొత్త ముఖాలను ముఖ్యమంత్రులను చేయడం వెనుక బీజేపీ ఉద్దేశాలు వేరే ఉన్నాయి. కుల, వర్గ సమీకరణలను సమతూకం చేయడంతో పాటు కొత్త నాయకత్వాలను ముందుకు తేవడం దాని ఉద్దేశం. ఢిల్లీలో 1998లో బీజేపీ తొలిసారి అధికారంలోకి వచ్చింది. మదన్‌లాల్ ఖురానా, సాహిబ్ సింగ్ వర్మ, సుష్మా స్వరాజ్ ఒకరి తర్వాత ఒకరుగా ముఖ్యమంంత్రి పదవులు చేపట్టారు.

ముంచేస్తోన్న డిజిటల్ స్టార్స్

69 శాతం ఇన్‌ఫ్లుయెన్సర్ల ఉల్లంఘనలు

ఫ్యాషన్ బ్రాండ్స్‌లోనే ఎక్కువ మోసాలు

ఏఎస్‌సీఐ రిపోర్ట్‌లో వెల్లడి



ముంబయి : డిజిటల్ స్టార్లుగా చెప్పుకుంటున్న ఇన్‌ఫ్లుయెన్సర్లు వినియోగదారులను భారీగా తప్పుదోవ పట్టిస్తున్నారు. వాస్తవ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహారిస్తున్నారని అడ్వర్టైజింగ్ స్టాండర్డ్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఏఎస్‌సీఐ) వెల్లడించింది. మూడింట రెండొంతుల మంది లేదా 69 శాతం మంది నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడుతూ.. వినియోగదారులను ముంచేస్తోన్నారని ఆందోళన వ్యక్తం చేసింది. 'ఫోర్బ్స్ ఇండియా టాప్ 100 డిజిటల్ స్టార్స్ 2024' జాబితాలో పేర్కొన్న ఇన్‌ఫ్లుయెన్సర్ల తీరును పరిశీలించి ఏఎస్‌సీఐ ఓ రిపోర్ట్‌ను రూపొందించింది. 2024 సెప్టెంబర్ నుంచి నవంబర్ మధ్యకాలంలో వారు ఇన్‌స్ట్రాగాం, యూట్యూబ్‌లో ప్రమోట్ చేసిన పోస్టులను పరిశీలించింది. ఈ టాప్ ఇన్‌ఫ్లుయెన్సర్స్‌ను దాదాపు 11 కోట్ల మంది అనుసరిస్తున్నారుఏఎస్‌సీఐ రిపోర్ట్ ప్రకారం.. సెంట్రల్ కన్సూమర్ ప్రొటెక్షన్ అథారిటీ (సీసీపీఏ) నిబంధనల ప్రకారం.. ఉత్పత్తులు, బ్రాండ్ ప్రమోషన్ సమయంలో కీలక వివరాలను వినియోగదారులకు వెల్లడించడంలో 69 శాతం మంది విఫలమవుతున్నారు. 100 పోస్టుల్లో 29 మాత్రమే తగినన్ని వివరణలతో కూడినవి ఉంటున్నాయి. 69 కేసుల్లోనూ ఉల్లంఘనలు నిరూపించబడ్డాయి. ముఖ్యంగా ఫ్యాషన్, లైఫ్‌స్టయిల్, టెలికం ఉత్పత్తులు, పర్సనల్ కేర్ విభాగాల్లో 62 శాతం మంది ఇన్‌ఫ్లుయెన్సర్లు తప్పుదోవ పట్టించే పోస్టులు పెడుతున్నారు.ఇన్‌ఫ్లుయెన్సర్ల ప్రకటనల్లో పారదర్శకత లోపించడం, నిబంధనలను యధేచ్ఛగా ఉల్లంఘిస్తుండటం ఆందోళనకరమైన విషయమని ఏఎస్‌సీఐ రిపోర్ట్‌లో పేర్కొంది. నియంత్రణ సంస్థల చర్యలకు గురికాకుండా ప్రకటనకర్తలు, ఏజెన్సీలు, ఇన్‌ఫ్లుయెన్సర్లు సమష్టిగా నిబంధనలకు అనుగుణంగా పని చేయడంపై దృష్టి పెట్టాలని ఏఎస్‌సీఐ చీఫ్ ఎగ్జిక్యూటివ్, సెక్రటరీ జనరల్ మనిషా కపూర్ పేర్కొన్నారు. టాప్ ఇన్‌ఫ్లుయెన్సర్లు కూడా నిబంధనలు, పారదర్శకతకు కట్టుబడిలేకపోవడం నిరాశకు గురి చేస్తోందన్నారు.

మరో ముగ్గురు బందీలను విడుదల చేసిన హమాస్

- 72మంది ఖైదీల విడుదల ?



దేర్ అల్ బాలాహ్ (గాజా) : కాల్పుల విరమణ ఒప్పందంలో భాగంగా హమాస్ కార్యకర్తలు మరో ముగ్గురు బందీలను శనివారం విడుదల చేసి రెడ్‌క్రాస్‌కు అప్పగించారు. వీరు ముగ్గురూ ఇజ్రాయిల్ పౌరులే. ఇందుకు ప్రతిగా 72మంది పాలస్తీనా ఖైదీలను ఇజ్రాయిల్ విడుదల చేయాల్సి వుంది. వీరిలో ఐదుగురు తూర్పు జెరూసలేంకు చెందిన వారు కాగా, 14మంది గాజా, 53మంది ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌కు చెందినవారు. ఏడుగురిని ఈజిప్ట్‌కు తరలించాల్సి వుంది. కాగా శనివారం విడుదలైన ఆ ముగ్గురు బందీలు బక్కపలుచగా, పాలిపోయినట్టు కనిపిస్తున్నారు. సాయుధులైన హమాస్ కార్యకర్తలు వారిని తెల్లని వ్యాన్‌లో వచ్చి, పట్టణంలో దీనికోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికపైకి తీసుకువచ్చారు. వందలాదిమంది ప్రజలు గుమిగూడి వుండగా, ఆ ముగ్గురి వద్దకు మైక్రో ఫోన్ తీసుకెళ్ళి వారిని బహిరంగంగా ఒక ప్రకటన చేయాల్సిందిగా హమాస్ కోరింది. ఆ తర్వాత వారిని రెడ్ క్రాస్ అధికారులకు అప్పగించారు. విడుదల సమయంలో ఇలా బహిరంగ ప్రకటనలు వారి చేత చేయించడం ఇదే తొలిసారి. జనవరి 19న ఒప్పందం అమల్లోకి వచ్చినప్పటి నుంచి బందీలను విడుదల చేయడం ఇది ఐదవసారి. శనివారం ముందు నాటికి 18 బందీలను విడుదల చేయగా, 550మంది పాలస్తీనా ఖైదీలను వదిలిపెట్టారు. కాల్పుల విరమణ ఒప్పందం తొలి దశలో మొత్తంగా 33 మంది బందీల విడుదల, దాదాపు 2వేల మంది ఖైదీలు విడుదల కావాల్సి వుంది. గాయపడిన పాలస్తీనియన్లు గాజా విడిచి ఈజిప్ట్‌కు వెళ్ళేందుకు తొలిసారిగా గత వారం అనుమతించారు.

కాగా, ఇటీవల ట్రంప్, నెతన్యాహుతో భేటీ సమయంలో గాజాపై చేసిన ప్రతిపాదన ప్రభావం ప్రస్తుత ఒప్పందం అమలుపై పడనట్టే కనిపిస్తోంది. అయితే రెండో దశపై జరగాల్సిన చర్చలను మరింత క్లిష్టతరం చేయనుంది. తొలి దశ కాల్పుల విరమణ ఒప్పందం మార్చి ప్రారంభం వరకు అమల్లో వుంటుంది. రెండో దశలో శాశ్వతంగా కాల్పుల విరమణ జరిగితేనే, గాజా నుంచి పూర్తిగా ఇజ్రాయిల్ బలగాలు వైదొలగితేనే మరింతమంది బందీలను విడుదల చేస్తామని హమాస్ పట్టుబట్టనుంది.

బిజినెస్

రూపాయి మార్పులపై ఆందోళన లేదు

- మార్కెట్ శక్తుల చేతుల్లోనే విలువ
- ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా



న్యూఢిల్లీ : రూపాయి విలువ రోజువారి మార్పులపై రిజర్వ్ బ్యాంక్ పెద్దగా ఆందోళన చెందదని ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా అన్నారు. శనివారం ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో భేటీ అనంతరం మల్హోత్రా మీడియాతో మాట్లాడారు. డాలరుతో రూపాయి విలువను మార్కెట్ శక్తులు నిర్ణయిస్తాయన్నారు. దీర్ఘకాల, మధ్యస్థ కాలంలో రూపాయి విలువ మార్పుపైనే రిజర్వు బ్యాంక్ దృష్టి కేంద్రీకరిస్తుందన్నారు. రూపాయి విలువ స్థాయిని గానీ, ఒక బ్యాండ్‌ను గానీ ఆర్‌బీఐ చూడబోదన్నారు. ఎప్పుడైనా భారీ స్థాయిలో ఒడుదొడుకులు ఎదుర్కొంటే మాత్రమే సెంట్రల్ బ్యాంక్ జోక్యం చేసుకుంటామన్నారు. రోజువారీ విలువ తగ్గడం, పెరగడం గురించి పట్టించుకోబోమని స్పష్టం చేశారు. రూపాయి విలువ 5 శాతం పతనమైతే దేశీయంగా ద్రవ్యోల్బణం 30-35 బేసిస్ పాయింట్ల మేర పెరుగుతుందని గవర్నర్ తెలిపారు. అంతర్జాతీయ పరిణామాల వల్లే రూపాయి విలువ తగ్గుతోందన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలపై చేస్తున్న ప్రకటనలు రూపాయిని ఒత్తిడికి గురి చేస్తున్నాయన్నారు. దీనికి త్వరలోనే పరిష్కారం లభించొచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు.

గెలాక్సీ ఎస్ 25 సిరీస్‌కు 4.30 లక్షల ప్రీ ఆర్డర్లు

గుర్‌గావ్ : సామ్‌సంగ్ ఇటీవల ఆవిష్కరించిన గెలాక్సీ ఎస్ 25 సిరీస్‌కు విశేష స్పందన లభిస్తోందని ఆ కంపెనీ తెలిపింది. ఇప్పటికే 4.30 లక్షల యూనిట్లకు ప్రీ ఆర్డర్లు వచ్చినట్టు పేర్కొంది. అదే విధంగా గతేడాది గెలాక్సీ ఎస్ 24 సిరీస్‌తో పోల్చితే 20 శాతం ఎక్కువగా డిమాండ్ ఉందని వెల్లడించింది. ఎస్25 సిరీస్ ఫోన్లను ఫిబ్రవరి 7 నుంచి స్టోర్స్‌ల్లోనూ అందుబాటులోకి తెచ్చినట్టు వెల్లడించింది.

బ్రిటానియా బిస్కట్లు ప్రియం..!

బెంగళూరు : ప్రముఖ ఎఫ్ఎంసీజీ కంపెనీ బ్రిటానియా ఇండస్ట్రీస్ మార్చి ముగింపు నాటికి తమ ఉత్పత్తుల ధరలను 4.5 శాతం పెంచాలని యోచిస్తోంది. ఇదే విషయాన్ని ఆ కంపెనీ ఆర్థిక ఫలితాల వెల్లడి సందర్భంగా శుక్రవారం వెల్లడించింది. 2024 డిసెంబర్ త్రైమాసికంలోనూ 2 శాతం ధరలను పెంచింది. దీంతో అదనంగా రూ.100 కోట్ల రెవెన్యూను పొందినట్టు పేర్కొంది. గడిచిన త్రైమాసికంలో కంపెనీ రెవెన్యూ 6.5 శాతం పెరిగి రూ.4,463 కోట్లకు చేరినట్టు పేర్కొంది. నికర లాభాలు 4.5 శాతం వృద్ధితో రూ.582 కోట్లుగా నమోదయ్యాయి. ఈ ద్రవ్యోల్బణం తగ్గడం లేదనీ ప్రతీ ఒక్కరు అంచనాకు వచ్చారని బ్రిటానియా వైస్ చైర్మెన్ వరుణ్ బెర్రి పేర్కొన్నారు. ప్రభుత్వం విధించిన పామాయిల్ సుంకాలు, కోకో ధరలు ప్రభావం చూపుతున్నాయన్నారు.తృణధాన్యాలు 6.5 శాతం, నూనెలు, కొవ్వులు దాదాపు 15 శాతం, కూరగాయలు, పండ్ల ద్రవ్యోల్బణం అధికంగా ఒక్క అంకె లేదా రెండంకెల స్థాయిల్లో పెరిగిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

సిగ్నిఫై బ్రాండ్ అంబాసిడర్‌గా రష్మిక మందన్న



హైదరాబాద్ : గ్లోబల్ లైటింగ్ ఉత్పత్తుల కంపెనీ సిగ్నిఫై తమ నూతన బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రముఖ నటి రష్మిక మందన్నను నియమించుకున్నట్టు ప్రకటించింది. యువ వినియోగదారులను ఆకట్టుకోవడానికి ఈ భాగస్వామ్యం దోహదం చేయనుందని పేర్కొంది. అత్యుత్తమ ఆవిష్కరణలను తీసుకు రావడం పట్ల తాము విశ్వాసాన్ని కలిగి ఉన్నామని సిగ్నిఫై గ్రేటర్ ఇండియా సీఈఓ సుమిత్ జోషి పేర్కొన్నారు.

ఏఐతో వ్యాపార ఎత్తుగడల్లో మార్పులు

- హెచ్ఎంఏ లీడర్‌షిప్ కాన్‌క్లేవ్‌లో బీవీఆర్ మోహన్ రెడ్డి

నవతెలంగాణ - హైదరాబాద్

కృత్రిమ మేధా (ఏఐ) వల్ల నాయకత్వం, పని ప్రదేశం, వ్యాపార ఎత్తుగడల్లో తీవ్ర మార్పులు రానున్నాయని సైయంట్ చైర్మెన్ బీవీఆర్ మోహన్ రెడ్డి అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (హెచ్ఎంఏ) లీడర్‌షిప్ కాన్‌క్లేవ్ 2025లో మోహన్ రెడ్డి మాట్లాడారు. పోటీలో నిలబడటానికి వ్యక్తిగతంగా, సంస్థల పరంగాను టెక్నాలజీలోని కొత్త పోకడలను అందిపుచ్చుకోవాలని సూచించారు. స్వల్ప కాలంలోనే పలు ఉద్యోగాలపై ఏఐ ప్రభావం చూపనుందన్నారు. అదే విధంగా 2026-27 నుంచి ఏఐ రంగంలో విస్తృత స్థాయిలో ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయన్నారు. ఈ సమావేశంలో హెచ్ఎంఏ ప్రెసిడెంట్ చంద్రశేఖర్, పీడబ్ల్యూసీ పార్ట్‌నర్ రాజేష్ ధుడ్డు, జాగల్ ఫౌండర్ రాజ్ పి నారాయనమ్, హనీవెల్ ఆటోమేషన్ చైర్మెన్ గణేష్ నటరాజన్, అపోలో గ్రూపు ప్రమోటర్ సంగీత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఐటీబీపీకి జిమ్నీ వాహనాలు

న్యూఢిల్లీ : ఇండో టిబెటన్ బార్డర్ పోలీసు (ఐటీబీపీ) ఫోర్స్‌కు తాము 60 జిమ్నీ ఎస్‌యూవీ వాహనాలను అందించడానికి మారుతి సుజుకి ఒప్పందం కుదుర్చుకున్నట్టు తెలిపింది. ఇందులో భాగంగా న్యూఢిల్లీలో ఐటీబీపీ అడిషనల్ డైరెక్టర్ అబ్దుల్ ఘని మీర్‌కు మారుతి సుజుకి మార్కెటింగ్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థో బెనర్జీ వాహనాలను అందించారు. వీటిని లేహ్-లద్దాక్, అరుణాచల్ ప్రదేశ్ రీజియన్‌లో ఉపయోగించనున్నట్టు పేర్కొంది.

రెండు గజాల స్థలం లేకపాయే..

'గ్రేటర్'లో ఆరుబయటే మూత్ర విసర్జన

మరుగునపడిన మరుగు దొడ్లు

పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు నిర్వాహణ పై జీహెచ్ఎంసీ నిర్లక్ష్యం

ఆరు సర్కిల్స్‌లో 3 వేల టాయిలెట్స్ లెక్కలు

నిర్వహణ లేక అధిక సంఖ్యలో తొలగింపు



నవతెలంగాణ-సిటీబ్యూరో

గ్రేటర్ హైదరాబాద్ పేరు గొప్ప ఊరు దిబ్బంగా తయారైంది. ఇంత పెద్ద నగరంలో మూత్ర విసర్జన చేయడం కోసం టాయ్‌లెట్లు కట్టేందుకు రెండు గజాల స్థలం లేకపాయే. కొత్తగా మరుగుదొండ్ల నిర్మాణం లేకపోగా.. గతంలో నిర్మించిన వాటి నిర్వహణ లేక అధిక సంఖ్యలో పబ్లిక్ టాయిలెట్లను అధికారులే తొలగించారు. కొత్తగా నిర్మించేందుకు స్థలం లేదని జీహెచ్ఎంసీ చెబుతోంది. గ్రేటర్ హైదరాబాద్‌లో జనాభా కోటీ ముప్లై లక్షలకుపైగా దాటేసింది. ఇతర రాష్ట్రాలు, జిల్లాలు, శివారు ప్రాంతాల వారు ప్రతిరోజూ వివిధ పనులు, వ్యాపారం నిమిత్తం వేలాది మంది వస్తూ పోతుంటారు. కానీ వారికి కావాల్సిన మౌలిక వసతులు కల్పించడంలో జీహెచ్ఎంసీ విఫలమవుతోంది. ముఖ్యంగా పబ్లిక్ టాయిలెట్స్ లేకపోవడంతో నగరవాసులతోపాటు సందర్శకులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చివరికి రోడ్లపైనే మూత్ర విసర్జన చేస్తున్నారు. జీహెచ్ఎంసీ చెత్తపాయింట్లతోపాటు ఎక్కడ చెత్తాచెదారం కనిపించినా అక్కడే మూత్ర విసర్జన చేస్తుండటంతో ఆ ప్రాంతం కంపుకొడుతోంది. ఆ వైపు వెళ్లేవారు ముక్కు మూసుకుని వెళ్లాల్సిందే. ఈ పరిస్థితి గతంలోనూ ఉంది. రోడ్డుపై వెళ్లే వారితోపాటు అక్కడ నుంచి చెత్తాచెదారం సేకరించే పారిశుధ్య కార్మికుల పరిస్థితి చెప్పనక్కర్లేదు.

రోడ్లపైనే మూత్ర విసర్జన

నగరంలో సరిపడా పబ్లిక్ టాయిలెట్స్ లేకపోవడంతో కొందరు రోడ్లపై మూత్ర విసర్జన చేస్తున్నారు. దాంతో స్థానికులు, అటుగా వెళ్తున్నవారు రోగాల బారిన పడుతున్నారు. రోడ్లపై మూత్ర విసర్జన చేస్తున్న సమయంలో అదే సమయంలో అటుగా వెళ్లేవారు తలదించుకుని, దుర్వాసనల మధ్య వెళ్లాల్సి వస్తోంది.

ఆ టాయిలెట్స్ అందరికీ కావు

పెట్రోల్ బంకుల్లోని టాయిలెట్స్‌ను అందరికీ అందుబాటులోకి తీసుకుని రావాల్సిన బల్దియా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. కొన్ని బంకుల్లో టాయిలెట్స్ ఉన్నా అవి అందరికీ అందుబాటులో లేవు. పెట్రోల్ బంకుల్లో సిబ్బంది, పెట్రోల్ పోయించుకున్న కస్టమర్లకు మాత్రమే ఉపయోగించేందుకు అనుమతిస్తున్నారు. అందరికీ అనుమతి లేదు. గతంలో జీహెచ్ఎంసీ పరిధిలో 400వరకు పబ్లిక్ టాయిలెట్లు అందుబాటులో ఉండేవి. అందులో 135 బీటీటీ, 109 ప్రి ఫ్యాబ్రికేటెడ్ టాయిలెట్స్ ఉన్నాయి. 46 సులభ్, 57 ఇంజినీరింగ్, 15షీ టాయిలెట్స్, 20 కమ్యూనిటీ టాయిలెట్స్ ఉన్నాయి. (ఉన్నట్లు బల్దియా లెక్కలు చెపుతున్నాయి.) కానీ వీటిలో చాలా మేరకు టాయిలెట్స్ అధ్వానంగా తయారయ్యాయి. ప్రస్తుతం వాటిని తొలగిస్తున్నారు.

ఆరు జోన్లలో..

గ్రేటర్ పరిధిలో 9వేల కిలోమీటర్ల రోడ్లు ఉంటే, అందులో 5వేల కిలోమీటర్ల రోడ్ల ప్రధాన మార్గాల్లో ఉంటాయి. ప్రతి 500 మీటర్లకు టాయిలెట్ ఉండాలి. 400 వరకు టాయిలెట్స్ అందుబాటులోకి తీసుకొచ్చారు. మరిన్ని టాయిలెట్స్‌ను పెంచాలని గతంలో బల్దియా నిర్ణయించింది.

ప్రతి జోన్‌లో 500 టాయిలెట్స్ ఎక్కడా?

ఆరు జోన్ల పరిధిలో మరుగు దొడ్లను అందుబాటులోకి తీసుకొస్తామని గతంలో జీహెచ్ఎంసీ అధికారులు ప్రకటించారు. ప్రధాన రోడ్లు, జంక్షన్లు, పార్కులతోపాటు జనాభా అధికంగా ఉండే పలు ప్రాంతాల్లో బీఓటీ పద్ధతిలో గతంలో 3000 పబ్లిక్ టాయిలెట్స్‌ను నిర్మించామని చెప్పారు. ప్రతి జోన్‌లో 500 మరుగుదొడ్ల చొప్పున మొత్తం 3000 నిర్మించినట్టు అధికారులు లెక్కలు చూపారు. ఎల్బీనగర్, చార్మినార్, కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, ఖైరతాబాద్, సికింద్రాబాద్ జోన్లల్లో మరుగుదొడ్లను ఏర్పాటు చేశామన్నారు. అవి ఎక్కడా అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా జనాభా పెరుగుదలకు అనుగుణంగా పబ్లిక్ టాయిలెట్లను నిర్మించి, వాటిని ప్రతి రోజూ శుభ్రపరిచేందుకు జీహెచ్ఎంసీ ఏర్పాట్లు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

నిరుపయోగంగా మరుగు దొడ్లు

నగరంలో కాలకృత్యాలకు ఇబ్బందులు తలెత్తకుండా బయోటాయిలెట్స్, షీ టాయిలెట్స్, బస్‌షెల్టర్, మొబైల్, కమ్యూనిటీ, ఎఫ్‌టీబీ, ఈ టాయిలెట్స్ ఇలా వివిధ పేర్లతో (మహిళలకు, పురుషులకు వేర్వేరుగా) చార్మినార్, ఖైరతాబాద్, శేరిలింగంపల్లి, సికింద్రాబాద్ ఇలా వివిధ ప్రాంతాల్లో గతంలో నిర్మించారు. గ్రేటర్ ఆరు జోన్ల పరిధిలో దాదాపు 3000కుపైగా గతంలో టాయిలెట్స్‌ను నిర్మించినట్టు బల్దియా అధికారులు లెక్కలు ప్రకటించిన విషయం తెలిసిందే. కానీ వాటిల్లో అధిక ప్రాంతాల్లో నిర్వహణ చేయక.. అస్తవ్యస్తంగా మారడంతో తొలగించారు. అధికారుల నిర్లక్ష్యంతో నగరవాసులు, సందర్శకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

హనుమకొండ డీటీసీ శ్రీనివాస్ అరెస్ట్

- ఏసీబీ కోర్టులో హాజరు పరిచిన పోలీసులు
- రూ.15 కోట్లకుపైగా అక్రమ ఆస్తుల గుర్తింపు
- వరంగల్ డీటీఓ లక్ష్మీపై సస్పెన్షన్ వేటు
- వరంగల్ డీటీవోగా శోభన్‌బాబుకు అదనపు బాధ్యతలు

నవతెలంగాణ-హసన్‌పర్తి



ఉమ్మడి వరంగల్ డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ పుప్పాల శ్రీనివాస్‌ను ఏసీబీ అధికారులు అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నట్టు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఆయన నివాసం ఉంటున్న హనుమకొండ జిల్లా పలివేల్పులతోపాటు హైదరాబాద్, జగిత్యాల, కరీంనగర్‌లోని బంధువుల ఇండ్లల్లో మూడు చోట్లు ఏకకాలంలో సోదాలు కొనసాగాయి. రెండ్రోజులు తనిఖీలు చేపట్టారు. ఈ సోదాల్లో హైదరాబాద్‌లోని విల్లాలతో పాటు, పలు ఆస్తులకు సంబంధించిన కీలక పత్రాలను ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వరంగల్ ఏసీబీ డీఎస్పీ సాంబయ్య నేతృత్వంలోని అధికారులు హనుమకొండలో ఈ సోదాలు చేపట్టారు. అక్రమాస్తులు కలిగి ఉన్నట్టు ప్రాథమిక నిర్ధారణ తర్వాత ఏసీబీ అధికారులు శ్రీనివాస్‌ను అరెస్టు చేశారు. అనంతరం ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసులో విచారణను ఇంకా లోతుగా పరిశీలిస్తున్నట్టు ఏసీబీ డీఎస్పీ సాంబయ్య తెలిపారు. వరంగల్ రవాణా శాఖ కార్యాలయ ప్రక్షాళనపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. హనుమకొండ డీటీసీ శ్రీనివాస్ ఇంట్లో ఏసీబీ దాడులు, అరెస్టు తర్వాత వరంగల్ రవాణా డీటీవోగా విధులు నిర్వహిస్తున్న లక్ష్మీపై ఉన్నతాధికారులు సస్పెన్షన్ వేటు వేశారు. వరంగల్ ఇన్‌చార్జి డీటీఓగా వరంగల్ జిల్లా ఎంవీఐ శోభన్ బాబుకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

బాలికలపై లైంగిక దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి : ఐద్వా

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

బాలికలపై లైంగిక దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) డిమాండ్ చేసింది. ఈ మేరకు శనివారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్. అరుణజ్యోతి, మల్లు లక్ష్మి ఓ ప్రకటన విడుదల చేశారు. రంగారెడ్డి జిల్లాలో వారం రోజుల వ్యవధిలోనే ముగ్గురు బాలికలపై మానవ మృగాలు లైంగిక దాడులకు పాల్పడటం రాష్ట్రంలో మహిళల రక్షణ పరిస్థితి ఎంత దారుణంగా ఉందో తెలుస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. నార్సింగి, ఇబ్రహీంపట్నం, మంచాల ఘటనలు మహిళల్లో ఆందోళన, ఆవేదనను కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ ఘటనల్లో దోషులపై త్వరితగతిన విచారణ జరిపి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

స్థానిక ఎన్నికల విధుల్లో జేఎల్స్‌కు మినహాయింపునివ్వాలి

- రాష్ట్ర ఎన్నికల సంఘానికి టీజీజేఎల్ఏ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల విధుల్లో ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న జూనియర్ లెక్చరర్లు (జేఎల్స్), ఇతర సిబ్బందికి మినహాయింపునివ్వాలని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ల సంఘం (టీజీజేఎల్ఏ-475) రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కోరింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదినితోపాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణా, ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య, పరీక్షల నియంత్రణాధికారి జయప్రదబాయికి శనివారం ఆన్‌లైన్‌లో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొప్పిశెట్టి సురేష్ ఆన్‌లైన్ ద్వారా లేఖ రాశారు. ప్రస్తుతం ఇంటర్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు జరుగుతున్నాయని తెలిపారు. వచ్చేనెల ఐదు నుంచి వార్షిక పరీక్షలు ప్రారంభమవుతాయని వివరించారు. పంచాయతీ ఎన్నికలకు సంబంధించి సిబ్బందికి ఈనెల 10 నుంచి 15 వరకు శిక్షణ ఉంటుందంటూ కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. రాష్ట్రంలో 425 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో సుమారు నాలుగు లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని పేర్కొన్నారు. పరీక్షలు జరుగుతున్న సమయంలో వాటిలో పనిచేస్తున్న సిబ్బందికి శిక్షణ ఇస్తే విద్యార్థులు నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న అధ్యాపకులు, సిబ్బందికి ఎన్నికల విధులు, శిక్షణ నుంచి మినహాయింపునివ్వాలని కోరారు.

ఎన్నికల విధుల నుంచి మినహాయింపునివ్వాలి

- రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఇంటర్ బోర్డు విజ్ఞప్తి


నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గ్రామపంచాయతీ ఎన్నికల విధుల నుంచి ప్రభుత్వ, ప్రభుత్వరంగ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న అధ్యాపకులు, సిబ్బందికి మినహాయింపునివ్వాలని ఇంటర్ బోర్డు కోరింది. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదినికి శనివారం ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య లేఖ రాశారు. ఈనెల మూడున ప్రారంభమైన ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ఈనెల 22 వరు జరుగుతాయని వివరించారు. వచ్చేనెల ఐదు నుంచి 25 వరకు ఇంటర్ వార్షిక పరీక్షలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ పరీక్షలను సజావుగా, పారదర్శకంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిర్వహించాల్సి ఉందని పేర్కొన్నారు. పరీక్షల పర్యవేక్షణ కోసం ఇంటర్ బోర్డులో కేంద్రీకృత కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని వివరించారు. ఇది ఎంతో కీలకమైన సమయమని తెలిపారు. బోధన, బోధనేతర సిబ్బందికి పరీక్షల నిర్వహణకు సంబంధించిన విధులను కేటాయించామని పేర్కొన్నారు. సమన్వయం, ఇన్విజిలేషన్, పర్యవేక్షణ వంటి పనులుంటాయని వివరించారు. ఈ కారణాల రీత్యా ప్రభుత్వ ప్రభుత్వరంగ జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్న అధ్యాపకులు, ఇతర సిబ్బందికి గ్రామపంచాయతీ ఎన్నికల విధుల నుంచి మినహాయింపు కల్పించాలని కోరారు.

తులం బంగారం విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తా

- హైడ్రా విషయంలో నా అభిప్రాయం మారదు : ఎమ్మెల్యే దానం నాగేందర్

నవతెలంగాణ - బంజారాహిల్స్



పెండ్లయిన ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మితోపాటు తులం బంగారం ఇస్తామన్న హామీ విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తానని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. శనివారం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో జూబ్లీహిల్స్ డివిజన్, వెంకటేశ్వర కాలనీ, బంజారాహిల్స్ డివిజన్‌లకు చెందిన కల్యాణలక్ష్మి పథకం లబ్దిదారులకు చెక్కులను కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్, షేక్‌పేట్ ఎమ్మార్వో అనిత రెడ్డితో కలిసి ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తులం బంగారం విషయాన్ని ప్రజల పక్షాన ప్రస్తావించిన జూబ్లీహిల్స్ కార్పొరేటర్ మాటలను పరిగణలోకి తీసుకొని సీఎం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. తన ప్రాణమున్నంత వరకు బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం కృషి చేస్తానని చెప్పారు. హైడ్రా విషయంలో తన అభిప్రాయం మారదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు భారతి నాయక్, మామిడి నరసింగరావు, రెవెన్యూ అధికారులు, సిబ్బంది, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిర్వాసితుల 'నిర్వేదం'


- ఇల్లు లేని వారికే మొదటి ప్రాధాన్యతంటూ ప్రకటన
- మంజూరైన ఇండ్లకూ అడుగుపడని అమలు ప్రక్రియ
- అప్పుజేసి ఇదివరకే 95శాతం మేర ఇండ్లు కట్టుకున్న నిర్వాసితులు
- ముందుగాల మాకే 'ఇందిరమ్మ' నిధులివ్వాలంటూ డిమాండ్
- గతంలోనే రూ.5.4లక్షలు ఇస్తామని మాట తప్పిన బీఆర్ఎస్ సర్కారు

మధ్యమానేరు నిర్వాసితులు 10,631 మంది

ప్రత్యేక జీవో కింద సర్కారు ఇచ్చింది 4,696 ఇందిరమ్మ ఇండ్లే!



అనుపురం గ్రామం



మధ్యమానేరు

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

2015 జూన్ 1న అప్పటి సీఎం కేసీఆర్ వేములవాడలో పర్యటించిన సందర్భంగా మధ్యమానేరు నిర్వాసితులందరికీ ఇల్లు కట్టుకునేందుకు రూ.5.4లక్షలు ఇస్తామని మాటిచ్చారు. తీరా ఏడాది తరువాత 2016లో కరీంనగర్‌లో పర్యటించిన ఆయన 'నేను అవగాహన లేకుండా మాటిచ్చాను. గతంలో చెప్పినట్టు రూ.5లక్షలు ఇవ్వలేను' అంటూ తేల్చారు.

2023లో పీసీసీ అధ్యక్షుని హోదాలో నిర్వాసిత గ్రామాల మీదుగా పాదయాత్ర చేసిన రేవంత్‌రెడ్డి 'కేసీఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అందరికీ ఇందిరమ్మ ఇండ్ల కింద డబ్బులు ఇస్తాం' అంటూ భరోసా ఇచ్చారు.

ఇచ్చిన మాట ప్రకారం.. కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో మధ్యమానేరు 12 నిర్వాసిత గ్రామాలకు ప్రత్యేకంగా 4696 'ఇందిరమ్మ' ఇండ్లు మంజూరు చేస్తూ గతేడాది నవంబర్ 17న జీవో జారీ అయింది. అయితే, ఇల్లు లేనివారికే లబ్ది చేకూర్చుతామన్న నిబంధన నిర్వాసితులను నిర్వేదంలో పడేసింది. ప్రస్తుతం 95శాతం నిర్వాసిత కుటుంబాలు అప్పులేసి మరీ ఇండ్లు నిర్మించుకున్నాయి. ఊరుకు 30 మంది చొప్పున లెక్కేసినా 12 నిర్వాసిత గ్రామాల్లో ఇల్లు నిర్మించుకోని వాళ్ల 400మంది కూడా దాటరు. మంజూరైన ఇండ్లు ఏ లెక్కన నిర్వాసితులకు ఇస్తారోనన్న ఆందోళన మధ్యమానేరు ముంపు గ్రామాల్లో తీవ్రమైంది. ఇచ్చిన మాట ప్రకారం ప్రతి కుటుంబానికీ రూ.5.4లక్షలు ఇందిరమ్మ ఇండ్ల స్కీం కింద ఇవ్వాల్సిందేనన్న డిమాండ్ వ్యక్తం చేస్తున్నారు. తొలి విడత కింద 4696 ఇండ్లు ఇచ్చినా.. అదే ప్రత్యేక జీవో కింద మిగిలిన వారందరికీ ఒక్కో కుటుంబానికి ఒకే దఫాలో రూ.5.4లక్షలు ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రాజెక్టు నిర్వాసితుల వివరాలివీ..

2.32లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలన్న లక్ష్యంతో రాజన్న సిరిసిల్ల జిల్లాలోని బోయిన్‌పల్లి మండలం మనువాడ వద్ద 25.6 టీఎంసీల సామర్థ్యంతో మిడ్ మానేరు ప్రాజెక్ట్‌ను నిర్మించారు. 2006లో ప్రారంభమైన ఈ పనులు 2019లో పూర్తయ్యాయి. ప్రాజెక్ట్‌లో కొదురుపాక, వరదవెల్లి, నీలోజిపల్లి, శభాష్‌పల్లి, అనుపురం, రుద్రవరం, కొడిముంజ, చీర్లవంచ, చింతల్ ఠాణా, గుర్రవాణిపల్లె, ఆరెపల్లి, సంకెపల్లి మొత్తం 12 గ్రామాలు ముంపునకు గురయ్యాయి. 10,631 కుటుంబాలకు పరిహారమూ అందింది. నిర్వాసితులందరికీ పునరావాసం కింద ఒక్కో కుటుంబానికి 242 గజాల చొప్పున ఇంటి స్థలాన్ని కూడా ఇచ్చారు. ప్రస్తుతం ఆ స్థలాల్లో 95శాతం మేర కుటుంబాలు అప్పులు చేసి మరీ ఇండ్లు నిర్మించుకున్నాయి.

9 ఏండ్లుగా పోరాటం

2015లో ప్రతి నిర్వాసిత కుటుంబానికీ రూ.5.4లక్షలు ఇస్తామని అప్పటి సీఎం కేసీఆర్ మాట ఇచ్చి, తప్పడంతో ముంపు గ్రామాల ప్రజలు పోరుబాట పట్టారు. ధర్నాలు, రాస్తారోకోలు, రిలే, ఆమరణ దీక్షలు, మహాధర్నా, వంటావార్పు, పాదయాత్ర సహా ఎన్నో విధాలుగా తొమ్మిదేండ్లుగా పోరాటం చేసినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదు. 2019 ఆగస్టు 30న ముంపు గ్రామాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మహాధర్నా చేపట్టగా, పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్‌రెడ్డి హాజరై నిర్వాసితులకు మద్దతు ప్రకటించారు.

నిర్వాసితులేమో 10 వేల మంది.. వచ్చిన ఇండ్లేమో 4696

మొత్తం 10,631 మంది నిర్వాసితులు. తొలి విడతలో ప్రభుత్వం మంజూరు చేసిన 4696 ఇండ్లు.. ఇల్లు లేని వారికి వర్తింపజేస్తామని చెప్పింది. కానీ, ఇన్నేండ్లలో నిర్వాసిత కుటుంబాల్లో 95శాతం మందికిపైగా తమకిచ్చిన పునరావాస స్థలాల్లో ఇండ్లు నిర్మించుకున్నారు. కొంత మంది ఇతర ప్రాంతాలకు వలసవెళ్లి అక్కడ నిర్మించుకున్నారు. కొందరు మాత్రం డబ్బుల్లేక ఇల్లు కట్టుకోలేకపోయారు. 'బ్యాంకుల్లో రుణాలు తీసుకుని, ప్రయివేటుగా వడ్డీకి అప్పులు తీసుకుని ఇండ్లు కట్టుకున్నాం. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ఇండ్లు కట్టుకున్న వారికే మొదటి ప్రాధాన్యతగా అందరికీ ఒకే దఫాలో రూ.5.4లక్షలు ఖాతాల్లో జమ చేయాలి. ఆ తరువాతే మిగిలిన వారికి ఇవ్వాలి' అన్న డిమాండ్ ఇప్పుడు నిర్వాసిత గ్రామాల్లో వ్యక్తమవుతోంది. 'డబ్బులు ఇవ్వకుండా.. ఇల్లు కట్టుకుంటేనే ఇస్తామని మెలికపెట్టడం వల్ల ఇన్నాళ్లు మేము చేసిన పోరాటానికి, ప్రభుత్వం ఇచ్చిన మాటకు అర్థం లేకుండా పోతుంది' అంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అర్హులందరికీ రూ.5.4లక్షలు ఇవ్వాలి

ఎన్నో ఏండ్లుగా ఇంటి నిర్మాణ డబ్బుల కోసం ముంపు ప్రజలమంతా పోరాటాలు చేశాం. రూ.5.4లక్షలు ఇస్తామని చెప్పి కేసీఆర్ ప్రభుత్వం మాట తప్పింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ప్రత్యేక జీవో కింద తొలివిడతలో 4696 ఇండ్లు మంజూరు చేసింది. వెంటనే మలి విడత జాబితా కింద నిర్వాసితులందరికీ, అందులోనూ అప్పులు చేసి ఇండ్లు నిర్మించుకున్న కుటుంబాలందరికీ ఏకమొత్తంలో రూ.5.4లక్షలు ఇవ్వాలన్నదే మా కోరిక.



పిల్లి కనకయ్య, కాంగ్రెస్ వేములవాడ అర్బన్ మండలాధ్యక్షులు

ఒకేసారి నిర్వాసితులందరికీ ఇవ్వాలి

డ్యాం కోసం సర్వం కోల్పోయి ఆర్థికంగా, మానసికంగా కుంగిపోయాం. ప్రభుత్వం డబ్బులు ఇస్తదన్న నమ్మకంతోనే అప్పులు చేసి ఇండ్లు కట్టుకున్నాం. ఇప్పుడు మంజూరు చేసిన ఇండ్ల సంఖ్యకు, నిర్వాసిత కుటుంబాలకు పొంతన లేదు. 12 ముంపు గ్రామాల్లోని నిర్వాసిత కుటుంబా లందరికీ ఏక కాలంలోనే రూ.5.4లక్షలు చెల్లించాలి.



జక్కుల రవీందర్, చీర్లవంచ మాజీ సర్పంచ్

మధ్యమానేరు ముంపు గ్రామాలు, నిర్వాసిత కుటుంబాలు

ముంపు గ్రామం	నిర్వాసిత కుటుంబాలు
1.రుద్రవరం	1,170
2.అనుపురం	1,107
3.సంకెపల్లి	623
4.ఆరెపల్లి	73
5.కొడుముంజ	375
6.శభాష్‌పల్లి	316
7.చింతల్‌ఠాణా	1,224
8.చీర్లవంచ	2,595
9.గుర్రంవానిపల్లె	217
10.నీలోజిపల్లి	595
11.కొదురుపాక	1,459
12.వర్దవెల్లి	877
మొత్తం	10631

మా భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలి

- ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలి
- రంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట యాచారం ఫార్మా రైతుల ధర్నా
- ఏసీపీ జోక్యంతో శాంతించిన రైతులు



నవతెలంగాణ- రంగారెడ్డి ప్రాంతీయ ప్రతినిధి

'మా భూములు మాకు ఇవ్వాలి.. నిషేధిత జాబితా నుంచి తొలగించాలి. వెంటనే ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలి' అని రంగారెడ్డి జిల్లా యాచారం ఫార్మా బాధిత రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కలెక్టరేట్ ఎదుట పెద్దఎత్తున ఫార్మా రైతులు నిరసన వ్యక్తం చేశారు. తమను విచారణకు రావాలని కలెక్టర్ నోటీసు ఇచ్చి.. మళ్లీ రద్దు చేయడం ఏమిటని ప్రశ్నించారు. కలెక్టర్ వచ్చి సమాధానం చెప్పాలని రైతులు డిమాండ్ చేశారు. 'మాకు కలెక్టర్ నుంచి స్పష్టమైన సమాధానం వచ్చే వరకూ ఇక్కడి నుంచి కదిలేది లేదు' అని భీష్మించి కూర్చున్నారు. 'జై గాంధీ.. జై భీం.. రాజ్యాంగాన్ని పరిరక్షించాలి' అంటూ నినాదాలు చేశారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో రైతులకు, పోలీసులకు మధ్య వాగ్వివాదం జరిగింది. దాంతో రైతులు ప్రతిఘటించే ప్రమాదం ఉందని గమనించిన పోలీసులు.. ఏసీపీకి సమాచారం అందించారు. రైతు నాయకులతో మాట్లాడిన ఏసీపీ మంగళవారం కచ్చితంగా కలెక్టర్‌తో మాట్లాడిస్తామని హామీ ఇచ్చారు. దాంతో రైతులు శాంతించారు.

ఈ సందర్భంగా రైతు నాయకురాలు సరస్వతి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఫార్మా భూముల విషయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలన్నారు. తమ భూములను నిషేధిత జాబితా నుంచి తొలగించాలన్నారు. ఫార్మా భూములపై రాష్ట్ర ప్రభుత్వం రైతులకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులు తమ భూములకు ప్రభుత్వం నుంచి ఎలాంటి రుణాలూ పొందక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన పథకాలు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు సాగు చేసుకోలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారికి వినతిపత్రం అందజేశారు.

డంపింగ్ యార్డ్ రద్దయ్యే వరకు పోరాటం



- దశల వారీ పోరాటానికి సిద్ధం కావాలి
- నల్లవల్లి, పారానగర్ ప్రజలకు మద్దతుగా సీపీఐ(ఎం)
- పోలీసుల మోహరింపును లెక్కచేయకుండా ఊరంతా ర్యాలీ
- సీపీఐ(ఎం) అంటేనే పోరాటాల పార్టీ అన్న జనం
- నిర్బంధాలకు జంకేదిలేదు.. డంప్ యార్డ్‌ను పెట్టనిచ్చేది లేదు : సీపీఐ(ఎం)

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

నల్లవల్లి-పారానగర్‌లో రాంకీ సంస్థ, జీహెచ్ఎంసీ పెట్టాలనుకుంటున్న చెత్త డంపింగ్ యార్డ్‌ను రద్దు చేసే వరకు పోరాటం కొనసాగుతుందని సీపీఐ(ఎం) నేతలు అన్నారు. ప్రభుత్వం స్పందించి డంపింగ్ యార్డ్ ఏర్పాటును ఉపసంహరించుకునే వరకు దశలవారీ పోరాటానికి ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. శనివారం సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలంలోని నల్లవల్లి గ్రామాన్ని సీపీఐ(ఎం) నాయకులు సందర్శించారు. ఊరి నిండా వందలాది మంది పోలీసులు, అధికారులు మోహరించిన పరిస్థితుల్లో సీపీఐ(ఎం) నాయకులు నల్లవల్లి చేరుకోగానే జనం పెద్దఎత్తున ఇండ్ల నుంచి బయటికొచ్చారు. పోరాటాలు చేసే ఎర్రజెండా పార్టీ వాళ్ల మద్దతిచ్చేందుకు వచ్చినందున అందరం ఐక్యంగా ఉద్యమిద్దాం అంటూ మహిళలు, రైతులు, యువకులు, పిల్లలు సైతం వందలాదిగా కదలివచ్చి భారీ ర్యాలీ తీశారు. శివాజీ విగ్రహం సెంటర్‌లో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.రాజయ్య, అతిమేల మాణిక్ మాట్లాడుతూ.. పచ్చటి పంట పొలాల మధ్య చెత్తకుంపటి పెట్టి ఊర్లను వల్లకాడు చేయొద్దని ప్రభుత్వాన్ని కోరారు. జీహెచ్ఎంసీ, పొల్యూషన్, రెవెన్యూ అధికారులు, రాంకీ సంస్థ కలిసి పల్లెటూర్లను పాడుచేయాలని చూస్తే ఎర్రజెండా చూస్తూ ఊరుకోబోదని హెచ్చరించారు. ప్రజాభిప్రాయ సేకరణ చేయకుండానే పర్యావరణ అనుమతులొచ్చాయంటూ పారానగర్‌లో డంపింగ్ యార్డ్ పనుల్ని ప్రారంభించడం అప్రజాస్వామిక చర్య అన్నారు. జవహర్‌నగర్‌లో డంపింగ్ యార్డ్ పెట్టడం వల్ల వాయుకాలుష్యం, జల కాలుష్యం ఏర్పడి ఆ ప్రాంతమంతా వల్లకాడుగా మారుతుందన్నారు. అదే పరిస్థితిని పారానగర్, నల్లవల్లి ప్రాంతానికి తేవద్దని కోరారు. కాలుష్యం లేకుండా టెక్నాలజీని వాడుతామని చెబుతున్న అధికారులు అలాంటి టెక్నాలజీని ఇప్పటికే ఉన్న డంపింగ్ యార్డుల్లో పెట్టాలని సూచించారు. పారానగర్‌లో డంపింగ్ యార్డ్ పెట్టడం వల్ల చుట్టూ ఉన్న 13 గ్రామాలన్నీ కాలుష్య కోరల్లోచిక్కి తీవ్ర సమస్యలు ఏర్పడతాయన్నారు. వాయు కాలుష్యం, జలకాలుష్యం, భూగర్భ జలాలు పాడవ్వడం, పంట పొలాలు దెబ్బతినడం, పశుపోషణ, పాడి పరిశ్రమ, జీవాల పెంపకం వంటి జీవనోపాధులన్నీ ధ్వంసం అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. దుండిగల్ ఎయిర్‌పోర్ట్‌కు సమీపంలోనే డంపింగ్ యార్డ్ పెడితే పక్షులు, జీవరాసుల వల్ల ఎయిర్‌లైన్స్‌కు ఇబ్బందులేర్పడతాయన్నారు. ప్రజాభిప్రాయాలకు వ్యతిరేకంగా అధికారులు అప్రజాస్వామికంగా నిర్బంధాన్ని ప్రయోగించి పనులు చేయాలనుకుంటే పోరాటాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఊరి చుట్టూ వేల మంది పోలీసుల్ని మోహరించి డంపింగ్ పనులు చేయాల్సిన అవసరమేముందని ప్రశ్నించారు. ప్రజల జీవితాలను ధ్వంసం చేసే డంపింగ్ యార్డ్‌ను రద్దు చేసే వరకు ప్రజలంతా ఐక్యంగా పోరాడాలని కోరారు. ప్రజల పక్షాన సీపీఐ(ఎం) నికరంగా నిలబడి కొట్లాడుతుందన్నారు.

అధికారులు, రాంకీ సంస్థ ప్రజల మధ్య బేధాభిప్రాయాల్ని సృష్టించి దొడ్డిదారిన డంపింగ్ యార్డ్‌ను పెట్టాలని చూస్తున్నందున ప్రజలెవ్వరూ చీలిపోవద్దని కోరారు. జేఏసీగా ఏర్పడి దశలవారీగా పోరాటాలు చేయడం ద్వారానే డంపింగ్ యార్డ్‌ను అడ్డుకోగలమన్నారు. పోలీసులు నిర్బంధ చర్యలను ఉపసంహరించుకుని పికెట్స్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కలెక్టర్, ఆర్డీఓ స్థాయి అధికారెవ్వరూ ఊరికొచ్చి ప్రజలతో మాట్లాడకపోవడం దారుణమన్నారు. తహసీల్దార్ వచ్చినప్పటికీ డంపింగ్ యార్డ్ పెట్టేందుకు అనుకూలంగా మాట్లాడుతున్నందున ప్రజలెవ్వరూ నమ్మొద్ద న్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.నర్సింహులు, జిల్లా కమిటీ సభ్యులు నాగేశ్వర్, పటాన్‌చెరు ఏరియా సీనియర్ నాయకులు వాజిద్ అలీ, మాజీ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటమికి కేజ్రీవాల్ స్వయంకృతాపరాధమే కారణం

- ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై మహేష్‌కుమార్‌గౌడ్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఓటమికి ఆ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ స్వయంకృతాపరాధమే కారణమని టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ తెలిపారు. బీఆర్ఎస్‌తో ఆయన చేరడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోయారని శనివారం ఆయన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. మాజీ సీఎం కేసీఆర్ కూతురు కల్వకుంట్ల కవితతో ఆ పార్టీ నేతల లిక్కర్ వ్యాపారంతోనే ఆ పార్టీ పతనానికి పునాదులు పడ్డాయని ఆరోపించారు. కేజ్రీవాల్ కూడా అవినీతికి అతీతుడు కాదన్న అభిప్రాయం ప్రజల్లో నెలకొందని తెలిపారు. కవిత లిక్కర్ వ్యాపార కాంక్షయే ఆ పార్టీ సిద్ధాంతానికి తూట్లు పొడిచిందని స్పష్టం చేశారు. దీంతో పాటు కాంగ్రెస్ పార్టీని ఆయన శత్రువుగా పరిగణించడం కూడా ఓటమికి మరో కారణమైందన్నారు. కాంగ్రెస్‌తో పొత్తు వద్దన్న ఆయన నిర్ణయం బీజేపీ నెత్తిన పాలు పోసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్, ఆప్ విడివిడిగా పోటీ చేస్తే ఓట్లు చీలి కాషాయ పార్టీకి మేలు జరుగుతుందన్న చిన్న లాజిక్‌ను కేజ్రీవాల్ పసిగట్టలేకపోయారని ఎద్దేవా చేశారు.

బీసీలపై వైఖరేంటి?

- బీజేపీ, బీఆర్ఎస్‌లకు చనగాని దయాకర్ ప్రశ్న

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీసీల విషయంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల వైఖరేంటో చెప్పాలని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ ఆయా పార్టీల నాయకులను ప్రశ్నించారు. బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్ష పదవిని బీసీలకు ఇచ్చే దమ్ముందా? అని నిలదీశారు. కులగణన పూర్తి చేయడం ద్వారా సీఎం రేవంత్‌రెడ్డి బీసీల బాంధవ్యుడయ్యారని తెలిపారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం చారిత్రకమైన నిర్ణయమని స్పష్టం చేశారు. పదేండ్లు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ పార్టీ బీసీలను ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. బీసీలపై బీజేపీ మొసలి కన్నీరు కారుస్తున్నదని, వారి గురించి మాట్లాడే అర్హత లేదని విమర్శించారు.

కాంగ్రెస్ నుంచి సుభాష్‌రెడ్డి సస్పెన్షన్

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ నేత ఇ.సుభాష్‌రెడ్డిని టీపీసీసీ సస్పెండ్ చేసింది. టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మెన్ జి. చిన్నారెడ్డి శనివారం ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు. గతంలో ఆయనకు షోకాజ్ నోటీసులు జారీ చేసినప్పటికీ ఆయన సమాధానానికి పార్టీ సంతృప్తికరంగా లేదని ఆయన పేర్కొన్నారు.

నీట్ పరీక్షకు ముందుగానే

- వికలాంగ విద్యార్థులకు మార్గదర్శకాలు జారీ చేయాలి

న్యూఢిల్లీ : ఈ ఏడాదికి నీట్ బ్రోచర్‌ను విడుదల చేయడానికి ముందుగానే వైకల్యంతో బాధపడే విద్యార్థులకు మద్దతుగా తీసుకునే చర్యలకు వెసులుబాటు కల్పిస్తూ సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేయాలని వికలాంగ హక్కుల కార్యకర్తలు కోరారు. ఈ మేరకు వారు జాతీయ మెడికల్ కమిషన్ (ఎన్ఎంసీ)కి ఒక లేఖ రాశారు. ఈ చర్యల అమల్లో అనేక లోపాలు ఉన్నాయని వారు పేర్కొన్నారు. తగిన కమిటీలు, వసతి ఏర్పాటు వంటి చర్యలతో పాటూ ఇతర ముఖ్యమైన చర్యలను అమల్లో పెట్టాల్సి వుందన్నారు. డాక్టర్స్ విత్ డిజెబిలిటీస్ : ఏజెంట్స్ ఆఫ్ ఛేంజ్ గ్రూపు ఈ లేఖ రాసింది. వైకల్యంతో బాధపడే వారు మెడికల్ కోర్సుల్లో చేరడానికి తాజా మార్గదర్శకాలు జారీ చేయాలని ఎన్ఎంసీని కోరారు. ఇందుకోసం ఆయా కమిటీల్లో వికలాంగ న్యాయంపై కృషి చేసిన వారిని సభ్యులుగా నియమించాలని కోరారు.

పూల రవీందర్‌కు టీటీఏటీఎస్, బీటీఎఫ్‌టీజీ మద్దతు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

వరంగల్-ఖమ్మం-నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి జాక్టో ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్‌కు ట్రైబల్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్రం (టీటీఏటీఎస్), బహుజన టీచర్స్ ఫెడరేసన్ తెలంగాణ (బీటీఎఫ్‌టీజీ) మద్దతు ప్రకటించాయి. ఈ మేరకు ఆయా సంఘాల అధ్యక్షులు ఎస్ హరికిషన్ చౌహాన్, కొమ్ము రమేష్, ప్రధాన కార్యదర్శులు వి శ్రీనుపవార్, మందుల సైదులు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పూల రవీందర్‌ను గెలిపించాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ - మహేశ్వరం
ఆదివారం | ఫిబ్రవరి 09, 2025 | www.navatelangana.com

న్యాక్‌లో 100 శాతం ఉపాధి అవకాశాల కోర్సులు

- దరఖాస్తులను ఆహ్వానిస్తున్నాం : న్యాక్ డైరెక్టర్ శాంతి శ్రీ

నవతెలంగాణ-సిటీబ్యూరో



నేషనల్ అకాడెమి ఆఫ్ కన్‌స్ట్రక్షన్(న్యాక్)లో నిరుద్యోగ యువతకు వివిధ కోర్స్‌లో నాణ్యమైన నైపుణ్య శిక్షణతోపాటు 100శాతం ఉద్యోగ అవకాశలను కల్పిస్తుంది. ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు న్యాక్ డైరెక్టర్ శాంతి శ్రీ శనివారం తెలిపారు. సినిమాటోగ్రఫీ, వీడియో ఎడిటింగ్, యాంకరింగ్, డబ్బింగ్ అండ్ వాయిస్ ఓవర్ స్కిల్స్ కోర్స్‌ల కొరకు 90014 9225, లాండ్ స్కేప్ డిజైన్, ఇంటీరియర్ డిజైన్ కోర్సుల కోసం 9063208703, స్టోర్ కీపర్ కోర్స్ కొరకు 9676706414, ఏంఇపీతోపాటు ఫినిషింగ్ స్కూల్ కోర్స్ కొరకు 7097114947 ఫోన్ నెంబర్స్‌లల్లో సంప్రదించి రిజిస్టర్ చేసుకోవాలని డైరెక్టర్ సూచించారు. ఈ కోర్సులన్నీ ఈ నెల చివరి వారంలో వారంలో ప్రారంభమవుతాయన్నారు.



బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ లోని సామల పాపిరెడ్డి గార్డెన్స్ లో ఉన్న అభయాంజనేయ స్వామి దేవాలయం ప్రథమ వార్షికోత్సవ వేడుకల్లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇన్‌చార్జి అందెల శ్రీరాములు యాదవ్ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు సామల రంగారెడ్డి ఆలయ కమిటీ సభ్యులు శ్రీరాములు యాదవ్‌ను పూల మాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. బీజేపీ మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి,నాయకులు నవారు శ్రీనివాస్ రెడ్డి, కొంత సంపత్ రెడ్డి, గుండె గణేష్ బాబు, క్యారగారి అరవింద్, పన్నాల స్వీకృత్ రెడ్డి, గడ్డం మధుతేజ తదితరులు పాల్గొన్నారు. నవతెలంగాణ-బడంగ్‌పేట్

బస్తీ దవాఖానాలను తీసుకొచ్చిన కేసీఆర్

- మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



నవతెలంగాణ-బడంగ్‌పేట్

రాష్ట్రంలో నిరుపేదలకు మేలు చేసేందుకే మాజీ సీఎం కేసీఆర్ అధికారంలో ఉన్న సమయంలో బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేశారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు.శనివారం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్ గుడ పరిధిలో ఉన్న 25వ డివిజన్ రాజీవ్ గృహకల్ప కాలనీలో బస్తీ దవాఖాన, డ్వాక్రా భవనాలను శనివారం వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నిరుపేదలకు జబ్బు చేస్తే వైద్య ఖర్చులు భరించలేరని, వారిని దృష్టిలో ఉంచుకొని మాజీ సీఎం కేసీఆర్ అధికారంలో ఉన్న సమయంలో నియోజకవర్గానికి 10 బస్తీ దవఖానాలు, 8 అర్బన్ హెల్త్ సెంటర్లు తీసుకువచ్చారన్నారు. అందులో భాగంగా నేడు అల్మాస్‌గూడలో బస్తి దవాఖానా ప్రారంభించారని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనుల కోసం మంజూరు చేసిన రూ.270కోట్ల నిధులను రదు చేసిందని ఆరోపించారు.

తాము మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తామని, ఉస్మానియా ఆసుపత్రిలాగా హైదరాబాద్ నాలుగు వైపులా పెద్ద ఆస్పత్రులను నిర్మిస్తామన్నారు. మున్సిపల్ శాఖ సీఎం రేవంత్ రెడ్డి చేతిలో ఉందని, అందుకోసం అర్బన్ ప్రాంత అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు నిధులు మంజూరు చేయాలని కోరారు. త్వరలోనే బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పేదల సంక్షేమానికి 50 పడకల ప్రభుత్వ ఆస్పత్రిని మంజూరు చేయించి పనులు పూర్తి చేసి ప్రారంభించుకుందామని సబితా ఇంద్రారెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ బి వెంకటేశ్వర్, జిల్లా బస్తీ దవఖాన ఇన్‌చార్జి వినోద్ కుమార్, డాక్టర్ గీత, బాలాపూర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బాలమణి, స్థానిక మాజీ కార్పొరేటర్ లలిత కృష్ణ, డాక్టర్ గాయత్రి,డాక్టర్ అఖిల, డీపీఎమ్‌ఓ అక్రమ్, వైద్య సిబ్బంది పున్న శ్రీనివాస్, రంజిత్, ఇటుకల రాజేందర్ రెడ్డి, కమలాకుమారి, అజయ్ కుమార్, సాయిగౌడ్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, మాజీ కార్పొరేటర్లు సూర్లగంటి అర్జున్, ఏనుగు రామిరెడ్డి, బోయపల్లి శేఖర్ రెడ్డి, సంరెడ్డి వెంకట్ రెడ్డి, పెద్ద బావి ఆనంద్ రెడ్డి, తుఫాన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఎంఎస్‌పీ చట్టం తేవాలి

- కార్మిక, రైతు ప్రజావ్యతిరేక బడ్జెట్‌ను ఉపసంహరించుకోవాలి
- సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు



సదస్సులో మాట్లాడుతున్న ఎండీ అబ్బాస్

నవతెలంగాణ-చంపాపేట్

రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కోసం ఎంఎస్‌పీ చట్టం తేవాలని సీఐటీయూ రాష్ట్ర కోశాధికారి వంగూరు రాములు డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్‌ను నిరసిస్తూ సీఐటీయూ హైదరాబాద్ సౌత్ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని సంతోష్ నగర్ సీఐటీయూ కార్యాలయంలో శనివారం సదస్సు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎం.ఎస్.పి చట్టం తెచ్చేది లేదని, అందుకు అవసరమైన నిధులు కేటాయించ బోమని కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో చెప్పడం స్పష్టంగా కనిపించిందన్నారు. రైతన్నలను మార్కెట్ శక్తుల దోపిడీకి వదిలేసిందని చెప్పారు. ఎరువుల సబ్సిడీలో కోతలు పెట్టి ధరలను పెంచడానికి కారణం అవుతుందనీ, ఇది రైతు వ్యతిరేక బడ్జెట్ అని దుయ్యబట్టారు. అలాగే కార్మికుల కనీస వేతనాలు పెంపుదల గాని, ఇతర శ్రామిక ప్రజల ఆదాయాలు పెరిగే విధంగా గానీ ఈ బడ్జెట్‌లో ఎటువంటి ప్రతిపాదన లేదన్నారు. పైగా యజమాన్యాల కోసం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు అమలు జరిపే విధంగా, సరళీకత ఆర్థిక విధానాలు మరింత వేగంగా అమలు చేసేలా ఈ బడ్జెట్‌లో ప్రదిపాదించారని తెలిపారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఐసీడీఎస్‌కు కేటాయింపులు లేవని, స్కీం వర్కర్ల క్రమబద్ధీకరణ గురించి ప్రస్తావన లేదని, అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రతకు సంబంధించిన అంశాలు బడ్జెట్‌లో పొందుపరచలేని పరిస్థితి ఉందన్నారు. కావున ఈ బడ్జెట్ కార్మిక, రైతు వ్యతిరేక బడ్జెట్ అని దీన్ని వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు

సీఐటీయూ సీనియర్ నాయకులు ఎండీ అబ్బాస్ మాట్లాడుతూ భారతీయ బీమా రంగంలో 100 శాతం ఎఫ్‌డీఐ ప్రకటించి విదేశీ కార్పొరేట్ల చేతిలోకి పెట్టేందుకు బీజేపీ ప్రభుత్వం సిద్ధమైందని తెలిపారు. ఇది దేశభక్తి కాదు విదేశీ భక్తి అవుతుందన్నారు. విద్యుత్ రంగాన్ని కూడా ప్రయివేటీకరించేలా ప్రతిపాదించడం ప్రజావ్యతిరేక విధానమేనన్నారు. సింగరేణి ఆర్టీసీ వంటి అనేక రంగాలను అమ్మకానికి తెలంగాణలో పెట్టారనీ, ఇదే జరిగితే తెలంగాణలో వ్యవసాయ సంక్షోభం తలెత్తుతుందన్నారు. రాష్ట్రంలో ప్రధానంగా వ్యవసాయ విద్యుత్ మీదే ఆధారపడి నడుస్తున్నదన్నారు. అదే ప్రయివేటీకరణ అయితే మంచినీరు, తాగునీరు తెలంగాణ ప్రజలకు అందలేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు. అలాగే పాల మూరు రంగారెడ్డి కాలేశ్వరం లాంటి ఏ ఒక్క ప్రాజెక్టుకైనా జాతీయ హెూదా ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు.

సీఐటీయూ హైదరాబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రం పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలపై అఖిలపక్షాన్ని ఏర్పాటు చేసి చర్చించాలని డిమాండ్ చేశారు. కార్మికవర్గం బీజేపీకి వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు తెలంగాణలో కాంగ్రెస్ మొక్కుబడిగా కార్యక్రమాలు చేస్తూ బీజేపీకి అనుకూలించే విధంగా చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రం నుంచి బీజేపీ ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది ఎంపీలున్నా రాష్ట్ర అభివద్ధికి గురించి మాట్లాడడం లేదన్నారు. కావున కేంద్ర బీజేపీ సర్కార్‌ను బోన్‌లో నిలబెట్టి ప్రజాక్షేత్రంలో ఎండబెట్టడం ద్వారానే రాష్ట్రానికి నిధులు రాబట్టడం సాధ్యమవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో 6 గ్యారంటీలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు తగిన విధంగా కేటాయింపులు చేపట్టాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎం మీనా, జిల్లా నాయకులు ఎస్ కిషన్, కే జంగయ్య, ఎల్ కోటయ్య, బాబా, బి రాములు, ఏ కృష్ణ, సీఐటీయూ సీనియర్ నాయకులు జి విటల్, నాగేశ్వరరావు, సత్తార్, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

రాక్‌టౌన్ కాలనీలో పర్యటించిన కార్పొరేటర్, జోనల్ కమిషనర్



నవతెలంగాణ- నాగోల్

నాగోల్ డివిజన్ పరిధిలోని రాక్ టౌన్ కాలనీలోని పార్కులకు తగినన్ని నిధులను కేటాయించి అభివద్ధి పరిచి వాటిని పరిరక్షించాలని కోరుతూ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల్ అరుణ సురేంద్రనాథ్ యాదవ్‌లకు కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్ర వినోద్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీవాసులు కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ మేరకు శనివారం జోనల్ కమిషనర్‌తో కలిసి కార్పొరేటర్ కాలనీలో పర్యటించారు. కాలనీలోని పార్కులు అభివృద్ధికి నోచుకోక ప్రజలకు ఉపయోగంలో లేకుండా పోయాయని, దీంతో వాటిపై దష్టి సారించి తగిన నిధులను అందించి 4వేల జనాభా కలిగిన రాక్ టౌన్ ప్రజలకు పార్కులను అభివృద్ధి పరిచి వినియోగంలోకి తేవాలని కోరారు. కాలనీలో ప్రజలకు తగిన పార్కులు ఉన్నప్పటికీ వారు వినియోగించుకోలే కపోతున్నారని కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వినోద్ రెడ్డి కార్పొరేటర్ , జోనల్ కమిషనర్ల దష్టికి తెచ్చారు. కాలనీలోని బరేల్ గ్రౌండ్ లను అనుమతి లేకపోయినా వారికి ఇతర ప్రాంతాల్లో కేటాయించినప్పటికీ వినియోగించుకుంటున్నారని దీంతో అటువంటి పార్కులు కూడా అభివద్ధికి నోచుకోక కాలనీ ప్రజలకు వినియోగంలో లేకపోతున్నాయని తెలిపారు. అటువంటి పార్కులను గుర్తించి చర్యలు చేపట్టి కాలనీ ప్రజలకు వినియోగించుకునే విధంగా చూడాలని అధికారులను కోరారు. అధికారులు కార్పొరేటర్ సానుకూలంగా స్పందించి ఈ రెండు విషయాలలో తప్పకుండా సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ జోనల్ సిటీ ప్లానర్ శ్రీనివాస్ యాదవ్, డిప్యూటీ కమిషనర్ తిరుపతి యాదయ్య, డీఈ కనకయ్య, వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, టీపీఎస్ అక్బర్, సునీలు శ్రీనివాస్, ఇతర అధికారులు, కాలనీ సంక్షేమ సంఘం కార్యదర్శి నాగవెల్లి జైపాల్ రెడ్డి ,వైస్ ప్రెసిడెంట్ మణిపాల్ రెడ్డి, సూర్యనారాయణ, నాగరాజు, రాంరెడ్డి, మాధవరెడ్డి, లక్ష్మణ్, సంజీవ రెడ్డి, దుర్గ అపార్ట్మెంట్ రవీందర్ రెడ్డి, సైదయ్య, నాగేశ్వర్ రెడ్డి, శర్మ, గులాబ్బు చంద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గీత తదితరులు పాల్గొన్నారు

బడుగు బలహీన వర్గాల ఐక్యతతోనే రాజ్యాధికారం



- ఆలోచన వ్యవస్థాపక అధ్యక్షులు కటికం నర్సింగ్ రావు

నవతెలంగాణ-ఎల్బీనగర్

రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల ఐక్యతతోనే బీసీలు అధికారంలోని వస్తారని ఆలోచన వ్యవస్థాపక అధ్యక్షులు కటికం నర్సింగ్ రావు తెలిపారు. నాగోల్‌లోని ఆలోచన కార్యాలయంలో ఫిబ్రవరి 1 నుంచి 9 వరకు వరకు వివిధ కుల సంఘల ఆత్మీయ సమ్మేళనాలు జరుగుతున్నాయని తెలిపారు. ఆలోచన వ్యవస్థాపకులు కటికం నర్సింగ్ రావు అధ్వర్యంలో జరిగిన సంచార జాతుల కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వెనుకబడిన కులాలు ఐక్యంగా ఉండాలన్నారు. అప్పుడే రాజ్యాధికారం వస్తుందని చెప్పారు. వచ్చే ఎన్నికలకు బడుగు బలహీన వర్గాలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సభ ఒంటెద నరేందర్ అధ్యక్షతన జరిగింది. సమావేశం విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరున కటికం ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం నర్సింహా, దొంత ఆనందం, సిద్దుల రవీందర్, సిద్దుల కుల సంఘం అధ్యక్షులు, పస్నీరు నాగేశ్వర్ రావు, పూసల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, దేరంగుల బాలరాజు, వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు, సామల యాదగిరి, మాజీ అధ్యక్షుల సంచార జాతుల, బొప్పాల బాబు, తోలుబొమ్మలా కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, సంచార జాతుల కుల మేధావులు, విద్యావేత్తలు, బీసీ ఉద్యమ కారులు పాల్గొన్నారు.

వనస్థలిపురంలో నేడు ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ -ఎల్బీనగర్

వనస్థలిపురంలోని వికేకానంద పార్క్‌లో ఆదివారం ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు గద్దె విజయ్ నేత తెలిపారు. ఈ శిబిరం వివేకానంద పార్క్ ఆవరణలో ఉంటుందని చెప్పారు.ఉచిత వైద్య శిబిరాన్ని ముత్తూట్ ఎం జార్జ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. కిడ్నీ, గుండె, లివర్, షుగర్, బీపీ సంబంధించిన టెస్టులను ఉచితంగా నిర్వహించి రిపోర్టులు వెంటనే ఇవ్వనున్నట్టు గద్దె విజయ్ నేత తెలిపారు. అందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు.క్యాంపు నిర్వాహకులు 18 సంవత్సరాలుగా ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూన్నారు. ఇతర వివరాల కోసం విజయ్ నేత ఫోన్ నెంబర్ 98497 46176ను సంప్రదించొచ్చు.



ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటా

- మురుకుంట్ల అరవింద్ శర్మ

నవతెలంగాణ-దిల్ సుఖ్ నగర్

పార్టీకి సైనికుల్లా పని చేసిన వారిని ఆపద సమయంలో ఆదుకుంటానని బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ హామీ ఇచ్చారు. ఆర్కే పురం డివిజన్ కు చెందిన తెలంగాణ ఉద్యమ కారుడు, బీఆర్ఎస్ డివిజన్ నేత ముచ్చింతల జగన్‌కు ఇటీవల గుండె పోటు రావడంతో అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. శనివారం అరవింద్ శర్మ హాస్పిట ల్‌కు వెళ్లి ఆయనను పరామర్శించి ధైర్యం చెప్పారు. తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేసిన జగన్ బీఆర్ఎస్ పార్టీకి కూడ కీలక నేతగా పని చేస్తున్నారని, ఆయనకు అన్ని విధాలుగా ఆరోగ్య వైద్య సేవలు అందే విషయంలో అండగా ఉంటానని హామీ ఇచ్చారు. పార్టీ శ్రేణులు ఆపదలో ఉంటే మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సహకారంతో తనవంతుగా ఆర్థిక సహాయ సహకా రాలు అందజేస్తున్నామన్నారు. ఈ నెల 6న జగన్‌కు గుండె పోటు రావడంతో అపోలో ఆస్పత్రి వైద్యులు జగన్‌కు స్టంట్ వేశారు. పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ డివిజన్ నేతలు బాలు శ్రీ, జావేద్, మహేష్ లు ఉన్నారు.

వీరన్న గుట్టపై మహాశివరాత్రికి ఏర్పాట్ల పర్యవేక్షణ

- కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి



నవతెలంగాణ-హాయత్ నగర్

జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి హయత్ నగర్ ప్రాంతంలోని ఉన్న పురాతనమైన శివాలయాన్ని శనివారం సందర్శించారు. వీరన్న గుట్ట పై పాదయాత్రగా చుట్టూ ఉన్న పరిసరాలను, శివరాత్రి పర్వదినాన వేల సంఖ్యలో దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను వివిధ కాలనీ సంక్షేమ సభ్యులతో కలసి స్వయంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో ప్రాచీనమైన దేవాలయ స్థలాన్ని అందరం కలిసి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలన్నారు. దేవాదాయ శాఖ నుంచి వస్తున్న నిధులతో, చుట్టుపక్కల ఉన్న కాలనీ వారి ధన,వస్తువు, ఇతర సహాయ సహకారాలతో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్దామని అన్నారు. గత సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఏర్పాట్లను జీహెచ్ఎంసీ, విద్యుత్ ,పోలీస్,వివిధ శాఖలతో సంబంధిత అధికారులకు తెలియజేసి శివరాత్రి పండుగ పర్వదిన రోజున భక్తి పారాయణతో భజన కార్యక్రమాలు ఏర్పాటు చేసుకొని ఆహ్లాదకరంగా, ఆనందంగా ఉపవాస దీక్షను జరుపుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరన్న గుట్ట శివాలయం నిర్వాహకులు శివ దీక్షా స్వాములు, స్వాతి రెసిడెన్సి, అంజలి రెసిడెన్సీ,శ్రీ షిరిడి సాయి కాలనీ, శివం హిల్స్ కాలనీ, పవనగిరి కాలనీ, చండేశ్వరి కాలనీ,లక్ష్మి భవాని కాలనీ, ఇతర కాలనీవాసులు బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే పిల్లలను వ్యాపారంవైపు ప్రోత్సాహించాలి

- ఇందు ఇంటర్నేషనల్ స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ఎస్ అరుణ రెడ్డి



నవతెలంగాణ - నాగోల్

విద్యార్థి దశ నుంచే పిల్లల ను వ్యాపార రంగాల వైపు ప్రోత్సహించాలని, కేవలం ఉద్యోగులుగా మిగిలిపోనివ్వొదని ఇందు ఇంటర్నేషనల్ స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎస్ ఎస్ అరుణ రెడ్డి అన్నారు. బండ్ల గూడ లో హిందూ ఇంటర్నేషనల్ స్కూల్ లో శనివారం నిర్వహించిన ఫన్ ఫేయిర్ 2025 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా క్యామ్ కిట్ సంస్థ అధినేత గౌతమ్ సిద్దార్థ్, నాన్ వేజ్ రెస్టారెంట్ చీఫ్ చెఫ్ ప్రణవీ సిద్దార్థ్‌లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఫుడ్ స్టాల్స్,గేమ్ స్టాల్స్, డ్యాన్స్ ఏరియా, ఆర్ట్, క్రాఫ్ట్ స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఇలా ఏర్పాటు చేసి వాటిని సేల్ చేశారు. దీని వల్ల విద్యార్థులకు వ్యాపారం ఎలా చేయాలో విద్యార్థి దశ నుంచే అలవాటవుతుందని పాఠశాల ప్రిన్సిపాల్ మోహన్ ప్రసాద్ రెడ్డి అన్నారు. అమ్మగా వచ్చిన డబ్బులను విద్యా ర్థుల కోసమే కేటాయిస్తామని పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీకళ అన్నారు. ఈ కార్యక్రమం ఇంత ఘనవిజయం సాధించాడానికి కారణం తమ ఇన్‌చార్జి, ఉపాధ్యాయులు, ముఖ్యంగా విద్యార్థుల తల్లిదండ్రులేనని పాఠశాల డైరెక్టర్ శశాంక్ అన్నారు.



కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ముదావత్ గోవింద్

నవతెలంగాణ-బడంగ్‌పేట్

కాంగ్రెస్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బడంగ్ పేటకు చెందిన మూడావత్ గోవింద్ నాయక్ నియమిస్తూ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి ఉత్తర్వులు జారీ చేసి డీసీసీ ప్రధాన కార్యదర్శి హర్షలతల చేతుల మీదుగా నియామకపత్రాన్ని శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ముదావత్ గోవింద్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేస్తున్నారనన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అములు చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి- సంక్షేమమే అజెండా పనిచేస్తుందని తెలిపారు. తనపై నమ్మకంతో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియామకాన్ని సహకరించిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రంగారెడ్డి డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి తమలపాకుల హర్షలత ఇతర నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు డీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియామకానికి సహకరించిన తమలపాకుల హర్షలతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

గరిగుట్ట పెద్దమ్మ జాతర కళ్యాణ మహెూత్సవం పోస్టర్ ఆవిష్కరణ.



నవతెలంగాణ-బడంగ్‌పేట్

జల్ పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న గరిగుట్ట పెద్దమ్మ జాతర సంబంధించిన పోస్టర్ ను కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, టీపీసీసీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దీప భాస్కర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ బుడుమల యాదగిరి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జల్ ఫల్లి మాదన్న గూడ అటవి ప్రాంతంలోని గరిగుట్టలో 9,10 తేదీల్లో గరిగుట్ట పెద్దమ్మ జాతర జరగనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా వివర్స్ సెల్ అధ్యక్షులు మస్న రవి కుమార్, నాయకులు యూసఫ్ ఖాద్రి, మాస్టారు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మెూత్సవాలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు



- భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు
- రాచకొండ సీపీ సుధీర్ బాబు

నవతెలంగాణ-సిటీబ్యూరో

త్వరలో ప్రారంభం కానున్న కీసరగుట్ట బ్రహ్మెూత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా, ప్రశాంతంగా జరిగేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని రాచకొండ సీపీ సుధీర్‌బాబు తెలిపారు. తీసుకోవలసిన భద్రతాపరమైన చర్యలు, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చేయాల్సిన బందోబస్తు ఏర్పాట్ల గురించి రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు శనివారం నేరేడ్‌మెట్ లోని రాచకొండ కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ, వైద్యం, రోడ్లు భవనాలు, మున్సిపల్, దేవాదాయ శాఖల నుండి సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ మాట్లాడుతూ బ్రహ్మెూత్సవాల సమయంలో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండడం వల్ల కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, విఐపీలతో పాటు సాధారణ భక్తులకు కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మహిళా భక్తులు, పిల్లలు, వృద్ధుల కోసం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వైద్యబృందం అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో ప్రజల సౌకర్యార్థం డాక్టర్ల బృందంతో పాటు అంబులెన్సును, బీపీ షుగర్ వంటి వాటితో పాటు ఇతర అత్యవసర మందులు కూడా అందుబాటులో ఉంచాలని సూచించారు. సురక్షితమైన తాగునీరుతో పాటు వేసవి తాపానికి కొందరు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉంది కాబట్టి ఓఆర్ఎస్ ప్యాకెట్లు విస్తతంగా అందుబాటులో ఉంచాలని సూచించారు. పారిశుధ్య ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని, మహిళల కోసం ప్రత్యేకంగా మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేసేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. కీసర బ్రహ్మెూత్సవాలు జరిగే ప్రాంతంలో మద్యపానం, అమ్మకం రెండిటి నిషేధాన్ని అధికారులు సక్రమంగా అమలు చేయాలని, గుట్ట ప్రాంతంలో ప్రాణాంతకమైన పాములు సంచరించే అవకాశం ఉంది కాబట్టి పాములు పట్టే వాళ్లను, ఆలయ సమీపంలోని చెరువు వద్ద కొందరు భక్తులు ప్రమాదవశాత్తు చెరువులో పడే అవకాశం ఉంది కాబట్టి గజ ఈతగాళ్ళను అందుబాటులో ఉంచాలని సూచించారు. మహిళా భక్తుల రక్షణ కోసం షీ టీం బృందాలు కూడా విధుల్లో ఉండాలని పేర్కొన్నారు. నిరంతరాయ విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని, ఎటువంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా ఫైర్ సేఫ్టీ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ శాఖల సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేసి బ్రహ్మెూత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని కమిషనర్ సూచించారు. డీసీపీలు పీవీ పద్మజ, అరవింద్ బాబు, జి.నరసింహారెడ్డి, ఇందిర, రమణారెడ్డి, మల్లారెడ్డి, శ్యామ్, నాగలక్ష్మి, అదనపు డీసీపీ శివకుమార్‌తోపాటు ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి ఆలయానికి శంకుస్థాపన



- పాల్గొన్న ఎమ్మెల్యే రంగారెడ్డి, రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్ రాంరెడ్డి

నవాతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ మునుగనూర్ లోని గుట్టపై వెంకటేశ్వర స్వామి ఆలయానికి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి శనివారం మున్సిపాలిటీ ప్రజలు, నాయకులతో కలిసి మధ్య శంకుస్థాపన మహెూత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్ఛరణాల మధ్య, మంగళవాయిద్యాలు, భక్తుల ఉత్సాహపూరిత వాతావరణంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఆలయ నిర్మాణం ద్వారా ఆ దేవదేవుడి ఆశీస్సులతో సమాజానికి, ప్రజలకు శుభం కలగాలని ఆయన ఆకాంక్షించారు. జూబ్లీహిల్స్‌లోని వేంకటేశ్వరస్వామి ఆలయం, భువనగిరిలోని స్వర్ణగిరి టెంపుల్ మాదిరిగా ఈ ఆలయాన్ని తీర్చిదిద్దుతామని అన్నారు. సకల సౌకర్యాలతో ఆలయ నిర్మాణం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ మల్‌రెడ్డి రాంరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ యాదిరెడ్డి, కాంగ్రెస్ యువ నాయకుడు అభిషేక్ రెడ్డి, సీనియర్ నాయకులు బొక్క భీంరెడ్డి, వేముల స్వాతి అమరేందర్‌రెడ్డి, కొశికె ఐలయ్య, నక్క శివలింగం గౌడ్, తాళ్లపల్లి మోహన్‌గుప్తా, కాకుమాను సునీల్, కుంట గోపాల్‌రెడ్డి, వంగేటి గోపాల్‌రెడ్డి, గుత్తా వెంకట్‌రెడ్డి, కొంతం వెంకటరెడ్డి (జానీ), వాసు, డా.రాగ్యానాయక్, మున్సిపల్ కమిషనర్ అమరేందర్‌రెడ్డి, డీఈ భిక్షపతి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

10,350 సోనాలికా ట్రాక్టర్ల అమ్మకాలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

సోనాలికా ట్రాక్టర్స్ జనవరిలో అత్యధికంగా 10,350 ట్రాక్టర్ల అమ్మకాలను నమోదు చేయడం ద్వారా 2025 నూతన సంవత్సరాన్ని స్ఫూర్తిదాయకంగా ప్రారంభించింది. జనవరి 2024లో కంపెనీ మొత్తం 9,769 ట్రాక్టర్ల అమ్మకాలను సాధించింది. ఈ సందర్భంగా ఇంటర్నేషనల్ ట్రాక్టర్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ రామన్ మిట్టల్ మాట్లాడుతూ 'మేం ఎల్లప్పుడూ మా నమ్మకానికి, మూడు ప్రధాన తత్వాలకు అనుగుణంగా జీవించాం. ఉత్తమ ఉత్పత్తులు, సేవలను అందించడం, మా వాటాదారుల ప్రయోజనాలను చూసుకోవడం. ఎలాంటి సత్వర మార్గాల్లేకుండా నైతికంగా వ్యాపారం చేయడం. ట్రాక్టర్ పరిశ్రమలో కొత్త పనితీరు ప్రమాణాలను నిర్ణయించడానికి మా పరిమితులను అధిగమించడానికి ఇది ఎల్లప్పుడూ మాకు ప్రేరణనిచ్చింది" అని తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
ఆదివారం | ఫిబ్రవరి 09, 2025 | www.navatelangana.com

సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



నవతెలంగాణ-అంబర్‌పేట

ఎస్సీ వర్గీకరణ అసెంబ్లీలో అమలు చేసి దళితుల జీవితాల్లో వెలుగు నింపిన మహోన్నత నేత రేవంత్ రెడ్డి అని కాంగ్రెస్ ఖైరతాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి తోలుపునూరి కృష్ణ గౌడ్ అన్నారు. శనివారం అంబర్‌పేట అలీ కేఫ్ చౌరస్తాలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బోయ రమణ మాదిగ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రి దామోదర రాజనర్సింహాల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు హరినాథ్ రెడ్డి, పోలినేని రామ్మోహన్‌రావు, విజితా రెడ్డి, మురళీకృష్ణ, శ్రవణ్ కుమార్, మహేష్, దేవానంద్ , రవీందర్, పద్మా, రేణుక, జంగయ్య, దరం తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ డైరీ ఆవిష్కరణ



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ డివిజన్‌లో శనివారం భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) ఆధ్వర్యంలో రూపొందించిన తన సంవత్సర, డైరీ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పార్టీ డివిజన్ ఇన్‌చార్జి ఎర్రం శ్రీనివాస్, డివిజన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొండా శ్రీధర్‌రెడ్డి, ఆవుల కరణ్‌కుమార్‌లు హాజరై డైరీని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శోభ, బియ్యం శ్రీని వాస్, పరుశురామ్, గంటల రాజు, బాస్కర్ నేత, దీన్‌ఐయాల్ రెడ్డి, శ్రీదర్ గౌడ్, సబా, టిల్లు, సంతోష్, సత్యనారాయణ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆకర్షిస్తున్న కృష్ణ కలగర అవార్డు గెలుచుకున్న ఫోటోగ్రఫీ

5 రోజుల 'గలేరియా-2025' ఫొటో ఎగ్జిబిషన్‌లో ప్రదర్శన



నవతెలంగాణ-సిటీబ్యూరో

'మాదాపూర్‌లోని స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో' 'గలేరియా-2025' పేరుతో తెలంగాణ ఫోటోగ్రాఫిక్ సొసైటీ ఏర్పాటు చేసిన ఫోటోగ్రఫీ ఎగ్జిబిషన్‌లో నిష్ణాతులైన ఫోటోగ్రాఫర్, వ్యాపారవేత్త కృష్ణ కలగర ఫోటోగ్రఫీ అందరినీ ఆకట్టుకుంటుంది. ఎమోషనల్ డెప్త్‌ను ఆవిష్కరించే విధంగా కృష్ణ కలగర చిత్రాలు ఈ నెల 11వ తేదీ వరకు ఈ ప్రదర్శనకు ఉండనున్నాయి. ఈ ఫోటోల ప్రదర్శన, మానవ భావోద్వేగాలు, స్వభావం, సాంస్కృతిక గుర్తింపు ఇతివృత్తాలను లోతుగా పరిశోధించే ఫోటోగ్రాఫ్‌ల సేకరణను కలిగి ఉంది. గేమింగ్, టెక్నాలజీ, మారథాన్ రన్నింగ్, షూటింగ్ స్పోర్ట్స్‌లో విభిన్నమైన అభిరుచులను కలిగి ఉన్న కృష్ణ కలగర "ఫోటోగ్రఫీ ద్వారా, మానవ అనుభవాన్ని తెలిపే క్షణాలను సంగ్రహించే ప్రత్యేక సామర్థ్యం తనకు ఉంది అన్నారు. ప్రతిభావంతులైన ఫోటోగ్రాఫర్‌లతో కలిసి ఈ ఫోటోల ప్రదర్శనలో నేను తీసిన చిత్రాలు కూడా భాగం అయినందుకు సంతోషిస్తున్నానీ, తాను తీసిన ప్రతి ఫోటో ఒక కథను చెబుతుందనీ, దానిలో భావోద్వేగం కనబడే విధంగా ఫోటో తీయడంలో తాను సఫలీకృతున్ని అయ్యాయనీ, వీటిల్లో ఒక ఫోటోకి 2 జాతీయ స్థాయి అవార్డులను పొందానని తెలిపారు. 'ఫోటోగ్రఫీ కేవలం చిత్రాలను తీయడం మాత్రమే కాదు. ఇది భావోద్వేగాలను, జీవిత సారాంశాన్ని సంగ్రహించడం' అని కలగరా చెప్పారు. ప్రపంచం గురించి మన అవగాహనను రూపొందించడంలో కళ లోతైన ప్రభావాన్ని కృష్ణ నొక్కి చెప్పారు.

జవాబుదారితనం పెంచేలా
కమిషనర్ ప్రత్యేక చర్యలు

- సమయం వృధాకాకుండా సందర్శకులు, ప్రజలు అధికారులను కలిసేందుకు చర్యలు
- త్వరలో అందుబాటులోకి ఓ ప్రత్యేక యాప్



నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్ఎంసీలో అధికారుల్లో జవాబుదారితనం పెంచేలా కమిషనర్ ఇలంబర్తి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే ఒక వైపు అక్రమాలు, అవినీతిని అడ్డుకునేందుకు ఆయన ఇంటెలి జెన్స్, స్టేట్ విజిలెన్స్ నిఘా విభాగాలు ఎంక్వైరీకి ఆదేశించిన సంగతి తెలిసిందే. దీనికి తోడు ప్రజల నుంచి వచ్చే సమస్యలను పరిష్కరించటంలో అధికారుల్లో జవాబుదారి తనాన్ని పెంచేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా తొలుత సందర్శకులు, ప్రజలు అధికారులను కలిసేందుకు ప్రత్యేకమైన విధానాన్ని చేపట్టాలని నిర్ణయించుకున్న కమిషనర్ ఓ ప్రత్యేకమైన యాప్‌ను అందుబాటులోకి తీసుకొస్తున్నట్టు సమాచారం. విజిటర్స్ యాప్ పేరిట దీన్ని తొలుత కమిషనర్ పేషీలో అమలు చేస్తారని సమాచారం. దాన్ని ఫలితాల తర్వాత జీహెచ్ఎంసీ పరిధిలోని ఆయా సర్కిల్, జోన్ ఆఫీసుల్లో కూడా విజిటర్స్ యాప్‌ను అందుబాటులోకి తీసుకురావాలని కమిషనర్ ఇలంబర్తి భావిస్తున్నట్టు తెలిసింది.

సాధారణ సందర్శకులకు కమిషనర్ సాయంత్రం మూడు నుంచి నాలుగు గంటల మధ్య కలిసేందుకు అనుమతిస్తుండగా, ప్రజాప్రతినిధులకు ప్రతి రోజు సాయంత్రం అయిదు నుంచి ఆరు గంటల మధ్య కలిసేందుకు కమిషనర్ సమయమిస్తున్నారు. అయితే చాలామందికి అవగాహన లేకపోవడంతో జీహెచ్ఎంసీకి వెళ్లి అక్కడి సిబ్బంది, అధికారుల సమయాన్ని వధా చేస్తున్నారు. అయితే యాప్ అందుబాటులోకి తీసుకొస్తే జీహెచ్ఎంసీకి వచ్చేవారిలో ఫిర్యాదుదారులెవరు, వారు నిజంగానే ఫిర్యాదు చేయటానికే వచ్చారా? లేక ఇతర ఏమైనా పనిపై వచ్చారా అనే విషయం తెలిసిపోనుంది. ముఖ్యంగా వివిధ అంశాలపై కమిషనర్‌ను కలిసేందుకు వస్తున్న ఫిర్యాదుదారుల పేరు, చిరునామా, ఫోన్ నెంబర్లను స్వీకరించి, వాటిని యాప్ లో అప్‌లోడ్ చేసిన తర్వాత ఫిర్యాదు దారుడికి ఓటీపీ వస్తే, దాని ద్వారా సదరు ఫిర్యాదుదారుడు కమిషనర్‌ను కలిసేందుకు అనుమతి ఇవ్వనున్నారు. ఈ యాప్ అందుబాటులోకి వస్తే సందర్శకుల్లో గందరగోళం తగ్గడంతోపాటు, సమయం వృధాకాకుండా సదురు అధికారులను కలుసుకునే అవకాశం ఉంటుందని పలువురు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ప్రజాసంఘాల మహా ధర్నాను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-ధూల్‌పేట్

కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో 10న చేపట్టే మహాధర్నాను జయప్రదం చేయాలని సీఐటీయూ, ప్రజా సంఘాల జోన్ నాయకులు అబ్దుల్ సత్తార్, మీనాలు పిలుపునిచ్చారు. చార్మినార్, బహదూర్ పురా జోన్ ప్రజాసంఘాల కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ 10న ఇందిరాపార్క్ దగ్గర జరగబోయే ప్రజాసంఘాల మహాధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తూ ప్రజలను మోసం చేస్తుందన్నారు. అసంఘటిత రంగా కార్మికులు, మైనారిటీలు యువకులు, మహిళలు ఇతర రంగాల ప్రజల బడ్జెట్‌ను నీరు కార్చరన్నారు. కార్మిక కనీస వేతనాలు, శ్రామిక ప్రజల ఆదాయాల మెరుగుదలకు ఈ బడ్జెట్ లో కనిపించడం లేదన్నారు. అన్ని వర్గాలకు ఈ బడ్జెట్ నిరాశపరిచిందని ఆరోపించారు. పైగా యాజమాన్యాల కోసం తెచ్చిన లేబర్ కోడ్స్‌ను అమలు జరిపే ఉద్దేశంతో ఈ బడ్జెట్ ఉన్నట్టు కనిపిస్తుందన్నారు. ఈ బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ అన్ని వర్గాల ప్రజలందరూ పాల్గొని ఈ ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోన్ నాయకులు ఆబిద్ అలి, పీ.నాగేశ్వర్, ఎండి.బాబా తదితరులున్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

ఎమ్మెల్యే ముఠా గోపాల్



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. రాంనగర్ డివిజన్‌లోని బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య పార్క్ ఎదురుగా రూ.9 లక్షల వ్యయం, సోప్ ఫ్యాక్టరీ లైన్‌లో రూ.6 లక్షల వ్యయంతో డ్రయినేజీ పైప్‌లైన్ పనులను కార్పొరేటర్ రవి చారితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అత్యధిక నిధులతో శిథిలా వ్యవస్థలో ఉన్న డ్రయినేజీ పైప్‌లైన్ పనులను విడుతల వారీగా ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాంనగర్ డివిజన్ అధ్యక్షుడు శంకర్, మీడియా ఇన్‌చార్జి ముచ్చకుర్తి ప్రభాకర్, బాబులు వెంకట కృష్ణ, ముందుగొండ మురళి, కళ్యాణ్ నాయక్, రమేష్ రెడ్డి, కూరగాయల శ్రీనివాస్, టీవీ రాజు, సత్యనారాయణ,గండు వెంకటేష్, పోస్టర్ శ్రీను,బీజేపీ నాయకులు గడ్డం నవీన్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

'పర్యావరణ పరిరక్షణ దైవ సంరక్షణతో సమానం'



- ప్రపంచ పర్యావరణ సంస్థ అధ్యక్షులు డా.సిహెచ్.భద్ర

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

పర్యావరణ పరిరక్షణ దైవ సంరక్షణతో సమానం అని ప్రపంచ పర్యావరణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డా. సిహెచ్.భద్ర అన్నారు. ఈ మేరకు శనివారం సంస్థ ప్రధాన కార్యదర్శి నిఖిల్ సాయి కోనేటి, ప్రపంచ పర్యావరణ సంస్థ ఉపాధ్యక్షులు కార్యక్రమ నిర్వహకులు మిట్టపల్లి రామకృష్ణ ఆధ్వర్యంలో హెచ్ఎండ్ఆర్ బ్లాక్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ సీఎస్ఆర్ నిధులతో యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలం దేశ్ముఖ్ గ్రామంలోని మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల ప్రాంగణంలో విద్యార్థుల చేత పర్యావరణ ప్రతిజ్ఞ చేపించి వారితో మొక్కలు నాటించినట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సదస్సులో అమెరికా నుంచి వచ్చిన సంస్థ గ్లోబల్ చైర్మెన్ డాక్టర్ హరి ఇప్పనపల్లి మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఆశయాలను విద్యార్థి లోకానికి ప్రపంచానికి చాటి చెప్పాలన్న ఏకైక లక్ష్యంతో ప్రపంచ పర్యావరణ సంస్థ పర్యావరణ పరిరక్షణ కోసం పని చేస్తుందన్నారు. సంస్థ స్కూల్ ప్రోగ్రాం డైరెక్టర్ డా.ఏ.జోష్ణ రావు మాట్లాడుతూ పర్యావరణ రక్షణ బాధ్యత అన్నారు. హెచ్ఎండ్ఆర్ బ్లాక్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీ సంస్థ ప్రతినిధి హరీష్ మాట్లాడుతూ సంస్థ చేస్తున్న అన్ని కార్యక్రమాలకు తమ వంతు తోడ్పాటు ఎప్పటికీ ఉంటుందన్నారు. దయానంద రావు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడంలో ఉన్న ఆనందం ఉన్న తృప్తి ప్రపంచంలో మరెక్కడ దొరకదన్నారు. సంస్థ ప్రధాన కార్యదర్శి నిఖిల్ సాయి మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ సంస్థ ఈచ్ వన్ టీచ్ వన్ ప్లాంట్ వన్ కార్యక్రమాన్ని 12 ఏండ్ల క్రితం ప్రారంభించామన్నారు. సంస్థ కోశాధికారి రిజ్వాన్ అహ్మద్ మాట్లాడుతూ రోజు రోజుకు పెరిగిపోతున్న కాలుష్యం భూతం నుంచి జీవ జాతిని మానవ జాతిని సంరక్షించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ సహాయ కార్యదర్శి రాజేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు ఆర్.వినోద్ రెడ్డి, రామకృష్ణ, శంకర్, మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల హెచ్ఎం నాగభూషణం చారి, పాఠశాల, కళాశాల లెక్చరర్లు, ఉపాధ్యాయులు పాల్గొని సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం మెమోరియల్ అవార్డులు, సర్టిఫికెట్ లతో సత్కరించారు.

బీసీలు ఏకమై సీఎం స్థానానికి పోటీ పడాలి

సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ రాష్ట్ర వ్యవస్థాపకులు జాతీయ ప్రధాన కార్యదర్శి బొద్రమౌని పురుషోత్తం

నవతెలంగాణ-ముషీరాబాద్

రాష్ట్ర ప్రభుత్వ కులగణన సర్వే ఆధారంగా బీసీలు అత్యధికంగా ఉన్నందున ముఖ్యమంత్రి పదవికి పోటీ పడాలని సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపకులు జాతీయ ప్రధాన కార్యదర్శి బొద్రమౌని పురుషోత్తం అన్నారు. సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ విస్తృత స్థాయి సమావేశం శనివారం చిక్కడపల్లిలోని రాష్ట్ర కార్యాలయంలో నాయకులు ఇంద్రాల శేఖర్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి బొద్రమౌని పురుషోత్తం హాజరై మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ఉచిత పథకాలతో అధికారంలోకి వచ్చి 11 నెలలు గడుస్తున్నా మహిళలకు ఉచిత బస్సు తప్ప ఏ ఒక్క పథకాన్ని అమలు చేయలేదన్నారు. ప్రభుత్వం మాటల గారడితో ముందుకు వెళుతుంది తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని కులగణన సర్వేతో జనాభా లెక్క ప్రకారం బీసీ కులాలలో ముదిరాజు కులస్తులు ఎక్కువగా ఉన్నందున ఇప్పుడున్న ప్రభుత్వం సర్వే చేసిన లెక్క ప్రకారం తెలంగాణ సీఎం పదవి బీసీ వాళ్లకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ముదిరాజ్ బిడ్డలందరూ ఈ సీఎం కుర్చీ కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతు రుణమాఫీ అంటున్న ప్రభుత్వం ఏ ఒక్క రైతు ఖాతాలో కూడా ఒక్క రూపాయి కూడా రుణమాఫీ చేయలేదన్నారు. ప్రభుత్వం బీసీలను అడ్డుపెట్టుకొని క్యాబినెట్ విస్తీర్ణంలో బీసీ డిప్యూటీ సీఎం అంటున్నారని ఇప్పుడున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సరిపోవడం లేదా లేక భట్టి విక్రమార్కను ఈ పదవి ముదిరాజులకు కేటాయించాలని చూస్తున్నారా జనాభా లెక్క ప్రకారం తెలంగాణ సీఎం పద వి ముదిరాజులకు కేటాయించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నటువంటి కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ పట్ట భద్రుల నియోజకవర్గ అభ్యర్థి శ్రీశైలం ముదిరాజును అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐడబ్ల్యూటీయు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఝూన్సీ, రాష్ట్ర సహాయ కార్యదర్శి గోవిందునాయక్, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి.భాను ప్రసాద్, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి.సుజాత ,సూర్యాపేట జిల్లా కార్యదర్శి పి.సురేష్, సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా యునైటెడ్ రంగారెడ్డి జిల్లా సహా కార్యదర్శి సీహెచ్ రాజు, బాలాపూర్ మండల కార్యదర్శి బీ.నవీన్, సహాయ కార్యదర్శి బి.లావణ్య ,బి.నాగలక్ష్మి, ఆఫీస్ బేరర్, గ్రేటర్ హైదరాబాద్ మహిళా సంఘం అధ్యక్షులు పి.జ్యోతి నాగేంద్రమ్మ సంధ్యారాణి జి. కృష్ణ తదితరులు పాల్గొన్నారు

వైద్యారోగ్య శాఖలో మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యం..

పబ్లిక్ అండ్ హెల్త్ నర్సెస్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ఫిమేల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు పాత మహాలమ్మ



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

వైద్య ఆరోగ్య శాఖలో పని చేస్తున్న మహిళా ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు పబ్లిక్ అండ్ హెల్త్ నర్సెస్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ ఫిమేల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు పాత మహాలమ్మ అన్నారు. కోఠిలోని డీఎంహెచ్ఎస్ క్యాంపస్ ప్రాంగణంలో నిర్వ హించిన అసోసియేషన్ మావేశంలో మహిళా ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. డీహెచ్ డాక్టర్ రవీందర్ నాయక్‌కు దృష్టికి తమ సమస్యలు వివరించామన్నారు. వెంటనే ఆ సమస్యలపై స్పందిస్తూ పరిష్కారం దిశగా వేగవంతం చేస్తున్నామని చెప్పారని ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పలు సమస్యలపై చర్చించారు. వివిధ జిల్లాల నుండి వచ్చిన అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ.. వైద్య ఆరోగ్య శాఖలో మహిళల సమస్యల పరిష్కారం కోసం ఇన్నాళ్లకు మహిళల కోసం ప్రత్యేకంగా అసోసియేషన్ ఏర్పాటు చేయడం తమకెంతో ధైర్యాన్నిస్తుందన్నారు. మహిళలు ఎదుర్కొంటున్న సనుస్యల పరిష్కారానికి విశేషమైన కృషి చేస్తున్న అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు పాత మహాలమ్మ, ప్రధాన కార్యదర్శి రమాదేవి, ఉపాధ్యక్షురాలు ప్రమీల, మల్లీశ్వరి, రాజశ్రీ, ప్రచార కార్యదర్శి పద్మావతి, సహాయ కార్యదర్శి కుర్షిదా బేగంలకు కృతజ్ఞతలు తెలిపారు. అసోసియేషన్ బలోపేతానికి తనువంతు కృషి చేస్తానన్నారు. పలు జిల్లాల నుంచి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారు లుగా నియమించినట్లు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు పాత మహాలమ్మ ప్రకటించారు. నూతనంగా నియమితులైన జిల్లా కార్యవర్గాన్ని ఆమె అభినందించారు.

చార్మినార్‌లో వేగవంతంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే..

- చార్మినార్ డిప్యూటీ కమిషనర్ సరిత..



నవతెలంగాణ-ధూల్‌పేట్

జీహెచ్ఎంసీ చార్మినార్ సర్కిల్ -9 పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగవంతంగా సాగుతుందని ఆ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సరిత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చార్మినార్ సర్కిల్ -9 పరిధిలో 80వేల పైచిలుకు ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తు లు వచ్చాయన్నారు. వీటిలో 60వేలకు పైగా దరఖాస్తులు గతంలోనే పూర్తి చేశామన్నారు. ప్రస్తుతం కేవలం ఎనిమిది శాతం దరఖాస్తులు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని త్వరలో రెండు రోజుల్లో దరఖాస్తులను పరిశీలన పూర్తి చేస్తామని తెలిపారు. సర్కిల్ పరిధిలో ఏడు డివిజన్‌లో 58 మంది సిబ్బంది తమ బృందాలతో దరఖా స్తులను పరిశీలించినట్లు ఆమె స్పష్టం చేశారు. ఈ సర్వే నిస్పక్ష పాతంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రానున్న రెండు రోజుల్లోనే పూర్తిగా ఈ సర్వేను పూర్తి చేస్తామని ఆమె వెల్లడించారు. త్వరలో ఉన్నతాధికారులు ఆదేశాల మేరకు వార్డు సభలను ఏర్పాటు చేసి అర్హులైన వారి వివరాలను వెల్లడిస్తామని పేర్కొన్నారు. ఆ సభలోనే రేషన్ కార్డులతో పాటు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను అందించేందుకు తమ వంతు కృషి చేస్తామని ఆమె స్పష్టం చేశారు.

డయాబెటిస్‌లో ప్రపంచంలోనే రెండో స్థానంలో భారత్



నవతెలంగాణ-ముషీరాబాద్

డయాబెటిస్ వ్యాధులు భారత్ ప్రపంచంలో రెండో స్థానంలో ఉందని, డయాబెటిస్‌లో మానవ శరీరంలోని ప్రతి అవయవం ఎఫెక్ట్ అవుతుందని పలువురు డాక్టర్లు పేర్కొన్నారు. మైక్రో ల్యాబ్స్ లిమిటెడ్ బెంగుళూరు ఆధ్వర్యంలో హెూటల్ మారియట్‌లో డయాబెటిస్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ కార్డియాలజిస్ట్ హైగ్రీవరావు, కార్డియాలజిస్ట్ డాక్టర్ సాయి రవిశంకర్, నెఫ్రాలజిస్ట్ డాక్టర్ జి.సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డయాబెటిస్ కార్డియాలజీ కేసెస్ అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలో డయాబెటిస్ వ్యాధిలో చైనా మొదటి స్థానంలో ఉండగా భారత రెండవ స్థానంలో ఉందని పేర్కొన్నారు. డయాబెటిస్ వల్ల శరీరంలోని గుండె, కిడ్నీలు, లివర్ తదితర అవయవాలు చెడిపోయే ప్రమాదం ఉందన్నారు. డయాబెటిస్ మానవ శరీరంపై ఎలాంటి ప్రభావాలు చెబుతుందని అంశాలపై చర్చించారు. డయాబెటిస్ వ్యాధి నుంచి ఇలా కాపాడుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మైక్రో ల్యాబ్స్ లిమిటెడ్ సేల్స్ మేనేజర్ మురళి కృష్ణ రాజు తో పాటు పలువురు డాక్టర్ లు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణవేణి స్కూల్‌లో విద్యా విభాగ విషయ ప్రదర్శన





నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో 'విద్యా విభాగ విషయ ప్రదర్శన' (ఎడ్యుకేషన్ ఎక్స్‌ఫో) నిర్వహించారు. ముఖ్య అధితులుగా క్రిష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్ ప్రెసిడెంట్ పి జయపాల్‌రెడ్డి, జోనల్ ఇన్‌చార్జ్ జహంగీర్, పాఠశాల ప్రధానాచార్యులు బెన్నీ వారిని ఆహ్వానించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు మారుతున్న కాలానుగుణంగా విద్యారంగంలోని మార్పులు, సమాజంలోని మార్పులను, తేడాలను, మన సంస్కృతీ, సంప్రదాయాలను, విషయాలను విశ్లేషిస్తూ విద్యార్థులు ప్రదర్శనలు చేశారు. ఈ (ప్రదర్శనలో) భాగంగా పరిశోధన పదార్థాలు, సాధనాలు, నమూనాలను, నేపథ్యాలను, విజ్ఞార శాస్త్ర ప్రదర్శనను ఆకర్షణీయంగా ప్రదర్శించారు. మన ఆచార సంప్రదాయాలను అద్భుతంగా వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ కే.వీ రమణాచారి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

డాక్టర్ కే.వీ రమణాచారి 73వ జన్మదినం పురస్కరించి ఆయన నివాసంలో కలిసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దేవాదాయ శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కాందూరి కృష్ణమాచారి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక చిత్రకారుడిగా తెలుపుతున్నాను. కళారంగానికి ఆయన ఒక మహా వృక్షమని ఉభయ రాష్ట్రాల్లో తెలుగు వారికి ఏకైక ఐ.ఏ.ఎస్ అధికారి కళ పోషణ కపోదీక్షతో చేస్తున్నారన్నారు. వారి సేవలు ఎనలేనివని కొనియాడారు.

హాకీ టోర్నమెంట్‌లో హైమావతి పాఠశాల బాలికలకు మొదటి స్థానం



నవతెలంగాణ-అంబర్‌పేట


హైదరాబాద్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన హాకీ పోటీలలో విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమం లాల్ బహదూర్ శాస్త్రి స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో అండర్ 14 హాకీ విభాగంలో అంబర్‌పేట డివిజన్ ప్రేమ్ నగర్‌లోని హైమావతి పాఠశాల బాలికలు మొదటి స్థానం బాలురు రెండవ స్థానం సాధించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ జిల్లా విద్యాధికారిణి రోహిణీ ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. విజేతలను డీఇఓ జిల్లా గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ శ్రీదేవి అభినందించారు. ఈ సందర్భంగా హైమావతి స్కూల్ ప్రిన్సిపల్ నిరంజన్ మాట్లాడుతూ హాకీ టోర్నమెంట్‌లో విద్యార్థులు విజేతలుగా నిలబడడం తమకు గర్వకారణమని భవిష్యత్తులో మరింత ముందు సాగాలని విద్యార్థులను అభినందించారు.

ఘనంగా మధుసూదన్‌రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-అంబర్‌పేట

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది కడారి మధుసూదన్ రెడ్డి జన్మదిన వేడుకలు పార్టీ నాయకుల కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు మోర శ్రీరాములు ముదిరాజ్, ఎర్రబోలు నరసింహారెడ్డి, మహేందర్ రెడ్డి, రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-ముషీరాబాద్

ఇన్ఫోసిస్ (పూణే, హర్యానా, చెన్నై భారతదేశంలోని వివిధ రాష్ట్రాలు) నుండి ఉత్తమ విజేతలకు మెమెంటోల పంపిణీ చైర్‌పర్సన్ కె.హెచ్.ఎస్. జగదాంబ ఈ సారి 2025 ఏప్రిల్ 1న జరిగే జాతీయ జెండా వేడుకలను జరుపుకోవడానికి అన్ని రాష్ట్రాలు ముందుకు వస్తున్నాయని అభినందించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
ఆదివారం | ఫిబ్రవరి 09, 2025 | www.navatelangana.com

మేడ్చల్ ఐటీఐలో రేపు జాబ్‌మేళా

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఉపాధి కల్పన అధికారి రాధిక



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్ ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ)లో ఈ నెల 10వ తేదీన పీఎంఎన్ఏఎం స్కీం ద్వారా 'అప్రంటీస్ అండ్ జాబ్‌మేళా' నిర్వహించనున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఉపాధిక కల్పన అధికారి రాధిక పేర్కొన్నారు. మేడ్చల్ పరిసర ప్రాంతంలో గల ఎంఎన్‌సీ కంపెనీలు ష్నైడర్ ఎలక్ట్రిక్, రాణె ఇంజిన్ వాల్వ్ ఫెనెస్టా, మేఘా ఇంజినీరింగ్, రాక్ వెల్, మహీంద్ర, మేథ ఇంజినీరింగ్ లాంటి కంపెనీలు గల దాదాపు 800కు పైగా ఖాళీల భర్తీ, అప్రంటీస్ కోసం హాజరు కానున్నట్టు తెలిపారు. ఉదయం 9:30 గంటల నుంచి ఔత్సాహికులు పదో తరగతి, ఐటీఐ అర్హత గల వారు లాంగ్ మెమోలు, ఆధార్ కార్డులు, పాన్ కార్డులు, సేవింగ్ అకౌంట్ పాస్ బుక్‌లను రెండు సెట్ల జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని కోరారు.

'మంచినీటి సమస్య తలెత్తకుండా చేస్తా'



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, గాజుల రామారం డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో మంచినీటి సమస్యలు తలెత్తకుండా చూస్తానని స్థానిక కార్పొరేటర్, గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు రావుల శేషగిరి అన్నారు. శనివారం డివిజన్ పరిధి ఇంద్రానగర్‌లో మంజీరా నీటి సమస్యను స్థానిక బస్తీ వాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకు వస్తే రాజకీయాలకతీతంగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బస్తీవాసులు పాల్గొన్నారు.

ప్రోత్సహించరు.. సహకరించరు..!



మేడ్చల్ కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మహిళా శక్తి క్యాంటీన్

- మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటును పట్టించుకోని అధికారులు
- నిర్వహణ ప్రాంతాలో భవనాల కొరతే ప్రధాన సమస్య
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో ఒక్కటీ ప్రారంభానికి నోచుకోని వైనం
- కలెక్టరేట్ క్యాంటీన్‌కు ప్రోత్సాహం కరువు
- చేతులెత్తేసే యోచనలో మహిళా సంఘాలు
- నీరుగారుతోన్న సర్కార్ లక్ష్యం

నవతెలంగాణ-సిటీబ్యూరో

మహిళలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ మహిళా శక్తి క్యాంటీన్ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోనే మొదటగా సెక్రెటరియేట్‌లో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మహిళలతో క్యాంటీన్‌ను ఏర్పాటు చేయించారు. అది విజయవంతంగా నడుస్తున్నా.. జిల్లాలో ఇప్పటి వరకు కలెక్టరేట్‌లో మినహా ఒక్క మహిళా క్యాంటీన్‌ను కూడా ఏర్పాటు చేయకపోవడం అధికారుల అలసత్వానికి అద్దం పడుతోంది. దీనికితోడు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఒకే ఒక్క క్యాంటీన్‌కు అధికారుల ప్రోత్సాహం లేకపోవడంతో మూసివేసే స్థితికి వచ్చింది.

ముందే ప్రణాళికలు

జిల్లాలో ఎక్కడెక్కడ మహిళా క్యాంటీన్లు ఏర్పాటు చేయాలో సంబంధిత అధికారులు ప్రణాళిక సిద్ధం చేసుకున్నా.. ఆచరణలో మాత్రం నిర్లక్ష్యం కనిపిస్తోంది. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు ఒక్క క్యాంటీన్‌ను కూడా ప్రారంభించకపోగా.. కలెక్టరేట్‌లో ఉన్న క్యాంటీన్‌ను సైతం సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో సర్కార్ లక్ష్యం నీరుగారుతోంది. కలెక్టరేట్‌లోని క్యాంటీన్‌ను తాము నడపలేకపోతున్నామని మహిళా సంఘాల సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలా జిల్లాలో మహిళా క్యాంటీన్ల ప్రక్రియ మందకొడిగా సాగుతోందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

తొలి విడతలో ఇలా..

జిల్లాలో తొలివిడతగా కలెక్టరేట్, మేడ్చల్ సబ్‌జిస్ట్రార్, రైల్వేస్టేషన్, జనాలు రద్దీగా ఉండే ప్రాంతాల్లో క్యాంటీన్లను ఏర్పాటు చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. వీటికి గాను స్వయం సహాయ సంఘాల సభ్యులు, స్థలాల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని గతంలోనే ఉన్నతాధికారులు ప్రకటించారు. జన సంచారం అధికంగా ఉండే ప్రభుత్వ కార్యాల యాలు, ప్రాంతాల ఎంపికకు చర్యలు చేపట్టారు. నిర్వాహకులకు అద్దె భారం లేకుండా చూసేందుకు ప్రభుత్వ భవనాల్లోనే క్యాంటీన్లు ఏర్పాటు చేయాలనేది ఉన్నతాధికారుల ఉద్దేశం. జిల్లాలో పలు చోట్ల మహిళా క్యాంటీన్లు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ భవనాల కొరతే ప్రధాన సమస్యగా మారినట్టు తెలుస్తోంది.

కలెక్టరేట్ క్యాంటీన్‌కు గ్రహణం

మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్‌లో మూడు నెలల క్రితం అన్ని హంగులతో ఇందిరమ్మ మహిళా క్యాంటీన్‌ను ప్రారంభించారు. ప్రభుత్వ ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన ఈ క్యాంటీన్‌ను మహిళా సంఘాల సభ్యులకు కేటాయించారు. ఐదుగురు సభ్యులు ఈ క్యాంటీన్‌ను నిర్వహిస్తున్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా రూ.8 లక్షలతో ఈ క్యాంటీన్‌ను ఏర్పాటు చేయగా.. స్త్రీనిధి నుంచి రూ.3 లక్షల రుణం తీసుకున్నారు. కలెక్టరేట్ సిబ్బందితో పాటు, వివిధ పనుల కోసం కలెక్టరేట్‌కు వచ్చే ప్రజలకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందిస్తున్నారు. కానీ కలెక్టరేట్ సమీపంలోనే ఉన్న మరో వ్యక్తికి చెందిన క్యాంటీన్ నుంచి భోజనాన్ని నేరుగా కలెక్టరేట్ పై అంతస్తు కార్యాలయాలకు అందిస్తుండటంతో ఈ మహిళా క్యాంటీన్ గిరాకీపై తీవ్ర ప్రభావం చూపింది. దీంతో ఆర్భాటంగా ఏర్పాటు చేసిన మహిళా క్యాంటీన్‌కు ఆదిలోనే ఎదురు దెబ్బ తగిలింది. దీనిపై మహిళా సంఘాల సభ్యులు డీఆర్డీఏ పీడీకి, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ క్యాంటీన్ ఉండగా కలెక్టరేట్‌లో ప్రయివేటు క్యాంటీన్ భోజనాన్ని ఎలా విక్రయిస్తారని మహిళలు ప్రశ్నించినా అధికారులు పట్టించుకోలేదు. మహిళల ఆవేదన చూడలేక పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. అయినా పరిష్కారం కాలేదు. దీనికి ప్రధాన అధి కారుల సమన్వయ లోపంతోపాటు కొందరు సదరు ప్రయివేటు వ్యక్తికి అండగా ఉండడమేననే ఆరోపణలు వస్తున్నాయి.

అధికారుల ప్రోత్సాహం కరువు..!

కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మహిళా క్యాంటీన్‌కు అధికారుల ప్రోత్సాహం కరువైంది. నష్టాల్లో ఉన్న తమ క్యాంటీన్‌ను నడప లేమంటూ క్యాంటీన్ నిర్వహణ మహిళలు చేతులెత్తేసేందుకు సిద్ధమయ్యారు. ఎంత కష్టపడుతున్నా పైసా రాబడి లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తమతో క్యాంటీన్ పెట్టించి వేరే వారిని ప్రోత్సస్తున్నారని ఆరోపిస్తున్నారు. గిరాకీ రాని క్యాంటీన్ ను మూసేయడమే తప్ప తమకు వేరేదారి లేదని స్వయం సహాయక సంఘం మహిళలు వాపోతున్నారు. ఈ పరిస్థితికి అధికారుల మధ్య నెలకొన్న సమన్వయ లోపమే కారణమనే ప్రచారం జరుగుతోంది. దీన్ని సరిదిద్దాల్సి న అధికారులెవరూ పట్టించుకోక ఇందిర మ్మ క్యాంటీన్ మూతపడే స్టేజికి వచ్చిందని కలెక్టరేట్ సిబ్బంది చర్చించు కుంటున్నారు.

విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరం



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరమని ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి అన్నారు. ట్రస్మా కుత్బుల్లాపూర్ ఆధ్వర్యంలో శనివారం స్పోర్ట్స్ మీట్స్‌లో భాగంగా మూడవ రోజున ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి పాల్గొని కబడ్డీ గర్ల్స్, ఖోఖో బాయ్స్ క్రీడలను ప్రారంభించారు. ఈ స్పోర్ట్స్ మీట్‌లో దాదాపుగా 70 ప్రయివేటు పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కబడ్డీ, ఖోఖో, 200 మీటర్స్ రన్నింగ్, 400 మీటర్స్ రిలే నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి మాట్లాడుతూ.. నేటి సమాజంలో పిల్లలు కేవలం చదువు పై మాత్రమే దృష్టి సాధిస్తున్నారని, దానివల్ల మానసిక ప్రశాంతత ఉండడం లేదన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసం, శరీరక దృఢత్వం, ఆరోగ్యకరమైన జీవితం, భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. క్రీడలు కేవలం ఫిట్ నెస్ కోసమే కాకుండా జీవితంలో ఎదురుదబ్బలు తగిలినప్పుడు వాటిని తట్టుకొని నిర్భరంగా, మనోధైర్యంగా ఉండడానికి ఉపయోగపడతాయని వివరించారు. ప్రస్తుతం పరిస్థితులలో పిల్లలు క్రీడలలో పాల్గొనడమే అదృష్టంగా భావించాలని తెలిపారు. తల్లిదండ్రులు ఎప్పుడు చదువు మార్కులే కాకుండా పిల్లలను క్రీడలలో ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు కే.శ్రీనివాస చారీ, ప్రధాన కార్యదర్శులు జి. తిరుపతి రెడ్డి, కే.నర్సిరెడ్డి, కోశాధికారి కే.శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి అంబదాస్, కోశాధికారి సంజయ్, బాచుపల్లి మండల అధ్యక్షులు ఆదినారాయణ, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ వనజ అశోక్ జిల్లా కోశాధికారి పరశురామ్ గౌడ్, వివిధ పాఠశాలల కరెస్పాండెంట్లు పాల్గొన్నారు.

'పదో తరగతి విద్యార్థులకు మోటివేషన్'



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ మండల్ స్కూల్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 9 గంటలకు ఎం.జెఫంక్షన్ హాల్‌లో 'పదవ తరగతి విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమం' సిఎంఎస్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జీడిమెట్ల సీఐ జి.మల్లేశం పాల్గొని పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ 'కష్టపడి చదివి వారి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, అమ్మ నాన్నల మాటలను చక్కగా విని చదువుకుంటేనే బంగారు భవిష్యత్తు ఉంటుందని' అన్నారు. మోటివేషన్ ప్రోగ్రాంలో ముఖ్య వక్తగా విచ్చేసిన ప్రముఖ సైకాలజిస్ట్ శ్రీ భాస్కర్ గుప్తా పిల్లలకు పరీక్ష పై గల భయాలను, అపోహలను అధిగమించి పరీక్షకు సన్నద్ధమయ్యే విధానాల్ని ఉదాహరణలతో సహా వివరించారు. ట్రెస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతల మల్లేశం, చైర్మెన్ పి.శివయ్య, ప్రెసిడెంట్ చింతల మహేష్ కుమార్, జనరల్ సెక్రెటరీ వి.రవికుమార్, ట్రెజరర్ గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మెన్ శ్రీనివాస్ గౌడ్, నర్సిరెడ్డి, కరస్పాండెంట్‌లు, టీచర్లు పాల్గొన్నారు.

పదునైన మేధస్సుతో అద్భుతాలు సృష్టించవచ్చు



- మిడిల్ ఏజ్ బయోపిక్ ఫేమ్ మౌళి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

విద్యార్థులు చిన్ననాటి నుంచే పదునైన మేధస్సు కనబరిస్తే భవిష్యత్తులో నిపుణులై అద్భుతాలు సృష్టిస్తారని మిడిల్ ఏజ్ బయోపిక్ ఫేమ్ మౌళి అన్నారు. ఈ మేరకు శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుచిత్ర బ్రాంచ్ త్రివేణి పాఠశాలలో ఏర్పాటుచేసిన "ప్లే డిస్కవర్ సైన్స్ ఎక్స్ పో" ప్రదర్శనను ఆయన, ప్రముఖ యూట్యూబర్ జై కృష్ణ, పాఠశాల సిఆర్ఓ.వెంకట్రావు, ప్రిన్సిపల్ వాణిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సైన్స్ ఎక్స్ పోను ప్రారంభించారు. నర్సరీ నుంచి ఏడవ తరగతి వరకు విద్యార్థులు దాదాపు 200 పైగా వివిధ పాఠ్యాంశాలు,సైన్స్ ప్రాజెక్ట్స్ ప్రదర్శించారు. వీటిలో 'రాకెట్ సైన్స్ చంద్రయాన్- 3' ఖగోళంలో అనుకూల నివాస ప్రాంతాలతో పాటు వివిధ పాఠ్యాంశాల నుంచి సులభంగా అర్థం కావడం కోసం తయారుచేసిన (ఆకృతులను)మోడల్స్ విద్యార్థుల తల్లిదండ్రులను, సందర్శకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. చిట్టి చేతులతో అద్భుతమైన ఎగ్జిబిట్స్‌ను రూపొందించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను వారు ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి ప్రదర్శనల ద్వారా చదువులో మరింత అభివృద్ధి సాధించవచ్చని ఆకాంక్షించారు. విద్యార్థులు విద్య, శాస్త్ర, సాంకేతిక రంగాలలో రాణించాలని తెలిపారు. దేశ, రాష్ట్ర, మన ప్రాంత, పాఠశాల ప్రతిష్ఠను ఇనుమడింపజేయాలని సూచించారు. పాఠశాల సిఆర్ఓ.వెంకట్రావు మాట్లాడుతూ తమ పాఠశాలలో చదివే విద్యార్థుల మనోభావాలకనుగుణంగా వారు ఎంచుకున్న రంగాలలో ప్రోత్సహిస్తున్నామన్నారు. తమ త్రివేణి పాఠశాలల విద్యార్థులు ఎన్నో అద్భుతాలు సృష్టిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నేచురల్ 50వ స్టోర్ ప్రారంభం



నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి, వివేకానంద నగర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన, ప్యూర్ ఓ నేచురల్ 50వ స్టోర్‌ను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మెన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల అభిరుచికి తగ్గట్టుగా స్టోర్‌ను తీర్చిదిద్దడం జరిగిందన్నారు. స్వచ్ఛమైన, నాణ్యమైన, రుచికరమైన,తాజా పండ్లు, కూరగాయలను వినియోగదారులకు అందివ్వడం దీని ప్రత్యేకత అని తెలిపారు. ఈ స్టోర్‌లో చిన్న గుమ్మడి కాయ నుంచి పెద్ద గుమ్మడికాయ, విదేశాల నుంచి దిగుమతి చేసుకునే పండ్లు కూరగాయల వరకు ఇక్కడ లభించడం సంతోషకరమైన విషయమని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయినేనీ చంద్రకాంత్ రావు, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బ్రిక్ శ్రీనివాస్, సాంబయ్య, చంద్రమోహన్ సాగర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 10న చలో హైదరాబాద్

- ఇందిరాపార్క్ మహాధర్నాకు వేలాదిగా తరలిరండి
- ప్రజా సంఘాల పోరాట వేదిక నాయకులు బి.వెంకట రామయ్య



నవతెలంగాణ-దుండిగల్

కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఫిబ్రవరి 10 ఉదయం 10 గంటలకు ఇందిరాపార్క్ హైదరాబాదులో మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రజా సంఘాల పోరాట వేదిక నాయకులు బి.వెంకట రామయ్య తెలిపారు. నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ప్రగతి నగర్ సుందరయ్య భవన్‌లో శనివారం పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా వెంకటరామయ్య మాట్లాడుతూ కార్మికుల కనీస వేతనాల పెంపుదల గానీ, ఇతర శ్రామిక ప్రజల ఆదాయాల మెరుగుదలకు గానీ, ఈ బడ్జెట్లో ఎటువంటి ప్రతిపాద నలు లేవన్నారు. పైగా యాజమాన్యాల కోసం తెచ్చిన లేబర్ కోర్సును అమలు జరపాలని సరళీకృత విధానాల అమలు మరింత వేగవంతం చేయాలని బడ్జెట్లో ప్రతిపాదించారన్నారు. పని గంటలు 8 గంటల నుంచి 12 గంటలు చేయాలని కార్పొరేట్స్ పదేపదే మాట్లాడు తున్నారన్నారు.రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలను చట్టబద్ధం చేసే ఎంఎస్పీ చట్టం తెచ్చేది లేదని అందుకు అవసరమైన నిధులు కేటాయించబోమని ఫిబ్రవరి 1న పార్లమెంట్లో ప్రవేశపెట్టిన కేంద్రబడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. రాష్ట్రంలో అందర్నీ కలుపుకు పోయే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం మీద ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కూడా ప్రభుత్వ హామీలకు అనుగుణంగా ఆరు గ్యారెంటీల అమలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు తగిన విధంగా కేటాయింపు లు చేపట్టాలని తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక డిమాండ్ చేస్తుంది అన్నారు. సోమవారం 10వ తేదీ ఇందిరాపార్కు వద్ద జరిగే ప్రజాసంఘాల ధర్నాలో కార్మికులు మహిళలు, యువతీ, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎం చంద్రశేఖర్, ఎస్.బాలపీరు, జీ వెంకట్రాజం పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నేత వలవల నాయుడు జన్మదిన వేడుకలు..



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కేపీహెచ్‌బీ బీఆర్ఎస్ నాయకుడు వలవల నాయుడు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పార్టీకి అంకితభావంతో పనిచేసే వలవల నాయుడు మరిన్ని జన్మదినోత్సవాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో బీఆర్ఎస్ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, నాయకులు పవన్ కుమార్, పాతూరు గోపి, జున్ను సాయి శ్రీనివాస్, శ్రీ పాల్ తదితరులున్నారు.

పేదలకు వరం సీఎం సహాయనిధి



- రూ.1.75 లక్షల చెక్కులను లబ్దిదారులకు అందజేసిన ఎమ్మెల్యే కేపీ. వివేకనంద

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

పేదలకు వరం సీఎం సహాయనిధి అని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకనంద అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట దేవమ్మ బస్తీకి చెందిన వై.రమేష్ , సూరారం కాలనీ ఎన్టీఆర్ నగర్ కు చెందిన డి.సునంద ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందారు. కాగా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోవడంతో ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌ని ఆశ్రయించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సదరు కుటుంబానికి భరోసానిచ్చి, ముఖ్యమంత్రి సహాయనిధి పథకం కింద దరఖాస్తు చేయించి రూ.1.75 లక్షలు మంజూరు చేయించారు. సంబంధిత చెక్కును శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో 129 డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, 126 డివిజన్ అధ్యక్షుడు రుద్ర అశోక్, 130 డివిజన్ అధ్యక్షుడు పోలే శ్రీకాంత్, వార్డు సభ్యురాలు ఇంద్రా రెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ..

కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ చేతుల మీదుగా శనివారం టీజీఎస్ఆర్టీసీ జీడిమెట్ల బస్ డిపో బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ బీసీ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, వారి సంక్షేమం కోసం తాను ఎల్ల వేళలా కృషి చేస్తానని, ఉద్యోగుల శ్రేయస్సు కోసం తన సహకారం ఎల్లవేళలా అందిస్తానని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, స్టేట్ సెక్రటరీ మల్లయ్య ఎండీ. మదర్, చీఫ్ అడ్వైసర్, చెన్నయ్య, రమ్య శ్రీ, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



ధ్వజస్తంభ పునః ప్రతిష్టా కార్యక్రమం



నవతెలంగాణ-కూకట్‌పల్లి

మూసాపేట్ డివిజన్, అవంతి నగర్ తోట కాలనీలో, శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం నందు ధ్వజస్తంభం పునఃప్రతిష్ఠ కార్యక్రమానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూసాపేట్ మాజీ కార్పోరేటర్ తూము శ్రావణ్ కుమార్, మాజీ కౌన్సిలర్ సి.హెచ్ సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, కాలనీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సత్యనారాయణ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ 5వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అరవింద్ నాయుడు కోడలి వివాహంలో నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు అజాద్, నరేందర్ రెడ్డి, బుచ్చి రెడ్డి, పాల్గొన్నారు.
నవతెలంగాణ-దుండిగల్



నర్సింహా రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో

ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం..



నవతెలంగాణ-మేడ్చల్

నర్సింహా రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఎఐసీటీఈ అటల్ వారి సహకారంతో డీప్ లెర్నింగ్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ అనే అంశంపై గత వారం రోజులుగా నిర్వహించిన కార్యక్రమం శనివారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డా.జి.రాము డీప్ లెర్నింగ్‌పై మాట్లాడుతూ డేటాసెట్‌ల అధునాతన విశ్లేషణను ప్రారంభించడం, ఆరోగ్య సంరక్షణ, విద్య, పర్యావరణ పర్యవేక్షణ, పేదరికం తగ్గింపు విపత్తు ఉపశమనం వంటి రంగాలలో మెరుగైన నిర్ణయం తీసుకోవడానికి దారితీస్తుందని తెలిపారు. అనంతరం కార్యక్రమ సమన్వయకర్త డా.దిలీప్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాన్ని వేగంగా అంచనా వేయడానికి ఉపగ్రహ చిత్రాలను విశ్లేషించడం. లోతైన అభ్యాసం ఖచ్చితమైన అంచనాలు అంతర్దృష్టులను ఉత్పత్తి చేయటం వంటి ఎన్నో సంక్లిష్టమైన పనులను చేయటం డీప్ లెర్నింగ్ యొక్క ప్రత్యేకతలని కంప్యూటర్ సైన్స్ విభాగం డీన్ డా. డి.మురళి తెలిపారు. ఇలాంటి ఎఫ్డిపిల వల్ల ఉపాధ్యాయుల ప్రతిభ మరింత పెరుగుతుందని, తద్వారా విద్యార్థులకు సులువుగా పాఠాలు చెప్పగలరని, ఈ ఎఫ్డిపిలకు ప్రాయోజకులైన ఎఐసిటిఈ అటల్ వారికి కళాశాల కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కళాశాల డైరెక్టర్ డా.ఎ.మోహన్ మాట్లాడుతూ ప్రతి అధ్యాపకుడు ఇలాంటి ఎఫ్డిపిలకు నమోదు చేసు కోవాలని తద్వారా సమాజంలో జరిగే సాంకేతిక నవీకర ణలను తెలుసుకోగలరన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్.లోకనాథం మాట్లాడుతూ ఇలాంటి ఎఫ్డిపిల వల్ల అధ్యాపకులు తమ నైపుణ్యాలను మరింతగా మెరుగు పర్చుకోగలరని తద్వారా విద్యార్థులకు కూడా తమ జ్ఞానాన్ని పంచగలరని తెలిపారు. ఈ ఎఫ్డిపికి రిసోర్స్ పర్సన్స్‌గా వివిధ కళాశాలల నుంచి హాజరయ్యారు. ఇందుకు వారి జ్ఞానాన్ని పంచినందుకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలియచేసారు. ఈ కార్యక్రమాన్ని ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల్లో ప్రసారం చేసిన డీన్ ఐసిటి డి శ్రీనివాస్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో కళాశాల చైర్మెన్ జె.నర్సింహారెడ్డి, కార్యదర్శి జె త్రిశూల్ రెడ్డి, కోశాధికారి త్రిలోక్ రెడ్డి, కార్యక్రమ సమన్వ యకర్తలు డా.దిలీప్ రెడ్డి కంప్యూటర్ సైన్స్ విభాగం డీన్ డా.డి మురళి,డీన్ ఐసిటి శ్రీనివాస్, వివిధ విభాధిపతులు అధ్యాపకులు పాల్గొన్నారు.

బోరబండలో అజాహరుద్దీన్ పుట్టినరోజు వేడుకలు



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మహమ్మద్ అజాహరుద్దీన్ జన్మదిన వేడుకలను శనివారం బోరబండ బస్ స్టాప్ వద్ద కేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోరబండ కార్పొరేటర్, జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ మహమ్మద్ బాబా పసిఉద్దీన్ సతీమణి హబీబా సుల్తానా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు బండారి అశోక్ కుమార్, కాసుల మహేష్ గౌడ్, బస్తీ ప్రెసిడెంట్స్ ఆనంద్, దేవేందర్ గౌడ్, మహేష్ ముత్యాల, శ్రవణ్, కృష్ణ, లక్ష్మి నాయక్, రేణుకా, వెంకట లక్ష్మి, షన్ను, జరీనా, అలివేలు, వహీదా తదితరులు పాల్గొన్నారు.ఫోటో . బోరబండలో మహమ్మద్ హజారుద్దీన్ పుట్టినరోజు వేడుకలు.

మమత హై స్కూల్‌లో విజ్ఞాన ప్రదర్శన



నవతెలంగాణ-బేగంపేట్

మమత హైస్కూల్‌లో శనివారం విజ్ఞాన ప్రదర్శనను స్కూల్ ఉపాధ్యాయులు నిర్వహించారు. ఈ విజ్ఞాన ప్రదర్శనలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ప్రదర్శనను తిలకించడానికి ముఖ్యఅతిథిగా రిటైర్డ్ హెల్త్ సూపరింటెండ్, కంట్రీస్మెట్ అబ్బిల్ మోహినుద్దిన్, విమాన్‌నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాజేశం, ఉపాధ్యక్షుడు చంద్ర శేఖర్ విచ్చేశారు. స్కూల్ కారెస్పాండెంట్ ఇందిరా రాణి పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో యూకేజీ నుంచి 10వ తరగతి వరకు విద్యార్థి విద్యార్థినిలు పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో సైన్స్, మాథ్స్, సాంఘికశాస్త్రం, తెలుగు, హిందీ, ఇంగ్లీష్, కంప్యూటర్ మోడల్స్‌ను ప్రదర్శించారు.

పనులు పరిశీలించిన కార్పొరేటర్



నవతెలంగాణ-ఓయూ

హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేని చేతన హరీష్ డివిజన్‌లోని వెంకటరెడ్డినగర్‌లోలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం డివిజన్‌లో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా రోడ్లు, మంచినీటి పైపులైన్లు, డ్రయినేజీ పైపులైన్లు కొత్తగా నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సంజయ్ పటేల్, చెల్లోజు ఎల్లాచారి, దారం వెంకట్ గుప్త, వర్క్ ఇన్‌స్పెక్టర్ రమేష్ పాల్గొన్నారు.

కొడుకు వేధింపుల నుంచి రక్షించండి

- ముఖ్యమంత్రిని విజ్ఞప్తి చేసిన తల్లిదండ్రులు



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఆస్తికోసం కొడుకు కోడలు చేస్తున్న వేధింపుల నుంచి తమను రక్షించాలని ఓ వృద్ధ దంపతులు మీడియా ముందుకు వచ్చి తమ గోడును వెళ్లబోసుకున్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హయత్‌నగర్‌కు చెందిన బలరాం, మంగమ్మల పెద్ద కుమారుడు సంతోష్ తమను వేధిస్తుంటే జీవించలేని దుస్థితికి చేరుకున్నామని వాపోయారు. భవన నిర్మాణ కార్మికుడిగా మేస్త్రీగా చేసి సంపాదించిన ఆస్తిపాస్తులను ఇద్దరు ఆడపిల్లలకు వివాహం చేయగా మిగిలిన వాటిని సమానంగా పంచమని చెప్పారు. క్యాబ్ డ్రైవర్‌గా సంతోష్, కోడలు రేణుకలు తమకు మరింత ఇవ్వాలంటూ వేధింపులకు గురి చేశారని కన్నీరు పెట్టుకున్నారు. తమపై అకారణంగా కేసులు బనాయించి న్యాయస్థానాల చుట్టూ తిప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వేధింపులు తాగలేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితి దుస్థితి నెలకొందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానవత దృక్పథంతో స్పందించి తమకు రక్షణ కల్పించడంతో పాటు న్యాయం చేయాలని కోరారు.



విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలి

- ర్యాగింగ్‌తో జీవితంపై ప్రభావం
- ఉమెన్ సేఫ్టీ వింగ్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ లావణ్య
- త్వరలో నిమ్స్‌లో కృత్రిమ మేధా : డైరెక్టర్ బీరప్ప



నవతెలంగాణ-సిటీబ్యూరో

విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలనీ, ర్యాగింగ్‌కు పాల్పడితే విద్య, జీవితంపై ప్రభావం చూపుతుందని ఉమెన్ సేఫ్టీ వింగ్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ లావణ్య అన్నారు. నిజాం వైద్య విజ్ఞాన సంస్థ, వైద్య అనుబంధ వృత్తి విజ్ఞాన కళాశాల విద్యార్థుల ప్రెషర్స్ డే ఉత్సవాలు శనివారం నిమ్స్ ట్రామా ఆడిటోరియంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చేసిన లావణ్య మాట్లాడుతూ చట్టం చాలా కఠినంగా ఉంటుందన్నారు. దశాబ్దాల చరిత్ర గల నిజాం వైద్య విజ్ఞాన సంస్థ ప్రతిభను మరింత ఇనుమడింపజేసే పనులు చేయాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు పాల్పడొద్దని సూచించారు. అమ్మాయిలు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఎవరైనా ర్యాగింగ్‌కు పాల్పడితే యాంటీ రాగింగ్ వింగ్ లేదా కాలేజీ ప్రిన్సిపాల్‌కి ఫోన్ చేయాలని సూచించారు.

త్వరలో నిమ్స్‌లో కృత్రిమ మేధా : డైరెక్టర్ బీరప్ప

నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్ప మాట్లాడుతూ.. నిమ్స్‌లో 35 ఏండ్లుగా వివిధ స్థాయిల్లో పని చేసాననీ, ఈ సంస్థలో ఇంత వరకు ఎలాంటి ర్యాగింగ్ చర్యలు చోటు చేసుకోలేదని తెలిపారు. ఈ సంస్థలో సీటు రావడం అదష్టమనీ, ఇక్కడ స్టేట్ ఆఫ్ ఆర్ట్ ఎక్విప్మెంట్ అధునాతన సిటీ, ఎమ్మారై, లాబరేటరీ ఎక్విప్మెంట్, రోబోటిక్ యంత్రాలు ఉన్నాయనీ, అనుభజ్ఞులైన సాంకేతిక సిబ్బంది, ఎక్సలెంట్ ఫ్యాకల్టీ ఉన్నారని తెలిపారు. త్వరలోనే కత్రిమ మేధని నిమ్స్ సంతరించుకోనున్నదని చెప్పారు. విద్యార్థులకు మున్ముందు ఎన్నో అవకాశాలు ఉన్నాయనీ, త్వరలోనే మరో 2 వేల బెడ్స్‌తో పక్కనే నిమ్స్ కొత్త హాస్పిటల్ ప్రారంభమవుతుందనీ, అందులో సాంకేతిక నిపుణులకు విశాలమైన అవకాశాలు రానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిమ్స్ డీన్ డాక్టర్ లీజా రాజశేఖర్, అసోసియేట్ డీన్ డాక్టర్ రాంరెడ్డి పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి వైద్య అనుబంధ వృత్తి విజ్ఞాన కళాశాల ప్రిన్సిపాల్ శిరందాస్ శ్రీనివాస్ స్వాగత ఉపన్యాసం చేసారు. ముఖ్య అతిథి లావణ్య వివిధ క్రీడాంశాల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అలరించాయి. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల వైద్యులు, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ శైలజ, టెక్నికల్ కో-ఆర్డినేటర్స్ శ్రీనివాస్, భరత్ భూషణ్, శ్రీధర్, దుర్గ, లక్ష్మణ్, దాదాపు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

హోటళ్లు, రెస్టారెంట్లల్లో శుభ్రత పాటించాలి

- విభిన్న రుచులకు కేరాఫ్‌గా హైదరాబాద్
- డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి



నవతెలంగాణ-ఓయూ

హైదరాబాద్ నగరంలోని హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు ప్రజల ఆరోగ్యం దృష్ట్యా నాణ్యతా ప్రమాణాలు పాటించడంతో పాటు కిచెన్ గదుల్లో శుచి శుభ్రత పాటించాలనీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి సూచించారు. ఇండియన్, తందూరి, చైనీస్, బిర్యాణి, మండి వంటకాలతో తార్నాకలో ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన తాజీజ్ డైన్ ఇన్ హోటల్‌ను టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డితో కలిసి శనివారం రాత్రి ప్రారంభించారు. హోటల్‌లోని కిచెన్ గదిని పరిశీలించారు. అహార పదార్థాల నాణ్యతపై నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఆహార పదార్థాలను స్వయంగా రుచి చూసారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ.. విభిన్న రుచులకు కేరాఫ్‌గా ఈ హైదరాబాద్ మహానగరం నిలుస్తుందన్నారు. హైదరాబాద్ బిర్యాణికి ప్రపంచ వ్యాప్తంగా పేరుందన్నారు. వినియోగదారుల అభిరుచి మేరకు వంటకాలను తార్నాక ప్రజలకు అందుబాటులో తీసుకురావడంపై నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు దావూద్ అహమ్మద్ దస్తగీ. సయ్యద్ అయూబ్ ఆలీ పాల్గొన్నారు.

మందా మల్లేష్‌కు నివాళ్లర్పించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-ఓయూ

బీఆర్ఎస్ సీనియర్ నేత మందా మల్లేష్ మృతి పట్ల సికింద్రాబాద్ శాసన సభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ళ పద్మారావు గౌడ్ విచారం వ్యక్తం చేశారు. మల్లేష్ మృతదేహాన్ని శనివారం బీఆర్ఎస్ యువ నేత తీగుళ్ళ రామేశ్వర గౌడ్ సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. మల్లేష్ స్థానికంగా చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలుస్తాయని రామేశ్వర గౌడ్ ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కంది శైలజ, నేతలు పాల్గొన్నారు.

అవగాహనతో క్యాన్సర్‌ను కట్టడి చేద్దాం

- హైదరాబాద్ కమిషనర్ సీవీ ఆనంద్ కుమార్



నవతెలంగాణ-బంజారాహిల్స్

అవగాహనతో క్యాన్సర్‌ను కట్టడి చేద్దామని హైదరాబాద్ కమిషనర్ సీవీ ఆనంద్ కుమార్ అన్నారు. ఫిబ్రవరి 4 వ తేదీ ప్రపంచ క్యాన్సర్ దినాన్ని పురస్కరించుకొని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ వారు నెలంతా నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాలలో భాగంగా శనివారం ఉదయం క్యాన్సర్ వాక్ థాన్ నిర్వహించారు. ఈ వాక్‌కి ముఖ్య అతిథిగా సీపీ సీ.వీ ఆనంద్ కుమార్ హాజరై జెండా ఊపి వాక్ థాన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. 25 ఏండ్ల క్రితం తాను హైదరాబాదులో డీసీపీగా పని చేసే సందర్భంలో ప్రారంభోత్సం చేసిన వాక్‌థాన్‌న్ని గుర్తు చేసుకొన్నారు. నాటి నుంచి నేటి వరకూ బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ విజయవంతంగా 25 ఏండ్లు పూర్తి చేసుకొని దినదినాభివృద్ధి చెందిందన్నారు. నేడు పలు రకములైన కాలుష్యాల కారణంగా నేడు మనం తింటున్న ఆహారం కూడా కాలుష్యరహితమని చెప్పలేని పరిస్థితి నెలకొందన్నారు. ఈ నేపథ్యంలో క్యాన్సర్ ఎవరికైనా ఎప్పుడైనా రావచ్చని అందుకే రాకుండా జాగ్రత్త వహించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. అనంతరం సంస్థ సీఈవో డా.కే. కృష్ణయ్య మాట్లాడుతూ.. ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫిబ్రవరి మాసమంతా పలు అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. దీంతో పాటూ హాస్పిటల్ 25 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా రోగులకు సదుపాయాలను అందుబాటులోనికి తీసుకొని వస్తున్నామని వెల్లడించారు. ప్రతి ఏటా నిర్వహించే ఉచిత వ్యాధి నిర్ధారణ శిబిరంతో పాటూ ఈ ఏడాది మహిళలలో ఎక్కువగా కనిపించే గర్భాశయ ముఖ ద్వార క్యాన్సర్ (సర్వికల్ క్యాన్సర్) నివారణకు ఉపయోగపడే ప్రత్యేక వ్యాక్సిన్‌ను ఆడపిల్లలు, మహిళలకోసం అత్యంత తక్కువ ధరకు అంటే కేవలం 1500 లకు మాత్రమే అందిస్తున్నామని ఈ సదుపాయాన్ని అందరూ ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. పలు కార్పొరేట్ సంస్థల ఉద్యోగులు, హాస్పిటల్ సిబ్బంది, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, విద్యార్థినీలు పాల్గొన్న ఈ వాక్ థాన్ హాస్పిటల్ ఆవరణ నుంచి ప్రారంభమైన నడక జూబ్లీ చెక్ పోస్టుకు చేరుకొని తిరిగి హాస్పిటల్ అవరణలో ముగిసింది. ఈ కార్యక్రమంలో బీఐఏసీహెచ్ అండ్ ఆర్ఐఎంఎస్ డా.ఫణి కోటేశ్వర రావు, అసోసియేట్ డైరెక్టర్, డా.కల్పనా రఘునాథ్ పలువురు వైద్యులు, సిబ్బంది, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, పలువురు కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజలను ప్రభుత్వం మభ్యపెడుతోంది

- కార్పొరేటర్ డా.సామల హేమ



నవతెలంగాణ-ఓయూ

రేషన్ కార్డులు మంజూరు విషయంలో ప్రజలను ప్రభుత్వం మభ్యపెడతుందని కార్పొరేటర్ డా.సామల హేమ అన్నారు. శనివారం ఉదయం రేషన్ కార్డుల అప్లికేషన్ క్లారిటీ కోసం సీతాఫల్‌మండిలోని మీసేవ కేంద్రంన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం శుక్రవారం రాత్రి కొత్త రేషన్ కార్డులు కోసం మీసేవ కేంద్రాల దరఖాస్తు చేసుకోవాలని ప్రకటించి, శనివారం ఉదయం వరకే రేషన్ కార్డు సంబంధించిన వెబ్‌సైట్‌ను నిలిపివేసిందని ఆమె తెలిపారు. ప్రభుత్వం నిన్న రాత్రి విడుదల చేసిన సర్క్యులర్ చూసి మేము ప్రజలకు సమాచారం ఇవ్వగా వారి ఈ రోజు మీసేవ కేంద్రాల వద్దకు వెళ్ళగా వెబ్ సైట్ నిలిపివేసినట్టు వాపోయారు. ప్రభుత్వం విడుదల చేసిన సర్క్యులర్‌కి ఏమి విలువ ఉన్నట్టని ఆమె అన్నారు. ప్రభుత్వానికి ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ప్రభుత్వం ఒక సర్క్యులర్ పంపినప్పుడు దానికి కట్టుబడి ఉండాలని తెలిపారు. మళ్ళీ ఇప్పుడు ప్రజా పాలనలో పెట్టిన అప్లికేషన్ పరిగణలో తీసుకుంటామని అనడం విడ్డూరంగా ఉందన్నారు. ఇలా ప్రజలను ఇబ్బంది పెట్టడం ప్రభుత్వానికి కొత్త ఎం కాదని ఎద్దవా చేశారు. రేషన్ కార్డుల విషయంలో తొందరగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని లేకుంటే ప్రజా ఆగ్రహానికి ప్రభుత్వం గురికాక తప్పదని ఆమె హెచ్చరించారు.

మేడిబావి ప్రాంతంలో పర్యటించిన: కార్పొరేటర్

కార్పొరేటర్ డా. సామల హేమ మేడిబావి ప్రాంతంలో వాటర్ వర్క్స్ అధికారులతో కలిసి పర్యటించారు. స్థానికులు ప్రతిరోజూ రెగ్యులర్‌గా డ్రయినేజీ ఓవర్ ఫ్లో అవుతుందని కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా స్పందించిన ఆమె ఆ ప్రాంతంలో అధికారులతో పర్యటించి డ్రయినేజీ లైన్‌ను పరిశీలించి సమస్యను గుర్తించారు. ఈ సందర్భంగా యాక్షన్ ప్లాన్ చేయాలని అధికారులను ఆదేశించారు. నూతన డ్రయినేజీ లైన్‌కి ప్రపోజల్స్ తయారు చేయాలని సూచించారు. వీలైనంత త్వరగాడ్రయినేజీ లైన్ పనులకు నిధులు మంజూరు అయ్యేలా కృషి చేయాలని అధికారులను కోరారు. త్వరగా పనులు పూర్తి ఓవర్ ఫ్లో కాకుండా శాశ్వత పరిష్కారం అయ్యేలా కృషి చేస్తామని ఆమె స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడుతూ.. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కోరారు. రేవంత్ రెడ్డి పాలనలో ఫించన్లు, డబుల్ బెడ్రూమ్ ఇండ్లు ఆశ చూపారని మాకు ఎలాంటి స్కీమ్ వర్తించలేదని కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా ప్రజల తరపున మేము ప్రశ్నిస్తూనే ఉన్నామని మీ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ కుషాల్ పాల్గొన్నారు.


తీన్మార్ మల్లన్న తీరుపై ఓయూలో నిరసన



నవతెలంగాణ-ఓయూ

తీన్మార్ మల్లన్న హెబ్రోన్ చర్చిపై రేచ్చిపోయి చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తూనట్టు ఓయూ జేఏసీ చెర్మెన్ గద్దం అశోక్ తెలిపారు. శనివారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట మల్లన్న తీరును ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు. తీన్మార్ మల్లన్న హెబ్రోన్‌లోని కొంతమంది పాస్టర్లను బెదిరించడం ప్రార్థన జరిగేటప్పుడు వాళ్లను ఆయన ప్రయివేట్ సైన్యం అయిన బౌన్సర్లను తీసుకొని పోయి చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తూనట్టు చెప్పారు. కార్యక్రమంలో ఇండియా ప్రజా బంద్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు రుంజల జాన్ అబ్రహం, సాయిరామ్, యాదగిరి, పీహెచ్డీ విద్యార్థి అమృత్, ఓయూ విద్యార్థులు పాల్గొన్నారు.

'కీ' అభ్యంతరాలకు రూ.500 ఫీజు రుసుమా ?



నవతెలంగాణ-ఓయూ

ఫీజు రుసుము రూ.500 నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని బీసీ నేత లింగంగౌడ్ డిమాండ్ చేశారు. ఎప్ సెట్, పీజీ ఈ సెట్ తదితర ప్రవేశ పరీక్షల ప్రాథమిక 'కీ' లపై అభ్యంతరాలను తెలుసుకునేందుకు రూ.500 చెల్లించాలని ప్రకటించడం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా ప్రాథమిక అభ్యంతరాలకు రూ.500 ఫీజు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసింది. మెజార్టీగా బడుగు, బలహీన వర్గాల విద్యార్థులే ఉన్నారని వారిపై ఆర్థికంగా భారం పడకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ జన సైన్యం అధ్యక్షుడు సింగం నగేష్, ఎంబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బడేసాబ్ పాల్గొన్నారు.

బక్షి అండ్ మీనన్ ఎంటర్‌టైన్‌మెంట్ కంపెనీ ప్రారంభోత్సవం



నవతెలంగాణ-బేగంపేట్

విభిన్న రకాల ఈవెంట్స్ నిర్వహణ కోసం ప్రముఖ సినీ నటుడు ఆదిత్య మీనన్, పూనమ్ సింగ్ బక్షిల ఆధ్వర్యంలో తీసుకొచ్చిన బక్షి అండ్ మీనన్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్రారంభోత్సం శనివారం కన్నుల పండువగా జరిగింది. మినిస్టర్ రోడ్ లోని ఇలాచీ రెస్టారెంట్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో సినీనటుడు ఆదిత్య మీనన్, బుల్లితెర నటుడు సెల్వరాజ్‌తో పాటు పలువురు సోషల్ మీడియా ఇన్‌ఫ్యూలేన్సర్‌లు, మోడల్స్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదిత్య మీనన్ మాట్లాడుతూ.. బారీ ఫంక్షన్‌లు, పెళ్లిళ్లు, ఈవెంట్స్, లైవ్ కన్సెర్ట్, పెద్ద పెద్ద సినీ తారలు, సెలబ్రిటీలతో ఎంటర్‌టైన్‌మెంట్ కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు. తాను సినిమాలకు రాక ముందు ఈవెంట్స్ చేసేవాడినని సుమారు 500 వరకు ఈవెంట్స్ నిర్వహించిన అనుభవం తనకు ఉందన్నారు. ఇదే రంగంలో ఎన్నో ఏండ్లుగా కొనసాగుతున్న పూనమ్ సింగ్ బక్షి అనుభవం మరింత ఉపకరిస్తుందన్నారు. హైదరాబాద్ నగరంలో హైదరాబాద్ స్లాంగ్‌లో స్టాండప్ కామెడిని వినోద ప్రియులకు మరింత చేరువ చేసేందుకు కామెడి క్లబ్‌ను తీసుకుని వచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో ఇలాచీ రెస్టారెంట్ అధినేత మహిప్ జైన్, యూనిట్ 72 డైరెక్టర్ దర్శిక సింగ్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నాయకుల సంబురాలు



నవతెలంగాణ-బేగంపేట్

ఢిల్లీ శాసనసభ, మిల్కీపూర్ ఉప ఎన్నికల్లో బీజేపీ భారీ మెజారిటీతో విజయం సాధించడంతో రాంగోపాల్‌పేట్ డివిజన్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు సంబురాలు చేసుకుంటున్నారు. బీజేపీకి చెందిన పలువురు సీనియర్ నాయకులు జనరల్ బజార్‌లో వర్మ జూవెలర్స్ ప్రాంతంలో టపాసులు కాలుస్తూ, మిఠాయిలు పంచుకుంటూ సంబురాలు చేశారు.

రీసర్వే చేసి పద్మశాలి లెక్కలు పక్కాగా తేల్చండి

- ప్రభుత్వానికి రాష్ట్ర పద్మశాలి సంఘం డిమాండ్



నవతెలంగాణ-బంజారాహిల్స్

రీ సర్వే నిర్వహించి పద్మశాలిల లెక్కలను పక్కాగా తేల్చాలని లేదంటే తామే పక్కలెక్కలు ఇస్తామని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వల్లకాటి రాజకుమార్, అప్పం శ్రీనివాస్, ప్రభుత్వం చూపిన తమ సామాజిక వర్గ లెక్కలు వాస్తవానికి విరుద్ధం గా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర మొత్తం పద్మశాలీలు కేవలం 11 లక్షల మాత్రమే ఉన్నారని చెప్పడం విడ్డూరమని మండిపడ్డారు. సుమారు 30 లక్షల పైచిలుకు పద్మశాలీల జనాభా ఉంటుందని పేర్కొన్నారు. జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాలకు తరలిపోయిన వారిని కూడా లెక్కిస్తే మరింత పెరుగుతుందని సూచించారు. రేవంత్ నేతృతంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించామని చెబుతున్న లెక్కలు ఒక సామాజిక వర్గానికి తీరని అన్యాయం చేసే విధంగా ఉన్నాయని విమర్శించారు. వీటిని ప్రాతిపదికగా తీసుకుంటే రాబోవు పదేండ్లు తమ సామాజిక వర్గానికి విద్య, ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగాలలో తీరని అన్యాయం జరుగుతుందని విచారం వ్యక్తం చేశారు. సర్వే విధానమే గందరగోళంగా సాగిందని, సర్వేకు ఉపయోగించిన పత్రంలో కులం చివరి ప్రాధాన్యతలో ఉందని విమర్శించారు. తప్పుల తడకగా ఉన్న కులగలను సరి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. ఓవైపు పూర్తిగా కులవృత్తి నశించిపోయి అన్ని రంగాలలో తీవ్ర వెనుకబాటును అనుభవిస్తున్న తమ సామాజిక వర్గం పట్ల కక్ష సాధింపు ఎందుకని నిలదీశారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే రీసర్వే నిర్వహించి తమ సామాజిక వర్గాలు లెక్కలను పక్కాగా తేల్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే తమ సామాజిక వర్గ ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి నవీన్, గౌరవ అధ్యక్షుడు వేముల బాలరాజు, బుర్రా మల్లేష్, ఉపాధ్యక్షుడు వనమాల శంకర్, సీహెచ్. చంద్రుడు, గుంటి నగేష్, జోగి సూర్యప్రకాష్, ఫాశిగంటి మల్లేష్, గంజి శ్రీనివాస్, సామల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అమరులైన మాదిగలకు స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలి

- ఎమ్మార్పీఎస్ బ్రహ్మయ్య మాదిగ



నవతెలంగాణ-బంజారాహిల్స్

30 ఏండ్లుగా ఉద్యమంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని ప్రాణాలను పణంగా పెట్టి, ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అమరులైనా మాదిగలకు స్మారక స్థూపం నిర్మించాలని ఎమ్మార్పీఎస్ ఆల్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షుడు పార్టీ బ్రహ్మయ్య మాదిగ అన్నారు. ఎస్సీ వర్గీకరణపై ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఓయూ మాజీ ప్రొఫెసర్ ముత్తయ్యతో కలిసి మాట్లాడారు. రాష్ట్రంలో మాదిగల ఓట్లతో గద్దెనెక్కాలని చూస్తున్న బీజేపీ ఆటలు సాగబోవని హెచ్చరించారు. తెలంగాణ మాదిగలు తెలివైన వారిని మందకృష్ణ మాదిగ కుటీల రాజకీయాలు మానుకొని ఇకనైనా మాదిగ బిడ్డలకు విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాల వైపు వెళ్లేలా ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నేతలు నరసింహులు, నరసింహ, మల్లేష్, ఓదేలు, వరలక్ష్మి, ప్రవీణ్, గణేష్ మాదిగలు పాల్గొన్నారు.

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం వాయిదా

- మేడ్చల్-మల్కాజిగిరి డీఎంహెచ్ఓ రఘునాథస్వామి, డీఐఓ సరస్వతి

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఈ నెల 10న నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం, ఈ నెల 17న జరగాల్సిన మాప్-అప్ రౌండ్ కార్యక్రమాలు అనివార్య కారణాల వల్ల వాయిదా వేస్తున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథ్ స్వామి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ఎం.సరస్వతి తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కార్యక్రమం వెల్ఫేర్ హాస్టళ్లు, సోషల్ వెల్ఫేర్ హాస్టళ్లు, ప్రభుత్వ, ప్రయివేటు విద్యా సంస్థలు, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు వంటి ప్రాంతాల్లో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినా వాయిదా పడినందుకు చింతిస్తున్నట్టు తెలిపారు. తదుపరి షెడ్యూల్ త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. జిల్లాలోని అన్ని డిపార్టుమెంట్ల అధికారులు, జిల్లా ప్రజలు ఈ మార్పును గమనించగలరని కోరారు.

మేడ్చల్ రైల్వే ఆర్ యూ బ్రిడ్జి పనులను పరిశీలించిన కాంగ్రెస్



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ పట్టణంలో కొనసాగుతున్న రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి పనులను శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు.ఈనెల 26వ తేదీన శివరాత్రి మహా పర్వదినం,తదనంతరం జరిగే దాక్షాయణి సమేత శ్రీరామలింగేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం, జాతర సమీపిస్తున్న సందర్భంగా రైల్వే బ్రిడ్జి పనులను పరిశీలించినట్లుగా తెలిపారు.ఈ సందర్భంగా రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్ వెంకన్నతో మాట్లాడి ఈ నెల 25వ తేదిలోపు పనులను పూర్తి చేసి ప్రారంభించాల్సిందిగా కోరినట్టు తెలిపారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివ శంకర్,మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్, నాయకులు సత్యనారాయణ,మర్రి నర్సింహ రెడ్డి, సంతోష్ గౌడ్,రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తాతను చంపిన మనవడు

- అరెస్టు చేసిన పోలీసులు



మృతుడు చంద్రశేఖర జనార్ధన్



నిందితుడు తేజ

నవతెలంగాణ-బంజారాహిల్స్

మానసిక ఒత్తిడి మానసిక స్థితిగతులను ప్రభావితం చేస్తుంటాయి. మనిషి డిప్రెషన్‌లోకి వెళ్తే ఎప్పుడు ఏం చేస్తాడో తెలీదు, తనను తాను అదుపులో ఉంచుకోలేని ఆ వ్యక్తి ఎదుటివారిని సైతం హాని చేయడం వంటివి చేస్తుంటారు. అందుకే డిప్రెషన్ మహమ్మారిని అస్సలు లైట్ తీసుకోవద్దు. ఓ వ్యక్తి..తాత తనను సరిగ్గా పట్టించుకోవడం లేదని హత్య చేసిన ఉదాంతం ఆలస్యంగా పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో వెలుగుచూసింది.

పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వెలమటి చంద్రశేఖర జనార్ధన్ (86) తన కూతురు సరోజినీతో కలిసి బీఎస్ మక్తాలో నివాసముంటున్నాడు. ఆయన మనవడు తేజ అమెరికాలో ఎం ఎస్ పూర్తి చేసి ఇటీవలే హైదరాబాద్‌కు వచ్చాడు.తేజ ప్రస్తుతం ల్యాంకో హిల్స్‌లో నివాసం ఉంటున్నాడు.అయితే కొన్నాళ్లుగా అతను డిప్రెషన్‌కు లోనవుతున్నట్లు సమాచారం. తన తాత అందరిలో తనను పిలవడం లేదని,తనను సరిగ్గా చూడటం లేదని,దూరం పెడుతున్నాడని కక్ష పెంచుకున్నాడు తేజ. ఆయన్ను ఎలాగైనా అంతమొందించాలని ముందస్తుగానే ప్లాన్ చేశాడు. గురువారం రాత్రి తాత ఇంటికి వెళ్లిన తేజ ముందుగా వేసుకున్న స్కెచ్ ప్రకారం ఆయన్ను కత్తితో పొడిచాడు. అడ్డుకోబోయిన తల్లి సరోజినిని సైతం కత్తితో గాయపరిచాడు. ఈ ఘటనలో తాత జనార్ధన్ అక్కడికక్కడే మృతి చెందగా తల్లి సరోజిని గాయపడింది. వారి కేకలు గమనించిన స్థానికులు సరోజినిని స్థానికంగా ఉన్న ఆస్పత్రికి తరలించారు. పంజాగుట్ట పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. పరారీలో ఉన్న నిందితుడు తేజను శుక్రవారం రాత్రి అదుపులోకి తీసుకున్నారు. వైద్య పరీక్షల నిమిత్తం నిందితున్ని ఆసుపత్రికి తరలించారు. అప్పుడు నిందితుడి ఆరోగ్య పరిస్థితులను పోలీసులకు వైద్యులు వెల్లడించినట్లు సమాచారం.

జర్నలిజానికి విశేష కృషి చేసిన సర్వత్ హుస్సేన్

- ఎరిక్ చింజే

నవతెలంగాణ-ఓయూ



ఉస్మానియా యూనివర్సిటీ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో శనివారం ఆర్ట్స్ కాలేజీలోని హాల్ నెంబర్ 133లో ప్రముఖ విద్యావేత్త, ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ విద్యార్థి దివంగత సర్వత్ హుస్సేన్ స్మారక సభ, స్మారకోపన్యాసాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ బ్యాంకు మాజీ విదేశాంగ వ్యవహారాల, సమాచార ప్రసారాల మాజీ మేనేజర్ ఎరిక్ చింజే పాల్గొని కీలకోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఎరిక్ చింజే మాట్లాడుతూ.. తన దివంగత స్నేహితు డు, సహోద్యోగి సర్వత్ హుస్సేన్ ఉన్నత విలువలు కలిగిన వ్యక్తిగా జీవించాడని, ప్రముఖ జర్నలిస్టుగా మీడియా రంగానికి ఎన్నో సేవలను అందించారని ప్రశంసించారు. హుస్సేన్‌ని మేధస్సు, సృజనాత్మకత, వినయం వంటి లక్షణాలు కలిగిన అరుదైన వ్యక్తిగా తీర్చిదిద్దటంలో ఓయూ కీలక పాత్ర పోషిం చిందన్నారు. హుసేన్ జ్ఞాపకార్థం ఆయన చేస్తున్న మంచి పనులను ప్రశంసించారు. సర్వత్ హుసేన్ జ్ఞాపకార్థం భార్య విద్యా జర్నలిజం డిపార్ట్‌మెంటు డిజిటల్ మీడియా సెంటర్‌కి అందించిన పరికరాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతా యని, డిపార్ట్‌మె ంటులోని మీడియా సెంటర్ సృజనాత్మకత, బాధ్యతాయుతమైన న్యూ ఏజ్ జర్నలిజానికి దారిచూపిస్తుందని ఆయన తెలిపారు. చింజే జర్నలిజంలో పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానం పాత్ర గురించి మాట్లాడుతూ.. వాతావరణ మార్పు, ఆర్థిక, పాలన యొక్క రంగాలలో ప్రపంచ సమస్యలను పరిష్కరించడానికి ఆర్టిఫీ షియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ వంటి సాంకేతిక పరిజ్ఞానాలు ఉపయోగించుకుని విద్యార్థులు పనిచేయాలని సూచించారు. భార్య విద్యా మాట్లాడుతూ.. తనకు మార్గనిర్దేశం చేసిన మాజీ డిపార్ట్‌మెంట్ హెడ్ డా కె. నరేం దర్‌కు, ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎరిక్ చింజే కు, ప్రస్తుత డిపార్ట్‌మెంట్ హెడ్ డా.టి. సతీష్ కుమార్‌కి కృతజ్ఞతలు తెలిపారు. రూ.20 లక్షల విలువైన పరికరాలను డిపార్ట్‌మెంట్‌లోని మీడియా కేంద్రానికి ఆవిడ అందజేశారు. ఇది విద్యార్థుల నైపుణ్య అభివృద్ధికి తోడ్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ బ్యాంకు మాజీ విదేశాంగ వ్యవహారాల, సమాచార ప్రసారాల మాజీ మేనేజర్ ఎరిక్ చింజే, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ ప్రొ. సి.కాసీం, జర్నలిజం విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ డా.కె. నరేందర్, జర్నలిజం డిపార్ట్‌మెంట్ అధ్యాపకులు, ఆర్ట్స్ కాలేజి విద్యార్థులు, నగరంలోని కళాశాలల జర్నలిజం విద్యార్థులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE XX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT: HYDERABAD
O.S.NO.2149 OF 2024

Between:
M/s PADMAVATHI GLASS COMPANY, Rep by its proprietor Dinesh Kumar Jain
....Plaintiff
AND
SP UPVC INDUSTRIES, Rep by Yerramasu Jhansi Rani,
....Defendant

To,
SP UPVC INDUSTRIES,
Rep by Yerramasu Jhansi Rani,
Business at Sy No. 225,
Bahadurpally Village,
Dundigal-Gandimaisamma Mandal, Medchal Malkajgiri District, T.S.- 500 043,
Ph: 9154290437

Please take notice that the above Plaintiff herein has filed the above suit for recovery of money against you the Defendant herein. Now the above matter is stand posted to 05-03-2025 for appearance of the Defendant at 10:30 AM either in person or through advocate before the Hon'ble court failing which the matter will be decided as per law.

//BY THE ORDER OF THE COURT//
RAHUL KUMAR JAIN
ADVOCATE/HYDERABAD.
Office at 5-3-672, SEN Complex, Flat 108, 1st floor, Osman Gunj, ShankerBagh, Hyderabad-12.
Cell No. 9700688087

రామానుజన్ ప్రతిభాశాలి పోటీల్లో భాష్యం విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-సిటీబ్యూరో

జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజానుజన్ జయంతి సందర్భంగా 'రామానుజన్ అకాడమీ' వారు జాతీయ స్థాయిలో నిర్వహించిన 'రామానుజన్ ప్రతిభాశాలి' పోటీ పరీక్షల్లో బోడుప్పల్ భాష్యం పాఠశాల విద్యార్థులు ప్రతిభను కనబరిచారు. 3వ తరగతి విద్యార్థి జి.కీర్తన జాతీయ స్థాయిలో రెండో స్థానంలో నిలిచి రూ.1000 నగదు బహుమతిని అందుకున్నారు. 4వ తరగతి చదువుతున్న ఆర్.సాయి సంజన్, 5వ తరగతి చదువుతున్న డి.రోహిత్, 9వ తరగతి చదువుతున్న పి.యశ్వంత్, 10వ తరగతి చదువుతున్న శివ చేతన్, లోక్షిరెడ్డి జిల్లా స్థాయిలో రెండో స్థానంలో నిలిచి తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యంతో ప్రశంసలు పొందారు. విద్యార్థుల ప్రతిభను చూసి భాష్యం పాఠశాల వ్యవస్థాపకులు భాష్యం రామకృష్ణ, జోనల్ ఇన్‌చార్జి అంకమరావు, ఉప్పల్‌శాఖ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్వర్ణకుమారి విద్యార్థులను అభినందిస్తూ, ముున్ముందు ఇలాంటి బహుమతులు మరిన్ని పొందాలని ఆకాంక్షిస్తూ, రామానుజన్ లాగ ఉన్నత శిఖరాలను చేసుకోవాలని సూచించారు.



బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో జోరుగా కేసీఆర్ క్రికెట్ క్రీడలు

నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి నాగారం ప్రశాంత్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ గత ఎనిమిది రోజుల నుంచి విజయవంతంగా ఓయూ గ్రౌండ్‌లో నిర్వహిస్తున్నారు. ఫైనల్ మ్యాచ్ 14న జరగనునట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట నాయకులు పాల్గొంటారని ప్రశాంత్ పేర్కొన్నారు. విజేతలకు కేసీఆర్ పుట్టినరోజు ఫిబ్రవరి 17 నా ప్రైజ్ మనీ ఇవ్వనున్నట్టు వెల్లడించారు. మెదటి బాహుమతి 50.000 , రెండవ బహుమతి 25.000 ఇవ్వ నున్నట్టు నాగారం ప్రశాంత్ తెలిపారు. ఇప్పటి వరకు పలు క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారని చెప్పారు.

జనరల్ నోటీసు
మహారాజ శ్రీ ఒంగోలు 1వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
I.A. No. 582/2023
OS. No. 824/2023
బెజవాడ కోటేశ్వర రావు మరియు ఇంకొకరు ...పిటీషనర్లు
వర్సెస్
బెజవాడ శ్రీలత మరియు ఇతరులు .....రెస్పాండెంట్స్
To.
(3వ రెస్పాండెంట్)
మొలకపల్లి జలమ్మ, W/o. లేట్ తిరుపతిస్వామి,
R/o. హైదరాబాద్,తెలంగాణ.
పై నంబరు పిటీషన్లో మీకు నోటీసు నిమిత్తము ఎన్ని సార్లు నోటీసు పంపినా నోటీసు చేరనందున శ్రీ కోర్టు వారు నవతెలంగాణ పత్రిక ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున ఈ ప్రకటన చూసిన తరువాత తేది. 10-03-2025 ఉదయం 10.30 లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగాగాని, లేదా అడ్వకేటు ద్వారా గాని హాజరై నీ యొక్క సమాధానం తెలుపుకొనవలసినది, లేని యెడల పై తెలిపిన పిటిషన్లో మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలంగా మీకు తెలియజేయడమైనది.
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
ఇట్లు
పంగులూరి గోవిందయ్య,
అడ్వకేట్, ఒంగోలు.
ఒంగోలు

IN THE COURT THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE -CUM-JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, AT SANGAREDDY
O.S. 1019 OF 2022

Between :
1. Smt. Imtiyaz Begum W/o Md.Haneef Miya, Aged about 47 years, Occ: Household, R/o. H.No. 2-3-46/2, Pittalkeri, Sadasivpet Town & Mandal, Sangareddy District.
2. Smt. Zaheda Begum W/O Mohammed Shamshuddin, Aged about 46 years, Occ: Household, R/o. H.No. 1-12-12/3, Jambikunta, Medak Town & Mandal District.
3. Farida Begum W/o Mohd. Salauddin, Aged about 31 years,Sangareddy Town, Mandal and District.
4. Mohammed Rafi S/o. Late Mohd. Yousuf, Aged about 29 years, Occ: Business, R/o. 9-11-92/A, Bada Bazar, Golkonda Fort, Hyderabad.
.... Petitioners/ Plaintiffs
AND
1. Mohammed Arif S/O Late Mohammed Yousuf, Aged about 50 years, Occ: Agriculture & Business, R/o. H.No.1-3-29/L/36, Ram Nagar, Medak Town, Mandal and District.
2. Shaik Ismail S/O. Late Mohd Yousuf, Aged about 45 years, Occ: Business, R/o. H.No. 2-1-23/33, Gollakeri, Sadasivpet Town & Mandal, Sangareddy District.
3. Abdul Haleem S/o Mohd. Nemathullah, Aged about 55 years,
4. Abdul Hakeem S/o Mohd. Nemathullah, Aged about 50 years,
5. Abdul Saleem S/o Mohd. Nemathullah, Aged about 40 years, D.3 to D.5 are R/o. Chinthalcheruvu Village, Hathnoora Mandal, Sangareddy District.
6. Sailu S/O. Boomaiah, Aged about 60 years, Occ: Agrl.R/O. Chinthalcheruvu Village, Hathnoora Mandal, Sangareddy District.
7. Ishrath Rahman W/O. Vali- ur-Rahman, Aged about 49 years, Occ: Household, R/O. H.No. 1-36/2/3/2, Jawahar Colony, Chanda Nagar, Hyderabad.
8. Palavai Srinivas S/O. Hanumantha Rao, Aged about 50 years, Occ: Business, R/O. H.No. 11-13-753 Green Hills Colony, Road No.3/D, Kothapet, Hyderabad.
9. Tellapuram Padma W/O Lingamaiah, Aged about 57 years, Occ: Household, R/o. LIG 986, BHEL, Bharathi Nagar, Hyderabad.
10. V.Koteshwar Rao S/o. Late V.Ramaiah, Aged about 52 years, Occ: Medical Practitioner, R/o. H.No. 1-2-31/6, Nizampet Road, Hyderabad.
11. Jahangeer SAB s/O. Yaseen, Aged about 85 years, Occ: Nill, R/o. Chinthalcheruvu Village, Hathnoora Mandal, Sangareddy District.
12. P.Mahipal Reddy S/O. Malla Reddy, Aged About 55 years, Occ: Employee, R/o. Qr.No.2035-A,BHEL, Township, Hyderabad.
13. K.Ranga Reddy S/O. Malla Reedy, Aged about 73 years, Occ: Retd. Employee, R/o. HIG 198BHEL, Ramchandrapuram, Hyderabad.
.... Respondents/ Defendants

Please take notice that the Plaintiffs herein had filed a suit for partition and separate possession U/s 26. Or. VII. Rules 1&2 C.P.C against you Defendant No.8 before the HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE-Cum- JUDICIAL MAGISTRATE OF FIRST CLASS AT SANGAREDDY , and same is posted on 17.02.2025 at 10:30 AM for your appearance,

Therefore, you Defendant No.8 is hereby directed to appear before the above mentioned Hon'ble court at 10:30 AM on 17.02.2025 either personally or through your counsel to defend the same, otherwise the matter will be decided by the court of law basing on the material available and according to the law.

//By order of the Hon'ble court//
Sd/-
M/s THAYAL ASSOCIATES
T.FAZAL -UR-RAHMAN
ADVOCATE
H.NO: 2033,MIG Colony, Phase-1,BHEL,R.C.Puram, Hyderabad-502032

జనరల్ నోటీసు
మహారాజ శ్రీ ఒంగోలు 1వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
OS. No. 824/2023
బెజవాడ కోటేశ్వర రావు మరియు ఇంకొకరు ....వాదులు
VS
బెజవాడ శ్రీలత మరియు ఇతరులు ...ప్రతివాదులు
To.
(3వ ప్రతివాది)
మొలకపల్లి జలమ్మ, W/o. లేట్ తిరుపతిస్వామి,
R/o.హైదరాబాద్,తెలంగాణ.
పై నంబరు దావా లో మీకు నోటీసు నిమిత్తము ఎన్ని సార్లు నోటీసు పంపినా నోటీసు చేరనందున శ్రీ కోర్టు వారు నవతెలంగాణ పత్రిక ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున ఈ ప్రకటన చూసిన తరువాత తేది. 10-03-2025 ఉదయం 10.30 లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయముగాగాని, లేదా అడ్వకేటు ద్వారా గాని హాజరై నీ యొక్క సమాధానం తెలుపుకొనవలసినది, లేని యెడల పై తెలిపిన దావా మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలంగా మీకు తెలియజేయడమైనది.
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
ఇట్లు
పంగులూరి గోవిందయ్య
అడ్వకేట్, ఒంగోలు. ప్రకాశం జిల్లా

చిందు భాగవతం యక్ష గానం వీధి భాగోతం జాన పద కళా రమణీయ భారతం

నవతెలంగాణ-కల్చరల్



కరీంనగర్ రంగారెడ్డి ఆదిలాబాద్ వరంగల్ సిద్దిపేట తెలంగాణ లోని పలు జిల్లాల నుంచి వచ్చిన జానపద కళా కారుల పాటలు, బుర కథ చిందు భాగవతం యక్ష గానం వీధి భాగోతం చిడతలు రామాయణం డప్పు వాయిద్యాల హెూరు తో జానపద కళా రమణీయ భారతం లా రవీంద్ర భారతి వెలుగొందుతోందని పుష్పగిరి విద్యా శంకర భారతీ స్వామి అభివర్ణించారు. రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె వి రమణ జన్మ దిన సందర్భంలో సత్కలాభారతి యువ వాహిని తెలంగాణ రాష్ట్ర జానపద కళా కారుల సంఘం నిర్వహణలో జానపద కళలు మహెూత్సవం వైభవంగా జరిగింది. విద్యా శంకర భారతీ స్వామి పాల్గొని మాట్లాడుతూ తెలుగు పదానికి జన్మ దినం జ్ఞాన పదానికి జానపదం అన్న రీతిలో రమణాచారి జన్మ దినం ఉందన్నారు. జానపద కళలు సామాన్య ప్రజలకు సంస్కృతి పట్ల పురాణ ఇతిహాసాలు పట్ల అవగాహన కోసం ఆవిర్భవించినవని చెప్పారు. అట్టి కళాకారులకు రమణ వెన్ను దన్నుగా నిలిచి అభ్యుదయ ధర్మ మార్గం లో తను నడుస్తూ సమాజాన్ని ప్రభావితం చేస్తున్నారని కొనియాడారు. అధికారంలో ఉన్నా లేకున్నా అయన కళల పట్ల సమదృష్టి కలిగి ఉంటారని చెప్పారు పుష్పగిరి సంస్థానం రమణాచారికి జానపద కళలు ప్రచారానికి ధర్మదికారి గా నియమించినట్టు తెలిపారు. సాంస్కృతిక శాఖ సంచాలకుడు డాక్టర్ మామిడి హరికృష్ణ మాట్లాడుతూ రమణ జీవితంలో విజేత జన్మ దినం ఎవరైనా ఒక్క రోజు చేసుకొంటారు కానీ రోజుల పాటు కళాకారులు పండుగ గా రమణ జన్మ దిన యజ్ఞం అని అభివర్ణించారు. ఆయన మహర్షి స్వరూపం అన్నారు. పారిశ్రామిక వేత్త సారిపల్లి కొండలరావు అధ్యక్షత వహించి మాట్లాడుతూ అందరికీ ఆత్మీయుడు రమణాచారి అన్నారు. పలు సంస్థల ప్రతినిధులు డాక్టర్ రమణ దంపతులను సత్కరించారు. లంక లక్ష్మీ నారాయణ వ్యాఖ్యానం సందర్భోచితంగా చేయగా సమైక్య భారతి సత్యనారాయణ స్వాగతం పలికారు. డాక్టర్ రమణ మాట్లాడుతూ బతికి ఉన్నంత కాలం సమాజానికి ఏదో చేయాలి అన్న తపన అని మరణించిన తరువాత కూడా తన శరీరం, తన భార్య శరీరాలు వైద్య కళాశాలకు అందించాలని నిర్ణయించి గతం లోనే ప్రకటించామని తెలిపారు



ఆసక్తి ఉన్న వారికి సంగీతంలో ఉచిత శిక్షణ

నవతెలంగాణ-కల్చరల్

అభిలాష ఉన్నవారికి త్యాగరాయ గానసభ ఉచితం గా సంగీతంలో లో శిక్షణ ఇస్తున్నామని గాన సభ అధ్యక్షుడు కళా జనార్థన మూర్తి తెలిపారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా సంగీత నాట్య వేదిక పై గాన సభ సంగీత గురువు సంయుక్త శిష్య బృందం శాస్త్రీయ గాన గోష్ఠి సుశ్రవ్యం గా సాగింది. అన్నమయ్య త్యాగరాయ కీర్తనల మధురం గా గానం చేశారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో కళా జనార్ధన మూర్తి మాట్లాడుతూ డాక్టర్ కె వి రమణ జన్మ దిన సందర్భంలో అయన పట్ల అభిమానంతో వారం రోజుల పాటు వివిధ కళా ప్రక్రియలో కార్యక్రమాలు ప్రముఖుల చే ఏర్పాటు చేశామని తెలిపారు వేదిక పై ప్రముఖ గాయకుడు త్రినాథ రావు, సామాజిక కార్యకర్త వెంకట రావు తదితరులు పాల్గొన్నారు

దావాసమను
ఒంగోలు మొదటి అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
O.S.NO.45/2023
శ్రీరామ గీతాలక్ష్మీ ....వాది
మరియు
శ్రీరామ రాహుల్ మరియు ఇతరులు ...ప్రతివాదులు
To.
D2) శ్రీరామ సుధారాణి,
W/O.డి అశ్విన్ కుమార్, హిందూ, వయస్సు 53 సంవత్సరాలు, సైంటిస్ట్- E,అడిషనల్ డైరెక్టర్,
DRDO కాంచన్ బాగ్ (పోస్టు)హైదరాబాద్,
తెలంగాణ రాష్ట్రం.
పై నెంబరు దావా లో వాది దావా షెడ్యూలు ఆస్తి కి తనను ఓనర్ గా నిర్ణయించమని దావా దాఖలు చేసి ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను మీకు జారీ కానందున కోర్టు వారు మీ నోటీసు నిమిత్తం తేదీ 25/02/2025 కు వాయిదా వేసి ఉన్నారు. ఆ రోజు ఉదయం 10.30 గంటలకు పైకోర్టులో మీరు స్వయంగా గాని మీ లాయర్ ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ అక్షేపణలు తెలుపుకొనవలెను లేని యెడల దావా మీ పరోక్షముగా తీర్మానించబడునని తెలియజేయడమైనది.
శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
ఇట్లు
కరవది రాఘవరావు
వాది తరపు న్యాయవాది
ఒంగోలు, ప్రకాశం జిల్లా

మహరాజ శ్రీ గౌరవ ఖమ్మం మూడవ అధనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు నందు
E.P. No.64/2022
In
O S No1136/2021

బిట్వీన్:
మడిపల్లి చంద్రయ్య ....వాది/ డి. హెచ్. ఆర్
మరియు
మీదగాని నాగయ్య ....ప్రతివాది / జె. డి. ఆర్
టు:
జెడిఆర్
మీదగాని నాగయ్య ,తండ్రి :లేట్ వెంకయ్య , వయస్సు: 50 సం.. వృత్తి :వ్యాపారం, నివాసం H.No.12-8-423/11/B, మెట్టుగూడ , అల్లు గడ్డ బావి , చేరుకిందిగాలి , నియర్ ఓల్డ్ రేషన్ షాప్ , సికింద్రాబాద్
నోటీసు
పైన పేర్కొన్నటు వంటి మీరు జెడిఆర్ గా వున్న పైన తెల్పిన E.P. నందు మీరు ఉద్దేశ పూర్వకంగా కోర్టు నోటీసులు తీసుకొనుట లేదు. కావున కోర్టు వారి అనుమతితో ఇట్టి నోటిస్ ఇవ్వనైనది. ఇట్టి E.P.. యొక్క వాయిదా ది: 21-02-2025 న ఉదయం గం..10-30 ని..లకు పై కోర్టు లో మీరు స్వయంగా గాని, లేదా న్యాయవాది గారి ద్వారా గాని కోర్టు వారి ఎదుట హాజరు కావల్సిందిగా తెలియపరచనైనది. లేనిచో మీ తరపున వాదనలు లేనట్టుగా భావించబడును .
(కోర్టువారి అనుమతి తో)
బిచ్చాల తిరుమల రావు
న్యాయవాది, ఖమ్మం
సెల్:9848264643



సైఫాబాద్ పీజీ కాలేజ్ నూతన కమిటీ

నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ ఆల్ యూనివర్సిటీస్ పార్ట్ టైం లెక్చరర్ అసోసియేషన్ (టీజీఏయూపీటీఏ) విస్తరణ శనివారం ఓయూ సైఫాబాద్ కళాశాల కమిటీ టీజీ ఔప్ట కార్యవర్గం సమిష్టిగా సంయుక్తంగా ప్రకటించింది. సైఫాబాద్ కళాశాల అధ్యక్షులుగా డా.టి శేఖర్, ఉపాధ్యక్షులుగా డా. ఎస్ వెంకట్ కో ఆర్డినేటర్‌గా డా.పి శ్రీలక్ష్మి రెడ్డిని ఎంపిక చేశారు. అనంతరం ఎంపికైన అధ్యక్ష ఉపాధ్యక్షులకు శుభాకాంక్షలు తీయజేశారు. ఈ కార్యక్రమంలో టీజీ ఆప్ట వ్యవస్థాపక అధ్యక్షులు డా. బి రవీందర్ గౌడ్, గౌరవ అధ్యక్షులు కిరణ్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. ఎర్రం నాగేంద్రం, వైస్ ప్రెసిడెంట్ డా.పి. శ్రీలక్ష్మి రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు డా. కుమార స్వామి, డా. మంచాల లింగస్వామి, డా.భిక్షపతి, డా.శ్రీనివాస్, డా. కె.యుగెందర్, డా.ఏడుకొండలు, డా. మహేష్, డా. రగాళ్ల గంగాధర్, డా ఎస్ శంకర్ పాల్గొన్నారు.

పుల్లారెడ్డి కాలేజీలో సివిల్స్ ఆస్పిరెంట్స్ క్లబ్ ప్రారంభోత్సవం



నవతెలంగాణ-సిటీబ్యూరో

సివిల్ సర్వీసెస్ ఆస్పిరెంట్స్ కొరకు హైదరాబాద్ లోని 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ వారు వింగ్స్ మీడియా, జీ5 మీడియా వారి సహకారంతో, మెహదీపట్నంలోని జి. పుల్లా రెడ్డి డిగ్రీ కళాశాలలో సివిల్స్ ఆస్పిరెంట్స్ క్లబ్‌ను శనివారం ప్రారంభించారు. సివిల్స్ ఆస్పిరంట్స్ క్లబ్‌ను జి పుల్లారెడ్డి డిగ్రీ అండ్ పిజి కళాశాల కార్యదర్శి పి.సుబ్బారెడ్డి అధికారికంగా ప్రారంభించి, 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ అందించిన అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ చైర్మెన్ పి. కృష్ణ ప్రదీప్ మాట్లాడుతూ సమాజానికి సేవ చేయాలనే దృఢమైన కోరిక విద్యార్థులకు కలిగి ఉంటే సివిల్స్ లో విజయం సాధించడం కష్టం ఏమీ కాదన్నారు . 21వ సెంచరీ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ అండ్ చీఫ్ మెంటర్ డాక్టర్. భవానీ శంకర్ మాట్లాడుతూ క్లబ్ భాగంగా, 21వ సెంచరీ ఐఏఎస్అకాడమీ తన కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద ఉచిత మాస్టర్ తరగతులను అందజేస్తుందని తెలిపారు. వీటిలో 24-గంటల ఇంటెన్సివ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లు, యూపీఎస్సీ ప్రిపరేషన్ కోసం కీలకమైన సబ్జెక్టులను నిపుణులైన ఫ్యాకల్టీ సభ్యులచే నిర్వహించడమవుతుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె మురళీకృష్ణ మాట్లాడుతూ 250 మంది విద్యార్థులు సివిల్స్ ఆస్పిరంట్స్ క్లబ్ లో నమోదు చేసుకున్నారని, వారిలో 103 మందిని వారికి ఉన్న ఆసక్తి ఆధారంగా ఎంపిక చేసినట్టు తెలిపారు. అధ్యాపకులు, విద్యార్థులు, వింగ్స్ మీడియా, జీ5 మీడియా ప్రతినిధులు- గిరి ప్రకాష్, గణేష్, మహేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE VI ADDITIONAL DISTRICT AND SESSION JUDGE, R.R. DISTRICT.AT: KUKATPALLY
I.A. NO: 187 OF 2025
IN
O.S. NO: 424 OF 2019

Between:-
T. Keerthi Reddy.
.....**Petitioner/Plaintiff**
AND
1) K.Krishna Reddy & 3 Others
..**Respondents/Defendants**
5)Smt.Kamsani Sulochana
..**Respondents/Proposed Defendant no:5**

To,
Sri. K.Krishna Reddy, S/o K. Papi Reddy, Aged about 63 years, Occ: Business, R/o Plot No. 397, Flat No. 102, Sai House Apartments, Ayyappa Society, Madhapur, Hyderabad-500033

Please take notice that the above named Plaintiff filed the above Suit for Perpetual Injunction vide O.S no. 424 of 2019 before the HON'BLE VI ADDITIONAL DISTRICT AND SESSION JUDGE, R.R.Dt at Kukatpally and the above Hon'ble Court was pleased to issue service of summons on you through Paper Publication and posted the above case on 19.02 2025 for your appearance.

Hence appear before the said Court on 19.02.2025 either in person or through an Advocate failing which you shall be set exparte.


// BY ORDER OF THE COURT //
Date 08-02-2025
Place: Kukatpally
Smt.M.N. Bhavani, Advocate
Off: 3rd Floor,4th Building, Near Kukatpally, Court Main Gate.

మహారాజశ్రీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర, బాపట్ల జిల్లా, అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No. 9/2011
మధ్య:
కాకాని పెదరంగారావు ...పిటీషనర్ వాది
VS
గుమ్మళ్ల రామయ్య మరియు 13 మంది -రెస్పాండెంట్లు/ప్రతివాదులు 170 3) ప్రపోజ్ రెస్పాండెంట్లు 4 To 11 / సప్లమెంటల్
To,
13వ ప్రతివాది: పెసరపాటి వెంకట పద్మా వతి Wo వెంకటాచారి R/o ప్లాట్ నెంబరు 50, రోడ్ నెంబరు 2, చిత్రసీమ కాలనీ.యం.ఐ. రెడ్డి ఫంక్షన్ హాల్ దగ్గర మన్ సూరాబాద్ - కె.వి. రంగారెడ్డి జిల్లా హైదరాబాద్.T.S.
పై నెంబరు దావా మిమ్మలను 13వ ప్రతివాది గా చేర్చగా మీకు కోర్టు వారి నుండి ఎన్ని సార్లు నోటీసులు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈపత్రిక ప్రకటన ద్వారా మీకు నోటీసు జారీ చేమవలసినదిగా కోర్టు వారి ఉత్తర్వులు, యిచ్చి యున్నారు. ఇందు నిమిత్తమై మీకు ఏమైనా అక్షేపణలు ఉన్న యెడల తేది 28-02-2025 ఉదయం 10.30ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ వకీలుద్వారాగానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో నీ పరోక్ష మందు విచారించి తీర్మానించ బడునవి ఇందుమూలము మీకు తెలియజే మడమైనది.
శ్రీయుత కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
ఇట్లు
పి.రమేష్
అడ్వకేట్,అద్దంకి,బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్
సెల్ : 9948788290

మహారాజ శ్రీ అద్దంకి సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టులో
I.A.No. 82/2017
O.S No. 20/2004
బిట్వీన్:
మారం రాజేశ్వరి .....పిటీషనర్
మరియు
కాకాని రంగారావు (Died) వగైరా ......రెస్పాండెంట్స్
టు
4వ రెస్పాండెంటు...
కాకాని రవిబాబు S/o లేటు రంగారావు E.W.S 357, రోడ్ నెం.2, K.P.H.B కాలనీ, కూకట్పల్లి, హైదరాబాదు, తెలంగాణా స్టేట్
నోటీసు
పై నెంబరు పిటీషనరు పై నెంబరు పిటీషన్లో 4వ రెస్పాండెంట్గా మిమ్మలను చేర్చగా సదరు పిటీషనులో మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినను అవి జారీ కాబడి ఉండలేదు. కాబట్టి శ్రీయుత కోర్టు వారి అనుమతితో మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా నోటీసును జారీ చేయడమైనది. పై విషయమును గూర్చి మీకు ఏమైనా అక్షేపణలు ఉన్న యడల తేది. 03/03/2025 ఉదయం 10.30 గం॥ లకు మీరు స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ హాజరై లిఖిత పూర్వకంగా తెలుపు కొనేది. లేని యడల పై విషయము మీ పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా మీకు తెలుపడమైనది.
(శ్రీయుత కోర్టువారి అనుమతితో)
ఇట్లు
పంచాగ్నుల రమేష్,
పిటీషనరు తరుపు అడ్వకేటు, అద్దంకి, బాపట్ల జిల్లా, ఆంధ్రప్రదేశ్.
సెల్ నెం. 9948788290

ఫిబ్రవరి 4 వర్గీకరణ విద్రోహ దినంగా పాటిస్తాం


నవతెలంగాణ-బంజారాహిల్స్



ఎస్సీ వర్గీకరణను అసెంబ్లీలో ఆమోదించి, మూడు గ్రూపులుగా ప్రకటించడాన్ని తీవ్రంగా వ్యతిరేకి స్తున్నామని, ఇది సామాజిక న్యాయానికి విరుద్ధమని సమంతా సైనిక్ దళ్ నేత దిగంబర్ కాంబ్లే, మాల సంక్షేమ సంఘం నేతలు బత్తుల రాంప్రసాద్ పేర్కొన్నారు. శనివారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశాయి. అసెంబ్లీలో ఈ నెల 4న కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబించిన విధానాన్ని నిరసిస్తూ వర్గీకరణ బిల్లు పత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా దింగబర్ కాంబ్లే రాంప్రసాద్ మాట్లాడారు.. కులగణన నివేదిక తప్పుల తడకగా ఉన్నదని, సామాజిక న్యాయాన్ని ఖూనీ చేయడమేనన్నారు. వర్గీకరణ బిల్లు ఆమోదం అనంతరం ఈ నెల 4న సామాజిక న్యాయ దినంగా ప్రకటించుకోవడం సిగ్గుచేటన్నారు. రాజ్యాంగానికి విరుద్ధంగా ఉన్న సుప్రీం ఆదేశాలను సీఎం రేవంత్ పాటించలేడన్నారు. సైంటిఫిక్ ఆధారాలు లేకుండా మాలలపై విద్వేషాలు రెచ్చగొట్టడం తప్పు, చేసిందేమీలేదన్నారు. సీఎం ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం పట్ల మాలల సత్తా చూపిస్తామని తెలిపారు. త్వరలోనే సామాజిక విద్రోహం దినం పేరిట బహిరంగ సభ నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జెఏసీ వర్కింగ్ కమిటీ చెర్మెన్ రమేష్, సీనియర్ దళిత నేత భావన సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న టీ.సత్యనారాయణ

నవతెలంగాణ-జూబ్లీహిల్స్



ఎంఎంసీసీ ఎడ్యుకేషన్ ఇండియా ప్రయివేట్ లిమిటెడ్ అధినేత టీ.సత్యనారాయణ ఆర్థిక సహాయ సహకారాలతో, అర్హులైన నిరుపేదలకు ప్రతి నెల జూబ్లీహిల్స్ నియోజక వర్గంలోని పేదవారికి పెన్షన్ రూపంలో చెక్కులు అందిస్తున్నారు. ఇదే క్రమంలో శనివారం కూడా నిరుపేదలకు వెంగళరావు నగర్‌లోని బీజేపీ లీడర్ బి.రూప చేతుల మీదుగా చెక్కులు, కొంతమందికి నిత్యవసర వస్తువులు పంపిణి చేశారు. టీ.సత్యనారాయణ 2020 కరోనా బాధితులకు ఎన్నో సహాయసహకారాలు అందించారు. నిరుపేదలను ఆదుకోవడంలో ముందుగా ఉండే ఆయన ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో చేయాలని కోరుకుంటూ ఇలాంటి కార్యక్రమాలు చేయడం ఎంతో గొప్ప విషయమని రూప మీడియాకు తెలిపారు.

ట్రినిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరం



నవతెలంగాణ-కీసర

దమ్మాయిగూడ మున్సిపాలిటీ, చీర్యాల గ్రామంలో ట్రినిటీ ఆస్పత్రి ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 150మంది గ్రామస్తులు ప్రాథమిక ఆరోగ్య సేవలను వినియోగించుకున్నారు. ఈ కార్య క్రమంలో ఉచిత రక్తపోటు, షుగర్, కొల స్ట్రాల్ తదితర పరీక్షలను డాక్టర్ ఎస్.డి. ఎస్. రాజు, డాక్టర్ ప్రగతిలు చేశారు. తర్వాత రోగులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ ఆస్పత్రి మేనేజ్‌మెంట్ బృందం, ఎలిజబెత్, అమృత్ రాజ్, క్యాంప్ మేనేజర్ కార్తీక్, శ్రీనివాస్ రెడ్డి, కోలా కృష్ణ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, మధు యాదవ్, శ్రీనివాస్ ముదిరాజ్, సుమన్ రెడ్డి, అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

రాంపల్లిలో ఘనంగా కుంభాభిషేకం



నవతెలంగాణ-కీసర

నాగారం మున్సిపాలిటీ, రాంపల్లి గ్రామంలోని మహంకాళి అమ్మవారి ఆలయంలో కుంభాభిషేకం పూజ కార్యక్రమాలను శనివారం ఘనంగా నిర్వహించారు. నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, మేనేజర్ చంద్రశేఖర్‌లు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మెన్ భూమయ్య యాదవ్, కమిటీ సభ్యులు కమిషనర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ డైరెక్టర్ గండి అంజయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్ నగేష్ గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యుడు అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

యు.ఎల్.సి. సమస్య పరిష్కారానికి కృషి

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



నవతెలంగాణ-నేరేడ్ మెట్

గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్‌లో దశాబ్ద కాలంగా నెలకొని ఉన్న యు.ఎల్.సి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. మల్లికార్జున నగర్‌లో దశాబ్ద కాలంగా నెలకొన్న యు.ఎల్.సి సమస్య పరిష్కరించాలని కోరుతూ మల్లికార్జున నగర్‌కు చెందిన బాధితులు శనివారం స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్‌తో కలిసి బోయిన్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మల్లికార్జున నగర్ లో నెలకొన్న యు.ఎల్.సి సమస్యను పరిష్కరించాలని, ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందని, సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. యు.ఎల్.సి సమస్య పరిష్కారానికి 118 జీవోలో యు.ఎల్.సి సమస్యను సవరించి పరిష్కారానికి కృషి చేద్దామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. మల్కాజిగిరి సర్కిల్‌లో నెలకొన్న దీర్ఘకాలిక సమస్యలను ప్రణాళిక బద్ధంగా నెరవేరుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్, బైరు అనిల్, మల్లికార్జున నగర్ యు.ఎల్.సి బాధితులు అచ్యుతారావు, వెంకటయ్య, గోపాల్ రెడ్డి, పసుమర్తి శేషబాబు, వాసుదేవరావు, దత్తాత్రేయ, మల్లికార్జున కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

ధోబీ ఘాట్‌కు స్థలం కేటాయించడం హర్షణీయం



- సర్వే నెంబర్ 655లో 400 గజాల కేటాయింపు
- కుల వృత్తులను ప్రోత్సహించాలి
- మడేలయ్యా రజక సంఘం అధ్యక్షులు శనిగరం నరసింహ

నవతెలంగాణ - జవహర్ నగర్

రజకుల ధోబీ ఘాట్‌కు స్థలం కేటాయించడం హర్షణీయమని, కుల వృత్తులను ప్రోత్సహించాలని జవహర్‌నగర్ మడేలయ్యా రజక సంఘం అధ్యక్షులు శనిగరం నరసింహ అన్నారు. జవహర్‌నగర్ మున్సిపల్ పరిధిలోని సర్వే నంబర్ 655లో 400 గజాల స్థలాన్ని మోడ్రన్ ధోబీ ఘాటుకు కేటాయించినందుకు మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు, కాప్రా మండలం తహసీల్దార్ సుచరితలకు ధన్యవాదాలు తెలుపుతూ శనివారం జవహర్ నగర్ మున్సిపల్ కమిషనర్ వసంతకు జవహర్ నగర్ మడేలయ్యా రజక సంఘం సభ్యులు లేఖను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కుల వృత్తులను ప్రోత్సహించి, రజకులను ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఈఈ మాధవ చారి, టీపీఎస్ స్రవంతి, మడేలయ్యా రజక సంఘం సభ్యులు ఆర్. రమేష్, ఓరుగంటి భాస్కర్, కస్తూరి పల్లి రాములు, జి.బాలరాజు, సిహెచ్. ఎల్లయ్య, టి. నరసయ్య, కే. సుధాకర్, ఎన్. బాబు, ఎన్. బాలరాజు, వి. భాస్కర్, బి. సాగర్, ఎస్. కనకరాజు, ఈ. లింగం, ఎస్ .సత్తయ్య, టి.నరేష్, పవన్ కుమార్, రాజు, భూషయ్య, అంజయ్య, వెంకటయ్య, యాదగిరి, రాములు, శ్రీనివాస్, విశాల్, వంశీ, శ్రీనివాస్, నాగరాజు, ఆంజనేయులు, శంకర్, బాగయ్య, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.


కేంద్ర బడ్జెట్‌పై చర్చా కార్యక్రమం



నవతెలంగాణ-కాప్రా

కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూపు ఆధ్వర్యంలో కమలానగర్ ఆఫీసులో శనివారం చర్చా కార్యక్రమం నిర్వహించారు. స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు గొడుగు యాదగిరిరావు సమన్వయం చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ రచయిత పి.బి చారి మాట్లాడుతూ ముఖ్యంగా బడ్జెట్ ఇంటి నుంచి మొదలు పెడితే దేశం వరకు తప్పనిసరిగా ఉండవలసిన జమ ఖర్చుల పద్దు అని చెప్పారు. కేంద్ర బడ్జెట్‌లో అన్ని అంశాలు కార్పొరేట్ శక్తుల ప్రయోజనం కోసం రూపొందించబడిందని చెప్పారు. వేతన జీవులకు కొంత వెసులుబాటు ఇస్తున్నట్లు చూపించిన నిర్దేశించిన 12 లక్షల 75000 పైన ఒక రూపాయి పెరిగిన నాలుగు లక్షల నుంచి పన్ను చెల్లించవలసి ఉంటుందని, ఇది "ఎడమ చేయి తీసి పురచేయి పెట్టినట్టు ఉందని" అన్నారు. ఉపాధి హామీ లాంటి పథకాలకు కేటాయింపులు తగ్గించేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు గిట్టుబాటు ధర ఇస్తామని చెంపలేసుకుని చెప్పిన ప్రభుత్వం.. బడ్జెట్లో ఎక్కడ ప్రస్తావించలేదని విమర్శించారు. ఇది కార్పొరేట్లకు అనుకూలంగానూ, అలాగే ఢిల్లీ, బీహార్ ఎన్నికల కోసం రూపొందించబడిన బడ్జెట్ అని ఆరోపించారు. తర్వాత జయరాజు మాట్లాడుతూ ఇన్సూరెన్స్ రంగంలో 100% ఎఫ్‌డిఐలకు అనుమతి ఇవ్వడం మొత్తం ఇన్సూరెన్స్ రంగాన్ని నాశనం చేయడానికి ఉపయోగ పడుతుందని, దేశ ప్రగతికి ఇది తూట్లు పొడిచే బడ్జెట్ అని చెప్పారు. కృష్ణమాచార్యులు మాట్లాడుతూ.. ఆర్టీసీ ఎలక్ట్రికల్ బస్సులకు రాయితీలు అనే పేరు మీద ప్రైవేట్ వారికి అప్పజెప్పడం దానికి కేంద్రం అనుకూలంగా వ్యవహరించడం దుర్మార్గమని అన్నారు. అంతేకాకుండా ఈపీఎస్ పెన్షన్ దారులకు ఒక వెయ్యి మాత్రమే పెన్షన్ కలిగి ఉన్నప్పటికీ దాన్ని ఏమాత్రం పెంచకుండా పూర్తిగా పెన్షనర్లపై కత్తి కట్టినట్టుగా ఉన్నారని చెప్పారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ కార్మికులకు పూర్తిగా వ్యతిరేకమైన బడ్జెట్ అని చెప్పారు. ఆచార్యులు మాట్లాడుతూ ప్రజలను మోసం చేస్తున్న బడ్జెట్ పైకి మభ్యపెట్టి పద్ధతుల్లో బీజేపీ ప్రభుత్వం ముందుకు పోతున్నారని దాన్ని గట్టిగా వ్యతిరేకించే కమ్యూనిస్టు శక్తులు ఐక్యంగా ముందుకు సాగాలని చెప్పారు. జి. శివరామకృష్ణ, శారద, వెంకటేశ్వరరావు, ఎం.శ్రీనివాస్, సోమయ్య ప్రసంగించారు. సమన్వయకర్త గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ జీఎస్టీ పేరుతో జరుగుతున్న దుర్మార్గాలను ఎదుర్కోవాలని అన్నారు. అందరూ సమిష్టిగా మోసపూరిత బడ్జెట్‌కు వ్యతిరేకంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని దానికోసం ఆందోళన, పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రవి, గౌసియా, సోమయ్య, జి శ్రీనివాసులు, వెంకటేశ్వరరావు, శివరామకృష్ణ, కృష్ణమాచార్యులు, ఆర్ఎస్ఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు వినియోగించుకోవాలి



- శామీర్‌పేటలో జాబ్ మేళా
- 142 మంది యువతీ యువకులు హాజరు
- వివిధ కంపెనీలకు 75మంది ఎంపిక

నవతెలంగాణ-శామీర్‌పేట

ప్రభుత్వం అందించే పథకాలను యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని డీఆర్‌డీఓ సాంబశివరావు సూచించారు. శనివారం శామీర్ పేట మండల పరిషత్తు కార్యాలయంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఇడిఎంఎం ఆధ్వర్యంలో గ్రామీణ నిరుద్యోగ యువతీ యువకుల కోసం జాబ్ మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీఓ మమతాభాయితో కలిసి ముఖ్య అతిథిగా డీఆర్‌డీఓ సాంబశివరావు హాజరై మాట్లాడారు. ఈ జాబ్ మేళాకు 142మంది యువతీ యువకులు హాజరుకాగా 15మందిని అపోలో ఫార్మసి, నిర్మాణ శిక్షణ, ఉపాధి నందు 12మందిని జియో టెక్నాలజీలో 13మంది, టాటా స్ట్రైవ్‌లో 4గురిని, త్రేడ్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో 21మంది, ఐసిఐసిఐ (ఇన్సూరెన్స్) 10మంది యువతీ యువకులను ఎంపిక చేసినట్లు వివరించారు. అనంతరం జాబ్ మేళా మేనేజర్ దివాకర్ మాట్లాడుతూ జాబ్ మేళా ముఖ్య ఉద్దేశం గురించి, అదేవిధంగా ఉద్యోగ వివరాలు, జాబ్ మేళకు హాజరైన ప్రైవేట్ కంపెనీల ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో డిఎం శివ ప్రసాద్, ఏపిఎం సురేష్ రెడ్డి, జాబ్స్ ట్రైనర్ సంధ్య వివిధ కంపెనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

'రాజీవ్ పార్క్‌ను అభివృద్ధి చేస్తాం'



నవతెలంగాణ-కాప్రా

రాజీవ్ పార్క్‌ను అభివృద్ధి చేస్తామని కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ అన్నారు. మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధిలోని రాజీవ్ పార్క్ అభివృద్ధి, మరమ్మత్తు పనుల దృష్ట్యా అధికారులతో కలిసి కార్పొరేటర్ శనివారం ఆ పార్కును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ పార్క్ లో పాడైనటువంటి జిమ్ పరికరాల స్థానంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చెట్ల చుట్టూ ఉన్నటువంటి కొమ్మలు తెలగించి శుభ్రం చేయించినట్లు పేర్కొన్నారు. పార్కును పూర్తిగా అభివృద్ధి చేసి స్థానిక ప్రజలకు అన్ని సదుపాయాలతో అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ చారి, స్థానిక నాయకులు చారి, రామకృష్ణ, బాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ దారులు అధికార పార్టీ నేతలేనంటూ వింత సమాధానం

అధికార పార్టీ నేతలైతే నిర్మాణాల అనుమతులు వద్దా..!

చర్యలకు జంకుతున్న కార్పొరేషన్ అధికారులు..!





కాంగ్రెస్ పార్టీ నేతలవేనటా.?





రాష్ట్రంలో అవినీతికి ఆస్కారం లేకుండా నీతి వంతమైన పాలన అందిస్తామని ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం చెప్తుంటే.. మరోవైపు అ రాష్ట్ర ప్రభుత్వంలోని పెద్దల పేరుతో ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడుతున్నారు. వివారాల్లోకి వెళితే ...

నవతెలంగాణ-బోడుప్పల్

మేడ్చల్ జిల్లా పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలో వందలాది నిర్మాణాలు కనీసం ఎలాంటి అనుమతులు లేకుండానే కొనసాగుతున్నాయి. ఇందులో ప్రధానంగా ఎకరాలకు పైగా స్థలాల్లో కమర్షియల్ నిర్మాణాలను చేపడుతున్నారు. వీటిపై అధికారులను సంప్రదిస్తే అవి ఫలాన అధికార పార్టీ నేతవని, లేదంటే ప్రభుత్వంలోని పెద్ద మనుషుల బంధువులవి అనే సమాధానాలు వస్తున్నాయి. అధికార పార్టీ నేతలవైతే అనుమతులు అవసరం లేదా అంటే అదేమి లేదు పెద్ద మనుషులు ఫోన్ చేశారు జేర మా పరిస్థితి అర్థం చేసుకోండి అంటూ వింత సమాధానాలు సదరు విభాగం నుండి రావడం ఇంకా అనేక అనుమానాలకు దారితీస్తుంది. ఈ మధ్యే కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్ల చౌరస్తాలో నూతనంగా ప్రారంభం చేసిన ఒక హోటల్ బిల్డింగ్‌లోని పై అంతస్తు కనీసం వేలాది చదరపు అడుగులతో ఎలాంటి అనుమతి తీసుకోకుండానే నిర్మాణం పూర్తి చేశారు. అ విషయంలో పలువురు ఫిర్యాదు చేయగా ముఖ్యమంత్రి బంధువులు ఫోన్ చేశారు ఎం చేస్తామంటూ సమాధానాలు వచ్చాయి. అయితే సదరు హోటల్ భవనం విషయం తాజా, మాజీ ప్రజాప్రతినిధులు మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. అయిన కూడా సదరు హోటల్ భవనం అంశంలో ఎలాంటి చర్యలు తీసుకోలేదు అంటే నిజంగానే ప్రభుత్వంలోని పెద్దల హస్తం ఉన్నాట్లేనా అనే అనుమానం వ్యక్తం అవుతుంది.

బండి గార్డెన్ రోడ్డులో ఎలాంటి అనుమతులు లేకుండానే ఒక పెద్ద కమర్షియల్ షెడ్ నిర్మాణం చేశారు. ఇదేంటని టౌన్ ప్లానింగ్ విభాగాంలో అడిగితే అది ఫలాన అధికార పార్టీ నేతదని, చర్యలు తీసుకోవడం కొద్దిగా ఇబ్బందేననే సమాధానాలు చెప్తున్నారు. ధరణీ కాలనీలో కూడా కమర్షియల్ షెడ్ నిర్మాణంపై టౌన్ ప్లానింగ్ విభాగాం నుండి ఇలాంటి సమాధానమే ఎదురైంది.

ఇక మేడిపల్లి సర్వే నెంబరు103.లోని ప్రభుత్వ భూములను ఆక్రమించి కొందరు చేపట్టిన నిర్మాణాల విషయం రెవెన్యూ అధికారుల చర్యలు తీసుకోకుండా, కొందరు కబ్జాదారులు కోర్టు నుండి రెవెన్యూ అధికారులు రావొద్దని అర్డర్ తెచ్చి నిర్మాణాలు చేపట్టారు. మరి రెవెన్యూ అధికారులనైతే అడ్డుకున్నారు కానీ టీజీ బీ పాస్ అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టమని ఏ న్యాయ స్థానం కూడా చెప్పదు కదా అ నిర్మాణాల విషయంలో మున్సిపల్ అధికారులు ఎం చేస్తున్నారనేది అర్థం కానీ ప్రశ్న.

అధికార పార్టీ అయితే..?

గతంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో అక్రమ నిర్మాణాలపై ఒంటికాలుతో లేచిన కాంగ్రెస్ పార్టీ నేతలు.. నేడు అధికారంలోకి రాగానే గతాన్ని మరచి పోయారా లేక అధికారంలోకి వస్తే రూల్స్ మారాయి అనుకుంటున్నారా అర్థం కావడం లేదు. ఇక అధికారుల పని అప్పుడు ఇప్పుడు ఒకేలా ఉంది. ఎవరు అధికారంలో ఉంటే వారికే తలుపాడం వారికి అలవాటుగా మారింది. కార్పొరేషన్ పరిధిలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టాలన్న "టీజీ బీపాస్" ప్రకారం ఖచ్చితంగా అనుమతులు తీసుకోవాల్సి ఉంది. తద్వారా నిర్మాణదారుడికి ఎలాంటి ఇబ్బందులు ఉండవు. దళారులను నమ్మి మోసపోయే అవకాశం లేదు. ఇలా చేయడం ద్వారా ప్రభుత్వానికి కూడా ఆదాయం వస్తుంది. అలా వచ్చిన ఆదాయంతో కార్పొరేషన్ ను అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకోవచ్చు. కానీ ఇక్కడ మాత్రం అలాంటి నిబంధనలు పాటించకుండానే అనుమతులు లేని నిర్మాణాలు చేపడుతున్నారు. అలా కార్పొరేషన్‌కు రావాల్సిన ఆదాయం కాస్తా పైరవీ దారుల జేబుల్లోకి వెళ్తుంది.

టౌన్ ప్లానింగ్ విభాగం అలసత్వం

కార్పొరేషన్ పరిధిలో అక్రమాలకు టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారి నిర్లక్ష్యం అద్దంపడుతోంది. కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలో వందలాది అనుమతులు లేని నిర్మాణాలు చేపడుతున్నా కనీసం వాటిని నియంత్రించే ప్రయత్నాలు కూడా చేయడం లేదు. టౌన్ ప్లానింగ్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న అధికారి వారంలో మూడు రోజులు మాత్రమే కార్పొరేషన్‌లో అందుబాటులో ఉంటారని ప్రజలు వాపోతున్నారు. మిగిలిన రోజుల్లో టౌన్ ప్లానింగ్ పని చేసి సహాయకులదే రాజ్యం.. అందులోనూ కార్పొరేషన్‌లో చాలా రోజుల నుండి పనిచేసిన అనుభవం ఆ సహాయకుడికి ఉండడం వలన ఏది ఎలా చక్కబెట్టాలో అతనికి బాగా తెలిసిన అంశంగా అంటుంటారు. కార్పొరేషన్‌లో ఎలాంటి అనుమతులు లేకపోయినా సరే అతన్ని ఒక్కసారి సంప్రదిస్తే చాలు ఎవరిని ఎలా మేనేజ్ చేయాలో చెప్తాడు. మొన్నటి వరకు పాలక వర్గం సభ్యుల పేరు చెప్పి కాలం వెళ్ళదీసిన సదరు సహాయకుడు నేడు అధికార పార్టీలో నేతల పేరు చెప్పడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఈ విషయంపై పీర్జాదిగూడ కమిషనర్ త్రిలేశ్వర్ రావును ఫోన్ లో సంప్రదించగా అటు వైపు నుండి ఎలాంటి స్పందన లేదు.

దొందు దొందే...
నాడు బీఆర్ఎస్ నేతలు...
నేడు కాంగ్రెస్ పార్టీ నేతలు



గత బీఆర్ఎస్ పాలనలో కార్పొరేషన్‌లో అవినీతి రాజ్యమేలిందని విమర్శలు చేసిన కాంగ్రెస్ పార్టీ నేతలు.. నేడు అధికారంలోకి రాగానే వారు అదే పని చేస్తున్నారు. నిర్మాణాల ద్వారా వచ్చే ఆదాయంతో కార్పొరేషన్‌ను అభివృద్ధి చేయాలనే ఉద్దేశం ఎవరికి లేకుండా పోయింది. అందిన కాడికి దొచుకోవాడంపైనే అందరి దృష్టి ఉంది. పాలక వర్గాల కాలం ముగిసిన కూడా అనాధికారికంగా తామే ప్రజాప్రతినిధులమనే భావనలో కొందరు నేతలు ఉన్నారు. కార్పొరేషన్‌లో జరిగే అనుమతులు లేని నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి లేదంటే ప్రత్యక్ష ఉద్యమాలకు సిద్ధం అవుతాము.

- ఎన్.సృజన, సీపీఐ(ఎం) మేడిపల్లి మండల కార్యదర్శి

పేదలకు సీఎంఆర్ఎఫ్ వరం



మాజీ కార్పొరేటర్ సతీష్ కుమార్

నవతెలంగాణ-జవహర్‌నగర్

సీఎం సహాయ నిధి పేదలకు ఓ వరం లాంటిదని జవహర్ నగర్ మాజీ కార్పొరేటర్ మునిగాల సతీష్ కుమార్ అన్నారు. జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ శ్రీరామ్‌నగర్ కాలనీలో నివాసముంటున్న దున్నపోతుల లక్ష్మి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతోంది. ఆమెకు సీఎం సహాయ నిధి ద్వారా రూ.13,500 చెక్కు మంజూరైంది. ఈ మేరకు ఆ చెక్కును శనివారం లక్ష్మి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దున్నపోతుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు కుల గణన రిపోర్టును నిరసిస్తూ దీక్ష

నవతెలంగాణ-నేరేడ్‌మెట్

తప్పుడు కుల గణన రిపోర్టును నిరసిస్తూ బీసీ కులాల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఆనంద్ బాగ్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సినీ నిర్మాత టి.రాజు హాజరై మాట్లాడారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుల గణన సర్వే తప్పుల తడకగా ఉందని, బీసీ వర్గాలను తక్కువ చేసి చూపారని ఆరోపించారు. బీసీలు అధిక జనాభా కలిగి ఉండి సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలన్నింటిలో వివక్షకు నిర్లక్ష్యానికి గురైన బీసీలందరూ సంఘటితమై రాజ్యాధికారంలో న్యాయమైన వాటా సాధించేందుకు పాలకులపై సమర శంఖం పూరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కామల్ల ఐలన్న మాటాడుతూ రాష్ట్రంలో అధిక సంఖ్యలో బీసీ జనాభా ఉన్నప్పటికీ అడుగడుగునా అన్యాయం జరుగుతుందని, విద్య, ఉపాధి, రాజకీయ తదితర రంగాల్లో ఎదగ లేకపోతున్నామన్నారు. లెక్కించాల్సింది బీసీలను కాదని, ఓసీలనని అన్నారు. ఓసీ జనాభా ఎంత ఉంటే రిజర్వేషన్లు అంత కల్పిస్తామని తెలిపారు. అనంతరం మూడు గంటలకు బీసీ కులాల ఐక్య వేదిక నాయకులు వికే మహేష్ దీక్షలో కూర్చున్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జీనుకుంట్ల రమేష్ గౌడ్, కార్యదర్శిలు చేకూరి రామ్మోహన్, కాసర్ల నాగరాజు, ఉడుత నవీన్, జోగు శ్రీనివాస్, బి దశరథ్, సిహెచ్ వెంకటయ్య, పిట్టల భాస్కర్, భాగ్యలక్ష్మి, పేపర్ శ్రీను, సంతోష్ కుమార్, కుమ్మరి రాజు, బాలచందర్ గౌడ్, పి సత్యనారాయణ, రజక సంపత్, రజక పాల్గొన్నారు.



ఈ జాగ్రత్తలు తప్పనిసరి...

ఈ రోజుల్లో సిజేరియన్ డెలివరీలు సర్వసాధారణమైపోయాయి. సిజేరియన్ తర్వాత కోలుకోవడానికి చాలా సమయం పడుతుందని, ఆ తర్వాత కూడా దీర్ఘకాలంలో పలు అనారోగ్యాలు తలెత్తే అవకాశాలు ఉంటాయని కొంతమంది భావిస్తుంటారు. కానీ డెలివరీ తర్వాత కొన్ని జాగ్రత్తలు త్వరగా కోలుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.

విశ్రాంతిని మించింది లేదు!

సిజేరియన్ తర్వాత తల్లులు ఎంత విశ్రాంతి తీసుకుంటే అంత త్వరగా కోలుకోవచ్చని చెబుతున్నారు నిపుణులు. కుట్లపై ఒత్తిడి పడకుండా అవి త్వరగా మానిపోవడానికి ఇది దోహదం చేస్తుందట! అయితే కొత్తగా తల్లైన వారికి రోజులో చాలా సమయం పాపాయితోనే సరిపోతుంది. వారికి పాలివ్వడం, డైపర్లు/దుస్తులు మార్చడం, వారిని నిద్రపుచ్చడం, ఇలా వారు నిద్రపోయినప్పుడు ఇంటిపని ఏదైనా ఉంటే చేసుకోవడం.. ఇలా ఈ పనులతోనే రోజంతా బిజీబిజీగా గడిచిపోతుంది. దీంతో వారిలో మానసిక ఒత్తిడి పెరుగుతుంది. ఇది ఇటు బాలింతలకు, అటు శిశువుకు.. ఇద్దరికీ మంచిది కాదు. కాబట్టి తల్లైన తొలినాళ్లలో నిద్రలేమిని, ఒత్తిడిని జయించాలంటే ఇతర పనులు పక్కన పెట్టి పాపాయి నిద్రపోయిన ప్పుడే తల్లులూ నిద్రకు ఉపక్రమించాలని నిపుణులు సలహా ఇస్తున్నారు.

పాలిస్తే కోలుకుంటారు!

పాలిచ్చే ప్రక్రియ కొత్తగా తల్లైన మహిళలకు ఎంతో ప్రయోజనకరం అంటున్నారు నిపుణులు. ప్రసవానంతరం పెరిగిన బరువు తగ్గడం దగ్గర్నుంచి కుట్లు త్వరగా మానిపోవడానికి, తిరిగి సౌంద ర్యాన్ని పెంపొందించుకోవడానికి, వెంటనే మళ్లీ గర్భం ధరించకుండా ఉండడానికి.. ఇలా ఎలా చూసినా బ్రెస్ట్‌ఫీడింగ్ బాలింతలకు ఎంతో మేలు చేస్తుంది.

పోషకాహారం...

సిజేరియన్ తర్వాత ఇది తినకూడదు, అది తాగకూడదు.. అన్న నియమనిబంధనలు ఇప్పటికీ చాలా ఇళ్లలో ఉండడం మనం చూస్తూనే ఉంటాం. గర్భిణిగా ఉన్న సమయంలో సంపూర్ణ పోషకాలు లభించే పదార్థాలన్నీ ఎలాగైతే తీసుకుంటారో ప్రసవానంతరం కూడా అవే ఆహార నియమాలు పాటించాలని, తద్వారా సిజేరియన్ నొప్పుల నుంచి త్వరగా కోలుకోవచ్చని సలహా ఇస్తున్నారు. అలాగే పాలు ఎక్కువగా ఉత్పత్తి కావడం కోసం ఆకుకూరలు, వెల్లుల్లి, కోడిగుడ్లు, పాలు, పాల పదార్థాలు, మాంసం, వంటివన్నీ రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం ముఖ్యం. ■



గొంగడి త్రిషా... సరిగ్గా రెండేండ్ల కిందట రూ.10 లక్షల బేస్ ప్రైస్‌కు ఉమెన్ క్రికెట్ ప్రీమియర్ లీగ్‌కు వెళ్లిన ఆమెను ఫ్రాంచైజర్లు తిరస్కరించారు. అయినా ఏమాత్రం కుంగిపోలేదు. అవమానాన్ని ఆభరణంగా మలుచుకుంది. ఫలితం కోసం కాకుండా ప్రయత్నలోపం లేకుండా చూసుకుంది. తల్లిదండ్రుల కలను తన కలగా మలుచుకుంది. క్రికెట్ ప్రపంచంలో తనకంటూ ఓ గుర్తింపు తెచ్చుకుంది. తన కోసం ఎన్నో త్యాగాలు చేసిన కన్నవారి నమ్మకాన్ని నిలబెడుతూ... మహిళా క్రికెటర్‌గా రాణిస్తోంది. గతనెలలో మలేషియాలో జరిగిన అండర్-19 ఉమన్ టీ-20 క్రికెట్ వరల్డ్ కప్‌లో ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచిన మన తెలుగుతేజంతో 'మానవి' సంభాషణ...

తండ్రి కలల సాకారం 'త్రిషా'

గొంగడి త్రిషా 2005 డిసెంబర్ 15న భద్రాచలంలో పుట్టింది. తండ్రి రాంరెడ్డి కోరిక మేరకు రెండేండ్ల వయసులో బ్యాట్ పట్టిన ఆమె 17 ఏండ్లుగా రోజుకు 6-9 గంటల పాటు క్రికెట్ ప్రాక్టీస్ చేస్తోంది. 'కృషితో నాస్తి దుర్భిక్షం' అని నమ్మింది. ఫలితం గురించి ఆలోచించకుండా.. ప్రయత్న లోపం లేకుండా... ఉత్తమ ప్రదర్శనివ్వటమే ధ్యేయంగా ముందుకు సాగుతోంది. డబ్ల్యూపీఎల్‌లో రూ.పది లక్షల బేస్ ప్రైస్‌కు తనను ఏ ఫ్రాంచైజర్ తీసుకోకపోయినా ఏమాత్రం కుంగిపోకుండా మరింత పట్టుదలతో సాధన చేసింది. తల్లిదండ్రులు ఇచ్చిన గుండె ధైర్యం, క్రీడాస్ఫూర్తితో 2025 టీ-20 అండర్-19 ఉమన్ వరల్డ్ కప్‌లో అద్భుతాలు చేసింది.

నా పేరెంట్సే నాకు ధైర్యం

నా పేరెంట్సే నాకు ధైర్యం. పిల్లలను క్రికెటర్‌ను చేయాలనేది మా నాన్న చిరకాలవాంఛ. అబ్బాయి... అమ్మాయి ఎవరుపుట్టినా క్రికెటర్‌ను చేయాలనుకున్నారు. అబ్బాయి పుట్టలేదని మా పేరెంట్స్ ఏమాత్రం నిరుత్సాహ పడలేదు. నా ద్వారా వారి కలను నెరవేర్చుకోవాలనుకున్నారు. రెండు, రెండున్నర ఏండ్ల వయసులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో నాన్నే తొలిగురువుగా ప్రాక్టీస్ మొదలుపెట్టాను. అక్కడ సరైన సదుపాయాలు లేకపోవడంతో ఆరేడేండ్ల వయసులో హైదారాబాద్ షిఫ్ట్ అయ్యాం. నాకోసం నాలుగు ఎకరాల భూమి అమ్ముకొని, జిమ్‌లో ఫిట్‌నెస్ ట్రైనర్ ఉద్యోగాన్ని వదులుకొని వచ్చారు. నెలకు రూ.లక్ష వరకు ఖర్చు పెట్టి ప్రాక్టీస్ చేయించారు. ఇవన్నీ చూశాక తన కోసం ఇంతలా శ్రమిస్తున్న తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలనే పట్టుదల పెరిగింది. అందుకే నా తొలి సెంచరీని మా నాన్నకు అంకితం ఇచ్చాను.

మిథాలి నాకు స్ఫూర్తి...

ఫార్మర్ ఇండియా ఉమన్ క్రికెటర్ మిథాలీరాజ్ నాకు స్ఫూర్తి. నేను అభిమానించే క్రికెటర్ ఎంఎస్ ధోని. క్యాంప్‌లో మిథాలీకి బౌలింగ్ చేయటం నాకో గ్రేట్ ఎక్స్‌పీరియన్స్. మెన్స్‌లో సచిన్ ఎలానో ఉమెన్స్‌లో మిథాలిరాజ్ అలా. అటువంటి ఆమె నన్ను అభినందిస్తూ పోస్టు చేయటం ఎంతో గర్వకారణం. తన తొలి కోచ్ జాన్ మనోజ్ సర్‌కు నాపై ఎంతో విశ్వాసం ఉంది. హైదరాబాద్ వచ్చినప్పటి నుంచి ఆయన నాకు ఎంతో సపోర్ట్‌గా నిలిచారు. నా ఫ్యామిలీ తర్వాత నన్నంతగా సపోర్టు చేసేది ఆయనే.

పేరెంట్స్ కలే ఇప్పుడు నా కల...

మా పేరెంట్స్ నన్నే క్రికెటర్‌గా చూడాలనుకున్నారు. అదీ వాళ్ల కల... కానీ నాకు మాత్రం పెయింటింగ్ ఇష్టముండేది. స్టార్టింగ్ స్టేజీలో పొద్దుటే ప్రాక్టీస్‌కు వెళ్లాలంటే కొంత బద్ధకం అనిపించేది. ఉదయం ప్రాక్టీస్ చేసి సాయంత్రం బుక్‌స్టాల్‌కు వెళ్లి పెయింట్స్ తెచ్చుకొని బొమ్మలు వేసేదాన్ని. కానీ ఒక ఏజ్ వచ్చాక.. అదీ హైదరాబాద్ వచ్చిన తర్వాత చాలా మంది ఉమెన్ క్రికెటర్లను చూశాక... అండర్-14,16 సెలక్షన్స్‌తో నాలో పోటీతత్వం పెరిగింది. క్రికెట్ కోసం ప్రత్యేక డైట్‌ను ఫాలో అవుతున్నాను. నాకోసం నాన్న ఆస్తులు అమ్ముకొని, జాబ్ వదిలివేసుకుని హైదరా బాద్ రావటం నా బాధ్యతను మరింతగా పెంచింది. ఐటీసీలో స్విమ్మింగ్ కోచ్‌గా నాన్న ఉన్నప్పటి నుంచి నాకు ఈతపైనా కొంత ఇంట్రస్ట్ ఏర్పడింది. మొత్తమ్మీద పేరెంట్స్ కలే ఇప్పుడు నా కల. ఇది ఆరంభం మాత్రమే ఇంకా ఎంతో సాధించాల్సి ఉంది.

ఆటనే ఆస్వాదిస్తా...

వరల్డ్‌కప్, ఏషియా కప్‌లో కెప్టెన్ నికీప్రసాద్, తనతోటి ఓపెనర్ కమిలినీ, నాతోటి తెలుగు క్రికెటర్ ధ్రుతి ఇలా అందరం ఎంతో ఫ్రెండ్లీగా ఉండేవాళ్లం. ఆరునెలల పాటు అందరం కలిసి ఉండటంతో డ్రెసింగ్ రూమ్ వాతావరణం ఎంతో ఆహ్లాదంగా ఉండేది. బ్రియన్ లారాతో లాస్ట్ వరల్డ్‌కప్‌లో అవార్డు తీసు కోవడం ఓ గొప్ప అనుభూతి. 2023 వరల్డ్‌కప్ కంటే ఉత్తమ ప్రదర్శన ఇవ్వాలను కున్నారు. ఆ వరల్డ్‌కప్‌లో 97 రన్స్ వద్ద ఔటయ్యాను. ఈసారి చివరి దాకా ఉండి.. సెంచరీ చేయాలనే దృఢనిశ్చయంతో వెళ్లా. మాకోచెస్ నాకు ముందే చెప్పారు. వాళ్లు మమ్మల్ని ఎంతో కంఫర్ట్‌జోన్‌లో ఉంచారు. నారోల్ ఏంటో మా కోచ్ ఆర్.శ్రీధర్ చెప్పారు. ఓపెనర్‌గా వెళ్లి సెంచరీ కలను కూడా నెరవేర్చుకున్నాను. నాకంటూ వేరే ఎంటర్‌టైన్‌మెంట్స్ లేవు. ఆటనే ఆస్వాదిస్తా.

- కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి





ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా



త్రిషా గత నెల మలేషియాలో జరిగిన ఈ టోర్నమెంట్‌లో అనేక రికార్డులు నెలకొల్పింది. అత్యధిక పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచింది. సూపర్‌సిక్స్‌లో స్కాట్లాండ్‌పై చెలరేగి ఆడింది. కేవలం 59 బంతుల్లోనే 110 (13ఫోర్లు, 4 సిక్స్‌లు) పరుగులతో నాటౌట్‌గా నిలిచింది. వరల్డ్ కప్ ఫైనల్లో దక్షిణాఫ్రికా ఇండియా ముందుంచిన 83 పరుగుల లక్ష్యాన్ని ఇండియా 11.2 ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి ఛేదించింది. దీనిలో త్రిషానే 44 పరుగులు చేసింది. బౌలింగ్‌లోనూ సత్తాచాటి మూడు వికెట్లు తీసి సౌతాఫ్రికా బ్యాటింగ్ లైనప్‌ను దెబ్బతీయడంలో కీలక పాత్ర పోషించింది. 2023 మహిళా అండర్-19 వరల్డ్‌కప్‌లోనూ త్రిషా తన టాలెంట్ చూపింది. ఫైనల్‌లో 24 పరుగులతో అత్యధిక స్కోరర్‌గా నిలిచింది. ఇలా అనేక రికార్డులు సొంతం చేసుకున్న ఆల్‌రౌండర్ త్రిషా తన లక్ష్యం ఇండియా సీనియర్ ఉమెన్ టీంలో చోటుకు ఒక్క అడుగు దూరంలో ఉంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తనను అభినందించటంపై త్రిషా హర్షం వెలిబుచ్చారు. ప్రభుత్వం తరఫున తనకు ఇచ్చిన రూ.కోటి పారితోషికాన్ని సద్వినియోగం చేసుకుంటానన్నారు. భవిష్యత్తులోనూ ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా ఇస్తామని సీఎం హామీ ఇచ్చారని చెప్పారు.

కార్పొరేట్ల దెబ్బకు రిటైల్ మార్కెట్లు కుదేలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కార్పొరేట్ల దెబ్బకు రిటైల్ మార్కెట్లు కుదేలయ్యాయని సీఐటీయూ అఖిల భారత అధ్యక్షురాలు డాక్టర్ కె.హేమలత అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ప్రారంభమమైన "మత్స్యమహిళల జాతీయ సదస్సులో ఆమె ముఖ్యవక్తగా పాల్గొని ప్రసంగించారు. అదాని, అంబాని, టాటా, బిర్లాల వంటి కార్పొరేట్ లాంటి కంపెనీలు రిటైల్ రంగంలోకి ప్రవేశించడంతో చిరు వ్యాపారులు రోడ్డున పడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం అనుసరిస్తున్న విధానాలతో రైతులు, కార్మికులు, చిరు వ్యాపారులతో పాటు అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. నాలుగు లక్షల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడటమే ఇందుకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. 200 కుటుంబాల చేతిలో దేశంలోని సంపదంతా కేంద్రీకృతమైందనీ, వారిపై నాలుగు శాతం అదనపు పన్ను విధిస్తే పేదలకు విద్య, వైద్యం ఉచితంగా అందించవచ్చని అభిప్రాయపడ్డారు. "కేంద్ర ప్రభుత్వం బడా పారిశ్రామిక వేత్తలకు కొమ్ముకాస్తూ సామాన్యులను విస్మరించింది. మత్స్య రంగంపై ఆధారపడి జీవిస్తున్న 3 కోట్ల మంది ప్రజల సంక్షేమాన్ని దెబ్బతీసేందు కు కేంద్రం కుట్రలు పన్నుతోంది. సముద్రతీర ప్రాంతాల్లో సాంప్రదాయంగా వస్తున్న చేపల వేటపై అనేక అంక్షలను అమలు చేస్తోంది. పోర్టులను ప్రయివేటు పరం చేసి వారి వృత్తిపై దెబ్బకొడుతోంది. టూరిజం, థర్మల్ ప్రాజెక్టులు తదితర కార్యక్రమాలతో ఈ రంగంలోని అవకాశాలను కాలరాస్తున్నది. ఫలితంగా చేపల వృత్తిపై ఆధారపడి జీవిస్తున్నవారి సంఖ్య క్రమంగా తగ్గుతోంది" అని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. చేపల ఎగుమతుల ద్వారా విదేశీ మారక ద్రవ్యం వస్తున్నా, కేంద్రం ఈ రంగం అభివృద్ధికి నిధులు వెచ్చించడం లేదని విమర్శించారు. అలాగే దేశీయ చేపల వేట, రవాణా, అమ్మకాలను సైతం కేంద్రం దెబ్బతీ స్తోందని విమర్శించారు. చేపలను విక్రయించే మార్కెట్లలో సరైన వసతులు లేక మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరుగుదొడ్లు, మంచినీరు తదితర కనీస సౌకర్యాలు కూడా లేవని గుర్తు చేశారు. లైంగిక వేదింపులకు సైతం గురువుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం దేశ వ్యాప్తంగా ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధమైన సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఫలితంగా ఈ వృత్తిని నమ్ముకున్న వారికి సరైన న్యాయం జరగడం లేదని అభిప్రాయపడ్డారు. జాతీయ స్థాయిలో ఒకే విధమైన సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు, మహిళలు తమ వృత్తిలో రాణిస్తూనే నాయకులుగా ఎదగాలని ఆకాంక్షిం చారు. మత్స్యకారులు అనే రంగం ఒక కులానికి సంబంధిం చిన వృత్తి కాదనీ, చేపలు పట్టే వారందరూ మత్స్యకార్మికులే అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత మత్స్యకారులు, మత్స్య కార్మిక సమాఖ్య జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు దేబ్‌శిష్ బర్మన్, పులివిలై స్టాన్లీ, కార్యదర్శి లెల్లెల బాలకృష్ణ, కేరళ మత్స్య ఫెడరేషన్ అధ్యక్షులు టి.మనోహరన్, కోశాధికారి జి.మమత, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, తెలంగాణ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మెన్ మెట్టు సాయికుమార్, తెలంగాణ మత్స్యకారులు, మత్స్య కార్మిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గోరింకల నర్సింహ, ఉపాధ్యక్షులు ముఠా విజయ కుమార్, దేశ వ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి 300 మందికి పైగా మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని ఆర్థికంగా ఆదుకోండి

(మొదటిపేజీ తరువాయి)

వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం-2014, విభాగం 94(2) ప్రకారం, వెనుకబడ్డ జిల్లాల కోసం ప్రత్యేక సహాయ నిధి విడుదల చేయాలని కోరారు. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్ర ప్రాయోజిత పథకాల నిధుల విడుదలలో జరిగిన కేటాయింపు పొరపాటు సరిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం - 2014లోని విభాగం 56(2) ప్రకారం రూ. 208.24 కోట్లు తిరిగి చెల్లించాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి తెలంగాణ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు కేటాయించిన అదనపు బాధ్యత మేరకు అందుకోవలసిన మొత్తానికి సంబంధించిన అంశంపై ఈ సందర్భంగా చర్చించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పవర్ యుటిలిటీల మధ్య పెండింగ్‌లో ఉన్న బకాయిల పరిష్కారం చేయాలని కోరారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్ తదితరులు ఉన్నారు.

ఎందుకీ మౌనం?

(మొదటిపేజీ తరువాయి)

అభ్యర్థుల్ని మాత్రం ప్రకటించలేదు. 14 నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అధికారాన్ని కోల్పోయిన బీఆర్ఎస్, ఆ తర్వాత జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని చవిచూసింది. ఎక్కడా డిపాజిట్లు కూడా సాధించలేకపోయింది. దీనితో లోక్‌సభ ఎన్నికల పోటీ కాంగ్రెస్-బీజేపీ మధ్యే జరిగింది. బీఆర్ఎస్ అస్త్రసన్యాసంతో బీజేపీ అనూహ్యంగా బలపడింది. ఏకంగా 8 లోక్‌సభ స్థానాల్ని గెలుచుకుంది. ఇప్పుడు రాష్ట్రంలో దాదాపు సగానికి పైగా ఉన్న ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికగా జరుగుతున్న మూడు ఎమ్మెల్సీ ఎన్నికల స్థానాల్లో మరోసారి బీఆర్ఎస్ అస్త్రసన్యాసం చేసి, బీజేపీకి పరోక్షంగా సహకరిస్తున్నదనే ప్రచారం బలంగా వినిపిస్తున్నది. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కేసీఆర్ కుమార్తె ఎమ్మెల్సీ కవిత అరెస్టు తర్వాత బీఆర్ఎస్ పూర్తిగా రాజకీయ డైలమాలో పడినట్టు కనిపిస్తున్నది. తీహార్ జైలు నుంచి ఆమె విడుదల కాగానే, ఫార్ములా ఈ-రేస్ కేసులో కేసీఆర్ కుమారుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు అరెస్టుపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

హంతకులకు హిందూత్వ శక్తుల సన్మానం

(మొదటిపేజీ తరువాయి)

శక్తులు మరోసారి ఘనంగా సత్కరించాయి. ఈ సన్మాన కార్యక్రమానికి నిందితుల స్వస్థలమైన కర్నాటకలోని హుబ్బళ్లి వేదికైంది. బడ్డీ, మస్కిన్‌లను పూలదండలు, శాలువాలతో సన్మానించారని, బాణసంచా కాలుస్తూ పెద్ద పెట్టున నినాదాలు చేశారని కన్నడ దినపత్రిక 'విజయ కర్నాటక' తెలిపింది. ఈ విజయోత్సవం అంతటితో ఆగలేదు... వారేదో ఘనకార్యం చేసి వచ్చారన్నట్లు గుమ్మడికాయతో దిష్టి కూడా తీశారు. హత్య కేసులో నిందితులిద్దరూ ప్రస్తుతం విచారణను ఎదుర్కొంటున్నారు. సన్మాన కార్యక్రమం అనంతరం వారు దేవాలయాలను సందర్శించి పూజలు చేశారు. హెబ్బళ్లిలోని పలు చోట్ల నిందితులను 'హిందూ పులులు' అని కీర్తిస్తూ బ్యానర్లు కట్టారు. తుల్జా భవానీ దేవాలయం సమీపంలో హిందూత్వ వాదులు కట్టిన బ్యానర్‌ను ఆలయ అధికారులు తొలగించారు. హంతకులకు ఘన సన్మానం చేయడం ఇదేమీ మొదటిసారి కాదు. గౌరీ లంకేష్ హత్య కేసులో ఇతర నిందితులైన పరశురామ్ వాఘ్‌మోర్, మనోహర్ యాదవ్ గత సంవత్సరం అక్టోబరులో జైలు నుండి బెయిల్‌పై విడుదలైనప్పుడు కూడా వారిని హీరోలుగా చిత్రీకరిస్తూ సన్మానించారు. నిందితుల స్వస్థలమైన విజయపురిలో వారిని సత్కరించి నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని హిందూత్వ సంస్థ శ్రీరామ సేన నిర్వహించింది. గౌరీ లంకేష్ హత్య కేసులో మరో నిందితుడిగా ఉన్న శ్రీకాంత్ పంగార్కర్ గత అక్టోబర్ 19న మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేనలో చేరాడు. మహారాష్ట్ర ఎన్నికలకు ముందు జరిగిన ఈ పరిణామంపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. దీంతో షిండే వెనక్కి తగ్గి ఆ చేరికను రద్దు చేశారు.

సీఎం గారూ..నాటి హామీలను నెరవేర్చండి

నవతెలంగాణ-సిద్దిపేట

"సిద్దిపేట జిల్లాలో నిర్మించిన కొమురవెల్లి మల్లన్నసాగర్ రిజర్వాయర్ నిర్వాసితులకు అండగా ఉంటానని ఆనాడు మీరు ఏటిగడ్డ కిష్టాపూర్‌లో నిరాహారదీక్ష చేపట్టారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి హోదాలో ఉన్నందున ఆ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత మీపై ఉంది" అని మల్లన్నసాగర్ నిర్వాసితుల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి హరీశ్‌రావు లేఖ రాశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దాదాపు 90 శాతం ఆర్అండ్ఆర్ ప్యాకేజీ, పునరావాస కాలనీల నిర్మాణం, ఇంటి స్థలాలు, మౌలిక సౌకర్యాలు కల్పించినట్టు చెప్పారు. మిగిలిన 10శాతం సమస్యలు ఏడాది కాలంగా పెండింగ్‌లోనే ఉన్నాయని లేఖలో పేర్కొన్నారు. నాడు నిరాహారదీక్ష చేసిన రేవంత్‌రెడ్డి.. నేడు ముఖ్యమంత్రిగా ఉన్నందున నిర్వాసితులు తమపైనే ఆశలు పెట్టుకున్నారన్నారు. పెండింగ్ సమస్యల పరిష్కారంతోపాటు మరింత మెరుగైన సౌకర్యాలు, పరిహారాన్ని అందిస్తారని ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. 'మల్లన్నసాగర్ రిజర్వాయర్ నిర్మాణ సమయంలో 2013 భూసేకరణ చట్టం ప్రకారం నిర్వాసితులకు 121 గజాల ఇంటి స్థలం, రూ.1.25 లక్షలు మాత్రమే అందించాలనే నిబంధన ఉంది. లక్షలాది మంది రైతుల కోసం త్యాగాలు చేసిన నిర్వాసితులకు కేసీఆర్ మెరుగైన ప్యాకేజీని తీసుకొచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 90 శాతం పనులను చకచకా పూర్తి చేశాం. మిగతా 10శాతం పనులతోపాటు కోర్టు కేసుల్లో తీర్పు వచ్చిన వారికి, కొంతమందికి ప్యాకేజీ, పరిహారం అందించాల్సి ఉంది. ప్రభుత్వం మారిన క్రమంలో ఆ మిగతా పనులను తాము పూర్తి చేయలేకపోయాం. ముంపు గ్రామాలకు చెందిన వితంతువులను కూడా కుటుంబంగా పరిగణించి వారికి ప్యాకేజీ ఇవ్వాలని ఇటీవల హైకోర్టు తీర్పు వెల్లడించింది" అని హరీశ్‌రావు తెలిపారు. వెంటనే వితంతువులకు పరిహారం అందించి వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. హైదారాబాద్ తాగునీటి అవసరాలతో పాటు మూసీ నదిలో గోదావరి జలాలను తరలించడానికి మల్లన్నసాగర్‌పై ఆధారపడుతున్నారని, ఇక్కడి నుంచే 20 టిఎంసిల నీటిని తరలించేందుకు టెండర్ల ప్రక్రియ చేపడుతున్నట్టు తెలుస్తోందన్నారు. కాళేశ్వరంతో ప్రయోజనం లేదని.. ఇప్పుడు ప్రాజెక్టులో అంతర్భాగంగా ఉన్న మల్లన్నసాగర్ రిజర్వాయర్ నీళ్ల కోసం ఎందుకు తాపత్రయపడుతున్నారని ప్రశ్నించారు. నాడు తమరు నిరాహారదీక్ష చేపట్టిన సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వంపై దుమ్మెత్తి పోశారు.. ఇప్పుడు ముఖ్యమంత్రి హోదాలో ఎక్కువ పరిహారం ఇచ్చి నిర్వాసితుల దగ్గర మీ మాట నిలబెట్టుకోవాలని సూచించారు. నిరాహారదీక్ష పేరిట ఆనాడు మీరు చేసింది రాజకీయమా.. న్యాయ పోరాటమా.. అనేది మీ నిర్ణయాన్ని బట్టి తేలిపోతుందన్నారు. నిర్వాసితుల పరిస్థితిని మానవతాదృక్పథంతో అర్థం చేసుకొని వారిని ఆదుకోవాలని లేఖలో విజ్ఞప్తి చేశారు.

డ్రగ్ ఉత్పత్తి అసోసియేషన్‌తో ఉన్నత విద్యామండలి ఒప్పందం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బల్క్ డ్రగ్ ఉత్పత్తి అసోసియేషన్ (బీడీఎంఏ)తో తెలంగాణ ఉన్నత విద్యామండలి (టీజీసీహెచ్‌ఈ) ఒప్పందం కుదుర్చుకుంది. శనివారం హైదరాబాద్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి, వైస్ చైర్మెన్ ఎస్కే మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్, కన్సల్టెంట్ టివి శివరావు, చైర్మెన్ ఓఎస్డీ ఆర్ రాధాకృష్ణన్, బీడీఎంఏ ప్రెసిడెంట్ ఆర్కే అగర్వాల్, ఉపాధ్యక్షులు ఏపీ రామేశ్వరరావు, కోశాధికారి అనూప్‌వీర్, సలహాదారులు అప్పాజీ, సభ్యులు ఎంసీఎస్ రెడ్డి, రామచంద్రారెడ్డి ఏలూరి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సాధికారతకు ఈ ఒప్పందం దోహదపడుతుందని వారు తెలిపారు. పరిశ్రమలకు అవసరమైన సిలబస్‌ను రూపొందించే అవకాశముంటుందని పేర్కొన్నారు. అందుకోసం శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తామని వివరించారు. విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందించి ఉపాధి అవకాశాలను మెరుగుపరుస్తామని తెలిపారు. పరిశ్రమల్లోని నిపుణులతో ఇంటర్న్‌షిప్‌లు, వర్క్‌షాప్‌లను నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఫార్మాసూటికల్ రంగంలో ప్రస్తుత సవాళ్లను ఎదుర్కొనేలా పరిశోధనలు, ఆవిష్కరణలు ఉండేలా చర్యలు తీసుకుంటామని వివరించారు.



రోడ్ల వెడల్పుపై సీఎం దృష్టి

- రెండ్రోజుల్లో మరోసారి భేటీ
- మీరాలం బ్రిడ్జి 30 నెలల్లో పూర్తి చేయాలి
- పురపాలకశాఖపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో రోడ్ల వెడల్పు కార్యక్రమాలపై ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి దృష్టి సారించారు. రహదారి భద్రతతో పాటు ట్రాఫిక్ సమస్యల పరిష్కారం కోసం అవసరమైన ప్రాంతాల్లో రోడ్ల వెడల్పు కార్యక్రమాలు చేపట్టాలని అధికారుల్ని ఆదేశించారు. అయితే దీనిపై మరింత విస్తృత సమాచారంతో రెండ్రోజుల్లో మరోసారి భేటీ అవుదామని చెప్పారు. ఢిల్లీ పర్యటన ముగించుకొని వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి శనివారం తన నివాసంలో పురపాలకశాఖ, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పురపాలకశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పలు ప్రాజెక్టుల పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లోని ప్రాజెక్టులపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మీరాలం చెరువుపై బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. మొత్తం 2.425 కిలోమీటర్ల బ్రిడ్జి నిర్మాణం కోసం అధికారులు మూడు ప్రతిపాదనలను చేశారు. వాటిని పరిశీలించిన సీఎం 90 రోజుల్లో బ్రిడ్జి డీపీఆర్ పూర్తి చేసి, 30 నెలల్లో నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. బ్రిడ్జి పరిసరాలను చిన్న పిల్లల్ని దృష్టిలో ఉంచుకొని రూపొందించాలన్నారు. హైదరాబాద్‌లో నిర్మిస్తున్న కొత్త ఫ్లయ్ ఓవర్లపై మరింత లోతుగా అధ్యయనం చేయాలని చెప్పారు. రహదారి విస్తరణకు సంబంధించి రెండు రోజుల్లో సమగ్ర సమాచారంతో రావాలని ఆదేశించారు. సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి,మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, మూసి రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే పరమావధి !

మౌలిక వసతుల అభివృద్ధికి పెద్దపీట

- ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి పలు చర్యలు
- కేరళ బడ్జెట్ తీరు తెన్నులు



తిరువనంతపురం : ప్రగతిశీల అభివృద్ధి, సామాజిక న్యాయం, పర్యావరణ బాధ్యతలను మిళితం చేస్తూ రాష్ట్ర భవిష్యత్ కోసం సాహసోపేతమైన, సమగ్ర దార్శనికతను కేరళ బడ్జెట్ ఆవిష్కరించింది. 2025-26 సంవత్సరానికి ఆర్థిక మంత్రి కె.ఎన్.వేణుగోపాల్ రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. నిరంతరంగా ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నప్పటికీ ప్రజా సంక్షేమమే పరమావధిగా అనుసరించాల్సిన విధానాలు, సుస్థిర అభివృద్ధి ప్రాముఖ్యతను ఈ బడ్జెట్ నొక్కి చెప్పింది. పట్టణీకరణ, వాతావరణ మార్పులు, జనాభా మార్పు వంటి పలు సంక్లిష్టతలతో రాష్ట్రం సతమతమవుతున్న నేపథ్యంలో స్పష్టంగా ముందుకెళ్లడానికి అవసరమైన చర్యలను ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించారు. ఏ ఒక్కరూ కూడా వెనుకబడి పోవడానికి అనుమతించకుండా సంక్షేమ ఫలాలు అందరికీ పంచడానికి హామీ కల్పిస్తోంది.

కేరళ ఆర్థిక ఆరోగ్యాన్ని బలోపేతం చేయడం

రెవెన్యూ లోటును గణనీయంగా ప్రభుత్వం తగ్గించుకోగలిగింది. అలాగే ద్రవ్య లోటు కూడా 4.04 శాతం నుంచి 2.9 శాతానికి తగ్గింది. ఆర్థిక రంగంలో సాధించిన ఈ విజయాలు ప్రభుత్వం వివేచనతో, నిజాయితీగా చేపట్టిన ఆర్థిక నిర్వహణకు ఒక స్పష్టమైన నిదర్శనంగా వున్నాయి. పైగా రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగేండ్లలో తన స్వంత పన్నుల ఆదాయాన్ని 70శాతం మేరా విజయవంతంగా పెంచుకోగలిగింది. 2024-25లో రూ.81వేల కోట్లకు చేరింది. లఆర్థిక వ్యవస్థను మరింత సంఘటితం చేయడానికి గానూ అదనపు వనరులను సమీకరించుకునేందుకు ఉద్దేశించి పలు చర్యలను ఈ బడ్జెట్‌లో ప్రవేశపెట్టారు. కోర్టు ఫీజులు సవరించనున్నారు. దీని వల్ల రూ.150కోట్లు అదనంగా సమకూరతాయని భావిస్తున్నారు. భూపన్ను సర్దుబాట్ల వల్ల మరో వంద కోట్ల రూపాయిలు వస్తాయని ఆశిస్తున్నారు. ఈ చర్యలన్నీ కూడా తన రెవెన్యూ పునాదిని మరింత విస్తరించుకోవడానికి ప్రభుత్వం చేపట్టిన క్రియాశీల వైఖరిని నొక్కి చెబుతున్నాయి.

ప్రజా సంక్షేమమే ప్రధానం

సామాజిక సంక్షేమం పట్ల అచంచలమైన నిబద్ధత కేరళ అభివృద్ధి ఎజెండాకు కీలకం. వృద్ధులకు, వెనుకబడిన వర్గాలకు ఆర్థిక స్థిరత్వాన్ని కల్పిస్తూ గత 42 మాసాల్లో రూ.33,210కోట్లు మొత్తాన్ని సామాజిక భద్రతా పెన్షన్లుగా అందచేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు పెండింగ్‌లో వున్న డీఏ, ఏరియర్లను చెల్లిస్తామని హామీ ఇచ్చారు. గృహ నిర్మాణ, ఆరోగ్య సంరక్షణ రంగాలకు ఈ బడ్జెట్‌లో మంచి ప్రాధాన్యత లభించింది. ఆర్థిక ప్రగతి కేంద్రంగా కేరళను తీర్చిదిద్దడానికి ఈ బడ్జెట్‌లో పలు చర్యలకు పునాది పడింది. పారిశ్రామిక రంగంలో ఆవిష్కరణలకు, సాంకేతిక రంగ అభివృద్ధికి, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు, స్టార్టప్‌లకు గణనీయంగా తోడ్పాటు లభించింది. హరిత మయంతో కూడిన భవిష్యత్‌కు మార్గం వేసే దిశగా పర్యావరణ సుస్థిరతను సాధించేందుకు చర్యలు తీసుకోవడంపై బడ్జెట్‌లో ప్రధానంగా దృష్టి పెట్టారు. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధికి కూడా ప్రభుత్వం కట్టుబడింది. కీలకమైన రంగంగా భావిస్తూ వ్యవసాయానికి ఈ బడ్జెట్‌లో రూ.727కోట్లు కేటాయించారు. గ్రామీణాభివృద్ధికి గణనీయంగా రూ.7,098 కోట్లు కేటాయింపులు చేశారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి ఇందులో ప్రధానంగా కేటాయింపులు వెళ్లాయి. సమాజంలో నిర్లక్ష్యానికి గురయ్యే అట్టడుగు వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ఈ బడ్జెట్‌లో పెద్ద పీట వేశారు. ఎస్సీ, ఎస్టీ, ఇతర వెనుకబాటు వర్గాల వారి ఆరోగ్యం, విద్య, జీవనోపాధులే లక్ష్యంగా చర్యలు తీసుకున్నారు. ఎంత ప్రగతిశీల దృష్టితో ముందుకు సాగుతున్నా కేంద్ర కేటాయింపులు, రుణ పరిమితులు కుదించడం వల్ల ఆర్థికంగా సవాళ్లను ఎదుర్కొంటూనే వుంది. ఈ ఇబ్బందుల పరిష్కారానికి, తన అభివృద్ధి ఎజెండాను అమలు చేయడానికి అవసరమైన నిధుల కోసం రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించింది. అందరినీ కలుపుకుని వెళ్తూ, సుస్థిరతను, అభివృద్ధిని సమతుల్యం చేస్తూ, ప్రజలే ప్రధానమనే దృక్పథాన్ని కేరళ బడ్జెట్ ప్రతిబింబిస్తోంది.

మౌలిక వసతుల అభివృద్ధి.. కేరళ భవిష్యత్‌కు పునాది

ఈ ఏడాది బడ్జెట్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి పెద్ద పీట వేశారు. కేరళ రవాణాను మెరుగుపరచడానికి, పట్టణాభివృద్ధి, డిజిటల్ అనుసంధాన రంగాలకు గణనీయంగా కేటాయింపులు జరిపారు. కేరళ రవాణా నెట్‌వర్క్‌ను విస్తరిస్తూనే వుంటామని హామీ కల్పిస్తూ రహదారులు, వంతెనల ప్రాజెక్టులకు మొత్తంగా రూ.3,061 కోట్ల కేటాయింపులు చేశారు. పట్టణాభివృద్ధికీ గణనీయంగా ప్రాధాన్యత లభించింది. వ్యర్థాల నిర్వహణకు, మురికి నీటి పారుదలకు, పట్టణీకరణ ప్రాజెక్టులకు రూ.1986కోట్లు కేటాయించారు.

పంచాయతీరాజ్ టీచర్లను జిల్లా పరిషత్‌లకు అప్పగించండి

- విద్యాశాఖ కార్యదర్శికి ఎల్సీజీటీఏ వినతి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పంచాయతీరాజ్ ఉపాధ్యాయులను పంచాయతీరాజ్ శాఖలోని జిల్లా పరిషత్‌లకు అప్పగించాలని లోకల్ క్యాడర్ గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్సీజీటీఏ) రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు విద్యాశాఖ కార్యదర్శి యోగితారాణాను శనివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం వీరాచారి, ప్రధాన కార్యదర్శి మేకల లక్ష్మీకాంతరెడ్డి కలిసి వినతిపత్రం సమర్పించారు. 1992 నుంచి ఇప్పటి వరకు పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు ఉమ్మడి సర్వీసు రూల్స్ అంటూ ముఖ్యమంత్రులు తీసుకొచ్చిన జీవోలను న్యాయస్థానాలు కొట్టేశాయని గుర్తు చేశారు. అయినప్పటికీ పంచాయతీరాజ్ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పదేపదే ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్నాయని తెలిపారు.

ఉమ్మడి సర్వీస్ రూల్స్ తీసుకొస్తామంటూ హామీలిస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇదే నినాదంతో ముందుకు రావడం రాజ్యాంగ విరుద్ధమని తెలిపారు. ఆర్టికల్ 371-డీ, 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం ఏర్పడిన పంచాయతీరాజ్ చట్టం ప్రకారం ఉమ్మడి సర్వీసు నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం చేసే అధికారం లేదని వివరించారు. 1998కు ముందు ఉన్న పరిస్థితి ప్రకారం విద్యాశాఖలోని అన్ని పదోన్నతులనూ ఎవరి యాజమాన్యంలో వారికి ఇవ్వాలని కోరారు.

కూర్పు కుదిరేనా?

- భారత్, ఇంగ్లాండ్ రెండో వన్డే నేడు
- సిరీస్ విజయంపై రోహిత్‌సేన గురి

మధ్యాహ్నం 1.30 నుంచి స్టార్‌స్పోర్ట్స్‌లో..

చాంపియన్స్ ట్రోఫీకి ముందే టీమ్ ఇండియాకు తీయని తలనొప్పి మొదలైంది!. తొలి వన్డేకు దూరమైన విరాట్ కోహ్లి నేడు కటక్ సమరానికి సిద్ధమవటంతో తుది జట్టు కూర్పుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. బ్యాటింగ్ లైనప్‌లో కోహ్లి కోసం ఎవరిని తప్పిస్తారనే చర్చ క్రికెట్ వర్గాల్లో నడుస్తోంది. సిరీస్ విజయంపై కన్నేసిన భారత్ నేడు కటక్ వన్డేలో ఫేవరేట్‌గా బరిలోకి దిగుతోంది.



నవతెలంగాణ-కటక్

ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ సన్నాహక సిరీస్‌లో భారత్, ఇంగ్లాండ్‌లు కొన్ని ప్రయోగాలకు సిద్ధమవుతున్నాయి. మెగా ఈవెంట్ ముంగిట మరో రెండు మ్యాచులే మిగిలి ఉండగా.. తుది జట్టు కూర్పు సహా కొన్ని సవాళ్లకు పరిష్కారం అన్వేషించే భాగంలో కటక్‌లో సరికొత్తగా బరిలోకి దిగేందుకు ఎదురుచూస్తున్నాయి. కటక్‌లోనే సిరీస్ విజయాన్ని పూర్తి చేసి.. అహ్మదాబాద్‌లో బెంచ్ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలని భారత్ భావిస్తుంది. సిరీస్‌ను సమం చేయాలనే పట్టుదలతో ఇంగ్లాండ్ కనిపిస్తోంది. భారత్, ఇంగ్లాండ్ రెండో వన్డే నేడు.

ఆ ఒక్కరు ఎవరు?

స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి రాకతో బ్యాటింగ్ లైనప్‌లో కూర్పు సమస్యగా మారింది. కోహ్లి స్థానంలో ఆడిన శ్రేయస్ అయ్యర్ నాగ్‌పూర్‌లో అదరగొట్టాడు. మ్యాచ్‌ను మలుపుతిప్పే ఇన్నింగ్స్‌తో మెరిశాడు. కోహ్లి వంటి ఆటగాడిని బెంచ్‌కు పరిమితం చేసే పరిస్థితి లేదు. శుభ్‌మన్ గిల్ సైతం తొలి మ్యాచ్‌లో సూపర్ ఇన్నింగ్స్ ఆడాడు. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్‌ను తప్పిస్తే.. గిల్‌ను రోహిత్‌కు తోడుగా పంపించే ఆలోచన లేకపోలేదు. అయ్యర్, జైస్వాల్‌లో ఒకరు బెంచ్‌కు పరిమితం కానున్నారు. వికెట్ కీపర్‌గా రిషబ్ పంత్ తుది జట్టులోకి రానున్నాడు. పేస్ విభాగంలో అర్షదీప్ సింగ్ అవకాశం కోసం ఎదురుచూస్తున్నాడు. నాగ్‌పూర్‌లో రాణించిన హర్షిత్ రానాను తప్పించటం సైతం కెప్టెన్, కోచ్‌కు కాస్త సవాల్‌తో కూడుకున్నదే. స్పిన్నర్ల నుంచి జట్టు మేనేజ్‌మెంట్ స్పష్టమైన మ్యాజిక్ షో ఆశిస్తోంది. కుల్దీప్ యాదవ్ కటక్‌లోనైనా తనదైన మార్క్ మాయ చూపించాలని తపిస్తున్నాడు. ఆల్‌రౌండర్లు రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, హార్దిక్ పాండ్య మరోసారి జట్టుకు కీలకం కానున్నారు.

పిచ్, వాతావరణం

సుమారు ఐదేండ్ల తర్వాత కటక్ ఓ వన్డే మ్యాచ్‌కు ఆతిథ్యం ఇస్తోంది. సహజంగా కటక్ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలం. 2017లో ఇక్కడ జరిగిన వన్డేలో భారత్, ఇంగ్లాండ్‌లు 381, 366 స్కోర్లు చేశాయి. మ్యాచ్‌కు ఎటువంటి వర్షం సూచనలు లేవు. మంచు ప్రభావం నేపథ్యంలో టాస్ నెగ్గిన జట్టు తొలుత బౌలింగ్ ఎంచుకునే వీలుంది.


తుది జట్లు (అంచనా) :

భారత్ : రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, కెఎల్ రాహుల్/రిషబ్ పంత్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్య, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రానా/అర్షదీప్ సింగ్, మహ్మద్ షమి.

ఇంగ్లాండ్ : బెన్ డకెట్, ఫిల్ సాల్ట్ (వికెట్ కీపర్), జో రూట్, హ్యారీ బ్రూక్, జోశ్ బట్లర్ (కెప్టెన్), లియాం లివింగ్‌స్టోన్, జాకబ్ బెతెల్, బ్రైడన్ కార్సె, జోఫ్రా ఆర్చర్, ఆదిల్ రషీద్, మార్క్‌వుడ్/సకిబ్ మహమూద్.

తెలంగాణ ప్రీమియర్ లీగ్‌కు సై

ప్రతి జిల్లాకు రూ. 1 కోటి అభివృద్ధి నిధులు
హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్ వెల్లడి



నవతెలంగాణ-హైదరాబాద్: ప్రతిభావంతులైన గ్రామీణ యువ క్రికెటర్లను ప్రోత్సహించేందుకు ఈ ఏడాది నుంచి తెలంగాణ ప్రీమియర్ లీగ్ (టీపీఎల్)ను నిర్వహిస్తామని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు వెల్లడించారు. గ్రామీణ క్రికెట్ అభివద్ధికి ప్రతి జిల్లాకు రూ. 1 కోటి నిధులు ఇవ్వనున్నారు. శనివారం ఉప్పల్ స్టేడియంలో జగన్‌మోహన్ రావు అధ్యక్షతన అపెక్స్ కౌన్సిల్ సమావేశమైంది. 'క్రికెట్ అభివద్ధికి హెచ్‌సీఏ కార్యవర్గం చిత్తశుద్ధితో పనిచేస్తోంది. ఐపీఎల్ ముగిశాక టీపీఎల్ నిర్వహణ ప్రక్రియ మొదలెడతాం. ఉమ్మడి జిల్లాల ప్రాతిపదికన ప్రతి జిల్లాలో క్రికెట్ అభివద్ధికి రూ.1 కోటి నిధులతో మౌళిక వసతులు కల్పించనున్నాం. ఈ సీజన్‌లో సత్తా చాటిన ఉత్తమ క్రికెటర్లకు హెచ్‌సీఏ అవార్డులు ఇవ్వనుంది. ఐపీఎల్ మ్యాచ్‌ల నిర్వహణకు త్వరలో టెండర్లను పిలవనున్నాం' అని జగన్‌మోహన్ రావు తెలిపారు. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ భారత జట్టుకు మేనేజర్‌గా ఎంపికైన దేవ్‌రాజ్‌ను సహచర అపెక్స్ కౌన్సిల్ సభ్యులు అభినందించారు. ఉపాధ్యక్షుడు ఎస్.దల్జిత్ సింగ్, కార్యదర్శి ఆర్.దేవ్‌రాజ్, కోశాధికారి సీజే శ్రీనివాస్, సంయుక్త కార్యదర్శి టి.బసవరాజు, కౌన్సిలర్ కె.సునీల్ అగర్వాల్ అపెక్స్ కౌన్సిల్ సమావేశానికి హాజరయ్యారు. ఈ ఏడాది మార్చిలో వార్షిక అవార్డుల వేడుక, వార్షిక సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేయనున్నారు.

తాతా మనవళ్ల కథ




రాహుల్ యాదవ్ నక్కా

'మళ్ళీ రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, మసూద' వంటి హ్యాట్రిక్ హిట్ల తరువాత స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ నుంచి 'బ్రహ్మా ఆనందం' అనే చిత్రం ఈనెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంలో బ్రహ్మానందం, ఆయన తనయుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రలు పోషించారు. ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హోలక్కల్ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సావిత్రి, ఉమేష్ కుమార్ సమర్పణలో రూపొందించిన ఈ చిత్రాన్ని నూతన దర్శకుడు ఆర్‌విఎస్ నిఖిల్ తెరకెక్కించారు. రిలీజ్ నేపథ్యంలో నిర్మాత రాహుల్ యాదవ్ నక్కా శనివారం మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు.

- తాత, మనవళ్ల కథ ఇది. ఇందులో తాత తాను చేసిన తప్పుల్ని రియలైజ్ అవుతాడు. మనవడు కూడా తన తప్పుల్ని తెలుసుకుంటాడు. ఇది ఓ అందమైన కథ. వినోదాత్మకంగానూ ఉంటుంది. అలాగే మంచి సందేశం ఉంది. మా తాతయ్య కూడా నన్ను సక్సెస్‌ఫుల్‌గా చూడాలని అనుకున్నారు. కానీ 'మళ్లీ రావా' టైంలోనే ఆయన స్వర్గస్తులయ్యారు. మా తాతయ్యకి నివాళిలా ఉంటుందని ఈ సినిమా చేశాను. దర్శకుడు అఖిల్ ఈ చిత్రాన్ని అద్భుతంగా తెరకెక్కించారు.
- 'బ్రహ్మ ఆనందం' అనే టైటిల్‌తోనే దర్శకుడు అప్రోచ్ అయ్యారు. బ్రహ్మానందం నటించకపోతే ఈ సినిమా తీయలేం. అదే విషయాన్ని ఆయనకు కూడా చెప్పాం. కథ విన్న తరువాత బ్రహ్మానందంకి కూడా చాలా నచ్చింది. ఇంత వరకు ఆయన్ని చూడనటువంటి పాత్రలో చూస్తారు.
- హీరో పాత్ర కోసం చాలా మందిని ట్రై చేశాం. వెన్నెల కిషోర్ పేరుని బ్రహ్మానందం రికమండ్ చేశారు. ఆయనకు కూడా స్క్రిప్ట్ పంపాం. ఆయన స్క్రిప్ట్ చదివి, హీరో బ్రహ్మ క్యారెక్టర్ కాకుండా ఫ్రెండ్ క్యారెక్టర్ గిరి అయితే తనకి బాగుంటుంది చెప్పి, చేశారు. ఆ తరువాత రాజా గౌతమ్ పేరు చర్చల్లోకి వచ్చింది. కానీ ఆయన చేస్తే బాగుంటుందా?అని నాలో అనుమానం కలిగింది. కానీ రాజాని కలిసిన తరువాత అభిప్రాయం మారింది.
- ఈ మూవీకి అందరూ బ్రహ్మానందం కోసం వస్తారు. కానీ ఇంటికి వెళ్లేటప్పుడు మాత్రం రాజా గౌతమ్‌ను తీసుకెళ్తారు. ఆయన పెర్ఫామెన్స్, యాక్టింగ్ గురించి మాట్లాడుకుంటారు. ప్రశంసలు కురిపిస్తారు. ఇది మాత్రం ఖాయం. తనతోనే మళ్లీ వైబ్ అనే ఓ సినిమాను చేస్తున్నాను. ఈ చిత్రాన్ని ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ దర్శకుడు తెరకెక్కిస్తున్నారు.

రీ ఎంట్రీకి కరెక్ట్ సినిమా



అన్షు

సందీప్ కిషన్, త్రినాథరావు నక్కిన కాంబినేషన్‌లో రూపొందిన చిత్రం 'మజాకా'. ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్ బ్యానర్స్ పై రాజేష్ దండా నిర్మించారు. బాలాజీ గుత్తా సహ నిర్మాత.
రీతు వర్మ హీరోయిన్. 'మన్మథుడు' ఫేమ్ అన్షు, రావు రమేష్ కీలక పాత్రలు పోషించారు. శివరాత్రి కానుకగా ఈనెల 26న ఈ సినిమా థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ అన్షు విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలను పంచుకున్నారు.

ఆ స్పందనే నాకు నమ్మకాన్నిచ్చింది..

నాగార్జునతో 'మన్మథుడు', ప్రభాస్‌తో 'రాఘవేంద్ర' సినిమాల తర్వాత లండన్ వెళ్ళిపోయాను. మాస్టర్స్ కంప్లీట్ చేసి, సైకాలజిస్ట్ అయ్యాను. అలాగే పెళ్లి చేసుకున్నాను. నాకు ఇద్దరు పిల్లలు. అయితే నాకు మళ్లీ సినిమాల్లో చేయాలని ఉండేది. 'మన్మథుడు' రీ రిలీజ్‌కి వచ్చిన రెస్పాన్స్ నాకు చాలా కాన్ఫిడెన్స్ ఇచ్చింది. ఇంట్లో వారి సపోర్ట్‌తో మళ్లీ ఈ సినిమాతో తెరపైకి రావడం ఆనందంగా ఉంది.

నవ్వుతూనే ఉన్నాను..

'మజాకా' లవ్లీ స్టోరీ. నాకు చాలా నచ్చింది. ప్రసన్న ఈ కథ చెప్పినప్పుడు చాలా ఎంజాయ్ చేశాను. నవ్వుతూనే ఉన్నాను. నా క్యారెక్టర్‌కు చాలా ఇంపార్టెన్స్ ఉంది. 23 ఏళ్ల తర్వాత నేను మళ్ళీ తెరపై కనిపిస్తున్న ఈ సినిమా అందరిని అలరిస్తుందని, నా పెర్ఫార్మెన్స్‌ని అందరూ ఇష్టపడతారనే నమ్మకం ఉంది. ఇందులో నా క్యారెక్టర్ పేరు యశోద. తను హెడ్ స్ట్రాంగ్ విమెన్. తనకి ఎమోషనల్ పెయిన్ ఉంటుంది. అది ఆ పాత్రలో కనిపిస్తుంది. యశోద పాత్రలో లీనం కావడానికి నా వంతు ప్రయత్నం చేశాను. డైరెక్టర్ త్రినాథ్ రావు నక్కినతో వర్క్ చేయడం చాలా ఆనందంగా ఉంది. రావు రమేష్ చాలా సపోర్టివ్. ఆయన డబ్బింగ్ పూర్తి చేసి 'అన్షు అద్భుతంగా చేశావ్' అని చెప్పడం చాలా ఎనర్జీ ఇచ్చింది. సందీప్ కిషన్, రీతు వర్మతో కాంబినేషన్‌లో సీన్స్ ఉన్నాయి. అవన్నీ మిమ్మల్ని బాగా ఎంటర్‌టైన్ చేస్తాయి.

నటనకి స్కోప్ ఉన్న పాత్రలే చేస్తా..

ఈ సినిమా నాకు కరెక్ట్ రీ ఎంట్రీ సినిమా. తదుపరి సినిమాల్లో ఎలాంటి క్యారెక్టర్ చేసినా కథాపరంగా మంచి స్రెంత్ ఉన్న క్యారెక్టర్స్ చేయడానికి ఇష్టపడతాను. పెర్ఫార్మెన్స్‌కి స్కోప్ ఉన్న పాత్రల్నే చేస్తాను.

మరో అరుదైన గౌరవం



చిరంజీవి

చిరంజీవికి మరో అరుదైన గౌరవం లభించింది. అంతర్జాతీయ స్థాయిలో భారత్‌ను గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా మార్చే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది చివర్లో 'వరల్డ్ ఆడియో విజువల్ అండ్ ఎంటర్‌టైన్ మెంట్ సమ్మిట్ (వేవ్స్)ను నిర్వహించనుంది.
ఈ వేవ్స్ అడ్వైజరీ బోర్డ్‌లో చిరంజీవికి స్థానం దక్కడం విశేషం.
ఈ నేపథ్యంలో పలువురు సినీ, పారిశ్రామిక ప్రముఖులతో ప్రధాని నరేంద్ర మోదీ వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. చిరంజీవి, సుందర్ పిచాయ్, సత్య నాదేళ్ల, ముఖేష్ అంబానీ, ఆనంద్ మహీంద్రా, అమితాబ్ బచ్చన్, షారుఖ్ ఖాన్, మోహన్ లాల్, రజనీకాంత్, అమీర్ ఖాన్, ఏఆర్ రెహమాన్, అక్షయ కుమార్, రణ్ బీర్ కపూర్, దీపిక పదుకొణె తదితరులు ఈ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.
ఆర్థిక రంగం కోసం దావోస్‌లోని వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ ఎలా జరుగుతుందో?, వినోద పరిశ్రమ కోసం అంతర్జాతీయ శిఖరాగ్ర సదస్సుగా వేవ్స్‌ను రూపొందిస్తున్నారు. వినోదం, సృజనాత్మకత, సంస్కృతిలో భారతదేశాన్ని ప్రపంచ అగ్రగామిగా అభివృద్ధి చేయడం దీని లక్ష్యం.
'వేవ్స్' అడ్వైజరీ బోర్డ్‌లో భాగం కావడం పట్ల చిరంజీవి సోషల్ మీడియా వేదికగా స్పందించారు. 'ఇంతటి మహోత్తరమైన కార్యక్రమంలో భాగం చేసిన ప్రధాన మంత్రి మోదీకి ధన్యవాదాలు. వేవ్స్ అడ్వైజరీ బోర్డ్‌లో భాగం కావడం, ఇతర గౌరవనీయమైన సభ్యులతో పాటుగా నా ఆలోచనల్ని పంచుకోవడం ఆనందంగా ఉంది. మోదీ మానస పుత్రిక అయిన వేవ్స్ భారతదేశాన్ని ప్రపంచ వేదికలపై సగర్వంగా చాటుకునేలా చేస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. త్వరలో జరగనున్న అద్భుతాల కోసం మనమంతా ఎదురచూస్తుండాలి' అని చిరంజీవి పేర్కొన్నారు.

తెలుగులో రిలీజ్‌కి రెడీ



థ్రిల్లింగ్ యాక్షన్ సన్నివేశాలు, పవర్ ఫుల్ ఫైట్‌లతో జూలియస్ ఓనా దర్శకత్వం వహించిన చిత్రం 'కెప్టెన్ అమెరికా: బ్రేవ్ న్యూ వరల్డ్'. ఇది 'ఎంసియు' నుంచి వస్తున్న 6వ భాగం. హ్యారీసన్ ఫోర్డ్ పోషించిన రెడ్ హల్క్ పాత్ర ప్రేక్షకుల్ని విశేషంగా అలరించడంతో, ఆయన ఈ సినిమాలో ఏమీ చేయబోతున్నారోననే ఆసక్తి అందరిలోనూ ఉంది.
ఈ సినిమా ఈనెల 14న ఇంగ్లీష్, హిందీ, తమిళంతో పాటు తెలుగులోనూ విడుదల కానుంది. ఈ సినిమా విడుదల సందర్భంగా హ్యారీసన్ ఫోర్డ్ మాట్లాడుతూ, 'మార్వెల్ సినిమాటిక్ యూనివర్స్‌లో అడుగు పెట్టడం చాలా ఆనందంగా ఉంది. ఇందులో నా పాత్ర చాలా పవర్‌ఫుల్ డైనమిక్స్‌తో ఉంటుంది. ముఖ్యంగా రాజకీయ కుట్రలో ఇరుక్కున్నప్పుడు తదుపరి నా లక్ష్యం ఏమిటనేది చాలా ఆసక్తి కరంగా ఉంటుంది. ఇందులో ఉన్న పొలిటికల్ థ్రిల్లర్ అంశం అందర్నీ అలరిస్తుంది. అలాగే కొన్ని అద్భుతమైన విషయాలూ ఉన్నాయి. బలమైన, భావోద్వేగ కథ కూడా ఉంది' అని తెలిపారు.

నవచిత్రం

హాయిగా నవ్వించే 'లైలా'



'అడల్ట్ కామెడీ అన్ని చోట్ల ఉంది. ట్విట్టర్ ఓపెన్ చేస్తే కనిపించేదంతా అదే కదా. దానితో పోల్చుకుంటే మా 'లైలా'లో ఉంది చాలా తక్కువ. హీరో లేడీ క్యారెక్టర్, కొందరికి అర్థం కాని డెక్కన్ లాంగ్వేజ్ మాట్లాడటం వలన సెన్సార్ వాళ్ళు 'ఏ' సర్టిఫికేట్ ఇచ్చారు. కానీ సినిమాలో అడల్ట్ కామెడీ అంటూ ఏమీ లేదు. రెగ్యులర్‌గా మనం మాట్లాడుకున్నట్లే ఉంటుంది' అని నిర్మాత సాహు గారపాటి అన్నారు.
విశ్వక్‌సేన్ హీరోగా రూపొందిన చిత్రం 'లైలా'. రామ్ నారాయణ్ దర్శకత్వం వహించారు. షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మించారు. ఈ సినిమా ఈనెల 14న థియేటర్లలో విడుదల కానుంది.
ఈ సందర్భంగా నిర్మాత సాహు గారపాటి మీడియాతో ముచ్చటించారు.

- ఈ సినిమా నిర్మించడానికి నన్ను బాగా ఎట్రాక్ట్ చేసిన ఎలిమెంట్ ఒక్కటే.. కామెడీ. పైగా ఇలాంటి కథలు వచ్చి చాలా కాలమైంది. విశ్వక్ చాలా జీల్ ఉన్న యాక్టర్. ఈ కథ విన్న వెంటనే 'ఇది నేను చేయాల్సిన క్యారెక్టర్' అని చెప్పారు. ఇందులో లవ్‌స్టోరీతో పాటు వినోదమూ ఉంది. ఈ కథని దర్శకుడు రామ్ నారాయణ్ చాలా బాగా తెరకెక్కించాడు.
- ఫస్ట్ హాఫ్ అంతా సోను ఉంటాడు. తన లవ్ స్టోరీ ఫస్ట్ హాఫ్‌లో ఉంటుంది. అనుకోని కారణంగా తనని లైలాగా మార్చుకుని ఇన్నోసెన్స్‌ని ప్రూవ్ చేసుకుంటాడు. ఆ రీజన్ చాలా ఎమోషనల్‌గా ఉంటుంది. లైలాగా, సోనుగా విశ్వక్‌సేన్ అద్భుతంగా నటించాడు. లైలా గెటప్‌కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాని యూత్ టార్గెట్‌గా చేశాం. అయితే ఫ్యామిలీ ఆడియన్స్ కూడా ఎంజాయ్ చేస్తారు. హాయిగా నవ్వించాలనే ప్రయత్నంతో చేసిన సినిమా ఇది.

- చిరంజీవి ట్రైలర్ చూశారు. కొత్త ప్రయత్నం చేశామని విశ్వక్‌ని మెచ్చుకున్నారు. ఆయనకి ట్రైలర్ చాలా బాగా నచ్చింది. మమ్మల్ని ఎంకరేజ్ చేయడానికి ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి వస్తున్నారు. చిరంజీవితో మేం చేయబోయే సినిమా మే, జూన్‌లో స్టార్ట్ అవుతుంది. నెక్స్ట్ సంక్రాంతికి రిలీజ్ చేస్తాం. అనిల్ రావిపూడి మార్క్‌లో పర్ఫెక్ట్ కమర్షియల్ సినిమాలా ఉంటుంది. వింటేజ్ చిరంజీవిలా ఆయన రోల్ ఉంటుంది.

\- నిర్మాత సాహు గారపాటి

ఇలాంటి క్లైమాక్స్ రాలేదు



ఇనయ సుల్తాన, హర్ష గంగవరపు

హర్ష గంగవరపు, లతా విశ్వనాథ్, ఇనయ సుల్తాన ప్రధాన పాత్రల్లో ఏకైవ హోమ్స్ ప్రై.లి. బ్యానర్ మీద సూర్యదేవర రవీంద్రనాథ్ (చిన్న బాబు), రమేష్ బాబు కోయ నిర్మించిన చిత్రం 'మదం'. వంశీ కృష్ణ మల్లా దర్శకుడు. ఈ చిత్రాన్ని మార్చి 14న రిలీజ్ చేయబోతున్నారు. ఈ నేపథ్యంలో మూవీకి సంబంధించిన టీజర్‌ను తండేల్ సినిమాతో పాటుగా థియేటర్లలో యాడ్ చేశారు. ఈ టీజర్‌కు మంచి రెస్పాన్స్ వస్తున్న సందర్భంగా చిత్రయూనిట్ మీడియాతో సమావేశమైంది.
డైరెక్టర్ వంశీకృష్ణ మల్లా మాట్లాడుతూ, 'మా నిర్మాత రమేష్ ఇచ్చిన కథని చూసినప్పుడు నాకు చాలా భయమేసింది. ఇంతటి రా, రస్టిక్ సినిమా తెలుగులో రావడం అరుదు. తమిళం, మలయాళ భాషల్లో ఇలాంటి కంటెంట్ వస్తుంటుందిఈ కథ నాకు చాలా నచ్చింది. ఇలాంటి క్లైమాక్స్ ఇప్పటి వరకు ఇండియన్ సినీ హిస్టరీలో రాలేదు. ఈ మూవీని చూడాలంటే చాలా గుండె ధైర్యం కావాలి' అని అన్నారు.
'నా కథను ఇంత అద్భుతంగా తీసిన వంశీకృష్ణకు థ్యాంక్స్' అని రైటర్ రమేష్ బాబు కోయ చెప్పారు. ఇనయ సుల్తానా మాట్లాడుతూ, 'నాకు నెగెటివ్ పాత్రలు చేయడమంటే ఇష్టం. ఈ చిత్రంలో నేను చాలా ఇంపార్టెంట్ క్యారెక్టర్ చేశాను. సినిమా అద్భుతంగా వచ్చింది' అని తెలిపారు. 'ఈ సినిమాకు కథే హీరో. ఇందులో హై ఎమోషన్స్ ఉంటాయి. అన్ని కారెక్టర్స్ బాగుంటాయి. నటించే స్కోప్ అందరికీ దొరికింది. మా రమేష్ కథ, వంశీ మేకింగ్ అద్భుతంగా ఉంటుంది. అందరికీ మా సినిమా నచ్చుతుందని భావిస్తున్నాను' అని హర్ష గంగవరపు అన్నారు. లతా విశ్వనాథ్ మాట్లాడుతూ, 'నా నిజ జీవితంలో దగ్గరగా ఉండే పాత్రను పోషించాను' అని చెప్పారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.